Symphony

సింఫని

# జీవ స్వరాలు

## క్రైస్తవ భక్తిగీతాలు




రచన, స్వరకల్పన, సంగీతం

## ఎ.ఆర్. స్టీవెన్సన్


**సింఫని గాస్పల్ టీమ్**

1-1-70/1, స్ట్రీట్ నెం:1, హబ్సిగూడ, హైదరాబాదు - 500007

9440210329, 9346903800

Email : symphony_stevenson@yahoo.co.in visit : www.symphonygospelteam.com

జంగారెడ్డిగూడెం, ప.గో.జిల్లా - 534 447. 9391647440, 9394401000

## అకారాది పట్టిక


| నెం. | పాట | పాటనెం. |
|---|---|---|
| 1. | అంచులనుండి | 356 |
| 2. | అందరి హృదయాలను | 229 |
| 3. | అంబరవీధిలో | 57 |
| 4. | అంబరానికి | 285 |
| 5. | అడిగినదాని | 408 |
| 6. | అడుగడుగున | 398 |
| 7. | అతిశ్రేష్టుడా | 163 |
| 8. | అన్ని కాలాలకు | 375 |
| 9. | అన్నివేళలా | 144 |
| 10. | అన్నీ తెలిసిన | 289 |
| 11. | అనురాగవల్లి | 88 |
| 12. | అనుదినము | 446 |
| 13. | అన్యాయపు తీర్పు | 263 |
| 14. | అమ్మకన్న మిన్నగా | 152 |
| 15. | అమ్మా విశ్వాసమ్మా | 232 |
| 16. | అర్పించెదము | 255 |
| 17. | అలరారు | 58 |
| 18. | అల్పమైన | 438 |
| 19. | అవధులులేని ఆనందం | 89 |
| 20. | అవునంటే కాదని | 133 |
| 21. | అహ మహానుభావా | 357 |
| 22. | ఆకాశానికి | 194 |
| 23. | ఆగిపోదు | 284 |
| 24. | ఆత్మతోను సత్యముతోను | 153 |
| 25. | ఆత్మీయ వసంతకాలం | 38 |
| 26. | ఆదరించి | 380 |
| 27. | ఆనందపురమును | 127 |
| 28. | ఆనందించండి | 190 |
| 29. | ఆనందిస్తున్నా | 358 |
| 30. | ఆరంభించెద | 196 |

31. ఆరాధన ఆరాధన .................... 147
32. ఆవరించుమా .................... 308
33. ఆశ్చర్యకరుడా .................... 186
34. ఆహా ఆహాహా .................... 166
35. ఇది ఎంత చిత్రమో .................... 160
36. ఇన్నాళ్ళు తోడుగా .................... 176
37. ఇంతటి ప్రేమను .................... 1
38. ఇంతవరకు .................... 392
39. ఈ నేల నెత్తుటితో .................... 41
40. ఈ పరిణయ .................... 74
41. ఈ లోకం మాయరా .................... 225
42. ఉదయించినావా దేవా .................... 219
43. ఉదయించెను నా కోసం .................... 134
44. ఉన్నతమైన రాజ్యపు .................... 143
45. ఉన్నావు నాకు తోడుగా .................... 257
46. ఉల్లసించుమా .................... 220
47. ఊరుకో హృదయమా .................... 238
48. ఊహకు మించిన .................... 336
49. ఎటుచూచిన .................... 393
50. ఎంత గొప్ప దేవుడే .................... 52
51. ఎంత భారమైనను .................... 442
52. ఎంత మధురము .................... 2
53. ఎంతటివాడను నేను .................... 102
54. ఎంత సుందరమో .................... 119
55. ఎంతో నమ్మదగిన .................... 97
56. ఎంతో శుభకరం .................... 350
57. ఎందాక .................... 129
58. ఎందుకయ్యా యేసయ్యా .................... 98
59. ఎందుకిలా మారితివో .................... 200
60. ఎందుకీ మారణహోమం .................... 159
61. ఎక్కడున్నావు .................... 329
62. ఎక్కడెక్కడో పుట్టి .................... 174

63. ఎక్కరా ఓరన్నా ........ 122
64. ఎడబాయని దేవా ........ 115
65. ఎదురుచూస్తున్నాను ........ 247
66. ఎన్నికే లేని ........ 419
67. ఎన్నెలో ఎన్నెలా ........ 8
68. ఎరిగియున్నానయా ........ 109
69. ఎల్షద్దాయ్ ........ 405
70. ఎవరికోసమో ........ 370
71. ఎవరీయేసు ........ 439
72. ఎవరైనా ఉన్నారా ........ 250
73. ఎల్లవేళలందు ........ 164
74. ఎవడండీ బాబు ........ 120
75. ఏం వింతరో ........ 209
76. ఏ చోటికి ........ 413
77. ఏదీ నీ క్రైస్తవ్యం ........ 185
78. ఏమని వర్ణింతును ........ 183
79. ఏ మార్గములో ........ 130
80. ఏమి తెచ్చి నిను ........ 136
81. ఏమి సంపాదించ ........ 189
82. ఏ శిక్షావిధిలేదు ........ 346
83. ఐక్యత కలిగుంటే ........ 222
84. ఐక్యపరచుమయ్యా ........ 84
85. ఒక పాట మ్రోగింది ........ 67
86. ఓ కరుణశీలుడా ........ 399
87. ఓ నేస్తమా ........ 198
88. ఓ మానవుడా ........ 277
89. ఓ యెరూషలేమా ........ 417
90. ఓ సోదరా అందుకో ........ 79
91. ఓ సోదరా యేసుప్రభురాకడ ........ 242
92. కడవరి గడియ ........ 383
93. కథకాదు ........ 313
94. కనికర సంపన్నుడా ........ 385

95. కనికర సంపన్నుడు ........ 112
96. కనిపెట్టుచున్నానయ్యా ........ 400
97. కనుగొంటిని ........ 306
98. కనుచూపుమేరలోన ........ 307
99. కనులు తెరువు ........ 382
100. కన్నులనిండా ........ 210
101. కన్నుల్లోనున్న ........ 433
102. కరుణమూర్తి ........ 427
103. కరుణామయుని ........ 105
104. కరుణించినావా ........ 31
105. కరుణించే నావాడు ........ 321
106. కలువరిగిరిలో ........ 37
107. కలువరి ప్రియుడా ........ 281
108. కలువరి ప్రేమను ........ 42
109. కళ్యాణమే వైభోగం ........ 169
110. కళ్యాణ వేడుక ........ 82
111. కళ్యాణం కమనీయం ........ 73
112. కంటికి రెప్పలా ........ 366
113. కాదనకు దేవుడు ........ 374
114. కానా ఊరిలోన ........ 420
115. కానాపురంబులో ........ 171
116. కాలవిలువ ........ 279
117. కీర్తనలు పాడినా........445
118. కీర్తించెదను ........ 25
119. కురిసింది నవ్వులవాన ........ 76
120. కొంతసేపు కనపడి ........ 104
121. కొమ్మపైనున్న ........ 412
122. కొనియాడబడును ........ 86
123. కోరుకుంటే ........ 411
124. కృతజ్ఞత కలిగి ........ 403
125. కోరుకున్న రేవుకు ........ 320
126. కృపయు సత్యము ........ 62
127. క్రీస్తు జన్మదినం ........ 63

128. క్రీస్తుని జననం ........ 259
129. క్రీస్తేసుని వార్తను ........ 224
130. గగనవీధిలో ........ 71
131. గమ్యము చేర్చే ........ 296
132. గళమెత్తి పాడినా ........ 113
133. గురియొద్దకు చేరగా ........ 214
134. గురిలేని బ్రతుకిది ........ 5
135. గెత్సెమనే తోటలో ........ 34
136. గొర్రెపిల్ల వివాహ ........ 75
137. గోరంతలు ........ 234
138. చంద్రునిలాంటి ........ 337
139. చాచిన చేతులతో ........ 100
140. చింతించుటేల ........ 268
141. చిత్ర చిత్రాలు ........ 424
142. చిత్రమైన పనులు ........ 228
143. చిత్తగించు ప్రభువా ........ 155
144. చిన్నదైన నాలుక ........ 230
145. చూడరే గొల్గొత గిరి ........ 36
146. చూడుము ........ 368
147. చూస్తున్నాడమ్మా........ 51
148. చెదరినగుండెకు ........ 361
149. చెప్పుకో........ 450
150. చెయ్యదగిన ........ 435
151. చెరలోనైనా ........ 270
152. చేతులెత్తి........ 440
153. జగతికిరేడు ........ 280
154. జయజయ గానము ........ 48
155. జయనాదం ........ 272
156. జీవముగల దేవా ........ 23
157. జీవాహారం ........ 344
158. జీవితం ........ 377
159. జీవితకాలము ........ 342

160. జీవితయాత్రలో ........ 267
161. తండ్రిచెంత చేరే ........ 28
162. తండ్రీ నీ ప్రేమను ........ 241
163. తగినవాడవు ........ 335
164. తనమాటను ఆలకించి ........ 30
165. తప్పించుకోలేవురా ........ 231
166. తీపిఆశల మందారాలు ........ 175
167. తెల్లగ తెలవారక ........ 99
168. తెలియజేయరండి ........ 415
169. తేజోమయా యేసయ్యా ........ 253
170. తోడై యుందునని ........ 348
171. త్రోవలో నీవుంటివో ........ 22
172. దండాలు దండాలయ్యా ........ 50
173. దయగలిగిన సామీ ........ 227
174. దయాళుడా ........ 409
175. దాటిపోవువాడు కాదు ........ 319
176. దీవెనలిచ్చే ........ 351
177. దూతగణము పాడేను ........ 64
178. దేవర నీ దీవెనలు ........ 80
179. దేవుడు నాకేం ........ 292
180. దేవుడినడ్డంబెట్టి ........ 121
181. దేవుని మందిరం ........ 367
182. దేశమా సంతోషించుమా ........ 156
183. దైవనిర్ణయం ........ 172
184. నను నడిపించేది ........ 260
185. నడిపించినావా ........ 199
186. నడిపిస్తాడు నా దేవుడు ........ 139
187. నన్నాదరించువాడా ........ 265
188. నన్నువిడువని ........ 275
189. నన్నెంతమాత్రం ........ 386
190. నను ప్రేమించిన యేసయ్యా ........ 9
191. నమ్మకమైన ........ 363

192. నమ్మకు ఇలలో ........ 295
193. నమ్మితినయ్యా దేవా ........ 236
194. నరకమంటే ........ 56
195. నలిగిన రెల్లును ........ 195
196. నలుగేయరే ........ 92
197. నా ఆశలన్నీ ........ 323
198. నాకున్న ఆధారం ........ 331
199. నా కృషిచేత ........ 317
200. నా కేడెమా ........ 362
201. నా చిన్నినావ ........ 325
202. నాజనులైనవారెవరు ........ 322
203. నా జీవితం ........ 235
204. నా జీవిత నావను ........ 431
205. నా జీవితాంతము ........ 274
206. నాతో మాట్లాడు ........ 149
207. నా దాగు చోటు ........ 252
208. నాది నాది ........ 108
209. నాధుడేసు ........ 167
210. నా నీతికాధారమీవే ........ 15
211. నా నోటి మాటలు ........ 165
212. నా ప్రాణప్రియుడు ........ 110
213. నా ప్రాణమా ........ 299
214. నా ప్రియదేశం ........ 154
215. నా మనసులో ........ 298
216. నా మనసును ........ 353
217. నాయందే నీ బలము ........ 182
218. నా స్తుతులనందుకొనుము ........ 278
219. నా స్వరం ........ 282
220. నా హృదయమునకు ........ 27
221. నా హృదయములోనికి ........ 256
222. నా హృదయలోగిలిలో ........ 191
223. నా హృదయసీమలో ........ 60

224. నింగిని నేలను ........ 293
225. నింగిలోని చందురుడా ........ 118
226. నిజముగ మొక్కి ........ 352
227. నిత్య జీవపు ఊటలు ........ 290
228. నిదానించి చూడవా ........ 157
229. నిను నమ్మినచో ........ 311
230. నిను ప్రేమించుచు ........ 418
231. నిను స్తుతియించెదం దేవా ........ 146
232. నిన్ను చూడగ ........ 318
233. నిన్ను బట్టి అతిశయించుటే ........ 248
234. నిన్నెంతగానో ........ 244
235. నిరంతరం ........ 414
236. నిరపరాధి ........ 39
237. నిరాశపడకుమా ........ 26
238. నిలుచుచున్నవి ........ 422
239. నిశ్శబ్దమైన ........ 369
240. నీ ఆవరణములో ........ 387
241. నీకంటే నమ్మదగిన ........ 193
242. నీ కటాక్షము ........ 416
243. నీ కనికరమే ........ 410
244. నీకన్నా లోకాన ........ 148
245. నీకసాధ్యమైనది ........ 245
246. నీకేగదా నేను ........ 233
247. నీకృప నాకు ........ 326
248. నీ కృపాతిశయమును ........ 297
249. నీ చిత్తానికి ........ 304
250. నీ చేతిలోకి ........ 407
251. నీ చేయిచాపు ........ 364
252. నీ జీవితవిలువ ........ 310
253. నీతో ఒంటరిగా ........ 379
254. నీ దీనమనస్సుతో ........ 291
255. నీ పలకరింపులో ........ 395

256. నీపైన భారముంచి ........ 423
257. నీ వల్లనే ........ 347
258. నీ వాక్కు వినిపించు ........ 316
259. నీ విస్తేనే ........ 430
260. నీవుండగా ........ 125
261. నీవు తప్ప ........ 249
262. నీవున్న నా గృహము ........ 91
263. నీవు నన్ను ప్రేమించిన ........ 184
264. నీవు లేకపోతే........ 437
265. నీవుండుచోటున........ 444
266. నీవెంటే నేను ........ 354
267. నీవేంటో నీకంటే ........ 397
268. నీవే మాదైవం ........ 341
269. నీవైపుచూస్తూ ........ 131
270. నీతో స్నేహం ........ 258
271. నీ ధనము నీ ఘనము ........ 205
272. నీ నామ సంకీర్తన ........ 371
273. నీ నీడలో నా బ్రతుకు ........ 106
274. నీ పిల్లలుగా ........ 180
275. నీ ప్రేమను రుచిచూచితిని ........ 240
276. నీపైనే ఆనుకొని ........ 355
277. నీ భారమంత ........ 32
278. నీ మందిరం ........ 95
279. నీ మాట ఎంతో శక్తిగలది ........ 216
280. నీమాట నాపాటగా ........ 315
281. నీ సన్నిధానములో........ 404
282. నీ సల్లనిసూపే ........ 116
283. నీ సిల్వచాటున ........ 340
284. నీ సిలువ శ్రమలు ........ 33
285. నువ్వే కావాలి ........ 117
286. నూతనకీర్తన ........ 181
287. నూత్నవత్సరం ........ 168

288. నేనున్న స్థితిలోనే ........ 135
289. నేను నిన్ను........ 447
290. నేనును నా ఇంటివారు ........ 178
291. నేర్చుకొనుటకు ........ 359
292. పరమతండ్రీ నిను ........ 211
293. పరమదైవమే ........ 271
294. పరమునుండి ........ 432
295. పరవశించి పాడనా ........ 68
296. పరిశుద్ధమైన నామం ........ 217
297. పరిశుద్ధుడా ........ 378
298. పల్లెపల్లెల్లో ........ 55
299. పసిబాలుడీతడని ........ 162
300. ఫలములనాశించిన ........ 204
301. పాడుకుంటూ ........ 339
302. పాపులమైన మమ్మును ........ 72
303. పూజించెదను ........ 29
304. పిలిచిన బదులిస్తాడు ........ 314
305. పిలువగ ........ 429
306. పెంపొందించు ........ 434
307. పేరుపెట్టి ........ 376
308. పైనొకటి లోనొకటి ........ 391
309. ప్రతి ఉదయం ........ 207
310. ప్రభునిస్తుతింప ........ 6
311. ప్రభుయేసునాధుని ........ 215
312. ప్రయాసతో పరుగులెత్తినా ........ 132
313. ప్రార్థన ........ 389
314. ప్రియతమా ........ 158
315. ప్రేమకు ప్రతిరూపమా ........ 151
316. ప్రేమసాగరా ........ 35
317. బలవంతుని ........ 302
318. భజనచేయరారే ........ 46
319. భయపడుటెందుకు ........ 262

320. బూర మ్రోగబోతున్నది ..................................................... 327
321. బెత్లెహేము ఊరిలో ..................................................... 65
322. బెత్లెహేముపురమునందు ..................................................... 59
323. బైబిలు గ్రంథం ..................................................... 276
324. మంగళమే యేసునకు ..................................................... 85
325. మంచేలేని నాపైన ..................................................... 324
326. మండుచూ ప్రకాశించే ..................................................... 334
327. మందిరములోనికి ..................................................... 138
328. మత్తును వీడండి ..................................................... 53
329. మధురం ఈ సమయము ..................................................... 96
330. మధురమైన ఈ ..................................................... 145
331. మనసారా ..................................................... 406
332. మనసున్న మంచిదేవా ..................................................... 140
333. మనిషిగా పుట్టినోడు ..................................................... 54
334. మమతలు నిండిన ..................................................... 94
335. మమతానురాగాలే ..................................................... 81
336. మరణాన్ని ..................................................... 390
337. మరువకురా ..................................................... 21
338. మహిమంతా ..................................................... 396
339. మహోన్నతుడా ..................................................... 107
340. మహోన్నతుడైన దేవుడు ..................................................... 70
341. మాట్లాడే దేవా ..................................................... 283
342. మానకుండా ..................................................... 401
343. మానవుల మేలుకొరకు ..................................................... 83
344. మానసవీణను ..................................................... 103
345. మా నోటినిండా ..................................................... 388
346. మా భాష ఏదైనా ..................................................... 425
347. మా విమోచకా ..................................................... 301
348. ముద్దబంతి పూసెనే ..................................................... 170
349. ముద్దుమురిపాల ..................................................... 90
350. ముసలమ్మ ముచ్చట్లు ..................................................... 123
351. మేఘములపైన ..................................................... 349
352. మేడున్నా మిద్దున్నా ..................................................... 4

353. మొరపెట్టు ........ 428
354. మ్రోగింది ఒకపాట ........ 338
355. మౌనియాయె యేసు ........ 43
356. మృతిని గెలిచిన ........ 47
357. యవ్వన క్రైస్తవ ........ 3
358. యుగముల పర్యంతము ........ 7
359. యుద్ధము చేయుటకు ........ 394
360. యెహోవా ఆశీర్వాదము ........ 93
361. యెహోవ కట్టిన ........ 77
362. యెహోవా నాశైలమా ........ 441
363. యెహెూవా నిన్ను ........ 18
364. యేసయ్య వచ్చు సమయమాయెను ........ 221
365. యేసులో ఉన్న ........ 201
366. యేసయ్యా ప్రియమైన ........ 10
367. యేసుక్రీస్తు పిలుపును ........ 264
368. యేసుక్రీస్తే నిజమైన ........ 237
369. యేసు నా ప్రియకాపరి ........ 114
370. యేసునామం ........ 360
371. యేసూ నీవే ........ 288
372. యేసూ నీ సాక్షిగా ........ 19
373. రండిరండి ........ 11
374. రాజాధిరాజా దేవాది దేవా ........ 246
375. రాజాధిరాజా నీప్రసన్నత ........ 124
376. రాజుల రాజా ........ 373
377. రాజులరాజు ........ 300
378. రాతికుండను ........ 333
379. రుచిచూచి ........ 365
380. రేపేమి జరుగునో ........ 330
381. రోషముగల ........ 303
382. లెక్కించలేని ........ 305
383. లోకమును ఎంతో ........ 343
384. వందనంబొనర్తుమో ........ 202

385. వచ్చింది వచ్చింది క్రిస్మస్ .................... 69
386. వచ్చింది వచ్చింది మధురమైన .................... 87
387. వచ్చె వచ్చె తమ్ముడో .................... 24
388. వస్తానని .................... 126
389. విజయగీతిక .................... 269
390. విజయం నీ రక్తంలో .................... 286
391. విధేయతకే అర్థము .................... 192
392. వినయవిధేయత భక్తి .................... 173
393. వినవా మనవి .................... 402
394. విన్నారా ఓ అన్నలారా .................... 66
395. విలువైనది దేవుని ప్రేమ .................... 218
396. వివరించెదను .................... 206
397. వివాహమన్నది .................... 78
398. వెలకట్టలేని .................... 188
399. వెలిగింది గగనం .................... 101
400. వేదనతో గుండె .................... 142
401. వేదనపొందిన .................... 421
402. శత్రుభయమా .................... 16
403. శ్రమకలిగినా .................... 443
404. శిరమువంచెను .................... 197
405. శిశిరానికి తలవాల్చి .................... 161
406. శుభోదయం .................... 61
407. శ్రీమంతుడైన .................... 208
408. శ్రీయేసుగీతి .................... 239
409. శ్రీయేసునీదు .................... 12
410. శ్రీయేసు మారాజా .................... 14
411. సంగీత నాదముతో .................... 266
412. సంగీత వాద్యాలతో .................... 449
413. సంఘమా సంతోషపడుమా .................... 45
414. సంతోషకరమగు .................... 332
415. స్వంతంచేసుకోవా .................... 345
416. సంతోష గీతము .................... 254
417. సంవత్సరములు .................... 436

418. సజీవుడేసుని రక్తములో ...... 141
419. సక్కనైన యేసురాజు ...... 49
420. సదాకాలము ...... 177
421. సన్నుతించుమా ...... 213
422. సమయము లేదన్నా ...... 20
423. సమాధివైపు ...... 294
424 సర్వలోక ...... 426
425. సర్వశక్తుడైన ...... 312
426. సరిపోయినవాడవయా ...... 309
427. సరిపోల్చగలనా నిన్ను ...... 448
428. సరిగమ స్వరములతో ...... 328
429. సరిరారు యేసూ ...... 179
430. స్వస్థపరచు ...... 381
431. సాగిపోవుమా ...... 261
432. సాగిపోయిన నీడ ...... 137
433. సాగేటి ఈ జీవయాత్రలో ...... 111
434. సిలువకు విలువ ...... 384
435. సిలువపై ప్రభుయేసు ...... 44
436. సిలువలో నీవు కార్చిన ...... 40
437. సిలువ సాక్షిగా ...... 212
438. సుందరం ప్రియుని ...... 226
439. స్తుతులనందుకో ...... 150
440. స్తుతి స్తోత్రార్హుడా ...... 13
441. స్తుతిపాడెదను ...... 203
442. స్తుతియించెదను ...... 17
443 స్తోత్రము స్తోత్రమని ...... 273
444. సేవకా లేవవా ...... 223
445. సేవకుడా ...... 287
446. సేవించెదను ...... 251
447. స్తోత్రపాత్రుడా ...... 128
448. స్తోత్రరూపమగు ...... 187
449. హేతువేమి ...... 372
450. హృదయ సింహాసనముపై ...... 243



# నా మాట

క్రీస్తునందు నాకత్యంతప్రియులైన శ్రోతలకు శుభాభివందనాలు. తండ్రియైన దేవుడు నన్ను ప్రేమించి ఆశీర్వదించి నాకనుగ్రహించిన తలాంతులను ఆయన మహిమ కొరకు వాడుకుంటూ అనేకులకు మేలుకరంగా నన్నుంచిన విధానానికై ఆయనకెంతో కృతజ్ఞుడనై యున్నాను. తక్కువకాలంలో ఎక్కువ పాటలు నా కలం నుండి వెలువడడానికి కారణం కేవలం ఆయన కృప మాత్రమే. నాన్నగారు డా॥ ఎ.డి. శిఖామణి గారు మరెందరో దైవసేవకుల ప్రసంగాల ప్రేరణ, నా అనుభవాలసారం, దేవుని వాక్యాధారంతో ప్రార్థనాపూర్వక ప్రయత్నం, మంచి సంగీతాన్నందించ డానికి కృషి, క్వాలిటీ కోసం తపన - ఇవన్నీ ఈ పాటల విజయ రహస్యాలు.

ఈ పాటలను, సింఫోనీ కెసెట్లను, నా సంగీత పరిచర్యలను మీరు ప్రోత్సహిస్తున్నందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ అభిప్రాయాలు ఎప్పటికప్పుడు నాతో పంచుకోండి. ఈ పాటలు సరిగా నేర్చుకొని అనేకులకు నేర్పి ప్రభువును స్తుతించండి. వేరే పుస్తకాల్లో ఈ పాటలు ముద్రించదలచి నప్పుడు నన్ను సంప్రదించి ఆ పాటలకు రచయిత పేరు తప్పక ముద్రించండి. సింఫోనీ కెసెట్లన్నీ కొనండి, వినండి. మీ స్నేహితులకు, బంధువులకు పరిచయం చెయ్యండి. కెసెట్ పైరసీ జరుగకుండా నివారించడంలో నాతో సహకరించండి. భవిష్యత్‌లో అనేకమైన పాటలు మీ ముందుకు తేవడానికి మీతో కలసి ఈ సంగీత పరిచర్యలో ముందుకు సాగడానికి సదా మీ ప్రార్థనా సహకారాలను కోరుకుంటూ....

మీ

స్టీవెన్సన్

## 1

ఇంతటి ప్రేమను వింతగ చూపను ఎంతటివాడనయా
సంతసమొందుచు జీవితమంతయు స్తోత్రము చేతునయా

అ.ప. : కరుణామయా - దయాహృదయా

1. కరగని కఠిన పాషాణం నా హృదయము గెలిచితివా
తరగని నీ ప్రేమను చాటను నన్నిల నీవు పిలచితివా

2. ఎండిన మోడు ఈ జీవితం చిగురింపగా చేసితివా
చెరగని నీదు గ్రంధములో నా పేరును నీవు రాసితివా

## 2

ఎంత మధురము - యేసువాక్యము
నా జీవితకాలమంత నన్ను నడుపును

1. అలసిసొలసిన సేదదీర్చును - కరువు బరువులో ఆదరించును
కృంగినవేళ లేవనెత్తును - శోధనవేళ జయమునిచ్చును

2. ఆకలైనను ఆహారమిచ్చును - శోకమైనను కన్నీరు తుడుచును
చింతలైనను మాన్పివేయును - చెంతజేరిన సంతోషమిచ్చును

3. చీకటైనను వెలుగు చూపును - పాపినైనను మార్చివేయును
వింతప్రేమను బయలుపరచును-వెంబడించిన మేలుకలుగును

## 3

యవ్వన క్రైస్తవ జనమా - క్రీస్తుని ప్రేమను గనుమా
యేసుని పిలుపు వినుమా - ఆయన వాక్కును గైకొనుమా

1. యౌవనకాలమందే యేసు యౌవన రుధిరం చిందించె
సిల్వకెక్కి ప్రాణమిచ్చె - ఆ ప్రేమను రుచి చూచినావా

2. యౌవనప్రాయపు మిడిసిపాటు కేవలం క్షణభంగురము
వాక్యముతో సరిచూసుకో - నీ నడతను సరిదిద్దుకో

3. యౌవనకాలమందే యేసుని కాడి మోయుట ఎంతో మేలు
జీవితం ప్రభుకీయుమా - దీవెన లెన్నో పొందుమా

## 4

మేడున్నా మిద్దున్నా పెద్ద గద్దెమీద నీవున్నా
నీలో యేసన్న లేకున్నా నీకున్నదంతా సున్నా

1. సిరి ఉందని తూలనాడినా - బలముందని విర్రవీగినా
తీర్పునందు చిక్కెదవన్నా - మార్పునొంద త్వరపడుమన్నా

2. అందముతో అతిశయించినా - సుందరునని గర్వించినా
చివరకు ఇది మన్నగునన్నా - ఆపై నీ గతి ఏమన్నా

3. చదువులలో శిఖరమెక్కినా - పదవులలో పైకి ఎదిగినా
హృదయం ప్రభుకీయకున్నా - నరకమే గతి ఇది నిజమన్నా

## 5

గురిలేని బ్రతుకిది - దరిచేర్చవా నా ప్రభూ
నీ తోడు లేక నే సాగలేను - నీ నీడనే కోరితి

1. గాలికెగరు పొట్టువంటిది - నిలకడలేని నా బ్రతుకు
అంతలోనే మాయమగును - ఆవిరివంటి నా బ్రతుకు

2. వాడిపోయి రాలిపోవును - పువ్వులాంటి నా బ్రతుకు
చిటికెలో చితికిపోవును - బుడగవోలె నా బ్రతుకు

3. కలకాలం నిలుచునది - ప్రభువా నీ దివ్య వాక్యం
నిత్యజీవమొసగునది - పరిశుద్ధుడా నీ నామం

## 6

ప్రభుని స్తుతింప పరుగిడి రావా
ప్రణుతింపగను ప్రేమతో రావా
ప్రకటింపను ప్రచురింపను ప్రభు యేసుని నామమున్

1. సంగీతముతోను - స్తుతి గానముతోను
సన్నుతి చేయను సర్వోన్నతుని సంతసమున రావా

2. తంబుర వీణతోను - సితార నాదముతో
కొనియాడను మన స్వామి యేసును సాగిలపడి రావా

**7** యుగముల పర్యంతము - నా స్తోత్రములకర్హుడు
జగములనేలుచున్న జనకైక కుమారుడు

1. అప్పుడు దేదీప్యుడు - ఆపదలో సహాయుడు
నిత్యుడు సత్యుడు సృష్టికి ఆధారుడు - నా యేసుడు

2. నిరతము నా దుర్గము - నాదు రక్షణ కేడెము
కునుకడు నిద్రించడు ఎన్నడు ఎడబాయడు - నా యేసుడు

3. అల్ఫాయు ఓమేగయు - అద్యంత రహితుడు
కరుణామయుడు కమనీయుడు కలువరినాథుడు - నా యేసుడు

**8** ఎన్నెలో ఎన్నెలా - కన్నుల్లో ఎన్నెలా
ఏసయ్యను నమ్ముకుంటే - ఎన్నెలో ఎన్నెలా
ఆ సామిని కొలుసుకుంటే - బతుకంతా ఎన్నెలా

1. పరలోకం నుండి దొరా నరలోకం వచ్చిండు
మన సీకటి బతుకుల్లో ఎలుతురే తెచ్చిండు

2. సెంతజేరినోళ్ళకంత సింతలన్ని బాపెనంట
ఎంతటి రోగాలైనా సిటికెలో తీసేసెనంట

3. సొరగానికి దారిసూప అడుగుబెట్టె భూమిమీద
మరణానికి బుద్దిసెప్ప కన్నుమూసె సిలువమీద

4. సక్కనయ్య మోముజూడ సిక్కులన్ని తీరిపోవు
మక్కువతో శరణువేడ బతుకంతా మనలగాయు

**9** నను ప్రేమించిన యేసయ్యా -నిన్ను నేను స్తుతింతునయ్యా
నాకాదరణానందము నీవే - నను రక్షించిన ఓ రక్షకుడా

1. బలహీనుడను బహు పాపిని - ధనహీనుడను దరిద్రుడను
ఏమి చూచి నన్ను వెదకి రక్షించినావు
ఎంత ప్రేమ నీది - లోకానికి ఒక వింతైనది

2. వీధులలో పడి మోసావు - భారమైన సిలువ నీవు
నాదు పాపపు మోపంతా నీ వీపుపై మోసావు
దాపు జేరిన నన్ను దయతో మన్నించినావా

3. మరణమును జయించినావు - మృత్యువును ఓడించినావు
మరణ ఛాయలోనున్న నాకు జీవమిచ్చినావు
ఏమి నీకు అర్పింతునయ్యా - నా వందనం అందుకోవయా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

**10** యేసయ్యా ప్రియమైన మా రక్షకా
నీదు ప్రేమకై స్తుతియింతుము
నిన్ను పూజింతుము - నిన్ను సేవింతుము
నిన్ను మనసార స్మరియింతుము

1. ఆదియాదాము చేసిన పాపమున మునిగియున్న పాపులను
నీదు శరీరము బలిగాచేసి విలువైనవారిగా చేసితివి

2. నిద్రించుచున్న పాపులనెల్లను రక్షణ వివరించి లేపితివి
నీ కరుణను ఇల వర్షింపజేసి సిలువపై ప్రాణము వీడితివి

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

**11** రండి రండి యేసు పిలిచెను ఆత్మరక్షణ పొందగను
ప్రేమతోడ నిన్ను చేరెను పరమ శాంతి నీకీయగను

అ.ప. : పొందుము తక్షణం రక్షణ భాగ్యము

1. ఏది నీజాతి ఏ వంశమైనా ఏ కులము నీదేమతమైనా
ఏకముగా చెడిపోయిన మీరు ఏకముగ ఇల కూడి రండి

2. నిన్ను నన్ను రక్షించుటకై యేసుప్రభువు శిక్షింపబడెను
మరణముల్లును విరిచివేసెను మరలలేచి నిన్ను పిలిచెను

3. నీదుపాపము ఒప్పుకొనుము యేసుక్రీస్తుని అంగీకరించుము
తన రుధిరములో నిన్ను కడుగును నీతిమంతునిగా మార్చివేయును

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 12

శ్రీ యేసు నీదు నామమందు అర్పించిన మా విన్నపం
ఆలకించి ఆశీర్వదించుమా అందుకొనుము మా వందనం

1. నీ నామమందు ప్రార్థించి పొందినాము గొప్ప రక్షణ
రక్షింపబడిన హృదయమందు ముద్రించినావు ఆత్మను
బలపరచుము బలముతో నింపు నీతితో నీవు నన్ను నిరతంబు

2. విశ్వాససహితమైన ప్రార్థన విజయమిచ్చునన్నావయా
తండ్రి సముఖమునకు చేర ప్రార్థన నీ నామముంచినావయా
బలపరచుము బలముతో నింపు నీతితో నీవు నన్ను నిరతంబు

3. పాపంబు స్వార్థంబు లేక మొఱ్ఱపెట్టనేర్పినావయా
సందేహపడక విధేయతతో ప్రార్థింపజూపినావయా
బలపరచుము బలముతో నింపు నీతితో నీవు నన్ను నిరతంబు

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 13

స్తుతి స్తోత్రార్హుడా యేసురాజా
అందుకో నా పూజ ఓ ఘనతేజా - హల్లెలూయా (8)

1. సర్వాధిపతి సర్వోన్నతుడా - సకలముచేసిన సృష్టికర్తవు
సర్వశక్తిగల సర్వేశ్వరుడా - సతతము నీవే స్తోత్రార్హుడవు

2. సృష్టికి కారణభూతుడవీవే - రక్షణకర్తా నిరీక్షణ నీవే
ఆదరించుమా ఆత్మ స్వరూపా- అనవరతము నీవే స్తోత్రార్హుడవు

3. పరిశుద్ధుడవు ప్రభుడవు నీవే - నిర్దోషుడవు నిష్కల్మషుడా
పాపిని నన్ను కాపాడితివి - నిరతము నీవే స్తోత్రార్హుడవు

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 14

శ్రీయేసు మా రాజా - షాలేము రాజా
ధన్యులను చేయగా నరులను
పరము విడచి - ధరకు వచ్చితివా
మరియమ్మ గర్భమున

1. నీవే మార్గము నీవే సత్యము నీవే జీవము-ప్రభు నీవే ద్వారము
నీవుగాక వేరె మాకు దారి లేదయ్యా - పరమ దారి నీవయ్యా

2. జీవాహారము జీవజలము జీవాధిపతివి నీవే - జీవింపజేసితివి
నీవుగాక వేరె మాకు దారి లేదయ్యా - పరమ దారి నీవయ్యా

3. గొప్ప కాపరి మంచి కాపరి ప్రాణమిచ్చితివి - ప్రధాన కాపరివి
నీవుగాక వేరె మాకు దారి లేదయ్యా - పరమ దారి నీవయ్యా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 15

నా నీతికాధారమీవే ఓ నీతిమంతుడా
నీ నీతి నాకొసగినావా నీ రక్తధారలలోనా

1. నా రక్షణాకాధారమీవే నా శిక్ష భరియించినావా
నిరీక్షణకాధారమీవే సంరక్షకుడా నా యేసూ

2. నా జ్ఞానానికాధారమీవే లోక జ్ఞానము వెర్రితనమే
నా ప్రాణానికాధారమీవే నీ ప్రాణము నాకిచ్చినావా

3. నా క్షేమానికాధారమీవే నీ సౌఖ్యమే విడచినావా
నా పోషణకాధారమీవే నీ కాయమునర్పించినావా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 16

శత్రు భయమా మిత్రుడా రక్షకుండు నీతో ఉండగా
స్తోత్ర గీతాలు పాడవా - యేసే ఉండ నీకు అండగా

1. మరణపు ముల్లును విరచి విజయుడైనాడు
ఎన్నటికీ ఉండకుండా మ్రింగి వేసినాడు
రాకడలో నమ్మినవారిని తిరిగి లేపుతాడు
వెయ్యేండ్లు రాజ్యము చేయ వరములీయువాడు

2. నమ్మిన నీలో నాలో ఆత్మనుంచినాడు
నెమ్మదితో ఇల జీవించ వాక్యమిచ్చినాడు
అపవాదిని కాళ్ళక్రింద అణచి ఉంచినాడు
జయవీరుడు యేసురాజు మనలో ఉన్నాడు

3. వెలలేని తన రక్తములో విమోచించినాడు
ఎవడు నిన్ను అపహరింపను వీలులేదు నేడు
మరణమైన జీవమైన దూతలు ప్రధానులైన
క్రీస్తు ప్రేమనుండి నిన్ను వేరు చేయలేవు

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 17

స్తుతియించెదను స్తుతి పాత్రుడా నిను
భజియించెదను భయభక్తితోను

అ.ప. : వందనమయ్యా యేసయ్యా
నీకే ప్రణుతులు మెస్సీయా

1. నీ గుణగణములు పొగడను తరమా
నీ ఘనకీర్తిని పాడ నా వశమా
పరలోకసైన్యపు స్తుతిగానములతో
దీనుడ నా స్తుతి అంగీకరించుమా

2. నీ ఉపకారములు లెక్కింపగలనా
నీ మేలులన్నియు వర్ణింపనగునా
నా హృదిగదిలో నివసింపగోరిన
నజరేయుడా నిను హెచ్చింతునయ్యా

3. నీ సిల్వప్రేమను వివరింప శక్యమా
నీ సన్నిధి లేక జీవింపసాధ్యమా
ఆరాధించెద ఆత్మతో నిరతం
నీ క్షేమముతో నింపుమా సతతం

## 18

యెహోవా నిన్ను పోలియున్న వారెవ్వరు
యేసువా నీకు సాటియైన వారెవ్వరు

1. సృష్టికి ఆధారుడా అద్వితీయుడా
నిత్యము నివసించుచున్న సత్యదేవుడా
అందరిలో సుందరుడా కాంక్షనీయుడా
వందనములకర్హుడా పూజ్యనీయుడా

2. పాపికొరకు ప్రాణమిడిన ప్రేమరూపుడా
లోక శాపమును మోసిన సిలువధారుడా
మరణపుకోరలు పీకిన విజయవీరుడా
శరణన్నచో కరుణచూపు పరంధాముడా

3. ఆదియు అంతములేని అగ్నినేత్రుడా
ఆదరించు నాధుడా స్తుతికి పాత్రుడా
కన్యక కడుపునబుట్టిన పరమపుత్రుడా
అన్యజనుల జతకట్టిన మంచి మిత్రుడా

## 19

యేసు నీ సాక్షిగా నను నిల్పినావయా
గురిలేని నా బ్రతుకు దరిచేర్చినావయా
నీ సేవ చేయగా - నీ సిల్వ మోయగా

1. ఎండిపోయిన గుండెలకు జీవనదివని ప్రకటింప
మంటిని మహిమకు చేర్చే వారధివని చాటింప

2. సత్యం జీవం మార్గం నీవేయని ప్రచురింప
నిత్యం స్తుతినొందదగిన నీ నామము ప్రణుతింప

3. నాలో నీ సిల్వప్రేమ లోకానికి చూపింప
రాకడకై కనిపెట్టుచు నీ కొరకే జీవింప

## 20

సమయము లేదన్నా మరి లేదన్నా
పోతే మరలా తిరిగి రాదన్నా
యేసన్న నేడో రేపో వచ్చేనన్నా
భూమిమీదికి దైవరాజ్యం తెచ్చేనన్నా

1. హృదయంలో యేసుని చేర్చుకున్న
పరలోక భాగ్యమే నీదగునన్నా
నీ పాపజీవితం విడువకయున్న
పాతాళగుండమే నీగతియన్నా
రేపన్నది నీది కాదు నిద్ర మేలుకో
నేడన్నది ఉండగానే దారి తెలుసుకో
చేయకాలస్యము - తెరువు నీ హృదయము

2. ఆకాశం పట్టజాలని దేవుడన్నా
కన్య మరియ గర్భమందు పుట్టాడన్నా
లోక పాపమంత వీపున మోసాడన్నా
మానవాళి శాపం రూపుమాపాడన్నా
నీ హృదయపు వాకిట నిలుచున్నాడు
నిరంతరం ఆ తలుపు తడుతున్నాడు
చేయకాలస్యము - తెరవు నీ హృదయము

3. యేసయ్య రెండవ రాకకు సూచనలెన్నో
నీ చుట్టూ జరుగుచున్నవి గమనించన్నా
గడ్డిపువ్వు లాంటిది నీ జీవితమన్నా
ఎపుడు ముగిసిపోతుందో తెలియదుంన్నా
బూరధ్వనితో ఆర్భాటముతో మేఘరూఢుడై
తీర్పుతీర్చ యేసురాజు రానున్నాడు
చేయకాలస్యము - తెరువు నీ హృదయము

**21** మరువకురా మరువకురా దేవుని ప్రేమను మరువకురా
విడువకురా విడువకురా ఆ ప్రభు సన్నిధి విడువకురా

అ.ప. : ఆ ప్రేమే నిత్యమురా - ప్రభు సన్నిధి మోక్షమురా

1. పరమును చేరే మార్గము ఇరుకని
శ్రమలుంటాయని ఎరుగుమురా
నశించు సువర్ణము అగ్నిపరీక్షలో
శుద్ధియగునని గమనించరా

2. లోక సంద్రములో ఎదురీదాలని
సుడులుంటాయని ఎరుగుమురా
తీరము చేరిన మెప్పును మహిమ
ఘనత కలుగునని గమనించరా

3. విశ్వాసపరుగులో శోధనవలన
దుఃఖముందని ఎరుగుమురా
కడముట్టించిన నిత్యానందము
బహుమానముందని గమనించరా

**22** త్రోవలో నీవుంటివో - త్రోవప్రక్క పడియుంటివో
త్రోవ చూపిన నజరేయుని కనలేని అంధుడవైయుంటివో

అ.ప. : జీవితపు ఈ యాత్రలో నీ పరిస్థితి తెలుసుకో
జీవమార్గం క్రీస్తులో నిన్ను నీవు నిలుపుకో

1. చెరిపివేసుకున్నావు నీదు మార్గమును
చెదిరి ఎన్నుకున్నావు స్వంత మార్గమును
పాపపు అంధకారంతో మార్గం కనరాకయుంటివే
చీకటి దారిన పయనంతో మరణం కొనితెచ్చుకుంటివే

2. సిద్ధపరచెను యేసు నూతన మార్గమును
బలిగ అర్పణగ చేసి శరీరరక్తమును
సత్యమైన ఆ మార్గంలో జీవం క్షేమం ఉందిలే
నిత్యుడు ఆ దేవునిచేరే ధైర్యం కలిగించిందిలే

3. నడచి వెళ్ళుచున్నావా అరణ్యమార్గమున
గమ్యమెరుగకున్నావా జీవనగమనమున
పర్వతములు త్రోవగ చేసి నీటియొద్దకు చేర్చులే
త్రోవలను తిన్నగ చేసి ఆత్మదాహమును తీర్చులే

## 23

జీవముగల దేవా జీవించుచున్నవాడా
జీవనరాగం జీవితగమ్యం జీవనజ్యోతివయా
యేసయ్యా - పావనమూర్తివయా

1. నను రక్షించిన నిన్ను మరువను
నా శిక్షబాపిన నిన్ను విడువను
నిన్న నేడు మారని దేవా - కన్నుల నిన్నే నిలుపు కొంటిని

2. నను మార్చిన నిను ఘనపరచెదను
ప్రాణమిచ్చిన నిను కొనియాడెదను
సత్యము నీవే శాంతి ప్రదాతా - నిత్యము నా హృది నీదు నివాసం

## 24

వచ్చె వచ్చె తమ్ముడో - యేసు సామి వచ్చే వేళాయె సూడరో
మేఘాల పీఠమెక్కి - మెరుపోలె నింగికి

1. ఆళ్ళీళ్ళని లేకుండా ఆయనొంక చూస్తరు
భూజనులేసుని చూసి రొమ్ము కొట్టుకుంటరు

2. రెక్కల దూతలతో సక్కగ దిగివస్తడు
టక్కరోడు సాతాను కొమ్ములిరగదీస్తడు

3. భూతాలే కరిగిపోయి భూమి కాలిపోవును
ఆకాశం అంతలోనే ఆవిరిగా మారును

4. నమ్మి బతికున్నోళ్ళు నింగికెగిరిపోతరు
   నమ్మి చనిపోయినోళ్ళు లేచి బయటికొస్తరు

## 25

కీర్తించెదను కీర్తనీయుడా
నా ప్రాణప్రియుడా నా స్నేహితుడా
ఆశ్చర్యకార్యములు చేసినవాడా
అద్భుత మేళ్ళతో నింపిన నా విభుడా

సా ; ; నిద । పా ; ; గమ । పా ; ; గరి । సాగామాపని । స

1. నీ ప్రియ పిల్లలు నిద్రించుచుండగ
   నీవే వారికి కృప చూపుచుంటివి
   అడగకముందే అక్కరనెరిగి
   అత్యధికముగా దయచేయుచుంటివి

సనిదప నిదపమ । దపమగ పమగరి । సా, గా, మా । పా, నీ, గరి । స

2. నీ అరచేతిలో మము చెక్కుకుంటివి
   తొట్రిల్లనీయక నడిపించుచుంటివి
   పగలు వేడిమి రాతిరి వెన్నెల
   మమునంటకుండా కాపాడుచుంటివి

ససస గాగగా । రిరిరి నీనినీ । ససస నీని దద । ద పాప గమపని । స

3. రాకపోకలలో తోడుగనుంటివి
   రాతిరిజామైనా కునుకకయుంటివి
   శోధనసమయమున వేదన చెందినా
   కన్నీటి బిందువులన్నీ తుడుచుచుంటివి

సాస నీనిదా । పాప మామగరి । సగా గమా మప । , పనీ గరిసని । స

## 26

నిరాశపడకుమా నేస్తమా - నిరీక్షణెన్నడు విడువకుమా

అ.ప. : లోకమువైపు చూడకుమా
యేసే నీ గురి మరువకుమా

1. నీటిపై నడచిన నిజమైన దేవుడు
నరునికి తనవలె అధికారమీయ
అటు ఇటు చూసి - అలలకు జడిసి
మునిగిన పేతురును మరువకుమా

2. సృష్టినిజేసిన సత్యస్వరూపి
అపవాదిసేనపై అధికారమీయ
ప్రార్థన కరువై - విశ్వాసమల్పమై
ఓడిన శిష్యులను మరువకుమా

## 27

నా హృదయమునకు ఆశ్రయమా
నమ్మదగిన నా సహాయమా
నా దుర్గము నా కేడెమా నా స్వాస్థ్యము నా గానమా

1. ఆకసములో నీవు గాక నాకెవరున్నారు నా యేసయ్యా
ప్రభువా నీవే నాకుండగా లోకములోనిది నే కోరను

2. తెలివిలేని పశుప్రాయుడను చేయివిడువక నడిపెదవు
నీ ఆలోచననిచ్చెదవు మహిమలో నను చేర్చెదవు

3. నా శరీరమె కృశించినా నా ఎముకలే క్షీణించినా
నాకైతే ఇల ఎల్లప్పుడు దేవుని పొందు ధన్యకరం

## 28

తండ్రిచెంత చేరే దారి యేసన్నా
యేసుగాక వేరే దిక్కు లేదన్నా

అ.ప. : శరణం వేడన్నా - స్తోత్రం పాడన్నా

1. పాపివైన నిన్ను ప్రేమించె పరలోకమహిమ త్యజించె
బలియాయె నీ కోసం తండ్రిప్రేమ తెలుసుకో
అర్పించె తన ప్రాణం మనసులోన నిలుపుకో

2. సత్యమైన దారిని విడిచి నిత్యుడైన తండ్రిని మరచి
ఎందాక నీ పయనం వెనుదిరిగి చూసుకో
నీ కొరకు వేచియున్న తండ్రివైపు మరలుకో

3. శాశ్వతం కాదు ఈ లోకం నీటిబుడగ నీదు జీవితం
సరియైన దారిలో నీ బ్రతుకు నిలుపుకో
గురివైపు నీ పయనం సాగించ నేర్చుకో

## 29

పూజించెదను పూజ్యనీయుడా
నిజదైవమా రవితేజమా

1. వెండి బంగారములు కోరలేదు నీవు
నలిగిన మనస్సే అడిగినావు
విలువైన వాసములు ఆశింపక నీవు
నా హృదిలో ఉండగోరినావు

2. ఏ కొండనో నిలచి అక్కడికి రమ్మనక
నా చెంతకే వచ్చినావు
నదులలో మునిగి శుద్ధికమ్మనక
నాలో జీవనదులుంచినావు

3. దుష్టుడనైన నన్ను శిక్షకు గురిచేయక
క్షమియించి రక్షించినావు
ఒక్క నిముషమైనా నన్ను ఎడబాయక
నాతో నుండే దేవుడవు నీవు

## 30

తనమాటను ఆలకించి తనబాటను పయనించి
తన నామము హెచ్చించి భయభక్తితో సేవించిన

అ.ప. : దినములన్ని క్షేమముగా జరిగిపోవును
వత్సరములు సుఖముగా దొరిలిపోవును

1. గుడారములలోనుండి దుర్మార్గత తొలగించిన
దుష్టత్వమునే విడిచి సత్పురుషుని ప్రార్థించిన
మనవులన్ని మక్కువతో ఆలకించును
మార్గమంత వెలుగుతో ప్రకాశించును

2. దేవుని ఉపదేశములను హృదయములో ఉంచుకొనిన
సత్యం సహనం దయను కంఠమున ధరించుకొనిన
సమాధాన సంతోషం వెంట వచ్చును
శ్రేష్ఠమైన ఫలములే ఇంట నిలుచును

3. పూర్ణ మనస్సుతో ఘనుడగు యేసుని పూజించిన
లోకాశలవైపు తిరుగక ప్రభునందే జీవించిన
కొట్లలోని ధనధాన్యం అధికములగును
సర్వశక్తుడైన దేవుని కరుణ కలుగును

## 31

కరుణించినావా కలుషాత్ముని
క్షమియించినావా పాపాత్ముని
ఈ దీనుని కడుహీనుని

1. మలినమైనది నా బ్రతుకు - పనికిరానిది నీ సేవకు
బలి చేసితి నిను సిల్వకు - నా పాపములకొరకు

2. మోడువారిన ఈ జీవితం - సిలువనీడన ఫలభరితం
చాటింపనిలలో నీ చరితం - నా జన్మకు నిజఫలితం

3. నీ ప్రేమకై నేనేమిత్తును - నీ పూజకై ఏమి సమర్పింతును
నలిగిన నా హృదయం నీకిత్తును - నా స్తుతులనర్పింతును

## 32

నీ భారమంత యేసుపైన మోపుము
నీ తీరమును క్షేమముగా చేర్చును
ఏ చిక్కునైన చక్కగాను చేయును
నీ పక్కనుండి నిన్ను ఆదరించును

1. నీ నేరం సిలువపైన మోసెను - ఆ ఘోరం నీకై భరియించెను
నీ పాపజీవితం ఆయనకు తెలుసులే
ఒప్పుకున్న తప్పుకుండ నీ శాపం బాపులే

2. అద్భుతాలు ఎన్నో తను చేసెను - ఎందరినో ముట్టి బాగుచేసెను
నీ రోగ రుగ్మతలు ఆయనకు తెలుసులే
నోరుతెరచి అడిగిన నిన్ను బాగుపరచులే

3. గాలి తుఫాను ఆపివేసెను - సముద్రమునే నిమ్మళింపజేసెను
నీ జీవిత అలజడులు ఆయనకు తెలుసులే
ఆయనకర్పించిన అన్నీ సరిచేయులే

## 33

నీ సిలువ శ్రమలు ధ్యానించాలని
నీ సముఖములో తరించాలని
మాలిన్యమునకు దూరంగా - నీకిష్టమైన యాగంగా
జీవితం మలచుకోవాలనే పవిత్ర సాధన దీక్ష

అ.ప. : ఇది సిలువ దీక్ష - స్వపరీక్ష

1. మానవపాపపరిహారార్థం భువికేతెంచిన నీవు
సిలువను మోసి మరణమునొంది నీపని ముగించినావు
నా సిలువను నేనెత్తుకొని - నన్ను నేను తగ్గించుకొని
నీ అడుగులలో నడవాలనే పవిత్ర సాధన దీక్ష

2. లోక పాపాలగూర్చిన బాధతో రక్తమాయె నీ స్వేదం
గెత్సెమనెలో మోకాళ్ళపైన మ్రోగెను ప్రార్థనాదం
నా పాపక్రియలకొరకై నే - పశ్చాత్తాప హృదయముతో
ఆత్మీయ వసంతం పొందాలనే పవిత్ర సాధన దీక్ష

3. పరోపకారమే ఆహారంగా ఇలలో జీవించినావు
ప్రేమ కలిగియుండుమని బోధించి మాదిరి చూపించినావు
శత్రువుకై ప్రార్థించిన - అందరికి మేలు చేసిన
నీ మనసు కలిగియుండాలనే పవిత్ర సాధన దీక్ష

## 34

గెత్సెమనె తోటలో క్రీస్తేసు వేదన
మానవాళి విడుదల కొరకైన ప్రార్థన

అ.ప. : నీ కోసమే - నా కోసమే
ఆ మరణ పాత్ర మన పాప ఫలితమే

1. ఘోరమైన శ్రమలెన్నో పొందాలని
కలువరి వరకు సిలువ మోయాలని
ఎరిగియుండి ఆ పాత్రను స్వీకరించెను
తన తండ్రి చిత్తమునకు తలవంచెను

2. కొంచెమైన మంచితనము లేని పాపిని
సంపూర్ణ స్వస్థతతో నింపాలని
గాయములు పొందుటకు సిద్ధమాయెను
తన తండ్రి చిత్తమునకు తలవంచెను

3. క్షయమగు మనిషిని మహిమకు మార్చాలని
అక్షయమగు రాజ్యములో చేర్చాలని
మరణంపు ద్వారమున ప్రవేశించెను
తన తండ్రి చిత్తమునకు తలవంచెను

## 35

ప్రేమసాగరా సిల్వయాగం చేసినావయ్యా
నీ కృప చూపినావయ్యా
యేసుదేవరా నీదు త్యాగం మరువలేనయ్యా
నీ ఋణం తీర్చలేనయ్యా

1. నాదు బ్రతుకులో శాంతి లేక బ్రతుకె బరువుగా మారిపోయెను
భారమైన సిలువ మోసి శ్రమలనోర్చితివి
నాదు వ్యథలు తీర్చితివి

2. ఎంత వెదకినా కొంచెమైనా నాలో స్వస్థత లేకయుండెను
గాయములు నా కొరకు పొంది రక్తము కార్చితివి
నన్ను శుద్ధి చేసితివి

3. నాదు పాపం ఘోరశాపం నన్ను మృతునిగ మార్చివేసెను
హీనమైన మరణమొంది తిరిగిలేచితివి
నాకు జీవమిచ్చితివి

## 36

చూడరే గొల్గొత గిరి - చేరరే కలువరి దరి
యేసు శ్రమల వేదన - పాపికొరకు రోదన
సిలువపైన దైవసుతుని మరణ యాతన

1. లేత మొక్కవలెను యేసయ్య పెరిగెను
సురూపము సొగసతనికి లేకపోయెను
ఛెళ్ళుమన్న కొరడాలు - ఒడలంతా గాయాలు
ఆ దెబ్బలలో మనకు స్వస్థత కలిగెన్

2. బాధింపబడినను మౌనియాయెను
అన్యాయపు తీర్పునొంది దోషియాయెను
పక్కలో దిగె బళ్ళెం - తలకు ముండ్ల మకుటం
మనయందరి దోషమును ఆయనే మోసెన్

## 37

కలువరిగిరిలో ఆ సిల్వపై  నా కొరకై వ్రేలాడినావా
విలువైన రక్తం తులువను నాకై  ప్రేమతో చిందించినావా

1. కరచరణములందు కఠినమైన మేకులు
కొట్టుచుండగా నీవు భరియించితివి
కొరడాలతో నీ వీపు చీల్చుచుండగా
మౌనివై నాకొరకు సహియించితివి

2. సకల సృష్టికర్తా సర్వోన్నతుడా
గొల్గోతాపై నీకు దాహమాయెనా
పదివేలలో అతి సుందరుడా
సురూపము సొగసు నీకు లేకపోయెనా

**38** ఆత్మీయ వసంతకాలం - నలువది దినాల ధ్యానం
కరుణమూర్తి త్యాగం ప్రేమ తలపోసే మంచి సమయం
లోకానికి దూరంగా - దేవునికి సమీపంగా
ఆత్మీయ ఉన్నతికి నడిపించు సోపానం

1. లోకాశలకు లాగెడు శత్రువులు
అపవాదిని ఈ దేహమును జయించను
ఉపవాసముతో - దైవ సన్నిధిలో
గడిపి తరించే ఆశీర్వాద కాలం

2. అవమానభరిత సిలువ మరణమును
పొందిన ఆ త్యాగశీలిని తలువను
పశ్చాత్తాపముతో - నియమ నిబంధనతో
ప్రార్థనలో గడిపే దీవెనకాలం

**39** నిరపరాధి సిలువపైన మరణమాయెను
నిలువలేక సూర్యుడే చీకటాయెను
చూడలేక తల్లి మనసు తల్లడిల్లినా
పాపజనుల గుండెలే కరుగవాయెనా - కరుగవాయెనా

1. హింసలెన్ని పెట్టినా పలుకడాయెను
బాధించు యూదులన్ క్షమియించెను
అనాథయిన తల్లిని ఓదార్చెను
యోహానుకు ప్రేమతో అప్పగించెను - అప్పగించెను

2. రక్షణార్థమై దేవుడు చేయి వీడెను
స్వంత కొమరునికే ముఖము చాటు చేసెను
పాప ప్రజల బ్రతుకులో వెలుగు చూపెను
అప్పగించిన పనిని పూర్తిచేసెను - పూర్తిచేసెను

## 40

సిలువలో నీవు కార్చిన రక్తం పాపము తొలగించును
కలుషము కడిగి పరిశుద్ధపరచి జీవము కలిగించును

అ.ప. : యేసూ నీ రక్తమే పాపికి శరణము
యేసూ నీ రక్తమే శాపహరణము

1. సిలువలో నీవు కార్చిన రక్తం రోగము తొలగించును
చీకటిశక్తుల దూరము చేసి స్వస్థత కలిగించును

2. సిలువలో నీవు కార్చిన రక్తం వేదన తొలగించును
అపాయములనుండి తప్పించి నెమ్మది కలిగించును

3. సిలువలో నీవు కార్చిన రక్తం నిరాశను తొలగించును
కన్నీరు తుడిచి ఆనందం పుట్టించి నిరీక్షణ కలిగించును

4. సిలువలో నీవు కార్చిన రక్తం భయము తొలగించును
అపవాది అనుచరుల అణగద్రొక్కి జయము కలిగించును

## 41

ఈ నేల నెత్తుటితో తడిచేనా - ఆ తల్లి హృదయం వగచేనా
రాజైన యేసయ్యా - నీ కెంత బాధయ్యా
నా పాప శాపం సిలువై నిను వేదించేనా

1. త్యజియించినావు ఆ సౌఖ్యం - దిగివచ్చినావు నా కోసం
నాకిచ్చినావు నీ సర్వం - వర్ణించలేను నీ త్యాగం
నా శిక్షయేగా నీ సిల్వమరణం - విడిపించినావయ్యా

2. ఏ దోషం లేనిది నీ కాయం - అయినా ఎందుకు ఆ గాయం
నీవు నిలిచింది నా స్థానం - నాకై విడిచావు నీ ప్రాణం
వెలలేనిదయ్యా నీ శుద్ధరుధిరం - నను కడిగినావయ్యా

3. భరియించినావు నా శాపం - క్షమియించినావు నా పాపం
సహియించినావు ఆ ఘోరం - తొలగించినావు నా భారం
విలువైనదయ్యా కల్వరి యాగం - నే మరువలేనయ్యా

**42** కలువరి ప్రేమను కనుగొనవేల
సిలువ విలువను ఎరుగవదేల

1. నీ నా పాపము మరణ శాపమై మ్రానుగ పడెను ఆయన వీపుపై
కరమున శిరమున ముండ్లబాధలు
దేహము నిండా రక్తపు ధారలు

2. నీతి సూర్యుని శ్రమగనలేక సూర్యుడే మరుగై వెలుగు దాచెనా
సైనికుడొకడు గుండె కరుగగా
నీతిమంతుడితడని మహిమపరచెనా

**43** మౌనియాయె యేసురాజు - మనకొరకై ఆ రోజు
మలినమెరుగని మహరాజు - శిలగ నిలిచె ఆ రోజు

1. స్వస్థత నొసగిన కరముల మేకులు నాటిన రోజు
ప్రేమ నిండిన యేసు హృదిలో బళ్ళెము గ్రుచ్చిన రోజు

2. చావునే గద్దించిన స్వరము దీనముగా మారిన రోజు
జీవజలపు దాత క్రీస్తు దాహమని అడిగిన రోజు

3. సుందర రూపుని దేహము అందము కోల్పోయిన రోజు
రోషము గల దైవసుతుడు దూషణ పాలైన రోజు

**44** సిలువపై ప్రభు యేసు పలుకులు
విలువ కలిగిన దివ్యవాక్కులు
హృదయమును కరిగించు సూక్తులు
ఎదగదిని వెలిగించు దివ్వెలు

1. కఠిన శ్రమ కలిగించు యూదులను క్షమియింప
తండ్రినడిగిన యేసు పలుకులు
శరణు కోరిన దొంగకభయమిచ్చి పరమ
పురికి చేర్చిన దివ్యవాక్కులు

2. నా దేవ నన్నేల విడనాడితివియని
వేదనొందిన యేసు పలుకులు
ఇదిగో నీ తల్లియని శిష్యుడొకనికి మరియ
నప్పగించిన దివ్యవాక్కులు

3. ఎర్రటెండలో కొయ్య సిలువపై వ్రేలాడి
దాహమనిన యేసు పలుకులు
నా ఆత్మ గైకొనుము నా పని సమాప్తమని
తలను వాల్చిన దివ్య వాక్కులు

## 45

సంఘమా సంతోష పడుమా
ఉల్లాసముతో గంతులేయుమా
విజయుండు నీదు ప్రాణప్రియుడు
మృతి గెల్చిన ఏకైక వీరుడు

1. నీ విభుడు సామాన్యుడు కాడు
మనుజుండై దిగివచ్చిన రేడు
నీ కొరకై ప్రాణమిచ్చినాడు - మరణము నోడించి లేచినాడు

2. ఏ విధమున పరము కెక్కిపోయెనో
ఆ విధమున తిరిగి వచ్చు త్వరలో
నిదురనే మరచి ఎదురు చూడు - నీ ప్రభునికి స్వాగతం పాడు

## 46

భజన చేయ రారే యేసుకు జయము పాడ రారే
విజయుడైన మన యేసు మహిమ కొనియాడి పాడ రారే

1. సజీవుడైన దేవుడు సమాధిలో ఇక లేడు
వేసిన ముద్ర వ్యర్థమాయె - మూసిన రాయి దొరిలింపబడె

2. నలువది రోజులిక్కడ ఉండి ధైర్యము చెప్పినవాడు
శిష్యులకు తన దర్శనమిచ్చె - తోమాకు అనుమానము తీర్చె

3. మరణమా నీ ముల్లెక్కడ అని సవాలు చేసినవాడు
చెప్పినట్లే తను లేచాడు - లేఖనములు నెరవేర్చినాడు

**47** మృతిని గెలిచిన విజయుడు మన యేసుడు
స్తుతికి పాత్రుడు పూజ్యుడు ఘన యేసుడు
హల్లెలూయ (8)

1. ఘనత నొందిన ఎందరి చరితలో
మరణముతోనే ముగిసి పోయెను
మనుజ కొమరుడు యేసు మాత్రమే
మరణపు కోరలు త్రుంచివేసెను - త్రుంచివేసెను

2. యేసు దేహమును సమాధినుంచియు
ముద్రలు వేసి భద్రపరచినా
మూడవ రోజున మహిమతో లేచెను
మృత్యువు యేసుని ఆపగలిగెనా - ఆపగలిగెనా

3. మొదటివాడుగా తాను లేచెను
నమ్మిన వారిని సయితము లేపును
విశ్వాసికి బలము యేసు విజయమే
నిరీక్షణకు గురి పునరుత్థానమే - పునరుత్థానమే

**48** జయజయ గానము చేయుమా
జయ శీలుని కొనియాడుమా
జయమును పొందెను మరణముపై
విజయుండాయెను అపవాదిపై

1. మరణపు ముల్లును విరిచెను - మృత్యువును గెల్చి లేచెను
తనను నమ్మిన పిల్లలను - రాకడలో తిరిగి లేపును

2. సిద్ధము చేయను నివాసము - వెళ్ళెను యేసు పరలోకము
కొనిపోవను తన భక్తులను - తిరిగొచ్చును మధ్యాకాశము

**49** సక్కనైన యేసురాజు మక్కువతో పిలిసినాడు
ఒక్కమారు ఇనిపో మరి ఎన్నియాలో

నిక్కముగా నీదు బతుకు లెక్కలన్ని ఎరిగినోడు
సక్కజేయ పిలిసె మరి ఎన్నియాలో

1. రాజ్యాలనేలెటోడు ఎన్నియాలో
నిన్ను రాజుగా చేయగోరె ఎన్నియాలో
పూజలందుకునెటోడు ఎన్నియాలో
నీతో భోజనం చేయగోరె ఎన్నియాలో

2. ఆకసమే పట్టనోడు ఎన్నియాలో
నీకై పాకలోన పుట్టినాడు ఎన్నియాలో
సిరిగలిగిన గొప్పోడు ఎన్నియాలో
నీకై దరిద్రుడుగ మారినాడు ఎన్నియాలో

3. పాపాలను బాపెటోడు ఎన్నియాలో
నీకై శాపమాయె సిలువలోన ఎన్నియాలో
నరకాన్ని తప్పించి ఎన్నియాలో
నిన్ను సొరగానికి సేర్చదలిచె ఎన్నియాలో

**50** దండాలు దండాలయ్యా సామి నిండా మా దండాలయ్యా
మెండుగ దీవించి మా బతుకు పండించి
అండగ ఉండవయ్యా నీవుండగ లోటేదయ్యా
మా కొండవు నీవేనయ్యా

1. పేదయింట పుట్టినావా - బీదలైన మమ్ము బ్రోవ
కష్టాలెన్నో ఓర్చినావా - మాదు నష్టాలు తీర్చేటి దేవ
నీవు లేక నిముషమైన బతకలేము
నీదు సెలవు లేక అడుగు కదపలేము

2. చెదరిన గొర్రెల వెదకే - కరుణామయుడవయ్య దేవ
మది నిండ నీ రూపు నిలిపి - నీ శరణు కోరితిమయ్య దేవ

3. పుట్టించి మమ్ముల పెంచే - సృష్టికర్తవు నీవు దేవ
విడువమయ్య నీ త్రోవ - నీవే నడిపించవయ్య మా నావ

**51** చూస్తున్నాడమ్మా చెల్లీ చూస్తున్నాడమ్మా
నువ్వు చేసే పనులన్నీ చూస్తున్నాడమ్మా
అడుగుతాడమ్మా లెక్క అడుగుతాడమ్మా
తీర్పు రోజు నిన్ను లెక్క అడుగుతాడమ్మా

1. చీకట్లో చేశానని - నన్నెవరు చూస్తారని
చూసినా నాకేమని - ఎవరేమి చేస్తారని
భయమసలే లేకున్నావా? చెడ్డ పనులు చేస్తున్నావా?

2. విదేశాల్లో ఉన్నానని - చాలా తెలివైనదాన్నని
అధికారాలున్నాయని - ఏం చేసినా చెల్లుతుందని
విర్రవీగుతున్నావా? చెడ్డ పనులు చేస్తున్నావా?

3. సువార్తను విన్నా గాని - నాకు మాత్రం కానే కాదని
ఇప్పుడే తొందరేమని - ఎపుడైనా చూడొచ్చులే అని
వాయిదాలు వేస్తున్నావా? చెడ్డ పనులు చేస్తున్నావా?

**52** ఎంత గొప్ప దేవుడే ఎన్ని సిత్రాలు సేసినాడే
ఇంత ఇంతని ఆయన వింతలు సాటలేను

1. నీళ్లను ద్రాక్షారసముగ మార్చినాడే
వేలమందికాహారం కూర్చినాడే
నీటిపైన తాను నడచినాడే
గాలి సముద్రమును అణచినాడే

2. గుడ్డోళ్ళు కళ్ళను తెరచినాడే
పక్షవాయువును బాగుపరచినాడే
కుంటోళ్ళను సక్కగ నడిపించినాడే
దయ్యాలనుండి విడిపించినాడే

3. చనిపోయిన లాజరును లేపినాడే
సమరయ స్త్రీ పాపమును బాపినాడే

సిలువపై ప్రాణమును విడిచినాడే
సమాధిని గెలిచి మరల లేచినాడే

**53** మత్తును వీడండి ప్రియులారా మద్యము మానండి
చిత్తుగ తాగి సత్తువ కోల్పోయి
నెత్తిన చిక్కులు తెచ్చుకొనకండి

1. బుద్ధి మందగించునండి - శ్రద్ధ తగ్గిపోవునండి
పొద్దు గుంకగానే చేరి కొద్ది అంటూ మొదలుపెట్టి
హద్దు మీరి తాగి ఆపై మొద్దులగుట ఏలనండి

2. రక్తమంత చెడునండి - శక్తిహీనులగుదురండి
ముక్తిదాత యేసుస్వామి సూక్తులను చెవినబెట్టి
భక్తితోడ వేడిన విముక్తినిచ్చు నిజమండి

3. ధనము కరిగి పోవునండి - ఘనత చెరిగి పోవునండి
జనకుడైన యేసు ప్రేమ కనక నీవు పాపముతో
పనికిమాలి కడకు నరకమునకు చేరుటేలనండి

**54** మనిషిగా పుట్టినోడు మహాత్ముడైనా
మరల మంటిలో కలవవలయురా
తీసుకొనిపోలేడు పూచికపుల్లైనా
ఇల సంపాదన వదలవలయురా

అ.ప. : దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకో
ప్రాణముండగానే నీవు ప్రభుని నమ్ముకో

1. ఒకేసారి జన్మిస్తే రెండుసార్లు చావాలి
ఆరిపోని అగ్నిలో యుగయుగాలు కాలాలి
క్రీస్తులో పుట్టినోళ్ళు రెండవ మారు
స్వర్గానికి ఆయనతో వారసులౌతారు

2. జన్మనిచ్చినవాడు యేసుక్రీస్తు దేవుడే
జన్మించక ముందే నిన్నెరిగిన నాథుడే
ఆయనను నమ్మి పునర్జన్మ పొందితే
నీ జన్మకు నిజమైన అర్థముందిలే

3. నీలో ఉన్న ఊపిరి గాలని భ్రమపడకు
చచ్చినాక ఏమౌనో ఎవరికి తెలుసనకు
నీలోని ఆత్మకు స్వర్గమొ నరకమొ
నిర్ణయించే సమయమిదే కళ్ళు తెరుచుకో

**55** పల్లె పల్లెల్లో పట్టణాల మూలల్లో
వాడ వాడల్లో సొగసైన మేడల్లో
యేసు వార్త చాటను పదరో తమ్ముడా
నాకేమని అనబోకురో

1. ఈ సువార్త అసలు వినని జనులెందరో
యేసు లేక నశియించు ప్రజలెందరో
ప్రకటించే బాధ్యత నీమీద ఉన్నది
దారి చూపే భారం నీకీయబడినది
యేసయ్య నిజ దేవుడని ఎలుగెత్తి చాటరో

2. నువ్వు మాత్రం తెలుసుకొని ఊరకుంటావా
సొంత పనులు చూసుకొంటూ సంతసిస్తావా
కోతెంతో వున్నా పనివారు లేరని
అడుగుచున్నాడేసు తన పని చేయమని
యేసయ్యను నమ్ముకోమని ఎలుగెత్తి చాటరో

3. రాకడకు గురుతులు కనిపించు చుండగా
అంతం అతి దగ్గరగా వచ్చుచుండగా
సమయం అసమయమనక సందేహపడక
దొరికిన అవకాశమేది జారవిడువక
యేసయ్య తిరిగొస్తాడని ఎలుగెత్తి చాటరో

**56** నరకమంటే ఆషామాషీ కాదన్నా
అది భగభగ మండే అగ్ని గుండమన్నా
అందులో పడినవాడు చావడు మరి
మంటలేమొ ఆరవు కానరాదు ఏ దరి

1. పిరికోళ్ళు నమ్మనోళ్ళు అసహ్యులు మాంత్రికులు
బొమ్మలకు మొక్కెటోళ్ళు దేవున్ని మరిచెటోళ్ళు
అబద్ధికులందరు అందు వేయబడుదురు
విడిపించువారు లేక యాతనలు పడుదురు

2. అపవాదికిని వాడి దూతలకోసం
కాచుకొని యున్నది పాతాళ లోకం
యేసయ్యను నమ్మనోళ్ళ గతికూడా అంతేలే
హృదయం ఆయనకిస్తే స్వర్గం సొంతమౌనులే

3. గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంథములో
ఎవని పేరైనను వ్రాయబడకయున్నచో
నోరు తెరిచి పాతాళం ఎదురు చూచుచున్నది
తప్పించుకొనుటకు ఇంకా తరుణమున్నది

**57** అంబరవీధిలో తారక - వెలసెను తూర్పున వింతగ
యూదుల రాజుని పుట్టుక - లోకానికి ప్రకటించగ

1. జ్ఞానులు తారను గమనించి - బెత్లెహేమునకు పయనించి
శిశువును గని సంతోషించి - మ్రొక్కిరి కానుకలర్పించి

2. అంధకారమును తొలగించి - హృదయపు దీపము వెలిగించి
వాక్యమే ఇల నిజతారకలా - నడుపును మార్గము బోధించి

3. జగతికి యేసును చూపించి - జనులకు రక్షణ చాటించి
ప్రతి క్రైస్తవుడొక తారకలా - నిలవాలి వెలుగును పంచి

**58** అలరారు ఆ దివ్యరూపం - పశుశాలలో వెలిగే దీపం
పరిహరింపను మానవ పాపం
ప్రభవించెను ఇలలో ఆనందం

1. ప్రకృతియే పరవశించి ఆడె - పరలోక సైన్యాలు పాడె
భక్తితో ఆ బాలుని వేడ - చూపించె ఒక తార జాడ

2. జగతిలోన మానవులను చూచె - బాలయేసు రూపము దాల్చె
గొల్లలే సేవింప రాగా - ప్రణమిల్లు ఈ దినమే వేగ

**59** బెత్లెహేము పురమునందు చిత్రమాయెనంట
కర్తయేసు బాలుడుగా జననమాయెనంట
అంధకారమైన - ఆకస వీధులలో
ఆనందపు మహిమ చోద్యమేమిటోనంట

1. పరమ పురమే వదలి పావనుండు యేసు
నరజాతిని ప్రేమించి ఇలకు దిగెనంట
ఇమ్మానుయేలుగా - నెమ్మది నీయగా
కన్నె మరియ గర్భాన పుట్టెనంట చూడరండి

2. గొల్లలేమో వార్త విని గొర్రెలనే వదలి
మెల్లగా అందరికి చాటి చెప్పిరంట
దావీదు పురములో - లోకరక్షకుడుగా
యేసయ్య జనియించిన సంబరమే కనరండి

3. సర్వోన్నత స్థలములలో దేవునికి మహిమ
ఇష్టులైన మనుష్యులకు సమాధానమంట
రెక్కలు చాచి - చక్కనైన దూతలు
మధురమైన పాటలెన్నో పాడుచుండ వినరండి

**60** నా హృదయ సీమలో ఆనందగీతిక
పొంగి పారింది మేని పులకించగ

అ.ప. : క్రిస్మస్ గంటలు మ్రోగాయి - క్రీస్తుని జన్మను చాటాయి

1. ఆశ్చర్యకరుడు నిత్యుడగు దేవుడు
ఈ భువిలో ఉదయించ పుడమికే పండుగ
ఆ దేవుడే గుండె గదిలో జన్మించ
నా బ్రతుకున అదే నిజమైన పండుగ

2. గగనాన దూతలు గళమెత్తి పాడ
సమాధాన గీతాలు జనులకు వినిపింప
ఆ యేసు బాలుని ఆ దివ్యరూపుని
మనసున స్మరియింప ఉప్పొంగె నా మది

3. పరలోక సౌఖ్యం విడనాడి యేసు
దీనుడుగా ఇలకు దిగి వచ్చినాడు
ఆ రాజువోలె తగ్గింపు కలిగి
తన దివ్య సేవలో సాగుటే ధన్యత

## 61

శుభోదయం శుభోదయం
లోకనాథుని జననం - బాల యేసుని ఉదయం
మానవాళికి అరుణోదయం - అరుణోదయం

1. అంధకార బంధురమైన - మానవాళి జీవితాలలో
వెలుగు రేఖలు విరజిమ్మ - పశుల శాలలో జననం

2. పాపభరిత శాపపూరిత - మానవాళి హృదయాలకు
రక్షణ కార్యం జరిగించ - పశుల పాకలో జననం

## 62

కృపయు సత్యము కలిసి వెలసెను క్రీస్తురాజుగా
మహిమ రూపము మనిషి ఆయెను బాలయేసుగా
హల్లెలూయ (8)

1. ప్రవచనం పరిపూర్ణమై - కాలము సంపూర్ణమై
సకల ప్రజలకు రక్షణై - సంతస వార్తయై

2. గ్రుడ్డివారికి దృష్టియై - బాధితులకు విమోచనై
బీదలకు సువార్తయై - రక్షణ మార్గమై

3. నిత్యుడైన తండ్రియై - సత్యమున కాధారుడై
శాంతికే నిలయమై - నిత్యజీవమై

## 63

క్రీస్తు జన్మదినం - పుడమి పుణ్యదినం
మరువలేని మరపురాని మహా పర్వదినం

అ.ప. : wish you happy christmas (4)

1. యేసయ్యగా మెస్సీయగా పాకలో ఉదయించినాడు
రారాజుడే దీనుడుగా తొట్టిలో పవళించినాడు

2. ఆ యేసుని దర్శించిన నీ మది వికసించును
ఆ రాజుని పూజించిన నీ హృది పులకించును

## 64

దూత గణము పాడేను మధుర గీతము
నా నోట నిండేను స్తోత్ర గీతము

అ.ప. : సర్వోన్నత స్థలములలో దేవునికి మహిమ
ఇష్టులైనవారికి ఇల సమాధానము

1. ఘనుడు ఆశ్చర్యకరుడు - ప్రియుడు అతి సుందరుడు
దేవాదిదేవుడే దీనుడై - ఉదయించె పాకలో బాలుడై

2. నవ్వులు సొగసైన పువ్వులు - చూపులు మణిదీప కాంతులు
ఆ యేసు జననమే రమ్యము-నమ్మిన ప్రతి హృదయము ధన్యము

## 65

బెత్లెహేము ఊరిలో - పశులపాక నీడలో
ఉదయించె బాలుడు - రవికోటి తేజుడు

1. సింహాసనం విడచి - పరమసౌఖ్యం మరచి
నరులహృది భానుడై - ధరకు దిగె దీనుడై

2. మహిమరూపం మార్చి - మంటి దేహం దాల్చి
పాపశ్రమ మోయను - శాపమును బాపను

3. తండ్రి చిత్తం నెరవేర్చ - పరిశుద్ధరక్తం కార్చ
లోక ఇక్కట్లను తీర్చ - మరణశక్తిని హతమార్చ

## 66

విన్నారా ఓ అన్నలారా దూత చెప్పే ముచ్చట
కన్నారా మీ కన్నులారా పరలోక వెలుగచ్చట
కోరిన వరములు ఇచ్చేసామి కొలువు తీరి ఉన్నాడంట
ఆయన పదములు పట్టినవారికి రక్షణ కలిగిస్తాడంట

1. జనులందరికీ మహా సంతోషపు వార్తంట
లోకానికే ఇది సంబరపు దినమంట
దావీదు పట్టణమునకే ధన్యత వచ్చెనంట
పామరులమైన మనకే దరిశనమిచ్చెనంట

2. ఇన్నాళ్ళు కన్న కలలు ఈనాడు పండెనంట
మెస్సీయ చిన్న శిశువై తొట్టిలో పరుండెనంట
పొత్తిగుడ్డలే తనకు మెత్తని పరుపాయెనంట
పశులపాకయే చివరకు రాజగృహమాయెనంట

## 67

ఒక పాట మ్రోగింది వీనుల విందుగా
ఒక తార సాగింది కన్నుల పంటగా
జనులందరికీ పరమ సంతసం కలిగించే రక్షకుడు పుట్టాడని

1. చూపులో విరిసె వెన్నెల చల్లదనం
మాటలో కురిసె కమ్మని కరుణరసం
శతకోటి దీపాల కాంతులు వెదజల్లే
సుత యేసుక్రీస్తు పుట్టాడని

2. రాజ్యాలనేలే రారాజు ఆ ప్రభుడు
పూజింపదగిన బలవంతుడగు విభుడు
పాపాలనే బాపి నిత్యము తోడుండే
కాపరిగా ఇలపుట్టాడని

**68** పరవశించి పాడనా పరమ శిశువు జన్మను
శిరమువంచి వేడనా సిరుల బాలయేసును
హాలేలూయా హాలేలూయా (2)

1. కరములు జోడించి విరిగిన హృదయముతో వరసుతునికి పూజచేయనా
పరలోకము వీడిన ఆ వరదుని ప్రేమను మరువకనే తలపోయనా

2. ధరణీతలముపై నరుడై జన్మించిన పరమాత్ముని మదిని నిల్పనా
కరుణలు కురిపించు ఆ కారణజన్ముని నిరతము ఇలనే చాటనా

**69** వచ్చింది వచ్చింది క్రిస్మస్ పండుగ వచ్చింది
ఇచ్చింది ఇచ్చింది ఎనలేని ఆనందం ఇచ్చింది

1. మా యింటి ముందున్న క్రిస్మస్ చెట్టు జ్ఞానుల కానుక గుర్తు తెచ్చింది
గజగజ వణికించే ఈ సాయంకాలం గొల్లల సందడి మాకు పంచింది

2. గణగణమంటు మోగే గంట యేసయ్య పూజకు మమ్ము పిలిచింది
ఆకాశంలో వెలిగే ఓ తార పరిశుద్ధ రాత్రిని మదిలో నిలిపింది

**70** మహోన్నతుడైన దేవుడు - మహిమరూపుడు
మహిలోని జనులపై తన ప్రేమచూపెను
ప్రియకుమారుడు యేసయ్యను ఈలోకమునకు పంపెను
మానవాళి జీవితాలలో వెలుగు నింపెను

1. ఆదియందే ఉన్న వాక్యం - దేవునియొద్ద ఉన్నవాక్యం
దేవుడై యున్నట్టి వాక్యం - ప్రేమయై యున్నట్టి వాక్యం
మనుష్య రూపమును కృపా సత్యమును
ధరించుకొని నరుల మధ్యను నివసించను జనియించెను

2. బంధకములలో ఉన్నవారికి విడుదలను ప్రకటించుటకును
భారభరిత ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును ధరింపజేయను
సువర్తమానమును దీనులకందించను
దేవుని అభిషేకమును పొందెను - దైవాత్మతో ఉదయించెను

**71** గగన వీధిలో గళములెత్తి గీతికలు పాడి
ఘనుడు యేసుని జన్మచాటిరి దూతలు కూడి

1. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును
అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టబడును
నిత్యము మనకతడు తోడుగా నుండును
అనెడి ప్రవక్తల పలుకులు నెరవేరెనిలయనుచు

2. ఏలయనగా మనకొరకు ఒక శిశువు జనియించును
రాజ్యభారము అతని భుజముల మీదనే యుండును
నీతితో న్యాయముతో అతడు పాలించును
అనెడి ప్రవక్తల పలుకులు నెరవేరెనిలయనుచు

**72** పాపులమైన మమ్మును బ్రోవ పరమునుండి దిగివచ్చిన యేసూ
పరిమళించె నీ రాకతో ఈ భువి - పరమపితా వందనమిదిగో

1. సర్వసృష్టిని తిలకించగను - సూర్యచంద్రులను పరికించగను
నరుడనైన నా యెడల నీవు కృప చూపుటకు ఎంతటి వాడను

2. బీదలను ఆదరించగను - గ్రుడ్డివారికి చూపునివ్వగను
మానవ రూపము దాల్చినదేవా - మహికి రక్షణ తెచ్చితివయ్యా

3. ధరణిలోని ప్రేమలన్నియును -స్వార్థముతోనే నిండియుండును
ఏ మంచిలేని నాకొరకై ఇలకు దీనుడవై దిగిన నీ ప్రేమ శాశ్వతం

**73** కళ్యాణం కమనీయం - ఈ సమయం అతి మధురం

అ.ప. : దేవా రావయ్యా - నీ దీవెనలీవయ్యా

1. ఏదెను వనమున యెహోవ దేవా మొదటి వివాహము చేసితివే
ఈ శుభ దినమున నవ దంపతులను నీ దీవెనలతో నింపుమయా

2. కానా విందులో అక్కర నెరిగి నీళ్ళను రసముగ మార్చితివే
కష్టములలో నీవే అండగనుండి కొరతలు తీర్చి నడుపుమయా

3. బుద్ధియు జ్ఞానము సంపదలన్నియు గుప్తమైయున్నవి నీ యందే
ఇహపరసుఖములు మెండుగ నొసగివ ఇల వర్ధిల్లగజేయుమయా

## 74

ఈ పరిణయ శుభవేళ స్వాగతం
నవ వరుడా (వధువా) స్వాగతం
సంధించను నీ సతిన్ (పతిన్) - అందుకొనుమా స్వాగతం

1. దివ్యమైన స్నేహ బంధం అలరించగా
నవ్యమైన ప్రేమ గీతం పలికించగా
మరువక తండ్రి మాట మదినుంచగా
వరుడగు క్రీస్తు బాట పయనించగా
మరుమల్లెలు పలికాయి స్వాగతం
కలగాలని దీవెనలు స్వాగతం

2. కాలు మోపు ఇంటిలోన మణిదీపమై
మేలు చేసి తృప్తినొందు గుణశీలియై
భర్తకు విలువనిచ్చు వినయ మూర్తియై
కర్తకు మహిమ తెచ్చు సిలువ శక్తియై
విరజాజులు పలికాయి స్వాగతం
వెలగాలని ఈ ధరలో స్వాగతం

## 75

గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చెను ..... రండి

1. సర్వాధికారియు సర్వోన్నతుండైన
మన తండ్రిని ఘనపరచి మనముత్సహించెదము

2. సిద్ధపడెను వధువు సుప్రకాశముగ
నిర్మల వస్త్రములతో నలంకరించుకొనెన్

3. పరిశుద్ధుల నీతిక్రియలే యా వస్త్రములు
గొర్రెపిల్ల రక్తములో శుద్ధి నొందినవారు

4. తెల్లని గుర్రముపై కూర్చుండినవాడు
నమ్మకమై యున్నట్టి పెండ్లి కుమారుండు

5. దేవుని వాక్యమును నామము గలవాడు
రక్తములో ముంచిన వస్త్రమునే ధరించె

6. పరలోక సేనలు తెల్ల వస్త్రములతో
తెల్ల గుర్రములెక్కి వెంబడింతురు ప్రభుని

7. ప్రేమించి సంఘముకై ప్రాణంబునిడె ప్రభువు
పరిశుద్ధ పరచుట కొరకై తానప్పగించుకొనెన్

8. శ్రీయేసు క్రీస్తుండే సంఘంబునకు శిరస్సు
వాక్య ఉదకముతోడ శుద్ధిపరచుచుండె

9. యెహోవా రాజ్యములో భూలోకవాసులు
సంతోష హృదయములతో తేజరిల్లుదురు

10. దేవా ఈ కార్యమును నెరవేర్చితివి నీవే
నిత్యమును నీ మహిమ పాడెదం హల్లెలూయా

- Traditional

## 76

కురిసింది నవ్వుల వాన - వివాహ శుభ సమయాన
నాలో కలిగె సందడి - నాలో కదిలె సవ్వడి
హృదయాలు స్పందించె వేళ - ఈ వేళ

1. కోయిలమ్మ పాడె కమ్మనైన ఏదో రాగం
దాగెనమ్మ సిగ్గు దొంతరల్లో ఏదో భావం
ఒంటరి జీవితం జంటగ మార్చెనే
ఇరు హృదయాలను ఒకటిగ కూర్చెనే
దేవుడే కలిపిన బంధం - వీడిపోని అనుబంధం

2. గోరుమామిడమ్మ పూచెనమ్మ అనురాగం
మరువకూడదమ్మ చేసుకున్న ఈ ప్రమాణం
వాక్యపు వెలుగులో బ్రతుకులు పండగా
దేవుడు తోడుగ మీతో నుండగా
సాగేటి ఈ బంధం - వీగిపోని అనుబంధం

**77** యెహోవా కట్టిన ఇల్లు ఇది - మహోన్నతుడు నిర్మించినది
మధురమై శ్రేష్ఠమై - మరువరాని బంధమిది

1. ఒంటరి బ్రతుకులు మరవాలని - జంటగ సతతం నిలవాలని
ఒకటిగ చేతులు కలపాలని - అన్యోన్యతతో మెలగాలని

2. లోక వాంఛలు విడవాలని - వాక్య కాంతిలో నడవాలని
దేవుని దయలో ఎదగాలని - జ్యోతులుగ ఇల వెలగాలని

**78** వివాహమన్నది పవిత్రమైనది
ఘనుడైన దేవుడు ఏర్పరచినది

1. ఎముకలలో ఒక ఎముకగా - దేహములో సగ భాగముగా
నారిగా సహకారిగా - స్త్రీని నిర్మించినాడు దేవుడు

2. ఒంటరిగా ఉండరాదని - జంటగా ఉండ మేలని
శిరస్సుగా నిలవాలని - పురుషుని నియమించినాడు దేవుడు

3. దేవునికి అతి ప్రియులుగా - ఫలములతో వృద్ధి పొందగా
వేరుగానున్న వారిని - ఒకటిగ ఇల చేసినాడు దేవుడు

**79** ఓ సోదరా అందుకో - ఈ స్వాగత కుసుమాంజలి
మేలు దొరికె నేడు చూసుకో - నీ జీవితం పండించుకో

1. తల్లిదండ్రుల విడచి తన ఇంటిని మరచి
నీతోనే లోకమై జీవించగా
కలకాలం ఈ ధరలో నీతో నడువ
నీ ముందర నిలిచే సతి చేయి అందుకో

ఓ సోదరీ అందుకో - ఈ స్వాగత కుసుమాంజలి
వెలుగుతో నిన్ను నింపుకో - నీ జీవితం పండించుకో

2. పుట్టినింటి ఘనత తరతరములు నిలువ
నీ భర్త గౌరవం కాపాడగా

అణుకువతో మెలుకువతో ఇంటిని తీర్చ
వినయముతో నీ పతికి అర్పించుకో

3. పరలోక సైన్యం తిలకించుచుండ
పరిశుద్ధుల సంఘం ప్రార్థించగా
అనురాగం ఐక్యతతో జత కమ్మని
పలికింది ప్రకృతి ఈ స్వాగతం

## 80

దేవర నీ దీవెనలు - ధారాళముగను వీరలపై
బాగుగ వేగమే దిగనిమ్ము - పావన యేసుని ద్వారగను

1. దంపతులు దండిగ నీ ధాత్రిలో వెలయుచు సంపదలన్
సొంపుగ నింపుగ పెంపగుచు సహింపున వీరు సుఖించుటకై

2. ఈ కవను నీ కరుణన్ ఆఖరు వరకును లోకములో
శోకము లేకయె ఏకముగా బ్రాకటముగను జేకొనుము

3. ఇప్పగిది నెప్పుడును గొప్పగు ప్రేమతో నొప్పుచు దా
మొప్పిన చొప్పున దప్పకను మెప్పుగ బ్రతుకగ బంపు కృపన్

4. తాపములు పాపములు మోపుగ వీరిపై రాకుండగా
గాపుగ బ్రాపుగ దాపునుండి యాపదలన్నియు బాపుచును

5. సాధులుగన్ జేయుటకై శోధనలచే నీవు శోధింపగా
గదలక వదలక ముదమున నీ పాదము దాపున బాదుకొనన్

6. మెండుగ భూమండలపు గండములలో వీరుండగను
తండ్రిగ దండిగ నండనుండి వెండియు వానిని ఖండించవే

7. ఇద్దరు వీరిద్దరును శుద్ధులై నిను సేవించుటకై
శ్రద్ధతో బుద్ధిగ సిద్ధపడన్ దిద్దుము నీ ప్రియ బిడ్డలుగన్

8. వాసిగ నీ దాసులము చేసిన ఈ మొరల్ దీసికొని
మా సకలేశ్వర నీ సుతుడౌ యేసుని పేరిట బ్రోవుమాయెన్

రచన : **అల్లూరి పెదవీరాస్వామి**

**81** మమతానురాగాలే మాలలుగా - సమతానుబంధాలే ఎల్లలుగా
కట్టబడిన కాపురం - అనురాగ గోపురం
ఈ పరిణయం - యెహోవా నిర్ణయం

1. వరుడైన క్రీస్తు వధువైన సంఘమును
ఎంతగానో ప్రేమించి ప్రాణమునే అర్పించె
అటువలెనే పురుషుడు కూడా తన స్వంత దేహమువోలె
భార్యను ప్రేమించ వలెనని యేసయ్య ఏర్పరచినది

2. కుమారుడు క్రీస్తు శిరస్సైన తండ్రికి
అన్నివేళలందు విధేయత చూపె
అటువలెనే స్త్రీ కూడా శిరస్సైన పురుషునికి
అన్నిటిలో విధేయురాలిగ ఉండునట్లు ఏర్పరచినది

**82** కళ్యాణవేడుక - రమణీయ గీతిక - శుభప్రద ఆశాదీపిక
సుమధుర స్వరమాలిక - క్రీస్తు సంఘ ప్రేమకు జ్ఞాపిక
నూతన జీవిత ప్రారంభ వేదిక

1. వివాహ వ్యవస్థను చేసిన దేవుడు
మొదటి వివాహము జరిగించినాడు
సంఘ వధువుకై ప్రాణమిచ్చిన ప్రియుడు
ఈనాటి పెళ్ళికి కారణభూతుడు
కడపటి పెళ్ళికి ఆయనే వరుడు

2. ఒకరికి ఒకరు సహకారులుగా
సంతోషముతో ఇల జీవించగా
సంతానముతో దీవించబడగా
సహవాసములో సంతృప్తి చెందగా
పరిశుద్ధుడే కలిపె ఇరువురిని ఒకటిగా

3. కిలకిల రవళుల వీణెలు మ్రోగెను
ఆనందలహరుల సందడి సాగెను

పరలోక దూతల సంతోషగానాలు
బంధుమిత్రుల అభినందన మాలలు
ఆ జంట కనులలో వెలిగే కాంతులు

**83** మానవుల మేలు కొరకు జ్ఞానియైన దేవుడు
మానుగ కళ్యాణ పద్ధతి మహిని నిర్ణయించెగా

1. కానాయను ఊరిలో మన కర్త చూచె పెండ్లిని
పానముగను ద్రాక్షారసము దానమొసగె ప్రీతిని

2. యేసూ వీరిద్దరిని ఏకముగా జేయుమీ
దాసులుగను జేసి వీరి దోషము లెడబాపుమీ

3. కర్తా వీరలకు భార్యా భర్తల ప్రేమంబును
పూర్తిగ నీవిచ్చి వీరి పొందుగాను నడుపుమీ

4. భక్తియు విశ్వాస ప్రేమలు భావమందు వ్రాయుమీ
ముక్తి సరణి వెదక వీరి భక్తి మిగుల జేయుమీ

**84** ఐక్యపరచుమయ్యా ఈ వధూవరులను
సౌఖ్యమిచ్చికాయుము నవ దంపతులను
మధుర ప్రేమలో మనసులు కలువ
హృదయ సీమలే ఒకటిగ నిలువ
నీ దీవెనలే పంపుమా

1. ఆనందముతోడదుఃఖమునే గెల్వ-చిరునవ్వుతోడ కష్టముల నోర్వ
సంసారనావను సరిగా నడిపించ
నీవే సహాయమీయుమా

2. ప్రార్థనా జీవితము సమాధానము-భక్తి విశ్వాసము నీతి న్యాయము
నీవు చూపిన కనికరం - నీవు నేర్పిన సాత్వికం
అనుగ్రహించి నడిపించుమా

3. ఇహలోకభోగముపై మనసుంచక-పరలోకభాగ్యముపై లక్ష్యముంచగ
నీకెంతో ఇష్టులై ధరలో నీ సాక్షులై
సాగే కృప దయచేయుమా

**85** మంగళమే యేసునకు - మనుజావతారునకు
శృంగారప్రభువునకు - క్షేమాధిపతికి మంగళమే

1. పరమ పవిత్రునకు - వరదివ్య తేజునకు
నిరుపమానందునకు - నిపుణ వేద్యునకు మంగళమే

2. దురిత సంహారునకు - వర సుగుణోదారునకు
కరుణా సంపన్నునకు - జ్ఞానదీప్తునకు మంగళమే

3. సత్య ప్రవర్తునకు - సద్ధర్మశీలునకు
నిత్య స్వయంజీవునకు - నిర్మలాత్మునకు మంగళమే

4. యుక్త స్తోత్రార్హునకు - భక్త రక్షామణికి
సత్య పరంజ్యోతియగు - సార్వభౌమునకు మంగళమే

5. పరమపురి వాసునకు నరదైవ రూపునకు
పరమేశ్వరతనయునకు - వర రక్షకునకు మంగళమే

రచన : **పురుషోత్తమ చౌదరి**

**86** కొనియాడబడును యెహోవాయందు భయభక్తులు గల వనిత
తనవారికైనా పగవారికైనా పంచును సమత మమత

1. ప్రతి పరిస్థితిని ప్రేమతో భరించగలిగిన ఓర్పు
ప్రతికూలతను అనుకూలముగా మార్చేటి నేర్పు
కలిగిన భార్య ఇంటికే దీపము
సంఘమనే ఆ వధువునకు నిజమైన రూపము

2. తండ్రివలె ఓదార్చి తల్లివలె సేదదీర్చి
మిత్రునివలె భర్తకు ఎపుడు తోడుగ నిల్చును

దైవజ్ఞానముతో కుటుంబమును నడుపును
రాబోవు వాటి గూర్చి నిశ్చింతగా నుండును

3. బ్రతుకు దినములన్నియును భర్తకు మేలే చేయును
దీనులకు దరిద్రులకు తన చేయిచాపును
ఆహారమును తానే సిద్ధపరచును
ఇంటివారినందరిని కనిపెట్టుచుండును

**87** వచ్చింది వచ్చింది మధురమైన సమయం
తెచ్చింది నూతన కాంతుల ఉదయం
రావయ్యా వరుడా (రావమ్మ వధువా) సుస్వాగతం
నీ కోసమే ఈ స్వాగత గీతం

1. మల్లెలు పరిమళం చల్లినవేళ - అల్లరి తెమ్మెర తాకినవేళ
వెల్లువై ఆనందం పొంగినవేళ
మెల్లగ నీ పతి దరిచేరగా

2. కోయిల గానాలు వినిపించువేళ-కోరిన ఘడియలు ఎదురైనవేళ
చామంతులే పలకరించిన వేళ
చేయందుకొని సతిని స్వీకరించగా

3. పరలోక వాకిళ్ళు తెరచుకున్నవేళ-పరమాశీర్వాదాలే కురియుచున్నవేళ
మనసైన నీ వరుడు ఎదురు చూచువేళ
వినయముగా నీ ప్రియుని సంధించగా

**88** అనురాగవల్లి - మా యింటి జాబిల్లి
మధురమైన నీ పెళ్ళి - మా కంటివెలుగు ఓ తల్లి

1. అణుకువ అనురాగముతో అందరి మన్నన పొందాలి
ఆదర్శగృహిణివై నీ యింటిని ఆనంద గృహముగా తీర్చాలి
ఆత్మీయ వరములు మెండుగా నీ ముంగిట వర్షించాలి
నీ అక్కరలన్నీ తీరాలి

2. కలిమి లేములలో కృంగక కరములు జోడించి వేడాలి
కరుణామయుని కనికరం కలకాలం నీకుండాలి
కన్నవారింటి గౌరవం కలకాలం కాపాడాలి
నీ యింటిపేరు నిలపాలి

**89** అవధులు లేని ఆనందం వెల్లువగా పొంగిన రోజు
ఉరకలు వేసే ఉత్సాహం ఉల్లమునే నింపిన రోజు
ఇది నీ పుట్టినరోజు - మనసైన వేడుక రోజు
Happy birthday to you (2)

1. గడచిన సంవత్సరములుగాచిన దేవుని స్తుతియించాలి
ఎడబాయక నిను కాపాడిన ప్రభు ప్రేమను మదినుంచాలి
ఆయన చేసిన మేలుల బట్టి కృతజ్ఞత చూపించాలి
జీవితమంతా యేసుని కొరకు సాక్షిగ జీవించాలి
Many greetings to you (2)

2. రాబోయే వత్సరములు కృపయు క్షేమం నీతో రావాలి
ఈలాటి పుట్టినరోజులు నీవెన్నో చేసుకోవాలి
నీదు జీవితం అనేకులకు దీవెనకరమై సాగాలి
నీ గృహమే స్వర్గముగా ధరలో సిరులతో తులతూగాలి
May God bless you dear (2)

3. అడుగు పెట్టిన ప్రతి స్థలములో ఆశీర్వాదం కలగాలి
మొదలుపెట్టిన పనులన్నిటలో విజయముతో వెలగాలి
ఉన్నతమైన శిఖరాలెన్నో నీ వధిరోహించాలి
చదువులు పదవులు వ్యాపారములో వృద్ధిని సాధించాలి
Happy long life to you (2)

**90** ముద్దు మురిపాల చిన్నారి నాన్నా-సద్దుచేయకే నా చిట్టికన్నా
ఈ మాట వింటే మదిని దాచుకుంటే
నీ జీవితంలో సిరుల పంటే - ఆనందం కలకాలం నీవెంటే
జోలాలీ లాలీ జోలాలీ (2)

1. తల్లిదండ్రులను గౌరవించి - తనవారినెల్లను ప్రేమించి
శత్రువులను సయితము క్షమించి - పరిచారకుడుగా జీవించి
దేవాదిదేవుడే అత్యంత దీనుడై
ఎంతో తగ్గించుకొని మాదిరి చూపించెను
ఆ యేసుని అడుగులలో నడవాలి నిరతం
ఆ క్రీస్తుని బోధలలో పెరగాలి సతతం - జోలాలీ లాలీ జోలాలీ (2)

2. దేవుని ఉపదేశమును మరువక-దయను సత్యమునెన్నడు విడువక
బుద్ధి వివేచనకై వెదకిన - భయభక్తులు యేసునియందుంచిన
సుఖజీవము కలిగి ధరలో జీవింతువు
దేవుని దృష్టిలో నీవు కృప సంపాదింతువు
నిజమైన జ్ఞానానికి యేసే ఆధారం
పరలోకం చేరేందుకు ఏకైకమార్గం - జోలాలీ లాలీ జోలాలీ (2)

**91** నీవున్న నా గృహము - ఆనంద నిలయము
నాకున్న ఈ సర్వము - ప్రభు నీవిచ్చిన స్వాస్థ్యము

అ.ప. : ప్రభు స్తుతియించెదన్ - నిను ప్రణుతించెదన్
నేనూ నా యింటివారితో

1. నీవే గృహమును కట్టనిచో పనివారి ప్రయాస వ్యర్థమే
నీవే కరుణ చూపనిచో అనుభవించుట అసాధ్యమే

2. నీవే కావలి కాయనిచో మేల్కొనియుండుట వ్యర్థమే
నీవే తాలిమి చూపనిచో జీవించుట ఇల అసాధ్యమే

3. నీవే కృపగల దేవుడవు - మేలులతో తృప్తి పరచెదవు
నీవే సర్వసమర్థుడవు - సమృద్ధితో నను నింపెదవు

**92** నలుగేయరే అమ్మలార - నలుగురు జేరి ప్రేమమీర
మన ప్రభువును మదినుంచుకొని
మనస్సున సంతోషం నింపుకొని

1. ఇంతులు మీరందరు చేరి చేమంతులు చేత బట్టండి
మల్లెలు దండలుగాకూర్చి పెళ్ళికూతురి సిగలో జుట్టండి
అందమైన ఆ మోములో సిగ్గులు చూడండి
చందమామ ప్రతిబింబమని పాటలు పాడండి

2. తైలము దండిగ రాసి తలస్నానము చేయించండి
అగరు గంధము పూసి పెళ్ళికళను తెప్పించండి
పల్లకిలోని ప్రియురాలి ఊసులె చెప్పండి
అల్లరిగా సాగే కథల ముడులే విప్పండి

3. మేని ఛాయ మెరవంగ మంచి పసుపు రాయండి
సువాసనలు విరియంగ అత్తరు పన్నీరు జల్లండి
వరుని ముందు నిలవంగ సిద్ధము చేయండి
ప్రియునితో చేయి కలపంగ అక్షింతలు వేయండి

# 93

1. యెహోవా ఆశీర్వాదము నీమీద నుండును గాక
యెహోవా యెక్క ప్రసన్నత నీపైన నిలుచును గాక
యెహోవా సీయోనులోనుండి నిన్ను ఆదుకొను గాక
యెహోవా దేవుని నామము నిన్నుద్ధరించు గాక
యెహోవా నీ ప్రాకారములో నెమ్మది కలిగించును గాక
యెహోవా నీ నగరులలో క్షేమమునుంచును గాక

2. యెహోవా నీదు దహనబలులు అంగీకరించును గాక
యెహోవా నీ నైవేద్యములు ఆఘ్రాణించును గాక
యెహోవా నీ కోరికను సిద్ధింప జేయును గాక
యెహోవా నీ ఆలోచన సఫలము చేయును గాక
యెహోవా ఆపత్కాలమందు నీ కుత్తరమిచ్చును గాక
యెహోవా పరిశుద్ధ స్థలమునుండి సహాయము చేయును గాక

3. యెహోవా నీ శ్రమలన్నిటినుండి నిను విడిపించును గాక
యెహోవా నీ భయములనుండి నిను తప్పించును గాక
యెహోవా సన్నిధికాంతి నీపై ఉదయింపజేయును గాక
యెహోవా తన ముఖకాంతి నీపై ప్రకాశింప జేయును గాక
యెహోవా తన దయచేతనే నీ కొమ్ము హెచ్చించును గాక
యెహోవా ప్రభావ గౌరవము ధరింపజేయును గాక

4. యెహోవా తన దండముతో నిన్నాదరించును గాక
యెహోవా నీ శత్రువు ఎదుట భోజనమేర్పరచును గాక
యెహోవా తెగులేమి రాకుండా నిన్ను కప్పును గాక
యెహోవా నీ రాకపోకలలో నిను కాపాడును గాక
యెహోవా కలిమి సంపదతో నిన్ను దీవించు గాక

5. యెహోవా దీర్ఘాయువును నీకు దయ చేయును గాక
యెహోవా మేలుతో నీ హృదిని సంతృప్తి పరచును గాక
యెహోవా నీ కష్టార్జితము అనుభవింప జేయును గాక
యెహోవా రక్షణ వస్త్రముతో అలంకరించును గాక
యెహోవా నిత్యము నీమీద సమాధానముంచును గాక
ఆమెన్ (8)

**94** మమతలు నిండిన రూపమా - వెలుగులు చిందే దీపమా
తేనియ కమ్మదనం - వెన్నెల చల్లదనం
కలబోసి విరిసిన దేవుని బహుమానమా

1. మాతృత్వం ఏ స్త్రీకైనా మురిపించు ఒక వరం
ఏ వేదన బాధలనైనా మరిపించు శిశువు స్వరం
ఎన్నాళ్ళు దాగిన స్వాప్నమో - ఎన్నేళ్ళ ప్రార్థన ఫలమో
నీ జన్మ ఎందరికో ఇల ఆశీర్వాదం

2. నీలాంటి చిన్నలనెంతో ప్రేమించె యేసయ్య
ఏలాంటి కపటమెరుగని నీ మనసె కోరెనయ్య

బలవంతుని చేతిబాణమై - ఫలమిచ్చెడు ద్రాక్షతీగవై
వర్థిల్లు ఇలలో ఆ ప్రభుప్రేమలో

## 95

నీ మందిరం - ప్రార్థనా మందిరం
నీ తేజో మహిమ నిలుచుస్థలం - మాకెంతో క్షేమకరం

1. నీ మందిరములో నిలుచునట్లు
నీ వేర్పరచుకొనువారు ధన్యులు
నీ మందిరములో నే పచ్చని ఒలీవ చెట్టువలె ఉన్నాను

2. నీ ఆవరణములో ఒక దినము గడుపుట
వేయి దినములకన్నా శ్రేష్టము
నీ మందిరములోని మేలుచేత మేము తృప్తి పొందుచున్నాము

3. నీ నివాసమెంతో రమ్యమయా
నీ సన్నిధి మాకెంతో ఇష్టమయా
నీ మందిరములో ప్రజలయెదుట మా మ్రొక్కుబళ్ళు చెల్లించెదము

## 96

మధురం ఈ సమయము - హృదయం ఉప్పొంగెను
మన బ్రతుకులో మరో ఏడు గడచిపోయెను
తన రెక్కల నీడలో ప్రభు మనలగాచెను
Happy new year - (4)

1. సిరిగలవారెందరో - బలమున్న మరెందరో
మరి కానరాకుండా ధరను విడిచిపోయిరి
కాదు కాదు మన ఘనత - కేవలమిది తనదు కృప
మనలనింక ఊపిరితో మహిలోనుంచెను

2. లెక్కలేమి ఆపదలు - చుట్టుకున్న వేళలలో
చక్కనైన జ్ఞానమిచ్చి చిక్కులన్ని బాపెను
విడువలేదు ఏ క్షణము - మరువలేదు ఏ దినము
దీవెనలెన్నో కృపతో మనకు పంచెను

**97** ఎంతో నమ్మదగిన దేవుడవు నీవు
సంతోషమునకే కారణభూతుడవు
కొంతైనా కునుకవు నా చేయి వీడవు
వింతైన ప్రేమతో నన్నాదరించుదువు

1. లోకులంతా ఏకమై నను వెలివేసినా
శోకమెంతో భారమై నను కృంగదీసినా
నీవు నాలో ఉన్నావని నన్ను నడిపిస్తున్నావని
ఎరిగి ధైర్యము పొంద నాకు శక్తినీవయ్యా

2. మరణపాశము మమ్ము చుట్టి ఏడిపించినా
మాకు ప్రియులే మమ్ము విడిచి నిన్ను చేరినా
మరల వచ్చి మమ్ము లేపి పరమునకు కొనిపోతావని
నిరీక్షణతో దుఃఖపడకుండగజేయుమయ్యా

**98** ఎందుకయ్యా యేసయ్యా నాపై ఇంత ప్రేమ
పాపిని నాకొరకు నీకు ఏల సిలువ శ్రమ

1. శ్రీమంతుడవు సిరికే రాజువు
ప్రార్థించినంతనే కృప చూపువాడవు
కడుదీనుడవై మరియ సుతుడవై
పశుల శాలలో జన్మించినావా - నాకై ఇంత తగ్గించుకున్నావా

2. న్యాయము జరిగించు శాసనకర్తవు
న్యాయాధిపతిగా రానున్నవాడవు
లోకాధికారుల తీర్పుకు తలవంచి
దొంగల నడుమ మరణించినావా-నాకై ఇంత తగ్గించుకున్నావా

**99** తెల్లగ తెలవారకముందే - తొలి కోడి కూయకముందే
లేచినాడే యేసుదేవుడు
సమాధిగుండె చీల్చినాడే మృత్యుంజయుడు

1. ఈ గుడిని పడగొట్టమన్నాడే
మూడు రోజుల్లో లేపుతానన్నాడే
తన దేహము గూర్చి ఈ మాట చెప్పినాడే
మాట తప్పనివాడు చేసి చూపినాడే

2. స్త్రీలు సుగంధాలు సిద్ధపరచినారే
యేసు దేహానికి పూయాలని తలచినారే
తిరిగిలేస్తానన్న యేసుమాట మరచినారే
ఖాళీ సమాధిని చూచి నిజమునెరిగినారే

**100** చాచిన చేతులతో ఎదురు చూచుచుండెను
వేచిన నీ తండ్రి కనులు నిదుర ఎరుగక యుండెను

అ.ప. : ఓ చిన్నితనయా - నీకిన్ని శ్రమలేలనయా
నీ తండ్రి ప్రేమను గనవా - నీ యింటికే తిరిగి రావా

1. పనివారు సయితం నీ తండ్రి ఇంట
రుచియైన అన్నం తినుచుండగా
కనికరము చూపే వారెవరు లేక
శుచిలేని పొట్టుకై ఆశింతువా

2. నీ క్షేమమును కోరు నీ తండ్రినొదిలి
ఆ క్షామ దేశమున జీవింతువా
విస్తార ఆస్తిపై అధికారమును విడిచి
కష్టాల బాటలో పయనింతువా

3. పరిశుద్ధ తండ్రికి ప్రియ సుతునివై యుండి
పందులతో నీకు సహవాసమా
ఏర్పరచబడిన యువరాజువై యుండి
పనికిమాలినవారితో స్నేహమా

**101** వెలిగింది గగనం ఒక వింత తారతో
మురిసింది భువనం ప్రభు యేసురాకతో
పులకించె ప్రకృతి - పలికించె ప్రస్తుతి
Happy Happy Christmas
Merry Merry Christmas

1. రాజులరాజు ప్రభువుల ప్రభువు భువికేతెంచెనని
భూజనులకు బహుమానముగా ఇలలో జనియించెనని
పరమోన్నతుని ప్రసన్నత ఈ జగతిలో నిండెనని
వరసుతుడేసుని నవ్వుతో పశువుల పాకయె పండెనని

2. దీనులగాచే దైవకుమారుడు పరమును వీడెనని
మనుష్యకుమారుడై కన్య మరియ వడిలో పరుండెనని
పాపుల బ్రోచే రక్షకుడు యేసయ్యగ వచ్చెనని
కాపుదలిచ్చే ఇమ్మానుయేలు వెలుగును తెచ్చెనని

**102** ఎంతటివాడను నేను యేసయ్యా
కొంతైనా యోగ్యుడను కానయ్యా
ఇంతగ నను హెచ్చించుటకు
ఈ స్థితిలో నన్నుంచుటకు

1. ఐశ్వర్యము గొప్పతనమును కలిగించు దేవుడవీవే
హెచ్చించువాడవును బలమిచ్చువాడవు నీవే
అల్పుడను మంటి పురుగును నన్ను ప్రేమించినావు
ప్రాణమును నీ సర్వమును నాకొరకై అర్పించినావు

2. నిను వెంబడించువారిని - నిజముగ సేవించువారిని
నీవుండే స్థలములలో నిలిచే నీ సేవకుని
ఎంతో ఘనపరచెదవు - ఆశీర్వదించెదవు
శత్రువులకంటె ఎత్తుగా అతని తలను పైకెత్తెదవు

3. వినయముగల మనుష్యులను వర్ధిల్లజేసెదవు
గర్విష్టుల గర్వమునణచి గద్దెనుండి దించెదవు
మాదు ఆశ్రయ దుర్గమా - మేమంతా నీవారమే
మా శైలము మా కేడెమా - మాకున్నదంతా నీ దానమే

**103** మానసవీణను శృతిచేసి - మనసు నిండా కృతజ్ఞత నింపి
గొంతెత్తి స్తుతిగీతములే పాడవా
వింతైన దేవుని ప్రేమను నీవిల చాటవా

1. వేకువనే పక్షులు లేచి స్తుతి కేకలు వేయవా
సాయంసమయాన పిచ్చుకలు దేవుని కీర్తించవా
స్తుతి చేయుట క్షేమకరం - ఘనపరచుట మేలుకరం
దేవుని ఉపకారములకై సదా కీర్తించుట ధన్యకరం

2. శ్రమలతో తడబడితే ప్రార్థనతో సరిచేయి
దిగులుతో శృతి తగ్గితే నమ్మికతో సాగనీయి
మనమే జగతికి వెలుగిస్తే - విశ్వాసగళాలు కలిస్తే
స్తుతిధూపం పైపైకెగసి దీవెనలే వర్షింపవా

**104** కొంతసేపు కనబడి అంతలోనే మాయమయ్యే
ఆవిరివంటిదిరా ఈ జీవితం - లోకానకాదేదీ శాశ్వతం

అ.ప. : యేసే నిజదేవుడు - నిత్యజీవమిస్తాడు
మరణమైన జీవమైన నిన్ను విడువడు

1. ఎదురౌతారెందరో నీ పయనంలో
నిలిచేది ఎందరు నీ అక్కరలో
వచ్చేదెవరు నీతో మరణము వరకు
ఇచ్చేదెవరు ఆపై నిత్యజీవము నీకు

2. చెమటోడ్చి సుఖము విడిచి కష్టములోర్చి
ఆస్తులు సంపాదించిన శాంతి ఉన్నదా
ఈ రాత్రే దేవుడు నీ ప్రాణమడిగితే
సంపాదన ఎవరిదగునో యోచించితివా

3. నీ శాపం తాను మోసి పాపం తీసి
రక్షణ భాగ్యం నీకై సిద్ధము చేసి
విశ్రాంతి నీయగా నిన్ను పిలువగా
నిర్లక్ష్యము చేసిన తప్పించుకొందువా

**105** కరుణామయుని కడవరి పిలుపు
కృపాకాలపు ఆఖరి మలుపు
తెరువు నీదు హృదయపు తలుపు
యేసుక్రీస్తుని మదిలో నిలుపు
నీకిదే మేలుకొలుపు - నీకిదే మేలుకొలుపు

1. మరియ తనయగా గొరియ పిల్లగా మొదటిసారి భువికొచ్చెను
నరుల పాపము మరణశాపము సిలువపై తను మోసెను
హింసించువారిని క్షమియించెను-దూషించుచున్నను భరియించెను
పరిశుద్ధ రక్తము చిందించెను - పాప క్షమాపణ కలిగించెను
ప్రాణము విడిచి మరణము గెలిచి రక్షణ సిద్ధము చేసెను

2. జనులందరికి న్యాయము తీర్చను తీర్పరియై
తన గొర్రెలకు బహుమానమివ్వను ప్రధాన కాపరియై
కడవరి బూర నాదముతో - వేల దూతల సమూహముతో
ఉగ్రుడై - ప్రళయ కాలరుద్రుడై
సప్త నక్షత్రధారుడై - మహా తేజస్సుతో భానుడై
యూదాగోత్రపు సింహముగా ప్రభువు వేంచేయు వేళ
సమాధులన్నీ తెరువబడి మృతులు లేచేటి వేళ
ప్రియ యేసుని సంధింతువా - విడిచిపెట్టబడి రోదింతువా
ఇదియే రక్షణ దినం - అర్పించు యేసుకు జీవితం

**106** నీ నీడలో నా బ్రతుకు గడవాలని
నీ అడుగుజాడలలో నే నడవాలని

అ.ప. : హృదయవాంఛను కలిగియుంటిని
నీ సహాయము కోరుకుంటిని

1. నీయందు నిలిచి ఫలించాలని
ఈ లోక ఆశలు జయించాలని
నీ ప్రేమ నాలో చూపించాలని
నా పొరుగువారిని ప్రేమించాలని

2. నీ సేవలో నే తరించాలని
నీకై శ్రమలను భరించాలని
విశ్వాస పరుగు ముగించాలని
జీవకిరీటము ధరించాలని

3. నీ రూపు నాలో కనిపించాలని
నా అహమంతా నశియించాలని
నీ వార్త ఇలలో ప్రకటించాలని
నీ కడకు ఆత్మల నడిపించాలని

**107** మహోన్నతుడా మా దేవా - సహాయకుడా యెహోవా
ఉదయకాలపు నైవేద్యము - హృదయపూర్వక అర్పణము

అ.ప. : నా స్తుతి నీకేనయా - ఆరాధింతునయా

1. అగ్నిని పోలిన నేత్రములు - అపరంజివంటి పాదములు
అసమానమైన తేజోమహిమ కలిగిన ఓ ప్రభువా

2. జలముల ధ్వనివంటి కంఠస్వరం - నోటను రెండంచుల ఖడ్గం
ఏడు నక్షత్రములు ఏడాత్మలు చేత కలిగిన ఓ ప్రభువా

3. ఆదియు అంతము లేనివాడా-యుగయుగములు జీవించువాడా
పాతాళలోకపు తాళపు చెవులు కలిగిన ఓ ప్రభువా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ఆమెన్ (4)

**108** నాది నాది అంటూ వాదులాట నీకెందుకు
ఏది నీది కాదు సత్యమిది ఎరుగవెందుకు
ఇహలోక ఆశలెందుకు - పైనున్న వాటినే వెదకు

1. నిన్న నీది అనుకున్నది నేడు నీది కాకపోయెనే
నేడు నీకు ముందున్నది రేపు కానరాకపోవునే
క్షణికమైనవాటికొరకు ప్రాకులాట నీకెందుకు
అక్షయ దైవరాజ్యమే నిలుచును తుదవరకు

2. నీ దగ్గర ధనముంటే నీచుట్టు మనుష్యులుంటారు
నీ లోపల బలముంటే నిను మావాడని అంటారు
నీ ధనము నీ బలగం నీ చావునాపలేవు
తప్పకుండ ఒకనాడు మట్టిలోన కలుస్తావు

3. నీకున్న గొప్ప ఖ్యాతి నిన్ను రక్షించలేదు
నీయొక్క స్వంతనీతి శిక్షను తప్పించలేదు
గడ్డిపువ్వులాంటిదేగదా ఇలలోన నీదు జీవితం
యేసయ్యకు అర్పిస్తే అవుతుందిలే సార్థకం

**109** ఎరిగియున్నానయా నీకేదీ అసాధ్యము కాదని
తెలుసుకున్నానయా నీవెపుడూ మేలు చేస్తావని
మార్పులేని దేవుడ నీవని - మాట ఇచ్చి నెరవేర్చుతావని
మారని వాగ్దానములు మాకొరకు దాచి ఉంచినావని

1. నను చుట్టుముట్టిన బాధలతో నాహృదయం కలవరపడగా
నా స్వంత జనుల నిందలతో నా గుండె నాలో నీరైపోగా
అక్కున నన్ను చేర్చుకుంటివే - భయపడకంటివే
మిక్కుట ప్రేమను చూపితివే - నను ఓదార్చితివే

2. మించిన బలవంతుల చేతినుండి తప్పించిన యేసు దేవుడా
వంచనకారుల వలలనుండి రక్షించిన హృదయనాధుడా
నిరాశలో నన్ను దర్శించితివే - ఆదరించితివే
సజీవునిగా నన్నుంచితివే - కృపను పంచితివే

**110** నా ప్రాణప్రియుడు యేసయ్య - కరుణా హృదయుడు యేసయ్య
పరలోకసుతుడు-నాకెంతోహితుడు-నమ్మదగిన నా స్నేహితుడు

1. అతిసుందరుడు - ధవళవర్ణుడు
స్తుతియింపదగిన ఘననామధేయుడు
నను ప్రేమించిన నజరేతువాడు
నాకు చాలినదేవుడు - నా హృదయపు నాధుడు
యేసయ్య నా యేసయ్య (4)

2. ఐశ్వర్యవంతుడు - దీర్ఘశాంతుడు
ఆశ్చర్యకరుడు - బహుబలవంతుడు
రుధిరము కార్చిన నిజమైన ఱేడు
ప్రాణమిచ్చిన దేవుడు - నా హృదయపు నాధుడు
యేసయ్య నా యేసయ్య (4)

**111** సాగేటి ఈ జీవయాత్రలో రేగేటి పెనుతుఫానులెన్నో
ఆదరించవా నీ జీవవాక్కుతో - సేదదీర్చవా నీ చేతిస్పర్శతో

1. సుడిగుండాలెన్నో లోకసాగరాన
వడిగా నను లాగి పడద్రోసే సమయాన
నడిపించగలిగిన నా చుక్కాని నీవే
విడిపించగలిగిన నాకున్న దిక్కు నీవే
యేసయ్యా ఓ మెస్సీయా - హల్లెలూయా నీకే స్తోత్రమయా

2. వడగాడ్పులెన్నో నా పయనంలోన
నడవనీక సొమ్మసిల్లజేసే సమయాన

తడబాటును సరిచేసే ప్రేమమూర్తి నీవే
కడవరకు నడిపే ఇమ్మానుయేలు నీవే
యేసయ్యా ఓ మెస్సీయా - హల్లెలూయా నీకే స్తోత్రమయా

3. అలలా శ్రమలెన్నో బ్రతుకు నావపైన
చెలరేగి విలవిలలాడించే సమయాన
నిలబెట్టి బలపరచే బలవంతుడ నీవే
కలవరమును తొలగించే కన్నతండ్రి నీవే
యేసయ్యా ఓ మెస్సీయా - హల్లెలూయా నీకే స్తోత్రమయా

## 112 కనికర సంపన్నుడు - కృపచూపు దేవుడు
విమోచకుడు - సహాయకుడు

అ.ప. : శ్రీ యేసు దేవుడు - శ్రీ యేసు దేవుడు

1. దోషము క్షమియించువాడు - పాపము తొలగించువాడు
ప్రేమించును - దీవించును

2. భారము భరియించువాడు - క్షేమము కలిగించువాడు
రోగమును తొలగించును

3. దీనుల మొర వినువాడు - ఆమేన్ అవుననువాడు
పాలించును - పోషించును

## 113 గళమెత్తి పాడినా - స్వరమాలపించినా
నీ గానమే - యేసూ నీ కోసమే
నీ ధ్యానమే - యేసూ నీ కోసమే

1. నశియించిపోయే నన్ను బ్రతికించినావే
కృశియించిపోయే నాలో వసియించినావే
నీ కార్యము వివరించెదన్ - నీ నామము హెచ్చించెదన్
నాకున్న సర్వమా - ఏకైక దైవమా

2. మతిలేక తిరిగే నన్ను సరిచేసినావే
గతిలేని నా బ్రతుకునకు గురి చూపినావే
నీలో అతిశయించెదన్ - నీలో ఆనందించెదన్
నాకున్న సర్వమా - ఏకైక దైవమా

3. శ్రమచేత నలిగిన నన్ను కరుణించినావే
కృపచేత ఆపదనుండి విడిపించినావే
నీ నీతిని వర్ణించెదన్ - నీ ప్రేమను ప్రకటించెదన్
నాకున్న సర్వమా - ఏకైక దైవమా

**114** యేసు నా ప్రియకాపరి - రక్షణకు నిజమైన దారి
నడిచెదను ఆయన వెంటే - నిలిపి ఆయనపై నా గురి

1. తండ్రి తనయుని ఎరిగినట్లుగా - మంచి కాపరి నన్ను ఎరుగును
పేరు పెట్టి నన్ను పిలుచును - నాకుముందు తాను నడచును

2. తండ్రి చేతిలో నేను ఉండగా - నన్నెవరూ అపహరింపలేరుగా
నిదురపోక నన్ను కాయును - దినములన్ని క్షేమమీయును

3. గొర్రెనైన నాకు జీవమీయగా - తన ప్రాణమునే బలిగా చేసెను
శాంతి జలము చెంతజేర్చును - కృపను జూపి సేదదీర్చును

**115** ఎడబాయని దేవా - ఇమ్మానుయేలు ప్రభువా
మరువక విడువక నీ జనాంగమును నిత్యము కాచెడి దేవా

అ.ప. : స్తుతులను చెల్లింతును - స్తోత్రములర్పింతును

1. నీదు మాటను లక్ష్యము చేయక ఎంతగానో విసికించినా
నీకు విరోధముగా తిరుగబడి బహుకోపము పుట్టించినా
నలువది ఏండ్లు నీ జనాంగమును ప్రేమతో కాచిన దేవా

2. నీ సహాయము మాకు లేనిచో ఎపుడో నశించియుందుము
నీదు హస్తము మాతో రానిచో మౌనములో దిగియుందుము
గడచిన ఏండ్లు నీ జనుల మమ్ము దయతో కాచిన దేవా

**116** నీ సల్లని సూపే ఓ యేసయ్యా
నా బతుకును మార్చించి మెస్సీయా
నీ మెల్లని మాటే ఓ యేసయ్యా
నను సేదదీర్చింది మెస్సీయా

1. పశుశాలలో నీ జన్మ యేసయ్యా - తగ్గింపు నేర్పింది మెస్సీయా
పరిశుద్ధ నీ నడత యేసయ్యా - మాదిరి నాకుంచింది మెస్సీయా

2. నీవు కార్చిన రక్తం యేసయ్యా - నా పాపం కడిగింది మెస్సీయా
నీవు పొందిన మరణం యేసయ్యా - నాకు జీవం పోసింది మెస్సీయా

3. నీ దేహపు గాయం యేసయ్యా - స్వస్థత కలిగించింది మెస్సీయా
నీ కలువరియాగం యేసయ్యా - కొత్తజన్మనిచ్చింది మెస్సీయా

**117** నువ్వే కావాలి యేసుకు నువ్వే కావాలి
నిను దీవించగోరిన తండ్రికి నువ్వే కావాలి
నిను హెచ్చించగోరిన రాజుకు నీ హృదయము నివ్వాలి
నీవున్న రీతిగానే - వట్టి పాత్రగానే

1. నీకున్న ధనధాన్యము అక్కరలేదు
నీదు అధికారము అక్కరరాదు
నీదు పైరూపము లెక్కలోనికి రాదు
నీదు వాక్చాతుర్యము పనికిరాదు

అ.ప. : నిన్ను నీవు తగ్గించుకొని - రిక్తునిగా చేసుకొని
విరిగి నలిగిన హృదయంతో దైవసన్నిధి చేరాలి

2. నీకున్న జ్ఞానమంతా వెర్రితనము
నీకున్న ఘనతవల్ల లేదే ఫలితము
నీ గొప్ప పనులతో ఒరిగేది శూన్యము
నీ మంచితనము ముండ్లతో సమానము

**118** నింగిలోని చందురుడా - మందగాచే ఇందురుడా
నిందలేని సుందరుడా - గంధమొలికే చందనుడా
ఓ... వెన్నెలంటి చల్లని రాజా - వెన్నలాంటి మనసు నీదయ్యా

1. ఎర్రటి ఎండ కాల్చేస్తున్నా - గాయాలు నిన్ను బాధిస్తున్నా
దాహంతో నోరు ఎండిపోతున్నా - నాలుక అంగిట అంటిపోతున్నా
ప్రేమతో పెంచి మమతలు పంచిన - నీ శ్రమ చూడలేక గుండె పగిలిన
తల్లిని శిష్యునికప్పగించి నీ బాధ్యతను నెరవేర్చినావా
ఓ... వెన్నెలంటి చల్లని రాజా - ఎంత ప్రేమమూర్తి నీవయ్యా

2. అందాలమోముపై ఉమ్మివేయగా - నీదు గడ్డము పట్టిపీకగా
యూదులరాజని అపహసించగా - సిలువ దిగిరమ్మని పరిహసించగా
అంతా సహించి మౌనం వహించి - బాధించు వారిపై ప్రేమ చూపించి
ఏమి చేస్తున్నారో ఎరుగరు క్షమించుమని ప్రార్థించినావా
ఓ... వెన్నెలంటి చల్లని రాజా - ఎంత సహనం చూపినావయ్యా

3. లేత మొక్కలాంటి నీ దేహముపై కొరడాలెన్నో నాట్యము చేయగా
మేలే చేసిన కరుణను పంచిన కాళ్ళు చేతులలో సీలలు కొట్టగా
అంతటి శ్రమలో చెంతను నిలిచి-చింతతో ఉన్న అతివలజూచి
నాకోసం ఏడ్వవలదని పలికి వారిని ఓదార్చినావా
ఓ... వెన్నెలంటి చల్లని రాజా - ఎంత కరుణామయుడ నీవయ్యా

**119** ఎంత సుందరమో ఆ పరలోకము
అంతా సువర్ణమే ఏమి చిత్రము
చేరాలనుకుంటే ఆ పట్టణము
యేసయ్యకివ్వాలి నీ హృదయము

1. కాంతి నిచ్చుటకు సూర్యుడు అవసరమే లేదు
వెన్నెలిచ్చుటకు చంద్రుడు అవసరమే లేదు
దేవుని మహిమయె అచట ప్రకాశించుచుండును
జనములు ఆ వెలుగునందు సంచరించుచుందురు

2. ఆకలి దాహము ఉండనే ఉండవు
చీకటి రోగము ఉండనే ఉండవు
ప్రభువైన దేవుడే వారితో నివసించును
కన్నీటి బిందువులను తానే తుడిచి వేయును

3. శాపగ్రస్తమైనదేది అందులో ఉండదు
అసహ్యమైనది ఏది అందులో ఉండదు
జీవగ్రంథమందు రాయబడినవారే ఉందురు
ఆయనను సేవించుచు రాజ్యమే చేతురు

**120** ఎవడండీ బాబూ వీడు - ఎంత చెప్పినా వినడు
గుప్పుగుప్పున వదిలేస్తాడు - తప్పంటే అసలొప్పుకోడు

1. తాగొద్దురా అంటే నీకు ఎవరు చెప్పారు అంటాడు
పీల్చొద్దురా అంటే ఎక్కడ రాసుందో చూపమంటాడు
దాన్ని చేసినోడే రాసిన హెచ్చరిక మరిచేడు
గుండె తూట్లు పడ్డాగాని దాన్ని మాత్రం విడువడు

2. సరదా అంటూ మొదలుపెడతాడు మల్లా దానికే బానిసౌతాడు
డబ్బులన్ని తగలబెడతాడు కోరి జబ్బులెన్నో తెచ్చుకుంటాడు
ఆరోగ్యమే క్షీణిస్తున్నా కళ్ళు మాత్రం తెరవడు
శక్తి అంతా కోల్పోతున్నా ఎంతమాత్రం వెరవడు

3. దేహమే దేవదేవుని నివాసమని మర్చిపోతాడు
పరిశుద్ధంగ ఉంచుమనే క్రీస్తు ఆజ్ఞనే లెక్కచేయడు
పాడు వ్యసనములతోనే నరకమునకు పోతాడు
యేసుక్రీస్తుని నమ్మినచో పరిశుద్ధుడు తానౌతాడు

**121** దేవుడినడ్డంబెట్టి మోసాలు చెయ్యబోకు
బైబిలు పేరు చెప్పి వేషాలు వెయ్యబోకు
ఓ..పెద్దన్నా... నా మాట వినరన్నా
ఓ.. చిన్నన్నా...ఈ మాట నిజమన్నా

1. కన్నులిచ్చినవాడు కానకుండునా
అన్యాయమైన పనులు చూడకుండునా
మనుష్యుల కళ్ళు కప్పినా దేవుని నీతి ఒప్పునా
కప్పుకొనక నీ తప్పులొప్పుకొని మెప్పును పొందుము ఇప్పటికైనా

2. దేవుని సొమ్ము నీవు దొంగిలించినా
దైవసేవ అంటూ నీ ఆస్తి పెంచినా
అన్యాయపు సిరి నిలుచునా - దేవుని శిక్ష తప్పునా
కప్పుకొనక నీ తప్పులొప్పుకొని మెప్పును పొందుము ఇప్పటికైనా

3. స్వార్థానికై వాక్యం కలిపి చెరిపినా
లాభానికై అనుకూలముగా మార్చినా
పరలోక తండ్రి ఓర్చునా - ఉగ్రత చూపక మానునా
కప్పుకొనక నీ తప్పులొప్పుకొని మెప్పును పొందుము ఇప్పటికైనా

## 122 ఎక్కరా ఓరన్నా రక్షణ పడవ - చక్కగా మోక్షానికి చేర్చేటి నావ

1. తండ్రియైన దేవుడు నిర్మించినాడురా
యేసుక్రీస్తు దేహాన్ని మలిచి కట్టినాడురా
పరిశుద్ధ రక్తంతో సిద్ధమైన పడవరా
దరిచేర్చగలిగిన ఏకైక నావరా

2. ఎందరెక్కినా దానిలో చోటుంటుందిరా
అందరిని ప్రేమతో రమ్మంటుందిరా
నిత్యజీవాన్నిచ్చే నిజమైన పడవరా
సత్యమైన మార్గాన సాగేటి నావరా

3. శాపాలు పాపాలు దానిలోకి చేరవురా
చావు భయమే అందు మరి ఉండబోదురా
శిక్ష నుండి తప్పించే మహిమగల పడవరా
అక్షయ భాగ్యమిచ్చే అనురాగ నావరా

**123** ముసలమ్మ ముచ్చట్లు కట్టిపెట్టి
పరిశుద్ధ గ్రంథాన్ని చేతబట్టి
దీక్షతో నడుముకట్టి ఇంటింటి తలుపుతట్టి
యేసయ్య ఊసే చెప్పమ్మా - ఊరకనే ఉంటే తప్పమ్మా

1. ఆ ఇంటి సంగతులన్నీ ఈ ఇంటికి మోసేవమ్మా
పొరుగింటి విషయాలన్నీ చాటింపు వేసేవమ్మా
ఇక్కడ మాటలు అక్కడ చెప్పి - మంచిని చెడుగా తిప్పి
రెచ్చగొట్టే పనులే మానమ్మా - చిచ్చుబెట్టబాకే చిన్నమ్మా

2. కల్పించిన కథలంటే చెవి కోసుకుంటావమ్మా
చెడుమాటల సభలంటే నువ్వే ముందుంటావమ్మా
విన్నదానికి కొసరువేసి - ఉన్నదాన్ని మార్చేసి
కొండాలు చెప్పవద్దమ్మా - జగడాలు పెట్టకు పెద్దమ్మా

3. మంచిగ ఉన్నోళ్ళని చూస్తే కళ్ళెర్రజేస్తారమ్మా
హెచ్చింపబడుతూ ఉంటే అపనిందలు వేస్తావమ్మా
వ్యంగ్యపుమాటల కత్తులుదూసి - చల్లగ గుండెను కోసి
గాయాలు చెయ్యవద్దమ్మా - నోటికి ఉండాలి హద్దమ్మా

**124** రాజాధిరాజా నీ ప్రసన్నత ఎంత రమ్యమయా
నీ సన్నిధానమే మోక్షమయా
నీవున్నచోటునే సౌఖ్యమయా

1. నీ ప్రేమ హద్దులేనిదయా - నీ సేవ గొప్పభాగ్యమయా
నీ తోడు శక్తికూర్చునయా - నీ నీడ సేదదీర్చునయా

2. నీ తేజం దోషహరణమయా - నీ కార్యం వింతగొలుపునయా
నీ ధ్యానం శాంతిసూత్రమయా - నీ నామం స్తోత్రపాత్రమయా

3. నీ నీతి జీవమార్గమయా - నీ ఖ్యాతి విశ్వవ్యాప్తమయా
నీ మాట స్వస్థపరచునయా - నీ పాట బుద్ధినెరపునయా

**125** నీవుండగా నాకు యేసుస్వామి
ఏమున్న లేకున్న దిగులేమి
నీతో చెలిమి కూర్చును కలిమి

1. నీ సన్నిధిలో నిలిచిన క్షణము
నాలోనుండి తొలగును భయము
నీ మందిరములో గడిపిన దినము
వేవేలకన్నను ఎంతో శ్రేష్టము

2. గాఢాంధకారంలో నే నడచినను
ఏలాంటి ఆపద కలుగనీయవు
సర్వాధిపతి సర్వోన్నతుడవు
ఏవేళనైనను నాచేయి వీడవు

**126** వస్తానని చెప్పినోడు రాకుండగ మానబోడు
సందేహాలన్నీ వీడు - యేసయ్యను రమ్మని పాడు

అ.ప. : మరనాత యేసయ్యా రావయ్యా
వేగమే నన్ను కొనిపోవయ్యా

1. ప్రవచనాలు చెప్పినట్టుగా మొదటిసారి వచ్చినాడుగా
యేసుమాటలే సత్యాలు - తప్పక నెరవేరే ఆణిముత్యాలు

2. లేఖనాలు తెలిపినట్టుగా చనిపోయి లేచినాడుగా
యేసుమాటలే సత్యాలు - తప్పక నెరవేరే ఆణిముత్యాలు

3. శిష్యులతో పలికినట్టుగా ఆత్మను పంపినాడుగా
యేసుమాటలే సత్యాలు - తప్పక నెరవేరే ఆణిముత్యాలు

**127** ఆనందపురమును చేరాలని ఆశకలిగియున్నాను
నా తండ్రిముఖము చూడాలని ఆతురపడుచున్నాను

1. నీతిసూర్యుని కాంతికొరకు నిరీక్షించుచున్నాను
కరుణశీలుని శాంతిపొంద అపేక్షించుచున్నాను

2. క్రీస్తుదేవుని ప్రసన్నతకై ఎదురుచూచుచున్నాను
యేసురాజు మహిమయందు నిలువ వేచియున్నాను

**128** స్తోత్రపాత్రుడా - పూజ్యనీయుడా
స్తుతులపై ఆశీనుడా - ప్రణుతులు చేకొనుమా

1. చెదరిన మమ్ము మందగ కూర్చ
విడిచిన తండ్రిఇంటికి చేర్చ సిలువను మోసితివా
నీ నామమును ఇల నిత్యము విడువక కీర్తింతుము

2. గోతిలోనుండి బయటకు లాగ
బండపై మమ్ము స్థిరముగ నిలుప గాయములొందితివా
నీ నామమును ఇల నిత్యము విడువక కీర్తింతుము

3. క్షయమగు మమ్ము మహిమకు మార్చ
మరణపు శాపఋణమును తీర్చ రక్తము కార్చితివా
నీ నామమును ఇల నిత్యము విడువక కీర్తింతుము

**129** ఎందాక దేవుడికోసం వెతుకులాట ఓరన్నా
నిజమైన దేవుడి గూర్చిన వివరం చెబుతా వినరన్నా

అ.ప. : యేసయ్య అందరికీ దేవుడు
సాటిరారు ఆయనకెవ్వరు

1. సూర్యచంద్రుల సృష్టిని మాటతోనే కలిగించాడు
నేలమంటినుండి మనిషిని తన రూపంలో నిర్మించాడు

2. కుంటిగుడ్డిరోగుల ముట్టి స్వస్థపరచినాడు
చనిపోయినవారినికూడా ప్రాణముతో బ్రతికించినాడు

3. పాపులరక్షించను పరము విడిచి వచ్చినాడు
పాపులకై ప్రాణంబెట్టి మరలా తిరిగి లేచినాడు

4. యేసుని నమ్ముకుంటే నిత్యజీవమిచ్చేస్తాడు
నమ్మనిచో తీర్పుతీర్చి నరకంలోకి తోసేస్తాడు

**130** ఏ మార్గములో నీవుంటివో
ఓ యువతా ఎరిగియుంటివా
యేసే మార్గం చేర్చును గమ్యం
ఆయనలో స్థిరముగా నిలిచియుండుమా

1. నీ మార్గము నీ దృష్టికి సరియైనదిగా కనిపించును
నాశనమునకే చక్కగా నిను చివరకు అది నడిపించును

2. దుష్టులతోటి సాంగత్యము మంచినడతను చెరిపివేయును
క్రీస్తుయేసుతో సహవాసము నిత్యజీవము కలుగజేయును

3. దైవవాక్యము ధ్యానించుము జ్ఞానము నీకు ప్రసాదించును
ఆజ్ఞలన్నియు అనుసరించుము మార్గమంతయు ప్రకాశించును

**131** నీ వైపు చూస్తూ నిన్నే సేవించనీ
నిన్ననుసరిస్తూ నీకై జీవించనీ
నీలోనే నను నిలిపి ఫలియించనీ
నీ సేవలో గడిపి తరియించనీ

1. నీ సహవాసము ఆనందమయము
నీ సన్నిధిలో లేదే భయము
నీ ఆలోచన నాకెంతో ప్రియము
నీయందే నా అతిశయము

నీ కృపకంటే మించినదే లేదయ్యా
నీ దయ ఉంటే చాలు కదా యేసయ్యా

2. నీ చేతికార్యము ఆశ్చర్యకరము
నీ నీతివాక్యము ఎంతో స్థిరము
నీ కనికరము ధరణికి వరము
నీ ప్రేమ నిలుచు నిరంతరము

3. నీ జీవమార్గము చేర్చును స్వర్గము
నీ కుడిహస్తము కూర్చును సౌఖ్యము
నీ నామమందే రక్షణ భాగ్యము
నీ దీవెనొందే బ్రతుకు ధన్యము

**132** ప్రయాసతో పరుగులెత్తినా - పొందాలని ఆశించినా
కరుణించు దేవా నీ కృపచేతనే
కార్యాలు నెరవేరును - కోరికలన్నీ తీరును

1. కన్నీటితో నీకు మొరపెట్టినా
ఉపవాసపు దీక్షపట్టి కనిపెట్టినా
ప్రార్థన వినుదేవా నీ కృపచేతనే
మనవులు సన్నిధిని చేరును - త్వరగా జవాబు దొరుకును

2. కుడి ప్రక్కను పదివేలమంది కూలినా
హతమార్చను శత్రువులు చుట్టు చేరినా
రక్షించు దేవా నీకృపచేతనే
అపాయములు తొలగిపోవును-క్షేమము నెమ్మదియు కలుగును

3. తెలివితేటలెన్నో ఉపయోగించినా
బలశౌర్యములన్నీ ప్రయోగించినా
దీవించు దేవా నీ కృపచేతనే
చేతిపనుల ఫలితముండును - ధాన్యముతో కొట్లు నిండును

**133** అవునంటే కాదని ఉన్నదంటే లేదని అబద్దాలతో కాలం గడిపేవా
రమ్మంటే రానని ఏమీ చెయ్యలేనని
సాకులతో తప్పించుకు తిరిగేవా
నీ బాధ్యతలను మరిచేవా - సోమరిగా బ్రతికేవా

1. ఆదివారం గుడికెళ్ళే తీరిక లేదంటావు
ఆ రోజే అన్ని పనులు చేయపూనుకుంటావు

దేవుని సమయాన్ని నీవు దొంగిలిస్తావు
దైవ కార్యాలను అశ్రద్ధ చేస్తావు
నీ పనులను దేవుడు స్థిరపరచకపోతే ఏంచేస్తావు

2. దేవునికియ్యాలంటే చెయ్యి కురచ చేస్తావు
అర్పణ వేయ్యాలంటే చిల్లర వెదికి తీస్తావు
వర్ధిల్లినకొలదీ ఇవ్వకుంటావు
పొందియు కృతజ్ఞత చూపకుంటావు
దీవించే దేవుడు కళ్ళెర్రజేస్తే ఏం చేస్తావు

3. తోటివారికైనా సువార్త చెప్పకుంటావు
సాటివాడు ఏమైతే నాకేమనుకుంటావు
నా పనికాదంటూ తప్పుకుంటావు
ఏ తలాంతు లేదంటూ వెనక ఉంటావు
యజమాని వచ్చి నిన్ను లెక్క అడిగితే ఏం చేస్తావు

**134** ఉదయించెను నాకోసం - సదయుడైన నిజదైవం
పులకించెను నా హృదయం - తలపోయగ యేసుని జన్మం

అ.ప. : సంతోషం పొంగింది - సంతోషం పొంగింది
సంతోషం పొంగి పొర్లింది

1. కలుషమెల్లను బాపను - సిలువప్రేమను చూపను
దేవుడే దీనుడై భువికి దిగివచ్చెను-ప్రేమతో మనిషికై రక్షణను తెచ్చెను

2. భీతిని తొలగించను - నీతిని స్థాపించను

3. దోష శిక్షను మోయను - త్రోవ సిద్ధము చేయను

**135** నేనున్న స్థితిలోనే సంతృప్తిని కలిగించు
ఏమున్న లేకున్న నీకొరకే బ్రతికించు

అ.ప. : కష్టాలు ఎదురైనా నా యాత్రను సాగించు
నష్టాలలోనైనా స్తుతిచేయుట నేర్పించు

1. లోకములో నీ కొరకు జ్యోతిగ నను వెలిగించు
రెండవ రాకడవరకు విడువక నను నడిపించు

2. నా దినముల పరిమాణం లెక్కించుట నేర్పించు
నా లోపల స్థిర హృదయం నూతనముగ పుట్టించు

3. సరియగు త్రోవను నడువ కట్టడలను బోధించు
సమయోచిత జ్ఞానమును దయచేసి దీవించు

**136** ఏమి తెచ్చి నిను దర్శింతునయా
ఏ రీతిగా నిను పూజింతునయా
వినయముగా నీ సన్నిధి మ్రొక్కి స్తుతియాగము చేతునయా

1. వెండి బంగారములు నీవే గదా
కొండపైని పశువులు నీ వశమే గదా
విరిగిన మనస్సు నలిగిన హృదయం నీవు కోరిన ధూపమయా

2. ప్రథమ ఫలములు నీ సేవకీయనా
దహన బలుల నైవేద్యమీయనా
సజీవయాగముగా దేహమర్పించుట నీదు దృష్టికి యుక్తమయా

3. మంచి తైలముతో అభిషేకించనా
ఎంచి కానుకలిచ్చి భజియించనా
న్యాయముగా నడచుట కనికరము చూపుట నీకిష్టమైన యాగమయా

**137** సాగిపోయిన నీడవంటివి నీ దినములు
ఎగిరిపోయే ధూళిలాంటివి ఈ బ్రతుకులు
ఎపుడు ముగియునో జీవిత పయనం
ఇపుడె కోరుకో జీవదాత శరణం

1. నిన్ను నీవే ప్రేమించుకొని - నీకై ఆస్తులు కూర్చుకొని
తినుము త్రాగుము సుఖియించుమని-నీ ప్రాణముతో చెప్పుకొని

దేవుని మరచి బ్రతుకుచుంటివా
జీవము క్షణమని ఎరుగకుంటివా

అ.ప. : ఏలనో ఈ స్వార్థపూరిత ఆట-వ్యర్థమైన ఎండమావుల వేట

2. బీదల బ్రతుకుల ఆటాడుకొని - కష్టార్జితమును దోచుకొని
అధికారములు సాధించుకొని - పదవుల పట్టిక పెంచుకొని
కీర్తి ప్రతిష్టతో వెలుగుచుంటివా
న్యాయాధిపతి తీర్పులో ఉంటివా

3. నిత్యజీవము నీకీయాలని - చిరంజీవిని చేయాలని
మరణపాత్రను తానందుకొని - నీ శాపమును పొందుకొని
మృత్యుంజయుడైన యేసుని కంటివా
ప్రేమామయుని పిలుపును వింటివా

**138** మందిరములోనికి రారండి
వందనీయుడేసుని చేరండి
కలవరమైనా - కలతలు ఉన్నా

అ.ప. : తొలగిపోవును ఆలయాన చేరను
కలుగు సుఖములు ఆ ప్రభుని వేడను

1. దేవుని తేజస్సు నిలిచే స్థలమిది
క్షేమము కలిగించు ఆశ్రయపురమిది
వెంటాడే భయములైనా - పీడని అపజయములైనా

2. సత్యము బోధించు దేవుని బడి ఇది
ప్రేమను చాటించు మమతల గుడి ఇది
శ్రమల వలన చింతలైనా - శత్రువుతో చిక్కులైనా

3. శాంతి ప్రసాదించు దీవెన గృహమిది
స్వస్థత కలిగించు అమృత జలనిధి
కుదుటపడని రోగమైనా - ఎదను తొలుచు వేదనైనా

**139** నడిపిస్తాడు నా దేవుడు - శ్రమలోనైనా నను విడువడు
అడుగులు తడబడినా - అలసట పైబడినా
చేయిపట్టి వెన్నుతట్టి - చక్కని ఆలోచన చెప్పి

1. అంధకారమే దారి మూసినా - నిందలే నను కృంగదీసినా
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యంవరకు నను చేర్చుతాడు

2. కష్టాల కొలిమి కాల్చివేసినా - శోకాలు గుండెను చీల్చివేసినా
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యంవరకు నను చేర్చుతాడు

3. నాకున్న కలిమి కరిగిపోయినా-నాయొక్క బలిమి తరిగిపోయినా
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యంవరకు నను చేర్చుతాడు

**140** మనసున్న మంచిదేవా - నీ మనసును నాకిచ్చావా
మనసు మలినమైన నాకై మనిషిగా దిగి వచ్చావా

అ.ప. : నా మది నీ కోవెలగా మలచుకోవయా
నా హృదిని రారాజుగా నిలిచిపోవయా

1. హృదయము వ్యాధితో నిండిన కపట కేంద్రము
దానిని గ్రహియించుట ఎవరి సాధ్యము
మనసు మర్మమెరిగిన మహనీయుడా
మనసు మార్చగలిగిన నిజదేవుడా

2. చంచల మనస్సాడించు బ్రతుకు ఆటను
వంచన చేసి నడుపును తప్పు బాటను
అంతరంగమును పరిశీలించు యేసయ్యా
స్థిరమనస్సుతో నీ దారిలో సాగనీవయ్యా

3. నిండు మనస్సుతో నిన్ను ఆశ్రయించితి
దీనమనస్సుతో నీకడ శిరము వంచితి
పూర్ణశాంతిగలవానిగా నన్ను మార్చుమా
తరతరములకు క్షేమము చేకూర్చుమా

**141** సజీవుడేసుని రక్తములో కడుగబడిన జనమా
సమాధి గెలిచిన దేవునిచే నాటబడిన వనమా

అ.ప. : యువజనమా - యేసులో బలపడుమా
జడియకుమా - యేసుకై పరుగిడుమా

1. జీవితకాలం స్వల్పం - యవ్వనమెంతో శ్రేష్టం
నీ యవనబలం యేసుకై వాడిన జీవితమే ఫలవంతం

2. ఆకర్షించే లోకం - ఆశల నాశనకూపం
లోకాశలను జయించుచు సాగిన చేరెదవు పరలోకం

3. దేవుని తోటయే సంఘం - పనిచేయుట నీ ధర్మం
నీ వరములను రెట్టింపు చేసిన పొందెదవు బహుమానం

**142** వేదనతో గుండె రగులుచున్నది
ఆదరణే లేక కుములుచున్నది
బాధల వలయాన చిక్కి - రోదనచే బహుగా సొక్కి
మనసు మూగగా మూల్గుచున్నది

అ.ప. : న్యాయాధిపతి యేసయ్యా - న్యాయము తీర్చగ రావయ్యా

1. పగవారి ముందు ఘనమైన విందు సిద్ధము చేసెదనంటివే
పొగలా నను కమ్మిన నా శత్రువు క్రియలు చూచియు మిన్నకుంటివే
నా పక్షమందు నిలిచి పగతీర్చుము
నెమ్మది కలిగించి నా స్థితిమార్చుము

2. నీ సేవకులను ప్రత్యేకించితివే - వారిని హెచ్చించెదనంటివే
నీ సేవకులనే వేధించువారిని వర్ధిల్లనిచ్చుచుంటివే
అవమానమునే వారికి కలుగజేయుము
నీ ప్రజలను ధైర్యముతో బ్రతుకనీయుము

3. అరచేతియందు నను చెక్కుకుంటివే-కీడేమి రానీయనంటివే
చెరపట్టగ నన్ను చెలరేగిన వారిని ఆటంకపరచకుంటివే

నమ్మదగిన దేవా నను ఎడబాయకుము
విరోధుల చేతిలో నను పడనీయకుము

**143** ఉన్నతమైన రాజ్యపువాసీ యేసయ్యా
ఆ మహిమను విడిచావా
ఎన్నికలేని పాపిని నాకై యేసయ్యా
ఈ ధరణికి వచ్చావా
నీ జన్మ మనుజాళిపంట - సాతానుకే చితిమంట
నా జీవితమంతా నీ ప్రేమగీతి పాడుకుంటా

1. మంచివారినే ప్రేమించుట మాకిలలో సాధ్యము కాదే
మంచికార్యములు చేయు స్వభావము మాలోపల కనరాదే
మంచితనమన్నదే లేని వంచకుని కరుణించావా
మహిమను విడిచావా - ధరణికి వచ్చావా

2. ప్రాణప్రదముగా ప్రేమించిన తన మిత్రుని కొరకైనా
ప్రాణము నిచ్చెడు వారిని ఇలలో ఎచటా కనుగొనలేమే
గుణహీనుడైన మానవుని ఋణము చెల్లించదలిచావా
మహిమను విడిచావా - ధరణికి వచ్చావా

3. పొరుగువాడు కలిగున్నదానిని ఆశించుటయే తప్పు
ఇరుగుపొరుగులకు అక్కరలో సహాయము చేయగలేమే
పురుగువంటి నరమాత్రునికి కరుణతో సర్వమిచ్చావా
మహిమను విడిచావా - ధరణికి వచ్చావా

**144** అన్నివేళలా ఆదరించెడి ఆత్మరూపీ నీకే వందనం
ఎన్ని తీరుల నిన్ను కొలిచినా తీర్చలేను నేను నీ ఋణం

1. పడిపోయియుండగా నను తిరిగి లేపితివి
స్థిరపరచి దీవించగా నీ కరము చాపితివి

పోగొట్టుకున్నదంత ఇచ్చితివి
రెట్టింపు శోభ మరల తెచ్చితివి

2. నిను వెంబడించగా శ్రమలెన్నో కలిగినా
సువార్త చాటించగా ఉన్నవన్నీ పోయినా
నూరంతల దీవెనలు పంపెదవు
సమృద్ధితో నను నింపెదవు

**145** మధురమైన ఈ సమయాన ప్రభుని పాట పాడెద
సుధలు చిందు ఆ నామమును భువిని నేను చాటెద

1. ఎంత ఘోరపాపులనైనా మార్చివేయును
ఎంత కఠిన హృదయములైనా కరిగిపోవును
యేసు కరుణ వాక్కులే ప్రేమపూరితం

2. ఎంచలేని దివ్య ప్రేమ యేసు సిల్వ ప్రేమ
ఎంచిచూడ ఏది లేదు మంచితనము నాలో
యేసు రక్తధారలే క్షమాసహితము

3. కష్టమైన నష్టమైన క్రీస్తే ఆశ్రయం
హింసయైన బాధయైన లేదు ఏ భయం
యేసు మధురనామమే రక్షణకారకం

**146** నిను స్తుతియించెదం దేవా
నిను ఘనపరచెదం ప్రభువా
నీ సన్నిధానములో నిలిచి - వినయముగా శిరమువంచి

1. నీ రూపమునందు నేలమంటితో నను చేసినది నీవే
ఏ రూపము నాకు లేకముందే నను చూసినది నీవే

2. నీ అరచేతియందు నా రూపమును ముద్రించినది నీవే
నా శత్రువు చేతిలో చిక్కకుండా కాపాడినది నీవే

**147** ఆరాధన ఆరాధన ఆత్మతో ఆరాధన
ఆరాధన ఆరాధన కృతజ్ఞత స్తుతిప్రార్థన
నీకే నా దేవా - తండ్రీ అందుకోవా

1. అన్నిటికీ ఆధారమైనవాడా నీకే ఆరాధన
ఎన్నటికీ మారని మంచివాడా కృతజ్ఞత స్తుతిప్రార్థన

2. నోటను కపటములేనివాడా నీకే ఆరాధన
మాటతో మహిమలు చేయువాడా కృతజ్ఞత స్తుతిప్రార్థన

3. అంతయు వ్యాపించియున్నవాడా నీకే ఆరాధన
చింతలు తీర్చేటి గొప్పవాడా కృతజ్ఞత స్తుతిప్రార్థన

**148** నీకన్నా లోకాన నాకెవరున్నారయ్యా
నాకున్న తోడు నీడ నీవే యేసయ్యా

1. నీలా ప్రేమించేవారు ఎవరున్నారయ్యా
ప్రాణంబెట్టిన దేవుడవు నీవే యేసయ్యా

2. నీలా బోధించేవారు ఎవరున్నారయ్యా
జీవం ఉన్న దేవుడవు నీవే యేసయ్యా

3. నీలా రక్షించేవారు ఎవరున్నారయ్యా
రక్తం కార్చిన దేవుడవు నీవే యేసయ్యా

4. నీలా పోషించేవారు ఎవరున్నారయ్యా
అన్నీ తెలిసిన దేవుడవు నీవే యేసయ్యా

**149** నాతో మాట్లాడు ప్రభువా
నీవే మాట్లాడుమయ్యా

అ.ప. : నీవు పలికితే నాకు మేలయా
నీ దర్శనమే నాకు చాలయా

1. నీ వాక్యమే నన్ను బ్రతికించేది - నా బాధలలో నెమ్మదినిచ్చేది
2. నీ వాక్యమే స్వస్థత కలిగించేది - నా వేదనలో ఆదరణిచ్చేది
3. నీ వాక్యమే నన్ను నడిపించేది-నా మార్గములో వెలుతురునిచ్చేది

**150** స్తుతులనందుకో - స్తుతికి పాత్రుడా
ఘనతపొందుకో - స్తోత్రార్హుడా

అ.ప. : నీకే నా ఆరాధన - నీ కోసమే ఆలాపన
నీకే నీకే నా హృదయార్పణ

1. నీవంటి దేవుడె లేడు - నీకెవ్వడు సాటిరాడు
2. నీలాంటి ఘనుడెవ్వడు - నీ తోటి సముడెవ్వడు

**151** ప్రేమకు ప్రతిరూపమా - ప్రేమించే దైవమా
తండ్రియైనవాడా వందనం - మాతో ఉన్నవాడా వందనం

1. ప్రియమైన కుమారుని మాకొరకు పంపినావు
సిలువకప్పగించావు వందనం
శిక్షను తొలగించావు వందనం

2. ఆదరణకర్తను లోకంలో ఉంచినావు
జ్ఞానమిచ్చుచున్నావు వందనం
మమ్ము నడుపుచున్నావు వందనం

**152** అమ్మకన్న మిన్నగా ప్రేమించితివి
నమ్మదగిన దేవుడవు నాకు తండ్రివి

అ.ప. : వెంబడించెదం విశ్వాసముతో
వెంటవచ్చెదం యేసూ నీతో

1. మార్గమును ఏర్పరచినవాడవు నీవు
సరియైన మార్గములో నడిపించెదవు

2. హృదయమును ఎరిగియున్న జ్ఞానివి నీవు
సమయోచిత జ్ఞానమును దయచేసెదవు

3. యుద్ధమును జరిగించు రాజువు నీవు
శత్రువుల చేతినుండి రక్షించెదవు

4. ప్రాణమును అర్పించిన కాపరి నీవు
నిదురపోక నన్ను నీవు కాపాడెదవు

**153** ఆత్మతోను సత్యముతోను ఆరాధించెదమయ్యా
ఆత్మరూపి కృపనుచూపి అంగీకరించుమయ్యా

1. కోటి సూర్యుల కాంతిగలవాడా - వేంటియైన ప్రభావమున్నవాడా
నన్ను కోరుకొని రక్తముతో కొని
నీ కొరకు సంపాదించుకున్న రేడా

2. నిత్యజీవపు మాటలు గలవాడా - పెదవులపై దయారసమున్నవాడా
కపటమే ఎరుగని నీతి రాజువని
నీ గుణములను పాడెద మోదముతోడ

**154** నా ప్రియదేశం భారతదేశం
బైబిల్లో వ్రాయబడిన ధన్యమైన దేశం

అ.ప. : I love my India - I pray for India

1. నేను పుట్టిన ఈ దేశాన్ని ప్రేమిస్తాను
భారతీయుడనైనందుకు గర్విస్తాను
సంతోష సౌభాగ్యం - సమృద్ధి సంక్షేమం
దేశంలో ఉండాలని ప్రార్థిస్తాను

2. క్రైస్తవ్యం మతము కాదని మారుమనసని
జీవమునకు నడిపించునని వివరిస్తాను

మతి మార్చువాడు యేసని - మతబోధకుండు కాడని
రక్షించేదేవుడని ప్రకటిస్తాను

3. మనుష్యులంతా ఒక్కటేననే మంచి భావన
అందరిలో కలిగించుటకు శ్రమియిస్తాను
కేవలము మాటలు కాక - క్రియలందు మేలుచేయుచు
యేసయ్య అడుగులలో పయనిస్తాను

## 155

చిత్తగించు ప్రభువా నేనున్నాను
సెలవీయుము ఆలకించుచున్నాను
నీ సేవ చేయుటకు సిద్ధమే నేను
నా జీవితాంతము నీ దాసుడను

అ.ప. : నేనున్నానయ్యా యేసయ్యా

1. నీ వార్త అందని ఆవలితీరం
నాశనమౌతున్న ఆత్మలకోసం
నీ పక్షమున వెళ్ళుటకొరకు
జీవపుమాటలు అందించుటకు

2. పరలోకమును చేరే మార్గం
కనుగొనలేకున్న పాపులకోసం
రక్షణవార్తను ప్రకటించుటకు
అక్షయబాటలో నడిపించుటకు

3. నీవెవరో యేసూ తెలియక పాపం
తికమకపడుతున్న అన్యులకోసం
భారము కలిగి ప్రార్థించుటకు
సత్యము వారికి బోధించుటకు

## 156

దేశమా సంతోషించుమా
నీ దేవుని స్తుతియించుమా

వింతైన కార్యములను నీపట్ల జరిగించెను
ఉత్సహించుచు గంతులు వేయుమా

1. పచ్చిక మొలచును బీళ్ళయందు
చెట్లు ఫలములిచ్చును
తొలకరివర్షం కడవరివర్షం నీపైన కురియును
నీ కన్నీటిని దేవుడు చూచెను
నీ పక్షముగా రోషము పూనెను

2. ధాన్యము నిండును కొట్లయందు
ద్రాక్షారసము పొర్లును
సమృద్ధియును సంతృప్తియును నీకింక కలుగును
కోల్పోయినది మరలివచ్చును
నీ అవమానము దొరలిపోవును

3. యౌవనులు చూతురు దర్శనములు
ప్రవచింతురు పిల్లలు
యేసయ్య పేరున ప్రార్థన చేసిన రక్షించబడుదురు
నీ మధ్యను ప్రభు వాసము చేయును
నీ చుట్టును అగ్నికోటగ ఉండును

**157** నిదానించి చూడవా బ్రతుకుతావు మానవా
నీకొరకై బలిపశువైన యేసువైపు కన్నులెత్తవా

1. అరణ్యములో సర్పముచేత
మరణించుచున్న జనులకోసం
ఇత్తడి సర్పము ఎత్తెను మోషే
చూచినవారు పొందిరి జీవం

2. భూలోకములో పాపము చేత
నశియించుచున్న ప్రజలశాపం

మోయగ సిలువపై నిలిచెను యేసు
నమ్మిన చాలు నిత్యజీవం

3. నీ కార్యములు జ్ఞానముచేత
కనుగొనలేవు మోక్షమార్గం
రక్తము కార్చిన క్రీస్తు శరణము
కోరినమేలు కలుగును జీవం

## 158

ప్రియతమా షారోను పుష్పమా
లోయలో విరిసిన పద్మమా
నీ స్వరం వినబడనీయుమా
నీ ముఖం కనబడనీయుమా
పావురమా - పరిమళమా - యేసయ్య సంఘమా

1. నీవేగదా ఆయన ప్రాణము
నీకై వైభవమంతా విడిచెను
నీతో సదా కోరెను స్నేహము
తనవైపు నిను ఆకర్షించెను
ముడతేలేకను తనముందు నిను
నిలువబెట్టుకొనగోరెను
నీకొరకే తన్నుతాను అప్పగించుకొనెను

2. నీలోనేగా తను సగభాగము
నీకై అన్నీ సమకూర్చెను
నీకోసమే పొందెను గాయము
తన రక్తమంతయు కార్చెను
తన రూపానికి నిను మార్చాలని
తన సొగసంతా కోల్పోయెను
తానుండే లోకమునకు కొనిపోవవచ్చును

3. నీచేత తినిపించ మధుర ఫలము
నీకై విందు సిద్ధపరచెను
నీమీద ఎత్తెను ప్రేమధ్వజము
తనచెంతకు నిన్ను పిలిచెను
జల్దరువృక్షమై చల్లనినీడయై
తన కౌగిట్లో నిను దాచెను
ఆనందసాగరంలో నిన్నుంచగోరెను

**159** ఎందుకీ మారణహోమం
ఎన్నాళ్ళీ దారుణ ఘోరం
ఉపకారం చేస్తే అది ప్రలోభమా
నీతిని చాటిస్తే మత ప్రచారమా
నిష్కారణ ద్వేషమా - ఈ హింస న్యాయమా

1. మందిరాలు కూలగొట్టబడుతున్నాయి
ఆలయాలు నేలమట్టమౌతున్నాయి
దైవమహిమ నివసించే ప్రార్థనాస్థలం
మంచినడత కలిగించే ధన్యప్రాంగణం
ఏం తప్పు చేసిందని
విధ్వంసం సృష్టించుట సాంప్రదాయమా

2. సువార్తికుల కొట్టి నిందలేస్తున్నారు
మిషనరీల తగలబెట్టజూస్తున్నారు
ప్రేమమార్గమును చూపే క్రీస్తుసాక్షులు
సేవకు అంకితమైన త్యాగమూర్తులు
ఏం తప్పు చేసారని
ద్రోహులుగా చిత్రించుటమానవత్వమా

3. బైబిళ్ళు చించివేయబడుతున్నాయి
గ్రంథాలు కాలిబూడిదవుతున్నాయి

దుర్మార్గత మాన్పించే గొప్పపుస్తకం
సత్యాన్ని బోధించే దివ్యశాసనం
ఏం తప్పు చేసిందని
అక్కసుతో దూషించుట లౌకికత్వమా

**160** ఇది ఎంత చిత్రమో - నమ్మలేని సత్యమో
పాపికి ప్రభువుకు స్నేహమో
దైవప్రేమకిది చిహ్నమో - అంతుచిక్కని మర్మమో

1. ఉన్నతమైన సింహాసనమందు ఆసీనుడైనవానికి
ఎన్నికలేని మంటిపురుగుపై ఇంతటి కరుణ దేనికి
భూలోకమునకు వచ్చెను మానవునిజతకి
వ్రేలాడెగదా లోకపుశాప సిలువకొయ్యకి

2. శోభిల్లుచున్న తేజోమయుడైన ఆరాధ్యదైవానికి
యోగ్యతలేని అధమునిపైన ఇంతటి జాలి దేనికి
ప్రాణమునిచ్చి సమకూర్చెను గొర్రెలను వెదకి
చేర్చెనుగదా క్షేమమునిచ్చు రక్షణశాలకి

**161** శిశిరానికి తలవాల్చి - ఆకురాల్చిన అవనికి
చిగురాశలు కల్పించును - వసంతసమీరం
నిరాశ నిస్పృహతోడ - నీరసిల్లిన మనిషికి
ప్రభుయేసునందు ఉన్నది - శతవసంతాల సారం

1. అవిధేయతయే పెరిగి - ఆజ్ఞలనతిక్రమించిన
మనుజాళిని ఆవరించె - పాపపు తిమిరం
భువిదివి సంధానమై - ఇల నర సంతానమై
అరుదెంచిన ప్రభు చీల్చెను - నిభిడాంధకారం

2. పిలచుచున్న తండ్రి నుండి - తొలగి తొలగి దూరమరిగి
చెదరిన మనుజాళికి - మిగిలె శాపభారం

నిజరక్షణ హేతువై - పరదైసుకు సేతువై
వెలసిన ప్రభువే చేర్చును - ప్రశాంతతాతీరం

రచన : **వై. మాధురీ శంకర్**

**162** పసిబాలుడీతడని పవన వీవన వీచి
లాలిపాటలు పాడనేల చిరుగాలి
లాలి పాటలు చాలు స్తోత్రగీతికలల్లు
బాలుడీతడు కాడు బలమైనవాడే

1. పాల బుగ్గల పాపడీతడే గాని
పాపాల భారంబు మోయగలవాడే
మనుజాళి భారంబు మరి మోయగాదలచి
మహిమ లోకము వీడి మహికి దిగినాడే

2. పశులపాకను తాను పవళించియున్నా
పసిడి పరలోకపు జనతైక సుతుడే
నిశిరాతిరిని తాను ప్రభవించియున్నా
నిఖిల జగతికి నీతి సూర్యుడీతండే

రచన : **వై. మాధురీ శంకర్**

**163** అతిశ్రేష్ఠుడా - అద్వితీయుడా నిన్నెవరితో పోల్చిచూతును
అసమానమైన నీదు ప్రేమను ఇలదేనితో సరిచూతును
నా ప్రేమమూర్తి యేసు నీవుండగా
నేనింక వేరేమి కోరుకొందును

1. నా కోసమే ఆ సిలువలో - ఎన్నెన్ని బాధలు అనుభవించినావు
మరణంబునొందునంతగా - నీ ప్రేమ చూపినావుగా

2. ఇహలోకపు మమతలన్నియు-నీ ప్రేమ ముందు బహుస్వల్పమే
ఇలలోని సంపదలన్నియు - నీ ఎదుట చూడ అల్పమే

3. ఇల నన్ను కన్నతల్లికన్ననూ - విలువైన ప్రేమ చూపించితివే
వెలలేని మంచిమిత్రుడా - బలమైన నా దేవుడా

రచన : **వై. మాధురీ శంకర్**

**164** ఎల్లవేళలందు యెహోవా నాదు కాపరి
ఎంత ఎప్పుడైనా నాతోనే నడచుగా మరి
నిస్తేజం నిర్వేదం నాదరికి రావు
నైరాశ్యం వైరాగ్యం నన్ను గెలువలేవు
ప్రతిదినం ప్రతిక్షణం ప్రభుకృప తోడున్నది
ఆయనలో ఆశకు ఆధారమున్నది

1. బెదిరించే శత్రువు బలవంతుడైనగాని
ఎదురు నిలుచు పరిస్థితులు ఎంతవరకు రాని
విశ్వాసముంచి నేను ఎదురు నిలువగానే
చెంతనుండి వింతగాను విజయమిచ్చు తానే

2. ఆవరించు అగ్ని జ్వాలలెగసిపడ్డగాని
ఆకలిగొని సింహము ఎదురుగవచ్చిన రాని
అదరక మరి బెదరక ప్రభు స్మరణ చేయగానే
ఆపదలను బాపి కాపుదలనిచ్చును తానే

రచన : **వై. మాధురీ శంకర్**

**165** నా నోటి మాటలు - నా హృదయధ్యానము
నే పాడు పాటలు - పలికే స్తుతిధ్వానము
నీ దృష్టికి యోగ్యముగా ఉండనీయుమా
నీవే నను కడిగి పునీతముగా చేయుమా

1. నా మానసమంతయు ఘోరపాప భరితమే
నా జీవనమంతయు మలిన సహిత చరితమే
అమలిన అతి పూజ్యుడా నిను చేరి కొలువగా
ఏ యోగ్యత నాలో నే కలిగిలేనుగా

2. అంతరంగమందు నీ శాంతినుండజేయుమా
నా జీవనమంత నీదు కాంతి నిండనీయుమా
మదిలోపలి మలినమెల్ల తొలగించివేయుమా
మహిని తుహిన బిందువంటి రూపునీయుమా

రచన : **వై. మాధురీ శంకర్**

**166** ఆహా ఆహాహా మహదానందమే
యెహోవా సుకార్యంబులాశ్చర్యమే
మహాఘనుడును మహోన్నతుడును
మహోపకారి యేసు కృపలు తలువను

1. మహాసంద్రమే అడ్డుగా నిల్చినా
మహా సమూహములు మోహరించినా
మహా కడలిలో బాట వేయును
హాహాకారమును పాటగ మార్చును

2. మహారణ్యములో యాత్ర చేసినా
అహోరాత్రులు తోడుగా నడచును
అహర్నిశలు కంటిపాపలా కాచును
సహాయమైయుండి దరికి చేర్చును

రచన : **వై. మాధురీ శంకర్**

**167** నాథుడేసు తన్ను వెంబడించగా
పిలుచుకున్న ప్రియశిష్యుడా
సర్వమును వీడి యేసుతోడను
ముందుముందుకే సాగుమా

అ.ప. : సాగుమా యేసుతో - ముందుకే సాగుమా

1. నాగటిపై చేయివేసి ఎన్నడూ - వెనుక తిరిగి చూడబోనని
శ్రమలు బాధహింసలెన్ని కలిగినా - యేసునెపుడు వీడిపోనని
ముందునున్న వాటివైపు చూడుమా
వెనుకతట్టు చూడకుండా సాగుమా

2. ఎన్నికైనవెన్నెన్ని యున్నను యేసుకన్న మిన్నకాదని
ఏది ఉన్నను లేకున్నను యేసు ఉన్న నాకు చాలని
ఉన్నతమగు యేసువార్త చాటుమా
సన్నుతించుచునెపుడు సాగుమా

రచన : **వై. మాధురీ శంకర్**

**168** నూత్నవత్సరం వినూత్నవత్సరం
ఏతెంచియున్నది మనకోసరం
చిరు చీకటి తెరలు తీసి పారిపోవగా
తొలిభానుడు తొంగిచూసి పలకరించగా

అ.ప. : హల్లెలూయా హల్లెలూయా
హల్లెలూయయంచు సాగిపోదమా
ఇన్నినాళ్ళలో మనలగాచిన
కృపలు తలచుకుంటూ నడచిపోదమా

1. మరల మరల వత్సరాలు వచ్చుచున్నవి
పాతగిలిపోయి మరలి పోవుచున్నవి
దినదినమున నూతనమైన కృపలు కురియుచు
దయాకిరీటములు మనకు అమరుచున్నవి

2. గడియ గడియ గడచుచు గతియించుచున్నది
యేసురాజు రాకడ ఏతెంచనున్నది
గడువుపెట్టక ఇంక తడవు చేయక
వడివడిగా సంధింపను సిద్ధపడుదమా

రచన : **వై. మాధురీ శంకర్**

**169** కళ్యాణమే వైభోగం - కమనీయ కాంతుల దీపం
శృతిలయల సుమధురగీతం - దైవరచిత సుందరకావ్యం

1. పరమదైవమే ప్రారంభించిన పరిశుద్ధమైన కార్యం
నరుని మంచికై తన చేతులతో ప్రభు రాసిచ్చిన పత్రం

2. కీడు తొలగించి మేలుతో నింపు ఆశీర్వాదాల వర్షం
మోడుగానున్న జీవితాలు చిగురింపజేసే వసంతం

3. దేవదూతలే తొంగిచూసేటి రమణీయమైన దృశ్యం
భావమధురిమలు పొంగజేసేటి కమనీయమైన చిత్రం

**170** ముద్దబంతి పూసెనే - కోయిలమ్మ కూసెనే
ఆనందం వెల్లివిరిసెనే - ఈ బంధం నిత్యం నిలిచేనే

1. పెళ్ళనే ఈ బంధం అనురాగపు అనుబంధం
తీయనైన మకరందం - ఇగిరిపోని సుమగంధం
తోడుగా ఈడుజోడుగా - జంటగా కనుల పంటగా
పండాలి బ్రతుకు నిండాలి - దాంపత్యమే వెలుగుతుండాలి

2. దేవుడే ఏర్పరచిన దివ్యమైనదీ బంధం
క్రీస్తుయేసు సంఘమునకు పోల్చబడిన సంబంధం
దేవుడే జతచేయగా - సాధ్యమా వేరుచేయగా
కలతలే లేక సాగాలి - కలలన్నీ నిజము కావాలి

**171** కానాపురంబులో గడు వింతగా నీరు
జానుగా ద్రాక్షారసమును జేసి
పానముగ పెండ్లిలో బాగుగా నిచ్చిన
దీనరక్షక పెండ్లి దీవించుమీ

అ.ప. : జయజయమంగళం - నిత్యశుభమంగళం

1. రావయ్య పెండ్లికి రయముగానో యేసు
ఈవులియ్యగ వచ్చు హితుని బోలి
కావుమీ ద్వంద్వమును ఘనమైన కృపచేత
భావమాలిన్యంబు బాపి యిపుడు

2. దయనుంచుమయ్య యీ దంపతుల మీద స
దయుడవై కాపాడు తండ్రివలెను

నియమంబుగా వీరు నీ చిత్తమును జరిపి
భయము లేకుండగ బ్రతుకనిమ్ము

3. ఒప్పుమీరగ జేయు నొప్పందము వీర
లెప్పుడును మదిలోన నిడికొనుచును
దప్పకుండగ దాని నిప్పుడమిలోనెపుడు
గొప్పగా నెరవేర్ప గూడనుండు

4. చక్కగా నెగిడింప సంసార భారంబు
ఎక్కువగు నీయాత్మ నిపుడొసంగి
నిక్కమగు సరణిలో ఎక్కువగ నడిపించి
క్రక్కునను దీవించు కరుణానిధీ

5. పిల్లలను నీ వొసగ ప్రియముతో నోదేవ
పెల్లుగా బోధింప వెరవుజూపు
మెల్లవేళలలోన నిరుకుమార్గమునందు
జల్లగ నడిపింప శక్తినిమ్ము

రచన : **పులిపాక జగన్నాథము**

## 172

దైవ నిర్ణయం ఈ పరిణయం
రమణీయం అతిమధురం
యేసులో ఏకమైన ఇరువురి అనుబంధం
నిలిచియుండును ఇలలో కలకాలం

1. అన్నిటిలో వివాహం ఘనమైనదని
పానుపు ఏ కల్మషము లేనిదని
యెహోవాయే కలిగించిన కార్యమని
మహోన్నతుని వాక్యమే తెలిపెను

2. పురుషునిలో సగభాగం తన భార్యయని
ప్రేమించుట అతనికున్న బాధ్యతని

విధేయత చూపించుట స్త్రీ ధర్మమని
సజీవుడైన దేవుడే తెలిపెను

**173** వినయవిధేయత భక్తి స్త్రీకి అలంకారం
యోగ్యత కలిగిన భార్య భర్తకే కిరీటం

అ.ప. : సంఘానికి ప్రతిరూపం - సంతోషానికి మూలం

1. పురుషుని పక్కనుండి తీయబడిన నారి
సరియగు సహాయమై ఉండాలని కోరి
స్త్రీనిగ నిర్మించి పురుషునితో కలిపెను
మేలు కలుగునట్లు జంటగా నిలిపెను

2. సృష్టిని కలిగించి మనుష్యుని నిర్మించి
సంతోషించుమని సర్వమనుగ్రహించి
వివాహబంధముతో కుటుంబమును కట్టెను
ఇంటికి దీపముగా ఇల్లాలిని నిలబెట్టెను

**174** ఎక్కడెక్కడో పుట్టి - ఎక్కడెక్కడో పెరిగి
చక్కనైన జంటగా ఇద్దరొక్కటగుటేమిటో

అ.ప. : ఇది దేవుని సంకల్పం - సృష్టిలో విచిత్రం

1. ఒంటరి బ్రతుకులు విడిచెదరు
ఒకరికొరకు ఒకరు బ్రతికెదరు
పెళ్ళినాటినుండి తల్లిదండ్రుల వదలి
భార్యభర్తలు హత్తుకొనుటేమిటో

2. గతకాలకీడంతా మరచెదరు
మేలులతో సంతసించెదరు
పెళ్ళినాటినుండి ఒకరి కష్టం ఒకరు
ఇష్టముతో పంచుకొనుటేమిటో

3. ఫలియించి భూమిని నింపెదరు
విస్తరించి వృద్ధిపొందెదరు
పెళ్ళినాటినుండి మా కుటుంబం అంటూ
ప్రత్యేకముగా ఎంచుకొనుటేమిటో

**175** తీపి ఆశల మందారాలు విరబూసిన ఈ వేళ
చిలిపి ఊసుల సింధురాలు కలబోసిన శుభవేళ
అనురాగంతో ఒకటవ్వాలని
అనుకున్నవన్నీ నిజమవ్వాలని

అ.ప. : ఆశిస్తూ పాడుతున్నా సుస్వాగతం
దీవిస్తూ శుభముగ మీ పరిణయం

1. ఇన్నినాళ్ళుగా వేచిన సమయం ఎదురుగా నిలిచింది
చిగురులు తొడిగిన కొత్త వసంతం రమ్మని పిలిచింది
కలకాలం మీరు కలిసి ఉండాలని
చిరజీవం మీపై నిలిచి ఉండాలని

2. త్రియేక దేవుని ఘన సంకల్పం ఇల నెరవేరింది
ఇరు హృదయాల సుందరస్వప్నం నిజముగ మారింది
అరమరికలు లేక ఒకటి కావాలని
పరలోక తండ్రికి మహిమ తేవాలని

**176** ఇన్నాళ్ళు తోడుగా మాతో నడిచావు
ఇమ్మానుయేలుగా వెన్నంటి నిలిచావు

అ.ప. : ఇశ్రాయేలు కాపరీ నీకు స్తోత్రము
నిన్నే అనుసరింతుము జీవితాంతము

1. ఘనులైన వారే గతియించగా
ధనమున్నవారే మరణించగా
ఎన్నతగనివారమైన మమ్ము కనికరించావు
మా దినములు పొడిగించి సజీవులుగా ఉంచావు

2. మా కంట కన్నీరు జారకుండగా
ఏ కీడు మాదరికి చేరకుండగా
కంటిరెప్పలా కాచి భద్రపరచియున్నావు
దుష్టుల ఆలోచనలు భంగపరచియున్నావు

3. ఈ లోక యాత్రలో సాక్షులుగా
నీ రాజ్య వ్యాప్తిలో పాత్రలుగా
ఎట్టి యోగ్యతలేని మమ్ము ఎన్నుకున్నావు
నీదు ఆత్మశక్తితో నింపి నడుపుచున్నావు

**177** సదాకాలము ఉన్నానని - సహాయకుడను నేనేనని

అ.ప. : వాగ్దానము చేసిన నీవు మాట తప్పవు
నా ప్రియుడా యేసూ నను విడిచిపెట్టవు

1. చిక్కటి చీకటులు చుట్టు ఆవరించినా
చిక్కులు ఎక్కువై విసిగించినా
ఒక్కనిమిషము విడిచిపెట్టను
పక్కనుండి అన్నీ సరిచేస్తానని

2. ఆశలు అడుగంటి ఆత్మ నీరసించినా
ఆగని దు:ఖము ఆవరించినా
ఆలకించుచు ఆర్తధ్వనులను
ఆదరించువాడను నేనున్నానని

3. అన్యుల యుక్తిలో పడి మోసపోయినా
అంతయు కోల్పోయి కృంగిపోయినా
అంతకంతకు వృద్ధిచేయుచు
అద్భుతాలు ఎన్నో జరిగిస్తానని

**178** నేనును నా యింటివారు - యేసూ నిన్ను సేవించెదము
ఏ పరిస్థితులలోనైనా - నీ వెంటనే నడచెదము

అ.ప. : స్తుతియు మహిమ ఘనతా ప్రభావము
నీకే చెల్లించెదము - నిన్నే పూజించెదము

1. ఆటంకములెన్ని ఎదురైనా - ఆగకుండా సాగెదము
ఆశీర్వాదములతో నింపిన - ఆద్యంతుడ కొనియాడెదము

2. లోకాశలు మమ్ము శోధించినా - ఏకాత్మతో ప్రార్థించెదము
లోపాలన్నియు మన్నించిన - లోకేశ్వర నిన్ను వేడెదము

3. ఉన్నవేళలో ఉప్పొంగిపోము - లేనినాడు కృంగిపోము
ఉల్లాసపు వస్త్రమునిచ్చిన - ఉత్తముడ నిన్ను పొగడెదము

**179** సరిరారు యేసూ నీకెవరు
అసమాన ఘనుడా నీకు సమమెవరు
మరిలేరు ఇలలో ఇంకెవరు
నిను పోలియున్న రక్షకుడు ఎవరు

1. చేయి చాచి చెరనుండి నీ ప్రజల విడిపించితివి
గొప్ప రాజుల హతముచేసి - గొప్ప రక్షణ కలుగజేసి
స్వాస్థ్యమును దయచేసితివి

2. దీనదశలోనున్నపుడు నీ ప్రజల రక్షించితివి
గోధుమలతో తృప్తిపరచి - ఆశీర్వాదపు తలుపుతెరచి
నెమ్మదిని కలిగించితివి

3. సంద్రమును పాయలుచేసి నీ ప్రజల నడిపించితివి
కష్టములలో మొరను వింటివి - ఆపదలలో ఆదుకొంటివి
మంచిదేశము చేర్చితివి

**180** నీ పిల్లలుగా పిలువబడుటకు
ఎట్టి ప్రేమననుగ్రహించినావు యేసయ్యా

నీ రాకడలో నిను చూచుటకు
గొప్ప ధన్యతనుగ్రహించినావు మెస్సీయా

అ.ప. : ఆహా హల్లెలూయా ఆరాధనీయుడా
ఆహా హల్లెలూయా మాపాలిదేవుడా

1. మేము నిన్ను ప్రేమించితిమని కాదయ్యా
నీవు మమ్ము ముందుగా ప్రేమించినావయ్యా
నీ కుమారుని ధరణికి పంపి
నీ ప్రేమను ప్రత్యక్షపరచినావయా

2. మాలోన నీవు నిలిచియున్నావయ్యా
నీలోనే మమ్ము నిలుపుకున్నావయ్యా
నీ మూలముగా మము పుట్టించి
లోకమును జయించు శక్తినిచ్చినావయ్యా

## 181

నూతన కీర్తన పాడెదను - దేవా నిను కొనియాడెదను
అన్నివేళలలో - అన్ని తావులలో
నీ మేళ్ళను తలుచుకుంటూ - నీవే దయాళుడవంటూ

1. అనుదినము నీ రక్షణవార్తను ప్రకటన చేసెదను
అన్యజనులలో నీ మహిమను నే ప్రచురము చేసెదను
నీ నామమునకు తగిన మహిమను చెల్లించెదను
నీ ఆవరణములలో చేరి నిను సేవించెదను

2. జనములలో నీ ఆశ్చర్యక్రియలను తెలియజేసెదను
పరిశుద్ధమైన నీ నామములో సంతోషించెదను
నీ పాదపీఠము ఎదుట స్తుతులర్పించెదను
నీ గుణగణములను పాడి నమస్కరించెదను

## 182

నాయందే నీ బలము చూపను
నీ నామం ఇల ప్రచురపరచను

అ.ప. : నను నియమించిన దేవా స్తోత్రం
నను కరుణించిన దేవా స్తోత్రం

1. మర్త్యమైన లోకములో జ్యోతిగా ప్రకాశించను
నిత్యమైన రాజ్యములో నీతిగా ప్రవేశించను

2. తేనెకన్నా తీయనైన నీ మాటలు ప్రకటించను
జీవమైన శ్రేష్టమైన నీ బాటను పయనించను

3. మలినమైన నా దేహం మహిమతో పల్లవించను
మధురమైన నీ నామం మనసారా ప్రస్తుతించను

**183** ఏమని వర్ణింతును నీ మహిమను
ఏ రీతి వివరింతును నీ ఘనతను
వేనోళ్ళ పొగడినా ఎన్నేళ్ళు పాడినా
నిను కొనియాడను నా తరమా

1. ఏడు నక్షత్రములు చేతపట్టినవాడా
వాడియైన ఖడ్గం నోట కలిగినవాడా
సువర్ణ దీపస్తంభములమధ్య
సంచరించుచున్న పరిశుద్ధుడా

2. మొదటివాడా కడపటివాడా
మృతుడై మరలా బ్రతికినవాడా
మరణముయొక్క తాళపు చెవులు
స్వాధీనమందున్న స్తుతిపాత్రుడా

3. ఆమేన్ అనువాడా సత్యస్వరూపుడా
అగ్నిజ్వాలలవంటి కన్నులుగలవాడా
విస్తారజలముల ధ్వనిని పోలిన
కంఠస్వరము కలిగిన దేవుడా

**184** నీవు నన్ను ప్రేమించిన కారణము కనిపించదు
బ్రతుకంతా నిన్ను కొలిచిన నీ ఋణమెన్నడు తీరదు

అ.ప. : నీ ప్రేమ శాశ్వతము నను ఎడబాయదు ఏ క్షణము

1. యాకోబు రాహేలును ప్రేమించినా
మామయొద్ద కొలువు చేసి పెళ్ళాడినా
కొన్ని దినములకే ఆమెను కోల్పోయెను
చివరివరకు తనతో ఉంచలేకపోయెను

2. యోనాతాను దావీదును ప్రేమించినా
ప్రాణస్నేహితునిగా అతని భావించినా
క్షేమమున్నవేళ అతనితో ఉండెను
ఆపద కలిగినవేళ విడిచిపోయెను

**185** ఏదీ నీ క్రైస్తవ్యం - ఎక్కడుంది నిజప్రేమతత్వం
ఏమైంది క్రీస్తు సారూప్యం - పరిశుద్ధ గ్రంథ తాత్పర్యం

1. గుడులలో విచ్చుకుంటున్నాయి విద్వేషాలు పగలు
జడలు విప్పి బుసకొడుతున్నాయి కులమతాల సెగలు
శత్రువునే ప్రేమించుమనే బైబిలుబోధ వ్యర్థమా
దుష్టుల సయితం క్షమించిన క్రీస్తుప్రేమ నిరర్థకమా

2. తన శిష్యులకే కాళ్ళుకడిగి తగ్గింపు నేర్పెను గురువు
ఘనత కోరితే అహము వీడి తగ్గించుకొమ్మనెను ప్రభువు
పదవులకై పోట్లాటలు దైవవాక్యానుసారమా
నీ సోదరుడే హెచ్చితే నీకోర్వలేనితనమా

**186** ఆశ్చర్యకరుడా మా పాలి విభుడా
యుగయుగములకు స్తోత్రార్హుడా
శిశువుగ మారిన నజరేయుడా
మనిషి రూపున మహనీయుడా

1. బలహీనతలో బలపరచను బలవంతుడుగా దిగివచ్చినావు
పరలోక జ్ఞానము దయచేయను ఆలోచనకర్తగా వచ్చినావు

2. అక్షయతను అనుగ్రహించను నిత్యదేవుడుగా దిగివచ్చినావు
తండ్రితో వైరము తొలగించను సమాధాన అధిపతిగా వచ్చినావు

**187** స్తోత్ర రూపమగు కొత్త గీతమును
నా నోట నుంచెను నా యేసు దేవుడు

1. సమాధిలో నుండి నన్ను విమోచించి
కరుణకటాక్షమును కిరీటముగ ఉంచి
మేలుతో నింపెను నా యేసు దేవుడు

2. జారిపడకుండ బండపైన నిలిపి
తొట్రిల్లకుండ అడుగులు స్థిరపరచి
క్షేమము నిచ్చెను నా యేసు దేవుడు

3. నేలమీద నుండి పైకి లేవనెత్తి
ప్రధానులతో నన్ను కూర్చుండబెట్టి
నను హెచ్చించెను నా యేసు దేవుడు

**188** వెలకట్టలేని పరిశుద్ధ రక్తం నా కొరకై చిందించినావా
నిలబెట్టగోరి సహవాసబంధం సిలువలో తలదించినావా

1. నీ ప్రాణ త్యాగం చేశావు యాగం కలిగించినావు నిత్యజీవం
నీ సన్నిధానం నే చేరు ధైర్యం
అనుగ్రహించినావు నీకు స్తోత్రం

2. నీ మందయొక్క శ్రేయస్సు కోసం జరిగించినావు రక్షణ కార్యం
నీ సుందరరూపం మాకిచ్చు నిమిత్తం
కోల్పోయినావు నీ సొగసు సమస్తం

**189** ఏమి సంపాదించ నీ ప్రయాస
ఏల నీకు తీరని దురాశ

అ.ప. : క్షయమైన లోకం మాయమౌను ఒక దినం
క్రీస్తును సంపాదించిన బ్రతుకే శాశ్వతం

1. గొప్ప పేరు సంపాదించుకున్నా - కొంత కాలమే నిలుచునన్నా
లాభార్జన పైనే మనసున్నా - నీకు దు:ఖమే మిగులునన్నా
పేరు చెరిగిపోవును - ధనము కరిగిపోవును
ఈ లోకపు మాయ అంతరించిపోవును

2. లోకమంత సంపాదించుకున్నా-కొట్ల నిండ ధాన్యం నింపుకున్నా
నీ ప్రాణమునే పొగొట్టుకున్నా - ప్రయోజనం ఏమున్నదిరన్నా
ఊపిరాగిపోవును - ఊహ లేకపోవును
ఈ దేహం మట్టిలోనే కలిసిపోవును

**190** ఆనందించండి యేసుక్రీస్తునందు
స్తుతి చెల్లించండి అన్నివేళలందు
ఇక చింత దేనికండి - ప్రభు చెంతనుండెనండి

1. యేసు కలిగిన దీనమనస్సు మీరూ కలిగియుండుడి
ఒకరికంటె మరియొకడు యోగ్యునిగా ఎంచుకొనుడి
స్వంత కార్యములే గాక ఇతరులకు సహాయపడుడి
కక్షలు అసూయలేక సహవాసములో సాగుడి

2. దైవపిలుపునకు కలుగు బహుమానం కొరకు చూడుడి
వెనుక ఉన్నవన్నీ మరచి గురియొద్దకే పరుగెత్తుడి
మూర్ఖులైన జనులమధ్య జీవవాక్యము చేతబట్టుడి
అంథకార లోకమునందు జ్యోతులవలె వెలుగీయుడి

**191** నా హృదయలోగిలిలో కొలువైన నా స్వామి
నీ ప్రేమ కౌగిలిలో నను ఒదిగిపోనీ

అ.ప. : నీ ఆత్మతో నను నిండనీ - నీ సాక్షిగా ఇలలో నన్నుండనీ

1. నాలోపల సంచరించి - నాతోభుజియించి
జీవపుమార్గము చూపించి - సరిగానడిపించి
నా జీవితం వెలిగించినావా - నీ రూపమే నాలో ముద్రించినావా

2. బలహీనతలను హరియించి - శక్తితో దీవించి
అజ్ఞానము నిర్మూలించి - సత్యము బోధించి
నా భారమే భరియించినావా - నీ శాంతినే నాలో స్థాపించినావా

3. అనురాగముతో బంధించి - ఆప్యాయత పంచి
ఆనందము ననుగ్రహించి - ఆత్మీయత పెంచి
నా శోకమే తొలగించినావా - స్తుతిగానమే నాలో పలికించినావా

**192** విధేయతకే అర్థము చెప్పిన వినయ మనస్కుడా
విధేయులుగా ఉండ మాదిరి చూపిన మనుజకొమరుడా

అ.ప. : అవిధేయత తొలగించుమయా
దీనమనస్సు కలిగించుమయా

1. పరిచర్య చేయుటకే ధరణికి వచ్చిన త్యాగమూర్తివి
ప్రతిచర్య జరిగించక పగవారిని క్షమియించిన ప్రేమదీప్తివి
సిలువమరణము పొందునంతగా నీవే తగ్గించుకుంటివి
అధికముగా హెచ్చింపబడితివి

2. పరిపూర్ణమైన భయభక్తులతో తండ్రికి లోబడితివి
ప్రతివిషయములో పంపినవాని చిత్తము నెరవేర్చితివి
శ్రమలుపొంది యాజకుడని దేవునిచే పిలువబడితివి
రక్షణకు కారకుడవైతివి

**193** నీకంటే నమ్మదగిన దేవుడెవరయా
నీవుంటే నాతో ఏ భయము లేదయా

అ.ప. : మేలుకొరకే అన్నీ జరిగించు యేసయ్యా
కీడువెనకే ఆశీర్వాదం పంపుతావయ్యా

1. కొట్టబడినవేళ నా గాయం కట్టినావే
బాధించినా స్వస్థపరచేది నీవే

2. అణచబడినవేళ నా తలను ఎత్తినావే
శిక్షించినా గొప్ప చేసేది నీవే

3. విడువబడినవేళ నను చేరదీసినావే
కోపించినా కరుణచూపేది నీవే

**194** ఆకాశానికి భూమికి మధ్యను వ్రేలాడుచున్నావా
ఆ లోకానికి మమ్మును చేర్చను నిచ్చెనవైనావా
మహనీయుడా నీ బలియాగం - మరువలేని మధుర పర్వం

1. పెడరెక్కలు విరిచికట్టినా - మెడబట్టి నెట్టినా
అపహాస్యము చేసి తిట్టినా - ముసుగేసి కొట్టినా
మౌనముగానే సహియించితివా -నా శిక్షను భరియించితివా

2. సిలువను నీతో మోయించినా బహుగా బాధించినా
సిలువకు మేకులతో బిగియించినా - తలపై ముండ్లుంచినా
నీ తగ్గింపును చూపించితివా - శత్రువులను క్షమియించితివా

**195** నలిగిన రెల్లును విరువని దేవుడు
విరిగిన మనస్సును లక్ష్యము చేస్తాడు
బలము కలిగిన ఆయుధంగా మార్చి
అద్భుతాలు చేసే శక్తిని చేకూర్చి - దీవిస్తాడు జయమిస్తాడు

1. శ్రమల అలలతో కొట్టబడి - భ్రమల సుడులలో నెట్టబడి
అటుఇటు వంగినా - బహుగా కృంగినా
ఆదరిస్తాడు యేసుదేవుడు
పదునుగలిగిన మ్రానుగ చేస్తాడు

2. అనుమానముతో కాల్చబడి - అపనమ్మికతో బ్రతుకు చెడి
ఆత్మలో నలిగినా - హృదయం పగిలినా

బాగుచేస్తాడు యేసుదేవుడు
స్థిరమైన సాక్షిగ జీవింప చేస్తాడు

**196** ఆరంభించెద యేసూ నీతో ప్రతీదినం
ఆనందించెద యేసూ నీలో ప్రతీక్షణం
ఆస్వాదించెద నీ మాటలమాధుర్యం
ఆరాధించెద నిన్నే నిత్యం

1. నీ సన్నిధిలో ప్రతి ఉదయం - ఆలించెద నీ మధుర స్వరం
అరుణోదయమున నీ సహవాసం - నింపును నాలో నూతన ధైర్యం

2. నీ చిత్తముకై ప్రతి విషయం - అర్పించెద నీ కృపకోసం
వేకువజామున నీ ముఖదర్శనం - పెంచును నాలో ఆత్మవిశ్వాసం

3. నా పెదవులతో ప్రతి నిముషం - స్తుతియించెద నీ ఘన నామం
దినప్రారంభమున నీ ప్రియ ధ్యానం - కాల్చును నాలో అహము సర్వం

**197** శిరము వంచెను సర్వలోకం యేసుదేవా నీముందు
సంతసించెను ప్రతీహృదయం రక్షకా నీ జన్మయందు

1. పుట్టిపెరిగి రాజులయ్యేది సహజము
రాజుగానే ఉదయించినావు చిత్రము
మహిమ సింహాసనం విడిచి నాకోసము
పశులపాకలో పుట్టినావు స్తోత్రము

2. యుద్ధముచేసి రాజ్యమేలేది సహజము
శాంతిరాజ్యము స్థాపించినావు చిత్రము
పరలోకానందము చేసితివి త్యాగము
మంటిదేహము దాల్చినావు స్తోత్రము

3. పుట్టి ఒకడు తనను ఎరుగుట సహజము
ముందే ఎరిగి జన్మించినావు చిత్రము
మార్పుచేసుకొని నీ మహిమ రూపము
మనిషిరూపులో వచ్చినావు స్తోత్రము

**198** ఓ నేస్తమా ఈ శుభవార్త తెలియునా
నిను ప్రేమించేవారొకరున్నారనే వాస్తవం తెలియునా
నిను రక్షించువాడు యేసయ్యేననే సత్యం తెలియునా

1. నీవు నమ్మినవారే మోసంతో నీ గుండెనే చీల్చినా
నీ స్వంతజనులే నీ ఆశల మేడలు అన్నియు కూల్చినా
ఊహించనివి జరిగినా - అవమానం మిగిలినా
నిను ఓదార్చేవారొకరున్నారనే వాస్తవం తెలియునా
నీ స్థితిమార్చువాడు యేసయ్యేననే సత్యం తెలియునా

2. నీ కష్టార్జితము అన్యాయము చేయువారికే దక్కినా
నీకున్న స్వాస్థ్యము దోపిడిదారుల చేతికే చిక్కినా
ఉద్యోగమే ఊడినా - వ్యాపారంలో ఓడినా
నిను ఓదార్చేవారొకరున్నారనే వాస్తవం తెలియునా
నీ స్థితిమార్చువాడు యేసయ్యేననే సత్యం తెలియునా

**199** నడిపించినావా నన్నింతకాలం కాపాడుచు నీ రెక్కలలో
నడిపించుదేవా నా జీవితకాలం మేలైన నీ మార్గములో

1. ఊహించలేని అద్భుత క్రియలెన్నో నాపట్ల జరిగించితివి
లెక్కించలేని గొప్ప మేలులతో నను నీవు నింపితివి

2. నా పైకి వచ్చిన ఆపదలన్నిటిలో నన్ను రక్షించితివి
నను చుట్టుముట్టిన శోధనబాధలలో నెమ్మది కలిగించితివి

3. చీకాకు కలిగించు చిక్కులొచ్చినపుడు ఆలోచన చెప్పితివి
ఏకాకినై నేను నీరసించినపుడు ధైర్యమునిచ్చితివి

**200** ఎందుకిలా మారితివో - ఎంతగ దిగజారితివో
మతిలేక తిరుగుచుంటివో - నీస్థితి ఏదో మరచియుంటివో

అ.ప. : యోచన చేయుము సోదరా - నీచపు బ్రతుకును వీడరా

1. సమాజములో సంతోషముగా జీవించవలసి యుండగా
సమాధులలో ఒంటరివానిగా వాసము చేయుచుంటివా
నీ దేహమును సంరక్షించు బాధ్యత నీపైన ఉండగా
నీ చేతులతో నిన్ను నీవే గాయపరచుకొనుచుంటివా

2. దేవుని ఈవిగ నీ ప్రియదేహము నీకీయబడియుండగా
దురాత్మలకు నివాసముగా మార్చివేసియుంటివా
పావనుడైన నీ దేవునికి మహిమ తేవలసియుండగా
దిగంబరివై సృష్టికర్తను అవమానపరచుచుంటివా

3. సర్వోన్నతుడే విమోచకుడై నీ చెంతకు వచ్చియుండగా
నాతో నీకు పనేమియని త్రోసివేయుచుంటివా
స్వస్థతనొంది విడిపింపబడే అవకాశము నీకుండగా
బానిసత్వమున నాశనమునకే పరుగులు తీయుచునుంటివా

**201** యేసులో ఉన్న జీవము భువిలో ప్రత్యక్షమాయెను
మరణచ్ఛాయలోని జనము అరుణోదయమును కనుగొనెను

1. అనుదిన జీవిత అక్కరలన్నీ తీర్చును ఆ జీవం
శాంతి సౌఖ్యం ఆశీర్వాదం కూర్చును ఆ జీవం
వెలుగైన ఆ జీవం ఉదయించెను మనకోసం
నిజమైన ఆ దైవం జరిగించను రక్షణకార్యం

2. చీకటి శక్తులయుక్తులను హతమార్చును ఆ జీవం
బాధలయందు నిర్భయులనుగ తీర్చును ఆ జీవం
వెలుగైన ఆ జీవం ఉదయించెను మనకోసం
నిజమైన ఆ దైవం జరిగించను రక్షణకార్యం

**202** వందనంబొనర్తుమో ప్రభో ప్రభో
వందనం బొనర్తుమో ప్రభో ప్రభో
వందనంబు తండ్రి తనయ శుద్ధాత్ముడా
వందనంబు లందుకో ప్రభో

1. ఇన్ని నాళ్లు ధరను మమ్ము బ్రోచియు
గన్న తండ్రి మించి యెపుడు గాచియు
ఎన్నలేని దీవెనలిడునన్న యేసువా
అన్ని రెట్లు స్తోత్రము లివిగో

2. ప్రాత వత్సరంపు బాప మంతయు
బ్రీతిని మన్నించి మమ్ము గావుము
నూతనాబ్దమునను నీదు నీతి నొసగుమా
దాత క్రీస్తు నాథ రక్షకా

3. దేవ మాదు కాలుసేతులెల్లను
సేవకాళి తనువు దినములన్నియు
నీ వొసంగు వెండి పసిడి జ్ఞానమంత నీ
సేవకై అంగీకరించుమా

4. కోతకొరకు దాసజనము నంపుము
ఈ తరి మా లోటుపాట్లు దీర్చుము
పాతకంబు లెల్ల మాసి భీతి బాపుము
ఖ్యాతి నొందు నీతి సూర్యుడా

5. మా సభలను పెద్దజేసి పెంచుము
నీ సువార్త జెప్ప శక్తి నీయుము
మోసపుచ్చు నంధకారమంత ద్రోయుము
యేసు కృపన్ గుమ్మరించుము

రచన : **మత్తయి సమూయేలు**

**203** స్తుతి పాడెదను విరిగిన హృదితో - అనుదినము కృతజ్ఞతతో
నాకెన్నో మేలులు చేసిన దేవా - నిరతము చేతును నీ పాదసేవ

1. దాస్యములోనుండి వెలఇచ్చి విడిపించ
నీ సుతునిగ నాకు విలువను కలిగించ
పరలోకము వీడి రిక్తునిగా మారి

దాసుని రూపుతో ఈ ధరణికి చేరి
కరుణ చూపిన దేవా - చేతును నీ పాదసేవ

2. మంటిపురుగును నను మహిమకు చేర్చ
నా దేహమును నీ రూపుకు మార్చ
సశరీరుడుగా ఈ భువికేతెంచి
నీ దేహమును మృతి కప్పగించి
తిరిగి లేచిన దేవా - చేతును నీ పాదసేవ

**204** ఫలముల నాశించిన పరలోక తండ్రి
తేరిచూచుచున్నాడు నీవైపు
ప్రేమతో నిను పెంచిన ప్రియ తోటమాలి
పరీక్షించుచున్నాడు నీ కాపు

అ.ప. : ఫలియించకుండుట నీకు న్యాయమా
యజమాని సహనముతో చెలగాటమా

1. ఐగుప్తునుండి పెరికి తెచ్చినాడు
సంఘద్రాక్షతోటలో నిన్ను నాటినాడు
చుట్టు త్రవ్వి ఎరువు వేసి నీరు పోసినాడు
తన స్వాస్థ్యముగా నిను ప్రత్యేకపరచినాడు

2. వెదకినపుడు నీయొద్ద ఫలము లేకయుంటే
ఆకులతో నినుచూసి తండ్రి సంతసించునా
ఇవ్వబడిన సమయములో వర్ధిల్లకుంటే
మోడులాంటి నిన్ను ఇంక నరికివేయకుండునా

**205** నీ ధనము-నీ ఘనము-ప్రభుయేసుదే
నీ దశమభాగము నీయ వెనుదీతువా

1. ధరలోన ధనధాన్యముల నీయగా
కరుణించి కాపాడి రక్షింపగా

పరలోక నాథుండు నీకీయగా
మరి యేసుకొరకీయవెనుదీతువా

2. పాడిపంటలు ప్రభువు నీకీయగా
కూడు గుడ్డలు నీకు దయచేయగా
వేడంగ ప్రభు యేసు నామమంబును
గడువేల ప్రభుకీయ నో క్రైస్తవా

3. వెలుగు నీడలు గాలి వర్షంబులు
కలిగించె ప్రభు నీకు ఉచితంబుగా
వెలిగించ ధరపైని ప్రభు నామము
కలిమికొలది ప్రభున కర్పింపవా

4. కలిగించె సకలంబు సమృద్ధిగా
తొలగించె పలు బాధ భరితంబులు
బలియాయె నీ పాపముల కేసువే
చెలువంగ ప్రభుకీయ చింతింతువా

రచన : **బొంతా సమూయేలు**

**206** వివరించెదను యెహోవా క్రియలు
ప్రకటించెదను ఆశ్చర్య కార్యములు
చెల్లించెదను కృతజ్ఞతా స్తుతులు
అర్పించెదను నా మ్రొక్కుబడులు

1. జాలితో చేతులు చాపి తన చెంతకు రమ్మని పిలిచెను
నాదు ఘోర పాపముబాపి తండ్రిఇంటిలో నను నిలిపెను
నన్ను కరుణించెను - కృప కుమ్మరించెను

2. చింతలన్నీ దూరం చేసి సంతోషముతో నను నింపెను
అంతరంగపు భారంతీసి స్తుతిగీతమునే పలికించెను
నన్ను కరుణించెను - కృప కుమ్మరించెను

3. దివ్యమైన కాంతినిపంపి నా చీకటిని తొలగించెను
నవ్యమైన శాంతితో నింపి హృదయదీపం వెలిగించెను
నన్ను కరుణించెను - కృప కుమ్మరించెను

**207** ప్రతి ఉదయం నా మొదటి పాట నా ప్రియ యేసునితో
మందమారుతాలతో మరుమల్లెలతో
గొంతుకలిపి పాడిన గీతం నా యేసునితో

1. ప్రతి దినము నా మొదటి అడుగు నా ప్రియ యేసునితో
కొండలైనా లోయలైనా పొంగిపొరు ఏరులైనా
వెంట ఉండి నడిపించే నా యేసునితో

2. ప్రతి దినము నా మొదటి మాట నా ప్రియ యేసునితో
సమయోచిత జ్ఞానమిచ్చి సరియగు ఆలోచనచెప్పే
నిజమగు నా స్నేహితుడు నా యేసునితో

**208** శ్రీమంతుడైన శ్రీయేసుదేవుని మహిమను వివరించగలనా
మరి ఒకరితో పోల్చగలనా

1. జ్ఞానముచేత ఆకాశమును భూమిని సృష్టించినాడు
పగటికి సూర్యుని రాత్రికి చంద్రుని తారల నియమించినాడు
వెలుగును కలిగించినాడు

2. సంద్రముచీల్చి ఆరిన నేలపై తన ప్రజలను నడిపినాడు
బాహువుచాచి రాజులకూల్చి అద్భుతములు చేసినాడు
కానానుకు చేర్చినాడు

3. మరణమునుండి నా ప్రాణమును ప్రేమతో తప్పించినాడు
శ్రమలోనున్న నా దుఖమును కృపతో తొలగించినాడు
క్షేమము కలిగించినాడు

**209** ఏం వింతరో ఇదేం కాంతిరో
జనులందరికీ మహా సంబరమంటరో

ఆ ఎలుగు సూడలేక కళ్ళు సెదిరిపోయే
సంతోషం పట్టలేక మనసు మూగబాయె

1. పశువుల తొట్టిలో పొత్తిగుడ్డల చుట్టలో
మన సింతలు దీర్చెటోడు మన బాధలు బాపెటోడు
దావీదు పురములో రక్షకుడు ఎలిసె
ఆలస్యమేల ఇక ఆనవాలు తెలిసె

2. రెక్కలు విప్పుకొని సక్కసక్కని దూతలు
సమాధానమంటూ పాడుతుండ్రు పాటలు
పామరులం మనకే ముందుగా తెలిసె
గొప్పోళ్ళ సిగ్గుదీయ మనకు దారి తెరిచె

3. మెస్సీయ వస్తడని ఎదురుచూస్తే ఇంతదాక
వచ్చిండదిగో సూడు మురుస్తుంది పసులపాక
వినవచ్చుచున్నది సక్కగాను శిశువు కేక
సాటుదాం అందరికీ రక్షకుడు యేసురాక

## 210

కన్నులనిండా నీ రూపం - కదలాడేను ప్రతినిత్యం
అపురూపం నీతో స్నేహమే
హృదయంలోన నీ ధ్యానం - పెదవులపై నీ స్తుతిగీతం
నీ కోసం నా సంగీతమే
యేసూ నీతోనే నాకుంది అర్థం
నీవే లేకుంటే నా బ్రతుకు వ్యర్థం

1. యోగ్యతేలేని నా కోసం - కార్చితివి నీదు రక్తం
పవిత్రపరచి సమస్తమిచ్చి నీ కౌగిట చేర్చినావు
నీ మందలో కూర్చినావు నీ రూపుకు మార్చినావు

2. శాశ్వతమైన నీ ప్రేమను - విడువని నీదు కృపను
ధవళవర్ణుడా రత్నవర్ణుడా - ఎల్లప్పుడు ధ్యానించెదను
నిన్నే నే అనుసరింతును - నీ నీడలో జీవించెదను

**211** పరమతండ్రీ నిను స్తోత్రించి కీర్తింతును
కరములెత్తి నీ సన్నిధిని ప్రార్థింతును
మంచి ఈవులనిచ్చే ప్రేమమూర్తి
చాటింతునయ్య ఇలలో నీదు కీర్తి

1. చెదరిన గొర్రెల మమ్ము చూచినావు
వెదకి రక్షించి ప్రాణమిచ్చినావు
మాతో ఉండి నడిపించుచున్నావు
నీ చెంతకు మము చేర్చ రానైయున్నావు ॥గొప్ప కాపరీ॥

2. పరమునుండి నీవు పొందుకున్నవన్నీ
దాచుకొనక మాకు బయలుపరచినావు
దాసులనక స్నేహితులని పిలిచినావు
నీ సంతోషము మాలో ఉండ కోరియున్నావు ॥మంచి మిత్రుడా॥

3. అపవాదికి అనుచరులమైన మమ్ము
నీ రాజ్య పౌరులనుగ చేసినావు
యువరాజులుగా ఘనతనిచ్చినావు
నీతో రాజ్యమునేలే కృప చూపియున్నావు ॥యేసురాజా॥

**212** సిలువ సాక్షిగా నిలిచెదను
సిలువ దీక్షలో గెలిచెదను
సిలువను ఎత్తుకొని - సిలువను హత్తుకొని
సిలువ పథములో నడిచెదను

1. విలువలేని నను తన సేవకొరకు
పిలిచిన ప్రభువును సేవింతును
కలువరినాథుని కరపత్రికగా
జీవనయాత్రను సాగింతును

2. నిలువనీడయే లేని దీనులకు
ఆశ్రయపురమును ప్రకటింతును

వెలుగుచూడని పాపాంధులకు
మార్గము చూపను శ్రమియింతును

3. మెలకువనైనా కలలోనైనా
దేవుని వాక్యము ధ్యానింతును
తలచుకొని తన అద్భుతప్రేమను
పలుపలు విధముల కీర్తింతును

**213** సన్నుతించుమా నా ప్రాణమా యెహోవా ఘననామమును
మరువకుమా నా అంతరంగమా ఆయన మేలులను

1. సూర్యచంద్ర తారకలను - సుందరమగు ఈ సృష్టిని
ఉచితకృపచే నీకొసగె - ఉల్లసించి పాడుమా

2. ఏకైక ప్రియ కుమారుని - లోకపాపమంత మోయను
బహుమతిగా నీకొసగె - భక్తితో పాడుమా

**214** గురియొద్దకు చేరగా వడివడిగా పరుగిడెద
నా ముందున్న పందెములో ఓపికతో నే సాగెద

1. వెనుకనున్నవి మరచి - లోకాశలన్ని విడచి
యేసుని మది నిలిపి - ఆత్మతో చేయి కలిపి
అలయక సొలయక - విసుగు చెందక
నా పరుగును ముగించెదను

2. సత్యమనే దట్టి నడుముకు కట్టుకొని
రక్షణ కిరీటము శిరస్సున పెట్టుకొని
విశ్వాసము కాపాడుకొందును
పోరాటము సాగించెదను

3. సుందర పరమపురం నన్ను పిలుచుచున్నది
నాకై బహుమానం ఎదురుచూచుచున్నది

పైవాటినే నే వెదకుచుందును
ఆ రాజ్యము నే పొందెదను

**215** ప్రభుయేసునాధుని పదములచెంత
దొరుకును నిజమైన విశ్రాంతి
ఆయనయొద్దకు చేరిన ప్రతీవారికి
ప్రభవించును పూర్ణమైన శాంతి

1. లోకభోగము శాశ్వతమని తలచి లోకమాయలో మునిగెదవేల
ఆస్తి అందము సిరిసంపదలు లయమైపోవును ఎరుగవదేల
2. పాపమునందే మరణించినచో పాతాళమే నీ అంతం తెలుసా
ప్రాణమునిచ్చి సిద్దము చేసిన జీవమార్గము గమనించావా
3. నేడు కాదని రేపు మాపని నిర్లక్ష్యముతో సాగెదవేల
యేసురాకడ నీదుపోకడ ఎపుడో ఎరుగవు ఇపుడే రావా

**216** నీ మాట ఎంతో శక్తిగలది యేసయ్యా
నీ బాట నాకు ముక్తినీయునేసయ్యా
నా నోట నీ పాట నీవుంచినావయ్యా
నా కోట నా కొండ నా అండనీవయ్యా

1. నాకొరకై పరము విడిచినావయ్యా
ఈ ధరపై కాలుమోపినావయ్యా
నా మరణం నీవు మ్రింగినావయ్యా
ఆదరణకర్తా నా యేసయ్యా
2. నా శిక్షను నీవే మోసినావయ్యా
నా రక్షణక్రియను చేసినావయ్యా
నిరీక్షణ నాలో నుంచినావయ్యా
సంరక్షకుడా నా యేసయ్యా

3. నా ఒంటరి బ్రతుకు చూచినావయ్యా
నా జంటగ నీవు నిలిచినావయ్యా
నా కంటను నీరు తుడిచినావయ్యా
నీకంటె దైవమెవరు యేసయ్యా

**217** పరిశుద్ధమైన నామం - పూజింపదగిన నామం
సాటిలేని మధుర నామం - మన యేసు దివ్యనామం

1. పైన ఆకాశమందే గాని - ఈ భూలోకమందే గాని
రక్షింపగలిగిన ఏకైక నామం - మన యేసు దివ్యనామం

2. పైనున్నవన్ని రాలిపోయినా - క్రిందనున్నవన్ని కాలిపోయినా
నిత్యము నిలిచే ఘనమైన నామం - మన యేసు దివ్యనామం

3. వ్యాధి బాధలు మాన్పగల - సైతానుని కూల్చగల
శక్తిగలిగిన అద్భుతనామం - మన యేసు దివ్యనామం

**218** విలువైనది దేవుని ప్రేమ-కలువరిలో ప్రాణమిడిన యేసుని ప్రేమ
వెండికంటెను బంగారుకంటెను అపరంజికంటెను ఎంతో
గొప్పది

1. తలిదండ్రుల ప్రేమకన్న మిన్నయైనది
ఎల్లవేళలందు నన్ను వెంటాడునది
భార్యభర్తల ప్రేమకన్న శ్రేష్టమైనది
తరిగిపోనిది - ఎపుడు కరిగిపోనిది

2. బంధుజనుల ప్రేమకన్న మిన్నయైనది
ఏ పరిస్థితిలోనూ నను విడిచిపోనిది
స్నేహితుల ప్రేమకన్న శ్రేష్టమైనది
మార్పులేనిది - ఎపుడు ఓర్చుకొనునది

3. సహోదరుల ప్రేమకన్న మిన్నయైనది
స్వార్థము రవ్వంతైనా కానరానిది

పొరుగువారి ప్రేమకన్న శ్రేష్టమైనది
మేటియైనది - ఇల సాటిలేనిది

**219** ఉదయించినావా దేవా నా హృదయసీమలో
వెలిగించ దివ్యజ్యోతి నా చీకటిలో
కలిగించను నిరీక్షణ నా నిరాశలో

1. యేసు అనే నీ పేరు ఎడారిలో సెలయేరు
నను ప్రత్యేకించిన తీరు ఎవరూ వర్ణించలేరు
నీకెవరూ సరిరారు ప్రభువా - నీతో ఇల సములెవరు విభవా

2. ఈ భువిలో నీ జన్మం నాకిచ్చెను రక్షణ భాగ్యం
నా జన్మ కర్మ పాపం చేసినావు నాకు దూరం
అద్యంత రహితుడవు ప్రభువా - నిజమైన దేవుడవు విభవా

**220** ఉల్లసించుమా భూలోక జనమా శ్రీయేసు నామమందు
పల్లవించగా పరలోక ఆనందం హృదయ సీమయందు
సృష్టియంత స్తుతులు పాడగా ఓ మానవా
సృష్టికర్తను స్తుతించవా

1. ఊగేటి పైరులన్ని - సాగేటి ఏరులన్ని
మంద్రమైన స్తుతులను వినిపించుచున్నవి
పూచేటి పూవులన్నీ - వీచేటి గాలులన్నీ
చెప్పలేని ఆహ్లాదం పంచుచున్నవి
సృష్టియంత స్తుతులు పాడగా ఓ మానవా
సృష్టికర్తను స్తుతించవా

2. ఎగిరేటి పక్షులన్ని - తిరిగేటి జీవులన్ని
రారాజు మహిమను వివరించుచున్నవి
చల్లటి వాగులన్ని - పచ్చటి తీగెలన్ని
ఆ యేసు పనులను ప్రచురించుచున్నవి

సృష్టియంత స్తుతులు పాడగా ఓ మానవా
సృష్టికర్తను స్తుతించవా

**221** యేసయ్య వచ్చు సమయమాయెను ఓ సోదరా
ఆ ఘడియ మనకు తెలియదాయె నిదురించబోకురా
ఆ రాజు రాకడ బహు నిశ్చయమ్మురా
ఆ రోజు కోసమే నీవు ఎదురుచూడరా

1. మేఘాల మీద యేసుస్వామి రాగా
ప్రతి నేత్రం ఆయనను తేరి చూడగా
భూజనులందరు రొమ్ము కొట్టుకొని ప్రలాపము చేయగా
సంతోషముతో యేసుని సంధింతువా

2. న్యాయాధిపతిగా క్రీస్తురాజు రాగా
మృతులంతా ఉలికిపడి తిరిగి లేవగా
రెప్పపాటులో దేవుని జనులు యేసునెదుర్కొనగా
ఎత్తబడే జనాంగములో నీవుందువా

**222** ఐక్యత కలిగుంటే ఎంతో మనోహరం
సహోదరులు కలిసుంటే శాశ్వతజీవం
ప్రత్యక్షపరచాలి యేసు ప్రేమతత్వం
కాపాడుకోవాలి సమాధానబంధం

1. అహరోను తలనుండి అంగీ అంచువరకు
జారిన పరిమళ తైలమువలె ఉండును
అనురాగముంటే ఆశీర్వాదముండును
అన్యోన్యత ఉంటే ఆత్మఫలము పండును

2. సంఘానికి ఘోరమైన శ్రమలు సంభవించినా
ఏకాత్మతో ప్రార్థించిన జయము కలుగును
చేయి చేయి కలిస్తే బలమెంతో పెరుగును
సఖ్యత విరబూస్తే మేలెంతో జరుగును

**223** సేవకా లేవవా ప్రభు వార్త ప్రకటించుమానక
నిదురించక శ్రమియించవా-గతియించు సమయంబు రాదిక

1. నశియించు ప్రజలు నీ చెంతనే ఉన్నా నీవు కానవా
ఆత్మల కోసం తపియించలేవా నిర్లక్ష్యము వీడిక

2. వెనుదిరిగిన జనులు నీ మందలో ఉన్నా కన్నీరు కార్చవా
ఉజ్జీవ జ్వాల రగిలించలేవా బాధ్యత నీదిక

3. అబద్ధ బోధకులు చెలరేగుచున్నా చోద్యము చూతువా
సరియగు వాక్యం అందించలేవా జాగు చేయక

**224** క్రీస్తేసుని వార్తను విన్నావా నీవు
ఆ ప్రేమ పిలుపును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నావు

1. మహిమోన్నతుడైన దేవుడు ఈ జగతిని ప్రేమించాడు
మహిలోనికి దీనత్వముతో మనుష్యుడుగా ఏతెంచాడు
సిలువను మోసి రక్తం కార్చి
నిను శుద్ధుని చేయగ తాను నీ కొరకై చూస్తున్నాడు

2. నీ పాపం శాపం తానే కలువరిలో భరియించాడు
నీకు బదులు మరణం పొంది నీ శిక్షను తప్పించాడు
రక్షణ మార్గం సిద్ధము చేసి
తన సొత్తుగ చేయగ నిన్ను ఇష్టపడి నిలుచున్నాడు

**225** ఈ లోకం మాయరా - గతియించే ఛాయరా
పరలోకమే శాశ్వతంరా - ప్రభునామమే శరణంరా
స్థిరమైన రాజ్యము కొరకే అన్వేషణ చేయరా

1. అందమైన రంగులతో రకరకాల హంగులతో
నిన్ను ఆకర్షించురా
గురి చూసి ఎరవేసి పాపంలో పడద్రోసి
దైవానికి దూరం చేసేనురా

2. పాపిని పరిశుద్ధపరచి తన సుతునిగా చేయదలచి
యేసు పరమును వీడెరా
ఇలలోని తన వారిని పరలోకం చేర్చాలని
భూమ్యాకాశం మధ్య నిలిచెరా

**226** సుందరం ప్రియుని రూపం
తేజోమయ యేసు దేహం
ఆయనకెంతో ఇష్టం - అధిక సుందరి సంఘం
అర్పించెను తన ప్రాణం - ప్రియురాలి కోసం

1. స్వచ్ఛమైనది నయనద్వయం
మధురమైనది అతని స్వరం
ఆయన ధ్యానం ఆనందభరితం
ఆయన నామం పూజ్యనీయం

2. కోరదగినది తన స్నేహం
మారనిది తన అనురాగం
ఆయన ప్రేమ నిష్కళంకం
ఆయన వైఖరి బహు ప్రసిద్ధం

3. అమరమైనది తన చరితం
విమలమైనది తన రుధిరం
ఆయన సన్నిధి శాంతి నిలయం
ఆయన నీడన బ్రతుకు ధన్యం

**227** దయగలిగిన సామీ ఓ యేసయ్యా
బయబక్తితో నిన్ను కొలిసేమయ్యా
మనిషి రూపులో వచ్చిన మెస్సయ్యా
మనసుల్లో నీ రూపం నిలిపేమయ్యా
నీకెరుకలేంది ఏమున్నది మాలోపల
నీ కనికరం లేకపోతే బతికేదెలా

1. నేలమన్ను తీసి - నరునిగా చేసి
నీ జీవం పోసావయ్యా - జీవాత్మగ మార్చావయ్యా
నీ ఊపిరి సృష్టి అందము - మా కాపరీ నీవే నిత్యజీవము

2. ఆజ్ఞ ఇయ్యగానే - నోటి మాటతోనే
సృష్టంత కలిగేనయ్యా - అందంగా వెలిగేనయ్యా
నీ ఊపిరి సృష్టి అందము - మా కాపరీ నీవే నిత్యజీవము

3. ప్రాణమునే నీవు ధారపోసినావు
మరణాన్నే గెలిచావయ్యా - సాతానుని కూల్చావయ్యా
నీ ఊపిరి సృష్టి అందము - మా కాపరీ నీవే నిత్యజీవము

**228** చిత్రమైన పనులు చేసేటి దేవుడు
చీకుచింతలన్నీ తీసేటి దేవుడు
విడిపించే దేవుడు - నడిపించే దేవుడు

అ.ప. : యేసు మంచిదేవుడు - కీడు రానీయడు

1. ప్రవహించే జలములను ఆపివేసెను
సంద్రములో చక్కనైన బాటవేసెను
తన ప్రజలను అద్దరికి నడిపించెను
శత్రువుల సైన్యమును నీటముంచెను

2. దూతల ఆహారమును ధరకు పంపెను
పరలోకపు మన్నాతో కడుపు నింపెను
దాహమైన వేళలో బండ చీల్చెను
ఎడారిలో నీటితో సేదదీర్చెను

3. పగటివేళ మేఘములో వెంట వచ్చెను
కాపరియై తన మందకు క్షేమమిచ్చెను
అన్యజనులపై గొప్ప జయము తెచ్చెను
తనవారికి స్వాస్థ్యమును తిరిగి ఇచ్చెను

**229** అందరి హృదయాలను ఎరిగియున్న దేవుడు
అంతరింద్రియాలను పరీక్షించు నాథుడు

అ.ప. : యేసు ఒక్కడే - యేసు ఒక్కడే

1. పిలవకముందే బదులిచ్చేవాడు
వెదకకముందే ఎదురొచ్చేవాడు
అడగకముందే గ్రహియించేవాడు
తలవకముందే కనిపించేవాడు

2. పగిలిన హృదిని సరిచేసేవాడు
మరణపు విషము విరిచేసేవాడు
చెదిరిన ప్రజను సమకూర్చేవాడు
పలికిన మాట నెరవేర్చేవాడు

3. దీనుల మొరను ఆలించేవాడు
పాపపు చెరను ఛేదించేవాడు
కూలిన బ్రతుకు నిర్మించేవాడు
అంతము వరకు ప్రేమించేవాడు

**230** చిన్నదైన నాలుక ఎంతో అతిశయించును
తిన్నగ అది ఉండక మాలిన్యమున ముంచును

అ.ప. : నీ నోటిని కాచుకొనుము - నీ మాటను నిలుపుకొనుము

1. నిజమైన దేవుని స్తుతియించిన నాలుక
దేవుని పోలికయైన మనుష్యుని శపించునా
ఉప్పు నీటినుండి తియ్యనీరు ఊరునా
ద్రాక్షచెట్టునుండి అంజూరపండ్లు వచ్చునా

2. దేవుని మహిమార్థమై ఈయబడెను నాలుక
ఆయనను ఘనపరచు సాధనంగా ఎంచవా

దైవ ఆలయంగా చేయబడెను దేహము
శ్రేష్ఠమైన మాటలతో పవిత్రంగా ఉంచవా

**231** తప్పించుకోలేవురా సహోదరా తప్పించుకోలేవురా
పరుగులెత్తి నీవు పాపాలు చేసి
తరుముకుంటూ వచ్చే దైవశిక్ష నుండి

1. హేబెలు అర్పణను లక్ష్యపెట్టె దేవుడు
కయీను కోపంతో చిన్నబోయినాడు
అసూయతో తమ్ముని పై పడి చంపినాడు
దేశదిమ్మరియై శాపం పొందినాడు

2. విగ్రహానికి మొక్కలేదని కోపించి
దేవుని పిల్లలను అగ్నిలో వేయించి
విర్రవీగినాడు నెబుకద్నెజరు గర్వించి
గడ్డిమేసినాడు పడి గద్దెమీదనుంచి

3. అననీయ సప్పీరా అమ్మినారు ఆస్థంతా
తమకొరకు ఆశతో దాచినారు కొంత
గొప్ప కొరకు చెప్పినారు ఇదేనని అంతా
ప్రాణం విడిచారు చూస్తుండ సంఘమంతా

**232** అమ్మా విశ్వాసమ్మా అణుకువ కలిగుండాలమ్మా
భక్తిగలస్త్రీలకు తగినట్టుగా
శక్తినాశ్రయించి బ్రతకాలమ్మా

1. నగలు నాణ్యాలపైన అత్యాశ వలదమ్మా
క్షయముకాని శాశ్వతధనము పైన నీకు కలదమ్మా
నీ వేష భాషలలో అనుకరణ చావాలమ్మా
నీతి వస్త్రధారణనే అలంకరణ కావాలమ్మా

2. తేనెలాంటి తీపిమాటలు వల్లించుట దేనికమ్మా
క్రియలు లేని గొప్పబోధలు ఉపయోగం లేనివమ్మా
అనురాగం ఆత్మీయతలే నీ సంపదలవ్వాలమ్మా
యేసు ప్రేమ ప్రతిరూపముగా ఇల నీవు నిలవాలమ్మా

3. మెడలోనే సిలువ ధరిస్తే నీకేమి లాభమమ్మా
జీవితాన సిలువను మోస్తే నిత్యమైన జీవమమ్మా
గుడిలోన దేవదూతలా కనిపిస్తే సరిపోదమ్మా
ప్రతిచోట క్రీస్తుదివ్వెలా వెలుగిస్తే సిరి నీదమ్మా

**233** నీకే గదా నేను చెబుతుంటా
నువ్వెందుకు నామాట వినవంట
నువ్వు తినేదానితోనే ఉన్నగాని తంటా
తీసుకుంటూ ఉంటావు వెంట వెంట

1. అరచేతిలో వంపి నలిపినలిపి దులిపి
వేళ్ళతోటి పట్టి పంటికింద పెట్టి
ముద్దముద్ద మాటలతో సతమతమవుతుంటావు
మొద్దువై ఏం చెయ్యలేక సతికిలబడుతుంటావు

2. తెల్లని పలువరుస ఎర్రబారిపోయె
మత్తుమందులతో దేహం బొత్తిగ చెడిపోయె
బాధలు మరవాలంటూ మత్తులోనే ఉంటావు
బాధలెక్కువైపోయి నెత్తికొట్టుకుంటావు

3. నీచమైన స్థితికి జారుస్తుంది వ్యసనం
మత్తుపదార్థాలతో పొంచిఉంది పతనం
యేసుకు చెప్పావంటే విడుదల కలిగిస్తాడు
బలహీనతలన్నిటిలో విజయం నీకిస్తాడు

**234** గోరంతలు కొండంతలుగా చేసి
పరులార్జన నీ సొంతముగా చూపి
గప్పాలు కొట్టే పెద్దయ్యో - గొప్పలు చెప్పవద్దయ్యో

1. అన్నీఉన్న విస్తరి ఎపుడూ అణిగిమణిగి ఉంటుంది
ఖాళీగున్న పాత్రయే చాలా చప్పుడు చేస్తుంటుంది
మాటలింక తగ్గించాలి - చేతలలో చూపించాలి
నీ ఘనతను నువ్వుగాక నీ పనులే చాటించాలి

2. నిన్నుగూర్చి ఇతరులు చెపితే తెలుస్తుంది నీ మంచితనం
నీ మంచిని పరులు పొగిడితే పెరుగుతుంది నీదు గౌరవం
మృదుభాషణే అలంకారం - నోరు కాచుకుంటే శ్రేష్టం
చేతనైన మంచిపని చేస్తేనే ఆశీర్వాదం

3. చెప్పిందే చెయ్యాలంటూ యేసుక్రీస్తు బోధించాడు
చేసిందే చెప్పాలంటూ ఆచరించి చూపించాడు
గురునిబోధ పాటించాలి - అడుగులలో పయనించాలి
హెచ్చింపబడాలంటే తగ్గింపుతో జీవించాలి

**235** నా జీవితం ప్రభుకే అంకితం
నా సంతసం ప్రభులో శాశ్వతం
పాపమే బాపెనే - నా ఋణం తీర్చెనే
సిలువనీడలో దాచెనే

1. శరణం వేడగ నాపై కరుణను జూపెను
కరములు చాపెను నన్ను స్థిరముగ నిల్పెను
నా కన్నీటిని తుడిచెను - నా స్నేహితుడై నిలిచెను

2. మలినం కడుగను యేసు రుధిరం కార్చెను
మరణం పొందెను తిరిగి మరల లేచెను
నాకొరకే శ్రమనొందెను - నా భారం తొలగించెను

**236** నమ్మితినయ్యా దేవా నీ వాక్కులు
కోరితినయ్యా నీ దయగల చూపులు

1. ఆధారాలన్నీ కూలినగాని - ఏకాకిగా నేను మిగిలినగాని
నీవు తోడుంటే నాకు చాలు - లేనేలేవు ఏ భయాలు

2. కారుమేఘాలు కమ్మినగాని - అలలు ఎగసి చిమ్మినగాని
నీవు తోడుంటే నాకు చాలు - లేనేలేవు ఏ భయాలు

3. దైన్యంలో నే చితికినగాని - శూన్యంలో నే బ్రతికినగాని
నీవు తోడుంటే నాకు చాలు - లేనేలేవు ఏ భయాలు

**237** యేసుక్రీస్తే నిజమైన దేవుడు
వేరు లేరు నిను బ్రోచే నాధుడు

1. జన్మించిన మనిషి మరణమొందవలయురా
మరణమైన పిదప అంత్యతీర్పు కలదురా
పాపములో మరణిస్తే నరకమె గతిరా
యేసునందు విశ్వసిస్తే నిత్యశాంతిరా

2. హృదయాన యేసయ్యను చేర్చుకొనుమురా
నీ జన్మ పరమార్ధము తెలుసుకొనుమురా
సృష్టికంతటికి చాలిన కరుణమూర్తిరా
దుష్టుల రక్షకుడాయనే శరణు వేడరా

**238** ఊరుకో హృదయమా - నీలో మత్సరమా
దేవునివైపు చూడుమా - ఆ చూపులో శాంతి గ్రోలుమా

1. దుర్జనులను చూచి కలవరమేల
దుష్టులు వృద్ధిచెందగా ఆయాసమేల
నమ్మికతో ప్రభుని చిత్తముకై వేడు
తగినకాలములో నిను హెచ్చించును చూడు

2. విశ్రమించు ఆయన వడిలో హాయిగా
ధైర్యము వీడక కనిపెట్టు ఆశగా
ఆయన చల్లనిచూపే ప్రసాదించు శాంతి
కలిగించు సహనము తొలగించు భ్రాంతి

**239** శ్రీయేసుగీతి పాడవా - ఆ సిల్వప్రేమ చాటవా
జనులెందరో నశించుచుండగా
సువార్త చాటకుందువా - నాకేమిలే అందువా

1. ప్రభుప్రేమను రుచిచూచియు మరి ఎవ్వరికి పంచవా
పరలోకపు మార్గంబును పరులెవ్వరికి చూపవా

2. ప్రతివారికి ప్రభువార్తను ప్రకటింప సంసిద్ధమా
పరిశుద్ధుడే నిను పంపగా నీకింక నిర్లక్ష్యమా

**240** నీ ప్రేమను రుచి చూచితిని - దయాళుడవని ఎరిగితిని
నీ వాక్యమునే కోరితిని - సజీవుడా నిను చేరితిని

1. చీకటినుండి ఆశ్చర్యమైన నీ వెలుగులోకి పిలిచితివి
నీ గుణములను ప్రచురము చేయ
పరిశుద్ధజనముగ నిలిపితివి

2. అన్యులమైన మము చేరదీసి నీ ప్రజలనుగా చేసితివి
కనికరమునకు అపాత్రుల మాపై
కరుణకటాక్షము చూపితివి

3. పనికిరాని శిలలమైన మమ్ము సజీవరాళ్ళుగా మార్చితివి
అమూల్యమగు మూలరాయివి నీవై
మందిరముగ మము కూర్చితివి

**241** తండ్రీ నీ ప్రేమను నా మదిలో తలచిన
నా హృదయం స్తోత్రగీతం పాడెను
ఏమివ్వగలను నీప్రేమకు ఆ సిల్వప్రేమకు

1. గురిలేక నేను తిరుగాడుచుండ - పరలోకదారి చూపించితివి
చెడిపోయినా చేర్చుకుంటివి - కలుషమే కడిగిన కరుణరూపమా

2. ఏ తోడులేక ఏకాకి కాగా - నీ నీడలో నన్ను ఓదార్చితివి
పడిపోయినా నిలుపుకుంటివి - శరణమై నిలిచిన పరమదైవమా

**242** ఓ సోదరా యేసుప్రభు రాకడ సమీపమౌచున్నది
అంతము దగ్గరౌచున్నది - దేవుని తీర్పు రానున్నది

1. మరణం ఏక్షణం ఎరుగం ఎవ్వరం
నీదు పాపము వీడుము - క్రీస్తుయేసుని చేరుము
ఈ దినమే సుదినము - జాగేల ఈవేళ

2. సమయం లేదులే తరుణం రాదులే
నీదు పాపము వీడుము - క్రీస్తుయేసుని చేరుము
ఈ దినమే సుదినము - జాగేల ఈవేళ

**243** హృదయ సింహాసనముపై ఆసీనుడా
ఉదయ రాగాలాపనతో నీ కృపను పాడ
సదయ అంగీకరించుమా నా స్తుతులు కూడా

1. నీయందు నిరతము నిలిచి నీ వాక్కు నాలో నిలిపి
నీలోనే ఫలియించుటకు నను పిలిచితివే
నా కొరతలన్నీ తొలగి సమృద్ధి కలిగి
దినదినము స్తుతియించే కృపనిచ్చితివే

2. నీ తోడునీడలో పెంచి నీదు వాత్సల్యము పంచి
నాలోనే నిను చూపుటకు ఇల నిలిపితివే
నీవుండు లోకములోనే నీ మహిమతోనే
యుగములు పరిపాలించే ఘనతిచ్చితివే

**244** నిన్నెంతగానో ప్రేమించిన
యేసయ్యను నీవు ప్రేమించుచుంటివా

కడువింతగాను హెచ్చించిన
నీ తండ్రిని నీవు హెచ్చించుచుంటివా

1. నిరుపయోగమైన లోకము నుండి
వాక్యముతో బయటకు లాగబడితివే
కడవరకు నిను కోరుకున్న - పరలోకము నిను చేర్చనున్న
యేసయ్యను నీవు ప్రేమించుచుంటివా
నీ తండ్రిని నీవు హెచ్చించుచుంటివా

2. ఎంతో విలువైన రక్తము ద్వారా
శుద్ధుడవై సంఘములో చేర్చబడితివే
తనను తాను అర్పించుకున్న - తనకై నిను విమోచించుకున్న
యేసయ్యను నీవు ప్రేమించుచుంటివా
నీ తండ్రిని నీవు హెచ్చించుచుంటివా

**245** నీకసాధ్యమైనది ఏముంది సర్వాధిపతి యేసయ్యా
నా నిరీక్షణ నీలో ఉంది నిన్నే నమ్మినానయ్యా

1. మరణపు ముల్లును విరిచిన సర్వాధిపతి యేసయ్యా
పాపిని క్షమించగలిగిన నిన్నే నమ్మినానయ్యా

2. గాలిని నిమ్మళపరచిన సర్వాధిపతి యేసయ్యా
సృష్టిని శాసించగలిగిన నిన్నే నమ్మినానయ్యా

3. దీనుల చెంతను నిలిచిన సర్వాధిపతి యేసయ్యా
స్వస్థత చేకూర్చగలిగిన నిన్నే నమ్మినానయ్యా

4. చచ్చిన వానిని లేపిన సర్వాధిపతి యేసయ్యా
నిత్య జీవమును చూపిన నిన్నే నమ్మినానయ్యా

**246** రాజాధిరాజా దేవాదిదేవా నీ సన్నిధి చేరితిమయ్యా
ఆశ్చర్యక్రియలు జరిగించువాడా ఆరాధన నీకేనయ్యా

అ.ప. : ఆరాధన నీకేనయ్యా - నా ఆరాధన నీకే యేసయ్యా

1. ఆశ్రయమైయుండి రక్షించువాడా - నిన్నే పూజించెదమయ్యా
ఆశీర్వదించి పోషించువాడా - స్తోత్రము చెల్లించెదమయ్యా

2. వాగ్దానములను నెరవేర్చువాడా - నిన్నే పూజించెదమయ్యా
నీవున్న స్థలము మము చేర్చువాడా - స్తోత్రము చెల్లించెదమయ్యా

3. తొట్రిల్లకుండా నడిపించువాడా - నిన్నే పూజించెదమయ్యా
మా దేహములలో నివసించువాడా - స్తోత్రము చెల్లించెదమయ్యా

**247** ఎదురుచూస్తున్నాను నీ వాక్కుకోసం
మాట్లాడు యేసయ్యా - మాట్లాడు యేసయ్యా
ఆశగొని యున్నాను - ఆకలితో ఉన్నాను
ఆలకిస్తున్నాను - ఆలకిస్తున్నాను

1. నీ చిత్తమును నాకు బాగుగ నేర్పించుమయా
నీ సత్యమును నాకు తేటగ బోధించుమయా
మౌనంగ ఉన్నాను - మనసు తెరిచియున్నాను
మాట వింటున్నాను - మాట వింటున్నాను.

2. దిగులుపడ్డ మనసుకు ధైర్యము పుట్టించుమయా
కలవరమును తొలగించి నెమ్మది కలిగించుమయా
మౌనంగ ఉన్నాను - మనసు తెరిచియున్నాను
మాట వింటున్నాను - మాట వింటున్నాను.

3. ఆత్మలో స్థిరపరచే సందేశమునీయుమయా
విశ్వాసమును పెంచే ఉపదేశము చేయుమయా
మౌనంగ ఉన్నాను - మనసు తెరిచియున్నాను
మాట వింటున్నాను - మాట వింటున్నాను.

**248** నిన్నుబట్టి అతిశయించుటే నాకున్నది
అంతకంటె నాలో ఏమున్నది
సుఖశాంతిమయమే నీ సన్నిధి - రక్షకుడా నీవే నాపెన్నిధి

1. ఏమాత్రము విలువలేని పాత్రను
అమూల్యముగా మార్చివేసినావయా

నీ ప్రేమను లోకములో పాడను
సాధనముగ నన్ను చేసినావయా
నీవే జ్ఞానాధారం - నా ప్రగతికి మూలం - నా కలల సాకారం

2. నీ మహిమను నాలో చూపించను
వరములను ప్రసాదించినావయా
నీ బలమును ఇలలో ప్రకటించను
ఆత్మశక్తి నాలో నింపినావయా
నీవే జ్ఞానాధారం - నా ప్రగతికి మూలం - నా కలల సాకారం

3. దూరమైన అన్యజాతివాడను
చేరదీసి ఆదరించినావయా
మధురమైన నీదు సేవచేయను
ఉచిత కృపను అనుగ్రహించినావయా
నీవే జ్ఞానాధారం - నా ప్రగతికి మూలం - నా కలల సాకారం

**249** నీవుతప్ప నాకెవరున్నారు ఆకాశమందు
ధన్యకరపు దీవెన పన్నీరు దేవా నీ పొందు
నడువగ నీవే నాముందు నిశ్చింతగ నేనుందు
నీవుండగ నేనింకేమందు

1. ఆశగల ప్రాణమును మేలుతో నింపావు
ఆశీస్సులెన్నో నాకు పంపావు
ఆర్తధ్వనుల విన్నావు - భయపడకని అన్నావు
నీవుండగా తృప్తిగ నేనుందు

2. మరణచీకటినుండి వెలుపలికి చేర్చావు
జీవజలనిధిగా నన్ను మార్చావు
ఇనుపకట్లు తెంచావు - విడుదల కలిగించావు
నీవుండగ స్వేచ్ఛగ నేనుందు

3. ఎండిన భూములకు సత్తువను ఇచ్చావు
సస్యఫలములతో కళను తెచ్చావు
సరిహద్దులు పెంచావు - ఎంతో హెచ్చించావు
నీవుండగ తలగా నేనుందు

**250** ఎవరైనా ఉన్నారా ఎచటైనా ఉన్నారా
ఈలాటి స్నేహితుడు
నా యేసయ్యలాంటి మంచి స్నేహితుడు
ప్రేమించి ప్రాణంబెట్టిన గొప్ప స్నేహితుడు

1. హేతువేమి లేకుండా లాభమేమి పొందకుండా
ప్రేమ చూపువారు లేరు లోకమందునా
నేను కోరుకోకుండా నాకోసము
తనకు తాను చేసినాడు సిలువయాగము

2. అంతస్థులు లేకుండా అర్హతలు చూడకుండా
జతనుకోరువారు దొరకరు ఎంత వెదకినా
నీచుడనని చూడకుండా నాకోసము
మహిమనంతా వీడినాడు ఏమి చిత్రము

3. స్వార్థమేమి లేకుండా ఫలితం ఆశించకుండా
మేలు చేయువారు ఎవరు విశ్వమందునా
ఏమి దాచుకోకుండా నాకోసము
ఉన్నదంతా ఇచ్చినాడు ఏమి త్యాగము

**251** సేవించెదను నిన్నిలలో జీవించు దినములన్నిటిలో
పూజించుటకు యోగ్యుడవు యుగములలో
స్తోత్రించెదను జనములలో

1. పొరుగువారంతా కూడుకొని కష్టకాలమున నన్నుగని
నీ దేవుడు ఏమాయెనని హేళన చేసినగాని
నీ మాటను విని నిను నమ్ముకొని
కడదాకా నడిచెదను - సాక్షిగ నే నిలిచెదను

2. అధిపతులు మాట్లాడుకొని కూటసాక్షుల మాటవిని
నిన్ను విడిచిపెట్టాలని నను బెదిరించినగాని
నీ మాటను విని నిను నమ్ముకొని
కడదాకా నడిచెదను - సాక్షిగ నే నిలిచెదను

3. బంధువులు నను చేరుకొని మాతో ఉండుట కూడదని
నాకున్నదంతా దోచుకొని నను వెలివేసినగాని
నీ మాటను విని నిను నమ్ముకొని
కడదాకా నడిచెదను - సాక్షిగ నే నిలిచెదను

**252** నా దాగుచోటు నీవేనయ్యా
యేసూ నీచాటున ఉన్నానయ్యా

అ.ప. : సంతోషమే - సంతోషమే
యేసూ నీ సన్నిధిలో సంతోషమే

1. జలప్రవాహములు పొరలి వచ్చినను
శత్రు సమూహములు తరలి వచ్చినను
నామీదికెన్నడురావు నన్నేమి చేయలేవు
నాముందు ఉన్న నిన్ను దాటి నన్ను చేరలేవు

2. నామీద దృష్టియుంచి జ్ఞానము నేర్పెదవు
ఉపదేశము చేసి మార్గము చూపెదవు
నాచేయి పట్టుకున్నావు నాకాలు జారనీయవు
శ్రమలో తోడైయుందువు తప్పించి గొప్పచేతువు

3. సాతాను ఉరిలోనుండి నను విడిపించెదవు
నాశన తెగులునుండి నను రక్షించెదవు
రాత్రిలో భయములేదు అపాయమేదీ రాదు
దూతలకాజ్ఞ ఇచ్చావు రాయికూడ నన్ను తాకదు

**253** తేజోమయా యేసయ్యా - స్తుతి పాత్రుడవు నీవయ్యా

అ.ప. : మహిమ ఘనత ప్రభావములు సమస్తము నీకేనయా

1. నిజమైన దేవా నీవంటివాడు లేడు
మహాత్మ్యము గల నిన్ను పోలినవాడెవడు
నీ నామము ఘనమైనదయా - నరులు నీకు భయపడెదరయా

2. జనములకు రాజా జీవముగలిగిన నాథా
సమస్తము నిర్మించినవాడవు నీవెగదా
నీ ఉగ్రత తాళలేమయా - మేలు చేయగలవు నీవయా

**254** సంతోషగీతము పాడెదను
యేసూ నీ ఘనతను చాటెదను
స్తోత్రము చెల్లింతును - నీ కీర్తి వినిపింతును

1. నా ప్రార్థన నీవెపుడూ త్రోసివేయలేదు
నాయొద్దనుండి నీ కృపను తీసివేయలేదు
నా విజ్ఞాపన ఆలించావు - నా మనవి అంగీకరించావు

2. సమృద్ధి ఉన్న ప్రాంతానికి నన్ను చేర్చినావు
తొట్రిల్లకుండా స్థిరముగను నిలువబెట్టినావు
నను బాగుగ పరిశీలించావు - నిర్మలునిగ రూపొందించావు

**255** అర్పించెదము మహిమాన్వితా
అర్పణముగను స్తుతియు ఘనత

అ.ప. : ఉన్నతమైన నీ నామం - సన్నుతి చేతుము ప్రతిక్షణం

1. ఉత్సహించు పెదవులతో కీర్తనలు పాడెదము

2. కృతజ్ఞతా హృదయముతో ఆరాధన చేసెదము

3. సంగీత స్వరములతో నీ మహిమ చాటెదము

**256** నా హృదయములోనికి నీ ఆత్మను సమృద్ధిగా పంపుము
నను పరిశుద్ధాత్మ శక్తితో సంపూర్ణముగ నింపుము

అ.ప. : ఆత్మను పంపుము - శక్తితో నింపుము

1. పాప నియమమునుండి నన్ను విడిపించుము
పాపములన్నిటిగూర్చి నన్ను ఒప్పించుము

2. సంభవించబోవునవి నాకు బోధించుము
సర్వ సత్యములోనికి నన్ను నడిపించుము

3. నీదు చిత్తమునుబట్టి వరములు దయచేయుము
నీ సాక్షిగ నిలుచుటకు బలమును నాకీయుము

## 257 ఉన్నావు నాకు తోడుగా - ఇమ్మానుయేలు దేవుడా

1. షద్రకు మేషకు అబెద్నగోలతో
అగ్ని గుండములో నీవును ఉంటివే
నిన్ను సేవించిన దానియేలును
సింహపు బోనులో కాపాడుకుంటివే
నన్నిల విడువవు - ఎన్నడు మరువవు
కంటనీరు జారనీయవు

2. నీకై నిలిచిన ఏలియా భక్తుని
కరువులో నీవే పోషించితివే
నిను ప్రార్థించిన హిజ్కియా రాజుకు
ఆయుష్కాలము పొగిగించితివే
కరుణామయుడవు - కనికరపడెదవు
చెంతజేరి ఆదరింతువు

## 258 నీతో స్నేహం నాకెంతో మేలయ్యా
నీ సహవాసం నాకుంటే చాలయ్యా

అ.ప. : నమ్మదగిన నా మంచియేసయ్యా
ఎన్నదగని నన్ను పిలిచినావయా

1. నీ స్వరమును విని తలుపులు తెరువగా లోనికి వస్తానన్నావయా
నాలో నివాసముండగోరిన - నాతో భుజింప నన్ను చేరిన

2. ఇద్దరు ముగ్గురు ఓ చోట కూడగా వారితో ఉంటానన్నావయా
నీలాగ వెలుగులోనే నడిపిన - నా పాపదోషమంత కడిగిన

3. ఎమ్మాయి దారిలో నీతోటి నడువగా హృదయం మండించినావయా
నీ లేఖనములు తేటపరచిన - అజ్ఞానతిమిరం తొలగించిన

4. పామరశిష్యులు నీతోనే ఉండగా ధైర్యము ప్రసాదించినావయా
నీ సేవచేయు కృపను ఇచ్చిన - నీ ప్రేమచాట ఇలలో ఉంచిన

**259** క్రీస్తుని జననం చరిత్రయే చాటే సత్యం
క్రిస్మసు శుభదినం ధరిత్రికే పండుగ నిత్యం

1. చీకటిలో కూర్చున్నవారికి వెలుగును తెచ్చెను క్రిస్మస్
బంధకములలో ఉన్నవారికి విడుదలనిచ్చెను క్రిస్మస్

2. పాపముతో మరణించువారికి జీవముతెచ్చెను క్రిస్మస్
శిక్షచేత నశియించువారికి రక్షణనిచ్చెను క్రిస్మస్

3. వేదనతో వ్యధనొందువారికి నెమ్మదితెచ్చెను క్రిస్మస్
చింతతో చితికియున్నవారికి సంతసమిచ్చెను క్రిస్మస్

**260** నను నడిపించేది జీవవాక్యమే
ఇల బ్రతికించేది దైవవాక్యమే

అ.ప. : వాక్యమే సత్యవాక్యమే - వాక్యమే నిత్యవాక్యమే

1. నిరాశలో నేనుండినపుడు నిరీక్షణతో నింపేది వాక్యమే
పరీక్షలో నే కృంగినపుడు విజయమిచ్చి నిలిపేది వాక్యమే

2. వేదనతో నే అలసినపుడు నెమ్మది కలిగించేది వాక్యమే
బాధలతో నే విసిగినపుడు విశ్వాసము పెంచేది వాక్యమే

3. శత్రుమూక నన్ను చుట్టినపుడు యుద్ధము జరిగించేది వాక్యమే
మిత్రులంతా విడిచిపెట్టినపుడు ఆనందము పంచేది వాక్యమే

**261** సాగిపోవుమా దేవునిపైనే నీ దృష్టిని నిలిపి
సందేహముల విడిచి
చుట్టుఉన్న అలలను గూర్చి ఆలోచననే మరచి
రమ్మని పిలిచిన యేసు శక్తిపై విశ్వాసమునుంచి

1. కెరటాల గాంభీర్యము గూర్చి లెక్కలు వేయకు
ఏ పక్కకు చూడకు
గాలి వేగమును అంచనావేస్తూ అపాయములో పడకు
ప్రమాదమేదో ఊహించుకొని భయముతో ఆగకు

2. కష్టాల వడగళ్ళను చూసి ధైర్యము వీడకు
నీ పయనం ఆపకు
వానకురిసినా కలవరపడకు చూపు మరల్చకు
అపనమ్మికతో తడబడిపోకు నడువుము కడవరకు

**262** భయపడుటెందుకు ఓ నా మనసా
కలవరమొందకు తగదీ వరస
నీ పక్షమున దేవుడుండగా శత్రువు నీ ఎదుట నిలబడగలడా

1. దాస్యపు ఆత్మను నీకు ఇయ్యక
పిరికి వానిగా ఉండనియ్యక
దత్తపుత్రాత్మను దయచేసినాడు
తండ్రీ అని పిలుచు ధైర్యమిచ్చినాడు
తన పిల్లలమని ఆత్మతో తానే సాక్ష్యమిచ్చుచున్నాడు

2. క్రీస్తులో ఉన్నచో శిక్షయే లేదని
ఇప్పటి శ్రమలు లెక్కకురావని
మట్టిశరీరపు విడుదలకొరకు
మహిమ ప్రత్యక్షత కలిగే వరకు
నిరీక్షించుటకు బలహీనతలో విజయమిచ్చుచున్నాడు

3. సొంతకుమారుని అనుగ్రహించుటకు
వెనుకతీయక అందరికొరకు

అర్పణ చేసిన ప్రేమామయుడు
సమస్తమును నీకెందుకీయడు
నీ కొరకై విజ్ఞాపన ప్రార్థన సదా చేయుచున్నాడు

**263** అన్యాయపు తీర్పు సహించినావా
నీకెంత ఓర్పు క్షమించే దేవా

1. అపహాస్యంపాలైనపుడు ఆగ్రహం తెచ్చుకోలేదే
అవహేళన చేస్తున్నపుడు ఏమాత్రం నోరు తెరువలేదే
నా వేదన బాటలో నీ పయనమా
నా శాపము బాపను ఆ మౌనమా

2. దేహంలో రక్తపుబొట్టు ఒక్కటైనా ఉంచుకోలేదే
పక్కలో బల్లెపుపోటు తగిలినా కోపం రాలేదే
నీమీద మోపింది నా దోషమా
నీవు సిలువ మోసింది నా కోసమా

3. ప్రజలు నిన్ను బాధపెట్టినా పగ నీవు పెంచుకోలేదే
ముఖము మీద ఉమ్మివేసినా దయ నిన్ను విడిచిపోలేదే
నిను గాయపరచింది నా పాపమా
నీ ఒళ్ళు చీల్చింది నా నేరమా

**264** యేసుక్రీస్తు పిలుపును అంగీకరించావా
యేసులోని గెలుపును అనుభవించుచున్నావా
శక్తిగల ఆ నామంలో విశ్వాసముంచావా
భక్తితో తన చిత్తముకై నీ శిరము వంచావా

1. చీకటినుండి ఆశ్చర్యమైన
వెలుగులోనికి పిలిచిన దేవుని
హృదయములోనికి ఆహ్వానించిన
చీకటి బ్రతుకు వెలిగించబడును

2. ఉన్నతుడైన పరలోక దేవుడు
తన సేవ కొరకు పిలిచేని పిలుపు
గ్రహియించి ఆయన సిలువను మోసిన
నీ జీవితము ఫలవంతమగును

3. తన సన్నిధికి తిరిగి రమ్మని
సృష్టికర్తయే పిలిచే పిలుపు
తెలియదు ఎపుడో సిద్ధపడియుండిన
పరలోకములో స్థానము దొరుకును

**265** నన్నాదరించువాడా నీకే వందనం
కన్నీరు తుడుచువాడా నీదే జీవితం

అ.ప. : వందనం వందనం యేసూ నీకే వందనం
అంకితం అంకితం నీ కొరకే నా జీవితం

1. రహస్యమందు పుట్టినప్పుడు నీ కన్నులు నన్ను చూచెనంటివి
నాకు తలంపు రాకమునుపు నా మనస్సు గ్రహియించుచుంటివి
నన్నెరిగియున్నవాడా నీకే వందనం
భయపడకు అన్నవాడా నీదే జీవితం

2. నా పాపములు ఎన్నటికిని జ్ఞాపకము చేసుకోనంటివి
మేలు చేయుచు నా యవ్వనము క్రొత్తదిగా మార్చివేయుచుంటివి
నన్నిలలో నడుపువాడా నీకే వందనం
సత్యమును తెలుపువాడా నీదే జీవితం

3. నీ రాజ్యమును మొదట వెదకిన అన్నిటిని సమకూర్చెదనంటివి
నీ నామములో మొర్రపెట్టిన జవాబును అనుగ్రహించుచుంటివి
నన్నెన్నుకున్నవాడా నీకే వందనం
నాతోనే ఉన్నవాడా నీదే జీవితం

**266** సంగీతనాదముతో స్తోత్ర సంకీర్తనతో
నీ ప్రేమగీతం పాడెద - నీ గొప్పకార్యం చాటెద

నా జీవితం మార్చిన యేసయా
ఈ నీ ఋణం తీర్చుట ఎటులయా

1. నా కఠిన హృదయమున కారుణ్యమును నింపి
కలువలు పూయించిన కృపలను కొనియాడెద
పాపములు క్షమియించి నను మార్చిన
దోషములు భరియించి దరిచేర్చిన
నీ ప్రేమగీతం పాడెద - నీ గొప్పకార్యం చాటెద

2. నా కష్ట సమయమున నా చెంతనే నిలిచి
విడువక నడిపించిన విధమును వివరించెద
క్షేమమును కలిగించి నను లేపిన
దీవెనలు కురిపించి కృప చూపిన
నీ ప్రేమగీతం పాడెద - నీ గొప్పకార్యం చాటెద

3. నా దుఖ దినములలో ఓదార్పు కలిగించి
కన్నీటిని తుడిచిన క్రమమును ప్రకటించెద
వాక్యముతో దర్శించి బలపరచిన
సత్యముతో సంధించి స్థిరపరచిన
నీ ప్రేమగీతం పాడెద - నీ గొప్పకార్యం చాటెద

## 267

జీవితయాత్రలో తుఫాను రేగగా జీవననౌక అల్లాడిపోగా
నా యేసయ్య కనులుతెరచెను
కల్లోలమంతా నిమ్మళమాయెను

1. అనుమానాలు అలలై ఎగయగా
భయాల వానలు కలతలు తేగా
నా యేసయ్య కనులు తెరచెను
నా భయములన్నీ పారిపోయెను

2. చీకటిరాత్రులు చిందులువేయగా
వెలుగుల రేఖలు వెలవెల పోగా

నా యేసయ్య కనులు తెరచెను
చీకట్లుపోయి వెలుతురాయెను

3. నా అంచనాలు తలక్రిందులవ్వగా
నాకున్న ఆశలు అడుగంటిపోగా
నా యేసయ్య కనులు తెరచెను
నిరాశలన్నీ దూరమాయెను

**268** చింతించుటేల నా ప్రాణమా
చింతపడుట వల్ల నీకు లాభమా
చింతలన్నీ మోసే యేసు ఉండగా
చింతపడుట మాని సంతసించుమా

1. మబ్బుకమ్మిన గడ్డుదినమున నిబ్బరమును కలిగిస్తాడు
అడ్డువచ్చిన ముళ్ళకంచెలు అవలీలగ దాటిస్తాడు
కష్టాలకొండలలో మోకాళ్ళు వంచితే
మార్గాలన్నిటినీ తిన్నగా చేస్తాడు

2. దిగులు కలిగిన ప్రతి సమయములో వాగ్దానము పంపిస్తాడు
భయము పెరిగిన ప్రతికూలతలో తన కృపను చూపిస్తాడు
నష్టాలలోయలలో సణగక సాగితే
దీవెనలు పంపి సమృద్ధినిస్తాడు

**269** విజయగీతిక మ్రోగింది కలువరి సిలువలో
విజయ పతాక ఎగిరింది పునరుత్థానములో
హల్లెలూయ (8)

1. మరణమే మరణించింది సాతాను తలదించింది
క్రీస్తుయేసు మృత్యువును గెల్చుట నిరీక్షణను కలిగించింది
హల్లెలూయా (8)

2. తండ్రి మహిమ ఋజువయ్యింది కృప పాలన మొదలయ్యింది
సమాధిగుండెను యేసు చీల్చుట విశ్వాసికి బలమిచ్చింది
హల్లెలూయా (8)

**270** చెరలోనైనా పాడుతా ఆనందపు స్తుతి పాట
మరణము వరకు చాటుతా యేసయ్యను ప్రతి చోట
కరువైనా బరువైనా విడిచిపోను ప్రభు బాట

1. కష్టాల చీకటిలో దారి కనరాకపోయినా
నష్టాల వేదనలో ఆశ మరి లేకపోయినా
నా బాధలన్నిటిలో నిరీక్షణతో ఉంటా
నా తండ్రి చిత్తానికై శ్రమలోనే వెతుకుతుంటా

2. అపాయములు బరువై సొమ్మసిల్లి పడిపోయినా
సహాయకులు కరువై దేహమంత చెడిపోయినా
నా బాధలన్నిటిలో నిరీక్షణతో ఉంటా
నా తండ్రి చిత్తానికై శ్రమలోనే వెతుకుతుంటా

3. అవాంతరాలెదురై నా నావ నిలిచిపోయినా
ప్రశాంతతే కొదువై నా గుండె చెదిరిపోయినా
నా బాధలన్నిటిలో నిరీక్షణతో ఉంటా
నా తండ్రి చిత్తానికై శ్రమలోనే వెతుకుతుంటా

**271** పరమదైవమే మనుష్యరూపమై ఉదయించెను నాకోసమే
అమరజీవమే నరులకోసమై దిగివచ్చెను ఈ లోకమే

అ.ప. : క్రీస్తు పుట్టెను హల్లెలూయ (3)

1. ఆకారరహితుడు ఆత్మస్వరూపుడు శరీరమును ధరించెను
సర్వాధికారుడు బలాఢ్యధీరుడు దీనత్వమును వరించెను
వైభవమును విడిచెను - దాసునిగను మారెను
దీవెన భువికి తెచ్చెను ముక్తిబాటగా

2. అనాదివాక్యమే కృపాసమేతమై ధరపై కాలుమోపెను
ఆ నీతితేజమే నరావతారమై శిశువై జననమాయెను
పాపిజతను కోరెను - రిక్తుడు తానాయెను
భూలోకమును చేరెను యేసు రాజుగా

3. నిత్యుడు తండ్రియై విమోచనార్థమై కుమారుడై జనించెను
సత్యస్వరూపియై రక్షణధ్యేయమై రాజ్యమునే భరించెను
మధ్యగోడ కూల్చను - సంధిని సమకూర్చను
సఖ్యత నిలుపవచ్చెను శాంతి దూతగా

**272** జయనాదం మ్రోగాలి యుద్ధానికి వెళ్ళకముందే
స్తుతిగీతం పాడాలి అడిగినది పొందకముందే
యేసయ్య నేర్పిన సూత్రమదే
విజయం పొందే మార్గమదే

1. పరిస్థితులను మార్చేది నమ్మికతో చేయు ప్రార్థన
సుఖశాంతులు ఒనగూర్చేది హృదయపూర్వక సమర్పణ
అనుకోనివి ఎదురౌతున్నా - నిరాశలే కృంగదీస్తున్నా
స్తుతులతో పెరుగును విశ్వాసం

2. దేవుని సంతోషపెట్టేది స్తోత్రరూపమగు కీర్తన
మనిషిని ధన్యుని చేసేది కృతజ్ఞతా స్తుతి ఆరాధన
అద్భుతాలు జరగాలన్నా - ఆత్మశక్తి పెరగాలన్నా
స్తుతియించాలి ప్రతి నిత్యం

**273** స్తోత్రము స్తోత్రమని కీర్తనపాడెదము
హల్లెలూయ హల్లెలూయని నిను కొనియాడెదము

అ.ప. : ఉల్లసించెదమయ్యా నీ సన్నిధిని
సన్నుతింతుము నిన్నే రారాజువని

1. స్వస్థపరచు దేవుడవు నీవేయని కీర్తనపాడెదము
తృప్తిపరచగలిగిన రారాజువని నినుకొనియాడెదము

2. శక్తినీయు దేవుడవు నీవేయని కీర్తనపాడెదము
   గొప్పచేయగలిగిన రారాజువని నినుకొనియాడెదము

3. ఉద్ధరించు దేవుడవు నీవేయని కీర్తనపాడెదము
   ఆదరించ గలిగిన రారాజువని నినుకొనియాడెదము

**274** నా జీవితాంతము నీ సేవ చేతునంటిని
నే బ్రతుకు కాలము నీతోనే నడుతునంటిని
నా మనవి వింటివి - నన్నాదుకొంటివి

1. నీ ప్రేమ చూపించి నన్ను నీవు పిలిచితివి
   నీ శక్తి పంపించి బలపరచి నిలిపితివి
   నా ప్రాణప్రియుడా నా యేసయ్యా

2. రోగముతో పలుమార్లు పడియుండ లేపితివి
   దూరమైపోకుండా స్థిరపరచి కాచితివి
   నా ప్రాణప్రియుడా నా యేసయ్యా

3. దూషించు దుష్టులకు సిగ్గును కలిగించితివి
   వేలాది ఆత్మలకు మేలుగా నన్నుంచితివి
   నా ప్రాణప్రియుడా నా యేసయ్యా

4. సంఘములు కట్టుటకు సామర్థ్యమిచ్చితివి
   ఉపదేశమిచ్చుటకు దేశములు తిప్పితివి
   నా ప్రాణ ప్రియుడా నా యేసయ్యా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

**275** నన్ను విడువని యేసయ్యా - నిన్ను విడిచి ఉండనయ్యా
కన్నతల్లి నను మరచినను ఎన్నడూ మరువనంటివయ్యా

అ.ప. : వందనం నీకే - నా వందనం నీకే

1. నా స్వంత ఆశలతో నిన్ను విడిచి వెళ్ళియుంటిని
   ఈ లోక స్నేహముతో నాశనము తెచ్చుకుంటిని

తప్పిన నన్ను వెదకుటకై - నిత్యజీవమునిచ్చుటకై
నీవే దిగివచ్చినావయ్యా - నీవే దిగివచ్చినావయ్యా

2. నీ అరచేతులలో నన్ను నీవు చెక్కుకుంటివి
జీవగ్రంథములో నా పేరును రాసియుంటివి
వ్యసనములను నిందలను - నాదు వ్యాధిబాధలను
నీవే భరియించినావయ్యా - నీవే భరియించినావయ్యా

3. విలువైన రక్తముతో నన్ను శుద్ధి చేసియుంటివి
పరిశుద్ధ నామములో కొత్త జన్మనిచ్చియుంటివి
ఆత్మతో సత్యముతో - విరిగిన హృదయముతో
నిన్నే ఆరాధిస్తానయ్యా - నిన్నే ఆరాధిస్తానయ్యా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

**276** బైబిలు గ్రంథం ద్వారబంధం పరలోక పరమపురికి
దాపునచేరిన శాపములన్నిటి కూపములో పడవేయు గ్రంథం

1. మన రక్షకుడగు మన ప్రభుయేసుని మానక చూపెడి గ్రంథమిది
మానక చదివెడు మానవులందరు
మనసులో నెమ్మది పొందెదరు

2. పాపము చేసి పాపినిగాదని నీతిగ నిలబడువారలకు
అద్దముగా అది బుద్ధిన నిలచి
అంతరంగమును చూపెడిది

3. మన పాదములకు దీపముగా మన త్రోవలకు వెలుగుగా
కొన్నవారు దానివిన్నవారును
చదివినవారలు ధన్యులెగా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

**277** ఓ మానవుడా మేలుకొనుము నిదురయేలరా
ప్రభుయేసు వచ్చు సమయమాయె తేరిచూడరా
నేడే తేరిచూడరా

1. ఏ బేధమే లేక జన్మకర్మ పాపులం - అందరం పాపులం
ఆ పాప శిక్ష ఘోరమైన మరణమేగదా - అగ్నిగుండమేగదా
ఆ మరణమును జయించి క్రీస్తు తిరిగి లేచెను
నిత్యజీవమిచ్చెను

2. రక్తమంతయు చెడిపోయి హీనులైతిమి - శక్తి హీనులైతిమి
భక్తి శూన్యమై భంగపడి భ్రష్టులైతిమి - బహు దుష్టులైతిమి
యుక్తకాలమందు కలువరిలో రక్తమిచ్చెను
ముక్తిబాట చూపెను

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 278

నా స్తుతులనందుకొనుము యేసుప్రభువా
మహిమపరతును నిన్నే దేవా
పాపాంధకారమైన కూపమునుండి పైకిలేపినావు
నన్ను గాచినావు

1. ఇచ్చితివయ్యా పరిశుద్ధమైన గ్రంథం
ఆ గ్రంథములో వ్రాసిన వాగ్ధానములన్నీ
నా పరము చేసినావా

2. ఇచ్చితివయ్యా పరిశుద్ధమైన సంఘం
ఆ సంఘములో చేరి నిను స్తుతియించుటకు
నాపై కృపచూపినావా

3. ఇచ్చితివయ్యా పరమార్థమైన జ్ఞానం
ఆ జ్ఞానముతో వాక్యం ప్రకటించే భాగ్యం
నాకు ప్రసాదించినావా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 279

కాలవిలువనెరుగవా - యేసువైపు తిరుగవా

అ.ప. : కృపాకాలం అనుకూల సమయం
క్రీస్తును చేరే శుభతరుణం

1. కాలవిలువనెరిగి మోకాళ్ళు వంచవోయి
యేసునామంలో ప్రతికాలు వంగవలెనోయి

2. అంత్యకాలమునందు అపవాది లేచునోయి
గర్జించు సింహంలా ప్రతివాని వెంటపడునోయి

3. కడవరికాలమిది గురుతులను కానవోయి
రానున్న రక్షకుని ప్రతి కన్ను చూడవలెనోయి

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

**280** జగతికి రేడు జీవించువాడు
యుగములకు యేసు రాజైయున్నాడు

అ.ప. : రాజైయున్నాడు - యేసు రాజైయున్నాడు

1. ఆ యేసు నీకు రక్షకుడైతే
రక్షణ పాత్ర నీ చేతనుంటే
అక్షయదేహము ఆనాడు పొంద
ఈనాడు నీవిచ్చు నీ అర్పణేది

2. ఆ తండ్రికి నీవు తనయుడవైతే
అబ్బా అని పిలిచి ఆదరణ పొందు
యేసుకు నీవు దాసుడవైతే
కాసులు రెండిచ్చి కనికరము పొందు

3. ఆ రాజు నీలో ఆనందమొంద
అధిక సుందరమగు ఆ సంఘమందు
అంగముగా నీదు దెందమునిచ్చి
ఆ విభునికర్పించు నీ అర్పణములు

**281** కలువరి ప్రియుడా సిలువలో నాథా
వెలలేని నీ ప్రేమకే వందనం

1. ఆదాము చేసిన ఆజ్ఞాతిక్రమమే
మరణమునకు కారణమాయెనా
ఆ మరణంబాప సిలువమరణమొంది
తిరిగి లేచిన మహితాత్ముడా

2. నా చేతులతో నేను చేసిన పాపమే
నీచేతిలో మేకు బిగియించెనా
నా కాళ్ళదోషమే నీ కాళ్ళలోన
కఠినసీలలు నాటించెనా

3. నా పాపపడకలే నీ ప్రక్కలోన
బల్లెపుపోటు పొడిపించెనా
నా చెడుతలపులే నీ శిరమందు
ముండ్ల మకుటము బిగియించెనా

రచన : **డా॥ ఎ.డి. శిఖామణి**

## 282 నా స్వరం దేవా నీవరం - నా గానం నీకోసం

1. నాయొక్క గొప్పతనం నీనుండి వచ్చినది
నాకున్న జ్ఞానధనం నీవేగా ఇచ్చినది
 నేను నీవాడను నీలోని తీగెను
 నీకొరకు నిత్యం ఫలియించుచుందును

2. నా పాట ప్రతీపదం నీవు రాయించినది
నాచేత సంగీతం నీవు చేయించినది
 నీ ఘనత చాటను ఏపాటివాడను
 శ్రమలలో సైతం స్తుతి పాడుచుందును

3. నామీది అభిషేకం నీవు పంపించినది
నాలోని సంతోషం నీవు పుట్టించినది
 ఏ విధముచేతను నీ ఋణము తీరును
 నీ మహిమకోసం పనిచేయుచుందును

**283** మాట్లాడే దేవా నా యేసయ్యా
మాట తప్పవు నీవు మారనివాడవయ్యా

1. నీ మాటలో జీవమున్నది
అదియే నన్నిలలో బ్రతికించుచున్నది
మాటతోనే మృతులలేపినావా - మరణముల్లు విరిచిన ఓ దేవా

2. నీ మాటలో స్వస్థతున్నది
అదియే నా రోగము తొలగించుచున్నది
మాటతోనే చక్కచేసినావా - సర్వశక్తి కలిగిన ఓ దేవా

3. నీ మాటలో జ్ఞానమున్నది
అదియే నీ త్రోవలో నడిపించుచున్నది
మాటతోనే బుద్ధినేర్పినావా - హృదయమును ఎరిగిన ఓ దేవా

**284** ఆగిపోదు నాపాట - గమ్యం చేరేదాక
సాగుతుంది ప్రతిపూట - నా పరుగు ముగిసేదాక

1. లోకాశలు లాగినా వెనుదిరిగి చూడను
అలసటతో జోగినా శృతి తగ్గనీయను
ఎదురైన అవరోధం యేసే తొలగించును
స్థిరమైన విశ్వాసం నాలో కలిగించును

2. నా అడుగు జారినా కలవరము చెందను
నా బలము పోయినా లయ తప్పనియ్యను
ఎదురైన అవరోధం యేసే తొలగించును
స్థిరమైన విశ్వాసం నాలో కలిగించును

3. శత్రువు ఎదురొచ్చినా ధైర్యమును వీడను
మిత్రులు నను గుచ్చినా శ్రావ్యత పోనీయను
ఎదురైన అవరోధం యేసే తొలగించును
స్థిరమైన విశ్వాసం నాలో కలిగించును

**285** అంబరానికి అంటేలా సంబరాలతో చాటాల

అ.ప. : యేసయ్య పుట్టాడని రక్షించవచ్చాడని

1. ప్రవచనాలు నెరవేరాయి - శ్రమదినాలు ఇకపోయాయి
విడుదల ప్రకటించే - శిక్షను తప్పించే

2. దివిజనాలు సమకూరాయి - ఘనస్వరాలు వినిపించాయి
పరముకు నడిపించే - మార్గము చూపించే

3. సుమవనాలు పులకించాయి - పరిమళాలు వెదజల్లాయి
ఇలలో నశియించే - జనులను ప్రేమించే

**286** విజయం నీ రక్తంలో - అభయం నీ హస్తంలో
సమాధానం సదాకాలం నా రక్షకుడా నీలో

1. స్వస్థత నీ రక్తంలో - భద్రత నీ హస్తంలో

2. రక్షణ నీ రక్తంలో - సాంత్వన నీ హస్తంలో

3. క్షమాపణ నీ రక్తంలో - నిరీక్షణ నీ హస్తంలో

4. పవిత్రత నీ రక్తంలో - వినమ్రత నీ హస్తంలో

5. ఆరోగ్యం నీ రక్తంలో - ఆనందం నీ హస్తంలో

**287** సేవకుడా నీ భాగ్యమెంత గొప్పది
సేవచేయు నీ బ్రతుకు ధన్యమైనది
బలవంతుడుగా ఉండుమా
క్రీస్తు యేసు కృపతో నిండుమా

1. తుచ్ఛమైన వాటికొరకు పరుగులిడుదువా
హెచ్చరించు మాట వినక వెనకబడుదువా
రోషముగలవాడు నీ దేవుడు
క్రమములేని సేవను సహించడు
నమ్మకత్వముతో పనిచేస్తే దీవిస్తాడు

2. చిన్న ప్రలోభాలకే లొంగిపోదువా
ఉన్నత బహుమానాలు కోల్పోదువా
నిను పిలచినవాడు సంపన్నుడు
కొరతేమీ నీకు రానీయడు
సర్వసమృద్ధిని కలిగించి పోషిస్తాడు

3. స్వంత మార్గములను నీవు ఎంచుకొందువా
దైవ చిత్తమునకు వీలు ఉంచకుందువా
నమ్మదగినవాడు శ్రీయేసుడు
శ్రమలోనూ నిన్ను విడిచిపెట్టడు
తగిన సమయములో అధికంగా హెచ్చిస్తాడు

**288** యేసూ నీవే కావాలయ్యా - నాతో కూడా రావాలయ్యా
ఘనుడా నీ దివ్యసన్నిధి - నను ఆదుకునే నాపెన్నిధి

అ.ప. : నీవే కావాలయ్యా - నాతో రావాలయ్యా

1. నీవే నాతో వస్తే దిగులు నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే తెగులు నన్నంటదు

2. నీవే నాతో వస్తే కొరత నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే క్షయత నన్నంటదు

3. నీవే నాతో వస్తే ఓటమి నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే చీకటి నన్నంటదు

**289** అన్నీ తెలిసినవాడు నీ కన్నీరు తుడుస్తాడు

అ.ప. : నీ ప్రశ్నలకు సమస్యలకు యేసే జవాబు
యేసే జవాబు - ప్రభుయేసే జవాబు

1. కష్ట సమయములో నీవారెవరు నీ చెంతకు రాకపోయినా
దుఃఖదినములలో ఓదార్చుటకు నీకెవ్వరు లేకపోయినా

బంధువులు స్నేహితులు నిను ఎడబాసినా
ఒంటరిగా లోకములో నిను వదిలేసినా

2. నీవు చేయని కార్యం నిను చుట్టుకొని నింద నీకు మిగిల్చినా
నీది కాని దోషం నీమీదబడి గుండెలో చిచ్చు రగిల్చినా
నీవారే పగవారై నీపైకి లేచినా
నీతోటి జతవారే చులకనగా చూచినా

**290** నిత్యజీవపు ఊటలు కలిగిన యేసయ్య మాటలు
సత్యదేవుని బాటలో దాగిన దీవెన మూటలు

అ.ప. : జీవస్వరాలు - ప్రభు ప్రేమస్వరాలు

1. జ్ఞానమును బోధించే పరలోక సత్యములు
గమ్యమును చూపించే అపురూప ముత్యములు
స్వస్థతను జరిగించే ఆరోగ్య సూత్రములు
బాధలను మరిపించే ఆనంద శాస్త్రములు

2. నేత్రములు తెరిపించే అద్భుత సంగతులు
దీవెనలు కురిపించే అక్షయ సంపదలు
వేదనను హరియించే ఆదరణ వాక్యములు
ధైర్యమును కలిగించే అనుభవ సాక్ష్యములు

3. మధురంగా వినిపించే సంగీత స్వరఝరులు
పదిలంగా నివసించే సందేశ ఘనసిరులు
మనసులను కదిలించే సాహిత్య మధురిమలు
మమతలతో స్పృశియించే ఆత్మీయ లయధ్వనులు

**291** నీ దీనమనస్సుతో జీవింప నేర్పుము
నీ రూపమునకు నన్ను మార్చుము
వినయము కలిగిన ఘనదైవమా
సాత్వీకం నీ శాంతం నాలో కలిగించుము

1. ఐశ్వర్యమైనా గొప్పపేరైనా నీ కరుణ లేక నేను పొందలేను
సంపాదనున్నా జ్ఞాననిధినైనా నీ సెలవులేక సంతసించలేను
దేనిని గూర్చిన అతిశయం నాకంటకుండ తొలగించు
తగ్గింపును నాలో ఉంచి నీకిష్టముగా బ్రతికించు

2. పరలోకమందున నీకున్న భాగ్యము
పాపులకోసమై త్యజియించియుంటివి
సింహాసనమున ఆసీనుడవు నీవు
దాసుని రూపము ధరియించియుంటివి
నీవిల చూపిన మాదిరి నేననుసరించ అలవరచు
గర్వము ఏమాత్రము నాలో లేకుండగను స్థిరపరచు

**292** దేవుడు నాకేం చేశాడని ఎపుడూ అడగొద్దురా
ఎందుకలా జరుగుతుందని ప్రశ్నలు వెయ్యొద్దురా
అంతా నీ మంచికని నమ్మాలిరా
కీడు వెనక మేలుకై చూడాలిరా

1. పేరున్న గొప్పోళ్ళు చూస్తుండగనే లోకాన్ని విడిచేశారు
నీకన్నా చిన్నోళ్ళు వయసుండగనే మట్టిలో కలిసిపోయారు
మంచేది నీలోపల లేకున్నా బ్రతికించే ఉంచాడు లోకంలోన
పనికొచ్చేవాడివి నీవుకాకున్నా కృప చూపించాడు నీ విషయంలోన
గమనించావా అధికమైన యేసునిప్రేమ
కలిగున్నావా కృతజ్ఞత కాస్తంతైనా

2. ఏ పాత్రకు ఏరూపం సరిపోతుందో కుమ్మరికి తెలిసుంటుంది
యజమాని చిత్తానికి తలవంచిందే సరియైన పాత్రౌతుంది
నీకేది అవసరమో నీకన్నా బాగా ఎరిగున్నాడు యేసునాయన
ఏ ప్రత్యేకత నీలోలేకున్నా నిన్ను వాడుకోవాలని ఆయన తపన
నీ విశ్వాసం పెంచాలని క్రీస్తు యోచన
నీకెదురయ్యే పరీక్షలు వాటి సూచన

3. సమస్తము తెలిసున్న సృష్టికర్తను ఎదిరించుట సృష్టికి తగునా
నన్నెందుకు ఈ స్థితిలో ఉంచావంటూ దైవాన్ని అడగవచ్చునా
తనపిల్లల బాగోగులు తండ్రికన్నను ఎక్కువగా నీకు తెలియునా
ఏమిచ్చుటవల్ల నీకు మంచి జరుగునో అది నీకిచ్చుటే నేరమా
నీ జీవితాన్ని ఉంచు యేసు హస్తంలోన
భయపడకుండా ఆనుకో ఆయనపైన

**293** నింగిని నేలను ఏకము చేసిన పండుగ
నింగికి నేలకు నిచ్చెన వేసిన పండుగ

అ.ప. : క్రిస్మస్ హాపీ క్రిస్మస్ క్రిస్మస్ మెర్రీ క్రిస్మస్

1. జ్ఞానుల జ్ఞానము వ్యర్థము చేసిన పండుగ
రాజుల గుండెలో అలజడి రేపిన పండుగ

2. దీనుల ప్రార్థనకు ఫలముగ వచ్చిన పండుగ
పాపుల కోసము రక్షణ తెచ్చిన పండుగ

3. యూదుల కలలన్నీ నిజముగ మార్చిన పండుగ
బాధల బ్రతుకులలో నెమ్మది కూర్చిన పండుగ

**294** సమాధివైపు చూడవద్దు సోదరా
సజీవుడైన క్రీస్తు మహిమ చూడరా
మృతులలో వెతుకులాటలేలరా
యేసు తిరిగి లేచినాడురా

1. పాప బానిసత్వమింక తొలగిపోయెరా
పాతవన్ని గతించి క్రొత్తవాయెరా
పాతాళపు పునాదులు కదలిపోయెరా
పావనుని విజయమే వేడుకాయెరా

2. మరణముల్లును యేసు విరిచివేసెరా
మనుజ శాపముద్రను చెరిపివేసెరా

మహిమ పునరుత్థానపు తలుపు తెరచెరా
మహిని జీవమార్గము సిద్ధపరచెరా

**295** నమ్మకు ఇలలో ఎవరినీ సాయం చేస్తారనుకొని
నమ్ముకో రక్షకుడేసుని కార్యంచూడు నిలుచుని

1. సహాయము చేస్తామని వస్తారు ఎందరో నీ చెంతకు
చేయూతను ఇస్తామని చెప్తారు ఎన్నో కబుర్లు నీకు
అక్కరనడ్డంపెట్టుకొని లాభం పొందుతుంటారు
శవాలపై కాసులేరాలని కాచుకొని చూస్తుంటారు

2. నీ ఆపదను తెలుసుకొని ప్రత్యక్షమౌతారు వెనువెంటనే
మేముండగా నీకేమని వెన్నంటే ఉంటారు నీ ఇంటనే
నీకున్న అవసరతలన్నీ వారిపై వేసుకుంటారు
దోచుకొని నీ సర్వస్వం ఇరుకులోన పెడుతుంటారు

3. నీ ఆప్తులం మేమేనని రాబట్టుకుంటారు నీ సంగతి
జవాబును చూపిస్తామని పేరుస్తు ఉంటారులే కుంపటి
సమస్యరూపం మార్చేసి లేనిరంగు పూస్తుంటారు
రహస్యాలను బయటేసి నిను అల్లరి చేస్తుంటారు

**296** గమ్యము చేర్చే త్రోవ తెలియక
జీవమునిచ్చే యేసునెరుగక
పయనించిన నీకేమి లాభము
నాశనమునకే చేరుట ఖాయము

1. మార్గము ఏది అని అడుగవలెనురా
మార్గము తెలుసుకొని నడువవలెనురా
మారుమనస్సు ధర్మమార్గము
మార్పునొందితే నిత్యజీవము

2. తప్పుడు మార్గము తంత్రికసహ్యం
తప్పును తెలుపునది దేవుని వాక్యం

ధ్యానోపాసన దైవారాధన
యేసునెరుగుటే మోక్షసాధన

3. ధర మానవులను బ్రోచు దైవము
పరలోకానికి చేర్చు మార్గము
యేసుప్రభువే మోక్షద్వారము
తీసివేయును పాపభారము

**297** నీ కృపాతిశయమును ఎల్లప్పుడు కీర్తించెదను
నీ విశ్వాస్యతను తరములకు తెలియజేసెదను

అ.ప. : మహిమనీకే మంచిదేవా ఇహపరములందు

1. ఆకాశము నీక్రియలను స్తుతియించుచున్నది
పరిశుద్ధుల సమాజము ఘనపరచుచున్నది
మింటను నీకు సాటిరాడెవ్వడు
దైవపుత్రులలో నీవంటివాడెవడు

2. నీ నీతితో నా కొమ్మును హెచ్చించుచున్నావు
నీ కాంతిలో దినమంతయు నడిపించుచున్నావు
నీ కృప నాకు తోడుగా వచ్చును
నీ కుడిచేయి విజయమే తెచ్చును

**298** నా మనసులో ఆశ నీవేనయ్యా
నీపైనే నాధ్యాస ఓ యేసయ్యా
కన్నులారా ప్రభూ నిన్ను చూడాలని
బ్రతుకంతా నీ సన్నిధిలో గడపాలని

1. తేనెలకన్నా తీయగనున్న నీ మాటలను ధ్యానించాలని
ఆశ్చర్యమైన నీకార్యాలు మరువక నిత్యం స్తోత్రించాలని

2. సంకటమైనా సంబరమైనా విడువక నిన్ను సేవించాలని
వినయముకలిగి మనసున విరిగి జీవనయాత్ర సాగించాలని

3. మేఘముపైన రానైయున్న ప్రియుడా నిన్ను సంధించాలని
నీతివసించు రాజ్యమునందు ఘనుడా నీతో పాలించాలని

**299** నా ప్రాణమా దిగులెందుకు
నాలోపల వ్యధ చెందకు
ఎత్తైన నీ కోటగా సర్వాధిపతి ఉండగా
భయపడక నిలుచుండుమా
జయకరుని స్తుతియించుమా

1. చెఱలో నిను వేయాలని చెలికాండ్రు నీకై ఉరులొగ్గినా
అపహాస్యము చేయాలని తమ నాలుకలకు పదునెట్టినా
దేవుడు వారిని కూల్చివేయును
ఆకస్మికముగ పడద్రోయును
సంతోషించుము విశ్వసించుము

2. ఎటులైనను మ్రింగాలని అపవాది నిన్ను వెంటాడినా
తనవైపుకు లాగాలని పలుశోధనలను పంపించినా
దేవుని హస్తము నీతో ఉండును
సైతానే అపజయమొందును
స్థిరముగనుండుము శాంతినొందుము

3. కలనైనను ఊహించని కడగండ్లు నీకు ప్రాప్తించినా
ఎవరూ నిను ప్రేమించని కడు ఘోరస్థితిలో నీవుండినా
దేవుడు ద్వారము నీకై తెరచును
మేలులతో నిను బలపరచును
యేసుని చూడుము చింతవీడుము

**300** రాజులరాజు పరమునువీడి పుడమిని దర్శించెను
పావనలోక దీవెనలన్నీ ధరణిపై వర్షించెను

అ.ప. : మనము కూడి కొనియాడి ఆరాధించుదాం
పాటపాడి యేసయ్యను పూజించుదాం

1. చీకటిఛాయలు దూరంచేసి వెలుగులు చూపించను
కోటి సూర్యులతేజం కలిగియున్న దైవం
ప్రేమరూపిగ ఉదయించెను

2. నాశనపాత్రుల శాపంబాపి విడుదల ప్రకటించను
లోక రక్షణకార్యం చేయబూనిన దైవం
గొర్రెపిల్లగ ప్రభవించెను

3. బాధిత జనులకు న్యాయంతీర్చి నవ్వులు పూయించను
కాడి తేలికచేసి బరువు దించే దైవం
మానవునిగా జనియించెను

**301** మా విమోచకా దీనపాలకా
నీ కార్యము గంభీరము
నీయందే మా అతిశయము

1. మా దేవుడవు మేము నీ దాసులము
భూదిగంతములనుండి సమకూర్చితివి
భయపడకని వాగ్దానం పంపించితివి
నీ దక్షిణహస్తముతో రక్షించితివి

2. పరిశుద్ధుడవు మేము నీ పిల్లలము
శ్రేష్ఠమైన సంతోషం కలిగించితివి
విడనాడక మా మొరను ఆలించితివి
అరణ్యమున నీటిఊట పుట్టించితివి

3. మా ఏలికవు మేము నీ పౌరులము
వాడియైన మ్రానులుగ మము మార్చితివి
యుద్ధములో మా పక్షము వహియించితివి
మా శత్రువులకు సిగ్గును కలిగించితివి

**302** బలవంతుని చేతిక్రింద దీనమనసుతో
తలవంచుము హెచ్చించును నిన్ను ఘనతతో
పెద్దవాడు కాలేవు సొంతతెలివితో
పక్కవాని పడగొట్టి దుష్టబుద్ధితో

అ.ప. : మేలుపొంది మరచిపోకు గొప్ప నేరము
తిరుగుబాటువల్ల వచ్చే శిక్ష ఘోరము

1. పెంచి గొప్పచేసిన ప్రియమైన పిల్లలు
తనను విడిచిపోయిన తండ్రికెంత వేదన
చెరుపు చేయువారికి శ్రమ రాకపోవునా
విశ్వాసఘాతుకం కీడు తేక మానునా

2. దేవుడు నియమించిన మోషే అహరోనుకు
ఎదురుగా లేచిన విరోధముగ కూడిన
దుష్టజనుల మీదికి అగ్ని రాకఆగెనా
భూమి చీలి వారిని మింగకుండ మానెనా

3. సొంతఇల్లు తెలియని యజమానుని కానని
దోషభరితజనులకు లేకపోయె యోచన
నాశనమే కలుగును మాట వినకపోయిన
వివాదమే తొలగును తిరిగి ప్రభుని చేరిన

**303** రోషము గల యెహోవా దేవుడు
తన మహిమను ఎవరికీ చెందనీయడు

అ.ప. : సేవకుడా జాగ్రత్త కలిగియుండుమా
యజమానుని మహిమ దొంగిలించకుమా

1. దేవుడు జరిగించిన అద్భుతకార్యములను
నీ ఘనతగ వివరించుకొనుటెందుకు
పరమతండ్రి నామము మహిమపరచబడుటకు
నీవు ఒట్టి సాధనమని ఎరుగవెందుకు

2. తండ్రియైన దేవుని మహిమపరచనందుకు
హేరోదుకు జరిగినది మరతువెందుకు
స్వస్థపరచగలిగిన శక్తిఉన్న దేవుడు
నిన్ను వాడుకుంటే నీకు గర్వమెందుకు

3. మహోన్నతునితో సమునిగా చేసుకుందుననుకొని
త్రోయబడెను కెరూబు పైనుండి క్రిందకు
దైవమహిమకోసమే అన్ని పనులు చేసిన
గొప్ప పాత్రగా ఉందువు ఆయనకొరకు

**304** నీ చిత్తానికి శిరము వంచానయా
నా ఇష్టానికి తెరను దించానయా
నీ మార్గమును తెలుపుమయ్యా
విధేయునిగా నను మలుచుమయ్యా

1. నీ ఆజ్ఞలనుసరించు ప్రియునిగా
దావీదువలె ఉండనీయుము
భయపెట్టువాటికి చలియించిపోకుండా
స్థిరపరచి బోధించు యేసూ నీ వాక్యము
పరికించు నానుండి సంతోష స్తుతి ధ్వనులు

2. నీ ఇంట నమ్మకమైన వానిగా
మోషేవలే ఉండనీయుము
వెలిచూపువల్ల వ్యర్థుడను కాకుండా
బలవంతునిగ మార్చు యేసూ నీ చేతిలో
సవరించు నాలోని నిస్సారమగు తీగెలు

3. నీలోనే ఫలియించుకొమ్మగా
యోసేపువల ఉండనీయుము
క్షణమాత్ర భోగాలు నే కోరుకోకుండా
శ్రమపొందుటకు నేర్పు యేసూ నీకోసము
శ్రమపొందుటకు నేర్పు యేసూ నీకోసము

**305** లెక్కించలేని దీవెనలు నీకిచ్చుచున్న దేవుడు
హృదయమున ఉన్న కోరికలు నిజము చేయుచున్నాడు

అ.ప. : విశ్వాసముంచు ఆయనలో - అన్నీ సాధ్యం క్రీస్తులో

1. నిను విడిచి వెళ్ళినవారిని లెక్కపెట్టగలవేమో
నీ పక్షముగా నిలుచు సైన్యాలను లెక్కకు మిక్కిలిగా చేయును

2. నీవు కార్చిన కన్నీటికి కొలతవేయగలవేమో
నీ కన్నుల ఆనంద భాష్పాలకు కొదువ లేకుండగా చేయును

3. నిన్ను వేధించిన ఘటనలు మనసునుండగలవేమో
ఆ కార్యాలు చేసిన గాయాలను మదికి రాకుండగా చేయును

**306** కనుగొంటిని నిన్నే ఓ నజరేయా
సమర్థుడవని సహాయము చేయ
నీ ప్రభావము నాలోకి చేరగా
నా స్వరూపము మారిపోయెగా

1. ప్రయత్నాలు చేసి వేసారియుంటిని
ఉన్న ఆస్థినంతా చేజార్చుకుంటిని
వైద్యులచుట్టూ కాళ్ళు అరిగేటట్టు
ఎంత తిరిగినా సరికాకయుంటిని

2. స్వంత జనులతోనే వెలివేయబడితిని
అపనిందలపాలై మతిపోయి చెడితిని
బ్రతుకెందుకని మనసే చంపుకొని
జీవచ్ఛవమై ఇల మిగిలియుంటిని

3. నీ మహిమనుగూర్చి వార్తలను వింటిని
స్వస్థపరచుదేవా నిను నమ్ముకొంటిని
ధైర్యములేక ఎదురుగ రాలేక
వెనుకనుండి వచ్చి నిను ముట్టుకుంటిని

**307** కనుచూపుమేరలోన ఏ ఆశలేని వేళ
ఎటుతోచక లోలోన నే కృంగియున్న వేళ

అ.ప. : నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా కన్నీరంతా తుడిచి నీ కౌగిట దాచావు

1. మొదలుపెట్టిన కార్యం మధ్యలో ఆగిపోగా
బెదిరిపోయి నా హృదయం బేలగా మారిపోగా
పనిపూర్తి చేయగా బలములేని వేళ
నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా ఆటంకాలన్నిటినీ యేసూ తొలగించావు

2. శ్రమలు తెచ్చిన దుఃఖం శాంతినే దోచుకోగా
చెదిరిపోయి ఆశలసౌధం నా గొంతు మూగబోగా
స్తుతిపాట పాడగా స్వరము రానివేళ
నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా నోటను నూతనగీతం యేసూ పలికించావు

3. కపట మిత్రుల మోసం అగ్నిలా కాల్చబోగా
సడలిపోయి నా విశ్వాసం ధైర్యమే లేకపోగా
అడుగేసి సాగగా అనువుగాని వేళ
నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా ప్రార్థనకు ఫలమిచ్చి యేసూ నడిపించావు

**308** ఆవరించుమా ఆత్మ శక్తితో
ఆదరించుమా నీదు వాక్కుతో

అ.ప. : ప్రేమ రూపమా నన్ను నింపుమా
ఉజ్జీవము నాలో రగిలించుమా

1. నీ ధర్మశాస్త్రమందు ఆశ్చర్యమైన
సంగతులు చూచునట్లు కనులు తెరువుమా

2. నీ ఆగమనంకొరకు సిద్ధముచేసే
వాక్యమును ఆలకించు చెవులనీయుమా

3. నే నడుచు త్రోవలందు క్షేమమునిచ్చే
కట్టడలు గ్రహించగ మనసు నిలుపుమా

4. నా దీనశరీరమును పాపమునుండి
కాపాడుకొనునట్లు భయము నేర్పుమా

**309** సరిపోయినవాడవయా యేసూ మాకందరికి
పరిశుద్ధ దేవుడవయా చేరాము నీదరికి

1. పడకుండా నిలబెట్టుటకు సరిపోయినవాడవయా
పదిలంగా మము స్థిరపరచే పరిశుద్ధ దేవుడవయా

2. శత్రుసేనలను కూల్చుటకు సరిపోయినవాడవయా
సత్యముతో మము బలపరచే పరిశుద్ధ దేవుడవయా

3. కార్యములను నెరవేర్చుటకు సరిపోయినవాడవయా
ప్రార్థనలు విని ఫలమిచ్చే పరిశుద్ధ దేవుడవయా

4. పరలోకమునకు చేర్చుటకు సరిపోయినవాడవయా
శరణని వేడిన వరమిచ్చే పరిశుద్ధ దేవుడవయా

**310** నీ జీవిత విలువ తెలుసుకున్నావా
యవ్వనపు ఘనత ఎరిగియున్నావా
అల్పము కాదు ఏ మాత్రం
దేవునికి నీవు ముఖ్యం

1. గెలవడానికే పుట్టించాడు
గెలుపుబాటలో యేసు నిన్నుంచాడు
అలసిపోక పరుగెత్తాలి
గెలుపుకోసం శ్రమియించాలి
గురివైపే సాగాలి గమ్యాన్ని చేరాలి

2. పరిశుద్ధతనే ఆశించాడు
మహిమకోసమే నిన్ను నియమించాడు
దైవతోటలో పనిచెయ్యాలి
జీవమార్గం ప్రకటించాలి
ఉత్సాహం కావాలి ఉజ్జీవం రావాలి

3. వరములు ఎన్నో నీకిచ్చాడు
ఫలములిమ్మని నీకు సూచించాడు
కీడు చేయుట మానెయ్యాలి
నోట దీవెన రానియ్యాలి
అందరికీ నీ బ్రతుకు మాదిరిగా ఉండాలి

**311** నిను నమ్మినచో సిగ్గుపడనీయవు
నను నెమ్మదితో నీవే ఉంచెదవు
ఆపత్కాలమున నమ్ముకొనదగిన

అ.ప. : యేసూ నీవే ఆధారము
యేసూ నీవే నా ప్రాణము

1. తెలివిని నమ్ముకొని తూలి పడ్డాను
బుద్ధి జ్ఞానము నీ దానమని నీ చెంతకు చేరాను

2. బలమును నమ్ముకొని భంగపడ్డాను
శక్తిమంతుడా నా కోటవని నీ చెంతకు చేరాను

3. ధనమును నమ్ముకొని దగాపడ్డాను
సుఖసంపద నీ దీవెనని నీ చెంతకు చేరాను

4. మనుష్యుల నమ్ముకొని మభ్యపడ్డాను
సత్యవంతుడా ఆశ్రయుడవని నీ చెంతకు చేరాను

**312** సర్వశక్తుడైన యేసు నాతో ఉండగా
దివ్యమైన సన్నిధి నాచుట్టు నిండగా

అ.ప. : నిరీక్షణతో సాగెద ఎంత దూరమైనా
సమీపించనీయక చింత లేశమైనా

1. ఆకాశం మబ్బులతో నిండిపోయినా
ఆవేదన గుండెలనే పిండివేసినా

2. అలసటతో నా దేహం బండబారినా
కదలనని పాదములు మొండికేసినా

3. సేదదీర్చు సెలయేర్లు ఎండిపోయినా
ఆదరించు స్నేహితులు వీడిపోయినా

**313** కథకాదు కల్పనకాదు యేసుని జన్మము
శిథిలపు బ్రతుకున శుభమునుగూర్చే
నిజమగు బహుమానము

1. మనిషి జననం కొందరికే ఆనందమునిచ్చును
మరల వెంటనే పొందినదంతా ఆవిరి కావచ్చును
యేసుని జననం సర్వజనులకు సంతోషము తెచ్చెను
శాశ్వతజీవం కలిగించుటకు మార్గము ఏర్పరచెను

2. మనిషి జీవితం కొందరికే ఉపయోగమునిచ్చును
కొన్నితరముల చరిత్రయందు లిఖితం కావచ్చును
యేసుని జీవితం మానవజాతికి దీవెనలను తెచ్చెను
కాలచరిత్రను రెండుగ విరిచి తరములకు నిలిచెను

3. మనిషి మరణం కొందరికే రోదన మిగుల్చును
రోజులుగడచిన అతనిజ్ఞాపకం మరుగు కావచ్చును
యేసుని మరణం అందరికోసం రక్షణ కొనితెచ్చెను
పునరుత్థానం పరలోకభాగ్యం వరములుగానిచ్చెను

**314** పిలిచిన బదులిస్తాడు యేసుదేవుడు
ప్రార్థనలు వ్యర్థముగా పోనీయడు

అ.ప. : ఆలస్యమైనా ఆయన చిత్తమే
ఏది జరిగినా మేలుకోసమే

1. నిరాశానిశీధిలోన ఉషోదయం కలుగును
మరణాంధకారమైన జీవముతో వెలుగును
నమ్మికతో వేయుకేక ప్రభుసన్నిధి చేరును
నిజమైన మొఱ్ఱ జవాబును పొందును

2. ఎండియున్న భూమిలోన పచ్చదనం విరియును
పాడైన చెట్లనుండి ఫలవర్షం కురియును
అర్పించిన విన్నపం పరిస్థితిని మార్చును
హృదయవాంఛలన్ని తప్పకుండ తీర్చును

**315** నీ మాట నా పాటగా అనుక్షణం పాడనీ
లోకాన నిను చాటగా నా స్వరం వాడనీ

అ.ప. : నా గీతం ఆత్మలను నీవైపే ఆకర్షించనీ
ఆదరణ కలిగించి నీలోనే ప్రహర్షించనీ

1. ఏ చోట గళమెత్తినా నీ ప్రేమ ధ్వనియించనీ
పాడేటి ప్రతి పాటలో నీ రూపు కనిపించనీ
వినిపించుచున్నప్పుడే ఉద్రేకమును రేపక
స్థిరమైన ఉజ్జీవము లోలోన రగిలించనీ

2. నీ దివ్య గానామృతం జలధారలుగ పొంగనీ
తాకేటి ప్రతివారిని ఫలవంతముగ మార్చనీ
శృతిలయలు లోపించక విసిగింపు కలిగించక
నిజమైన ఉల్లాసమై నిలువెల్ల కదిలించనీ

3. ఆత్మీయగీతాలతో తనువంత పులకించనీ
సంగీతమే బోధయై కనువిప్పు కలిగించనీ
కాలక్షేపంకోసమే పరిమితము కాకుండగ
హృదయాల్లో నివసించుచూ కార్యాలు జరిగించనీ

**316** నీ వాక్కు వినిపించుమయ్యా
నేత్రాలు తెరిపించుమయ్యా
నీ ముఖమును నాకుచూపుము
నీ మహిమకు నన్ను మార్చుము

1. నీతట్టు చూడగా వెలుగు కలుగును
ముఖములందు సిగ్గు కానరాకపోవును
నీ ముఖదర్శనమే సంతోషమిచ్చును
నీ కటాక్షమే నన్ను విమోచించును

2. నీవైపు తిరుగగా ముసుగు తొలగును
ముఖములందు గొప్పమహిమ ప్రతిఫలించును
నీ ముఖకాంతియే నాకు విజయమిచ్చును
నీ హస్తమే నన్ను రక్షించును

**317** నా కృషిచేత కాదయ్యా ఏదైనా నీ కృపమాత్రమేనయ్యా

అ.ప. : కార్యము సఫలము చేసే నీకు
మహిమ ఘనత యుగములకు

1. నీవు కటాక్షము చూపకపోయిన
జీవముతో ఇల బ్రతుకుట సాధ్యమా
నీవే నన్ను నడిపించుచుండ
నే ఫలియించెద పడిపోకుండ

2. నీవు తలాంతులు ఈయకపోయిన
గౌరవ ఘనతలు పొందుట సాధ్యమా
నీవే నన్ను హెచ్చించుచుండ
లోబడియుండెద త్వరపడకుండ

3. నీవు సహాయము చేయకపోయిన
సుఖసంతోషము కలుగుట సాధ్యమా
నీవే నాకై చింతించుచుండ
నే నిదురించెద భయపడకుండ

**318** నిన్ను చూడగ వచ్చినాడురా దేవదేవుడు
గొప్పరక్షణ తెచ్చినాడురా యేసునాధుడు
లోకమే సంతోషించగా - ప్రేమనే పంచే క్రీస్తుగా

అ.ప. : బెత్లెహేమను ఊరిలో కన్యకు పుట్టినాడురా
పొత్తిగుడ్డల మధ్యలో హాయిగా నిద్దరోయెరా

1. దేవునికోపమునుండి తప్పించే ప్రియపుత్రుడాయెనే
ముట్టుకో ముద్దు పెట్టుకో

2. గుండెలో కొలువైయుండి దీవించే ధనవంతుడాయనే
ఎత్తుకో బాగా హత్తుకో

3. తోడుగ వెంటే ఉండి రక్షించే బలవంతుడాయనే
చేరుకో నేడే కోరుకో

**319** దాటిపోవువాడు కాదు యేసుదైవము
ఆలకించుతాడు నీదు ఆర్తనాదము
ఏది నీకు అవసరమో తాను ఎరిగియుండెను
మేలు కలుగజేయుటకు నీ ప్రక్కనే ఉండెను

1. దావీదు కుమారుడా దయచూపుమని
వెంబడించి గుడ్డివారు కేకవేయగా
మీ నమ్మికచొప్పున కలుగుగాకని
ప్రేమతో తాకి వారి కనులు తెరచెను

2. సమాధులలోనుండి ఎదురుగ వచ్చి
దయ్యాలు పట్టినవారు కేకవేయగా
దురాత్మలను తక్షణమే వదిలిపొమ్మని
ఆజ్ఞఇచ్చి వారిని బాగుచేసెను

3. బాధపడే కుమార్తెను కరుణించుమని
వేదనతో కనానుస్త్రీ కేకవేయగా
గొప్పదైన విశ్వాసం ఆమెకుందని
మాటతోనే చిన్నదాని స్వస్థపరచెను

**320** కోరుకున్న రేవుకు నడిపించావా
కోరికలు తీర్చి కరుణించావా
కొట్టుకొనిపోకుండా - ముక్కలే కాకుండా
చిట్టచివరివరకు కాచిన దేవా

1. ఆకాశము తెరచి మన్నా కురిపించి
బండలను చీల్చి నీటిని రప్పించి
ఆహారమిచ్చావు - దాహాన్ని తీర్చావు
కష్టకాలమునందు ముళ్ళత్రోవలయందు విడువక తోడున్నావు
మొఱ్ఱ విన్నావు - దారి చూపావు - నివాసపురము చేర్చావు

2. చీకటిచెరనుండి విడుదల కలిగించి
మరణములో నుండి బయటకు రప్పించి
గడియలు విరిచావు - కట్లను తెంచావు
గొప్ప ఆపదరాగా దిక్కు తోచకపోగా వాక్కును పంపించావు
చేయి చాపావు - పైకి లేపావు - ఆశ్చర్యక్రియలు చేశావు

**321** కరుణించే నావాడు - కనుపాపలా కాపాడు
కునుకేయడు ఏనాడు యేసు
నా పక్షము తానున్నాడు - నేనే నీ తోడన్నాడు
నాతో వస్తున్నాడు - క్షేమం ఇస్తున్నాడు

అ.ప. : నేనెందుకు భయపడవలెను సామాన్యునివలెను

1. పోరాటము చేయకుండనే ఏ ఖడ్గము దూయకుండనే
తరమువారు పారిపోలేదా
ఊరక నిలిచిన చాలును - జరుగును రక్షణకార్యము
బలపరచే యేసుమాటలో ఆదరించబడుతున్నాను

2. బూరలను ఊదినంతనే ఆర్భాటం చేసినంతనే
కోటగోడ కూలిపోలేదా
నమ్మిక ఉంచిన చాలును - తొలగును ప్రతి ఆటంకము
స్థిరపరచే యేసుచేతిలో భద్రపరచబడియున్నాను

3. కుండ పగలగొట్టినంతనే దివిటీ వెలిగించినంతనే
శత్రుసేన రాలిపోలేదా
లోబడియుండిన చాలును - చేయును ప్రభువే యుద్ధము
ఘనపరచే యేసుప్రేమలో జయము పొందుకొనుచున్నాను

**322** నా జనులైనవారెవరూ నాశనమునకు పోవలదు
భారతదేశ ప్రజలెవరూ ఉగ్రతబారిన పడవలదు

అ.ప. : దీవించుము దీవించుము భారతదేశాన్ని
రక్షించుము రక్షించుము నాదేశ జనాంగాన్ని

1. నా రక్తసంబంధులు ఇంటను ప్రేమపంచువారు
నేడు నాలో భాగమైయున్నవారు
ఆరని అగ్నిలో వేదనపడుట నేనెట్లు భరించను
రేపు ఆరనిఅగ్నిలో వేదనపడుట నేనెట్లు భరించను

2. నాకున్న స్నేహితులు బాధలో ఆదరించువారు
నేడు వెంటే ఆప్తులైయున్నవారు
ఆ నరకములో ప్రలాపించుట నేనెట్లు సహించను
రేపు ఆ నరకములో ప్రలాపించుట నేనెట్లు సహించను

3. నా చుట్టుఉన్నవారు నవ్వుతూ పలకరించువారు
నేడు ఎంతో సాయమైయున్నవారు
పాతాళములో పండ్లుకొరుకుట నేనెట్లు ఊహించను
రేపు పాతాళములో పండ్లుకొరుకుట నేనెట్లు ఊహించను

**323** నా ఆశలన్నీ నీపైనే - నేనాశ్రయించితిని నిన్నే
నా యజమానుడ నీవని

అ.ప. : యేసూ నీ కొరకు కనిపెట్టుచుంటిని
యేసూ మనసార నిను నమ్ముకొంటిని
కార్యము నెరవేర్చుమని

1. స్థిరముగ అడుగులు వేయుటకు - అలయక పరుగులు తీయుటకు
నూతనబలముతో పక్షిరాజులా పైపైకెగురుటకు

2. మందిరమునకు చేరుటకు - నీదు ప్రభావము చూచుటకు
జీవముగలిగిన దేవా నిన్ను దర్శించుటకొరకు

3. ధైర్యముగా తలఎత్తుటకు - వాక్యమునకు చెవినిచ్చుటకు
దేశమునందలి శ్రేష్టమైనవి సాధించుకొనుటకు

**324** మంచేలేని నాపైన ఎంతోప్రేమచూపావు
ఆదియంతమైనవాడవు మానవుని రూపమెత్తావు
పరలోకమును విడిచి దిగివచ్చినావు భువికి

అ.ప. : ఎంతగా స్తుతులు పాడినా యేసూ నీ ఋణము తీరునా

1. లోకాలన్నీ ఏలే రారాజువైన నీవు
సామాన్యుల ఇంట నీ కాలుపెట్టినావు
నీదెంత దీనమనసు - నాకెంత ఘనత యేసూ

2. నాశనమైన నన్ను రక్షించగోరి నీవు
వాత్సల్యము చూపి నా చెంతకొచ్చినావు
నీలోన జాలి పొంగె - నాలోన శాంతి నిండె

3. చీకటిలో కూర్చున్న నా స్థితినిచూచి నీవు
వేకువ వెలుగువంటి దర్శనమునిచ్చినావు
నీ సాటిలేనిత్యాగం - నాపాలి గొప్పభాగ్యం

**325** నా చిన్ని నావ ఎటుసాగునో - నీతోడు లేనిచో ఎపుడాగునో
నీలోకిచేర్చుము యేసయ్యా - ఆనందతీరము నీవేనయ్యా

1. ప్రవాహమెచటికి లాగివేయునో
ప్రమాదమెటునుండి దాడిచేయునో
తెలియకయుంటిని - భయపడుచుంటిని
నావికుడా నిను నడిపించమంటిని

2. ప్రయాసపడినా ఫలితమొచ్చునో
ప్రశాంతతెపుడు ప్రాప్తించునో
తెలియకయుంటిని - భయపడుచుంటిని
నావికుడా నిను నడిపించమంటిని

3. ప్రచండముగను గాలివీచునో
ప్రయాణమునకు అడ్డునిల్చునో
తెలియకయుంటిని - భయపడుచుంటిని
నావికుడా నిను నడిపించమంటిని

**326** నీ కృప నాకు చాలును - వేరేమి నే కోరను
బలహీనతలోనైననూ నీశక్తి పరిపూర్ణమగును

అ.ప. : నీలోనే సంతోషము - నీవే నా అతిశయము

1. యేసూ నీ కృప వాస్తవము - నా నమ్మికకు ఆధారము
భారము పెరుగుతుఉన్నా - ఆపద త్వరపెడుతున్నా
నీ కృప నాకు చాలును

2. యేసూ నీ కృప శాశ్వతము - నా రక్షణకు కారణము
శత్రువు తరుముతుఉన్నా - మిత్రులు పగబడుతున్నా
నీ కృప నాకు చాలును

3. యేసూ నీ కృప అనంతము - నా కీర్తనకు ప్రేరణము
హృదయము పగులుతుఉన్నా - నిదురే కరువవుతున్నా
నీ కృప నాకు చాలును

**327** బూరమ్రోగబోతున్నది - దారిమూసుకొనుచున్నది
సంఘమును కొనిపోవ యేసు వచ్చువేళ
ఎత్తబడుదువా - విడువబడుదువా

1. మేఘమెక్కి ఆర్భాటంగా - దూతసైన్యసమేతంగా
పరలోకాన్ని వీడి ప్రభు రాగా
నిద్రించినవారు లేవగా ముందుగా - విశ్వాసులు ఏకమవ్వగా
ఆకాశమండలము చేరుకొని దేవునితో
నిత్యమహిమలో ఉందువా

2. కల్మషము లేనేలేని - ముడతే కానరాని
వధువై క్రీస్తుముందు నిలబడగా

పరిశుద్ధత నీలో ఉన్నదా - పరీక్షలో గెలిచే విశ్వాసమున్నదా
ఏడేండ్లు ఇల కలుగు కీడును తప్పించుకొని
విందునందు పాల్గొందువా

**328** సరిగమ స్వరములతో తీయగా
నిను స్తుతియించెదను హాయిగా
తెల్లవారుజామున నిదురలేచి
నీ ఉపకారములు మనసున తలచి

అ.ప. : సంతోషముతో స్తోత్రగీతము పాడెద యేసు ప్రతి ఉదయం

1. వేకువజామున మొట్టమొదటిగా నీ స్వరమును వినకుండా
ఏమి విన్ననూ లేదు లాభము - నీనోటి మాటయే శ్రేష్ఠము
నీ అనుమతితో ప్రతిపని చేయగ
నీ నడిపింపులో అడుగులు వేసెద

2. ఉదయకాలపు తొలిఘడియలలో నీ ముఖమును చూడకుండా
ఏమి చూచినా పోదు దోషము - నీ సహవాసమే క్షేమము
ఏకాంతముగా నిను సంధించగ
నీ సన్నిధిలో కనిపెట్టియుండెద

3. నూతన దినపు ప్రారంభమున నీ వాక్యమును చదువకుండా
ఏమి చదివినా రాదు జ్ఞానము - నీ శాసనములే సత్యము
ఏ పాపములో పడిపోకుండ
నీ ధ్యానములో బలమును పొందెద

**329** ఎక్కడున్నావు - నీవెక్కడున్నావు
యేసు పిలిచినప్పుడు నీవెక్కడున్నావు

1. నేలమంటితో నరుని నిర్మించి
జీవమును అతనిలోనికి పంపించి
ఏదెనులో వృక్షములెన్నో మొలిపించి
దీవించె ఏలికగాను నియమించి

అపవాదిమాట విని - తినకూడని ఫలముతిని
చెట్టుచాటున దాగెను ఆదాము
పాపముచేసి ముఖము చూపలేకున్నావా

2. దేవుని వాక్కును ప్రజలకు అందించి
ఆత్మద్వారా కార్యములెన్నో జరిగించి
రోషముతో యెహోవాకొరకు జీవించి
సంహరించె బయలు ప్రవక్తల ఓడించి
ఒక స్త్రీ మాటలు తెలిసి - చంపేస్తుందని జడిసి
దూరముగా పారిపోయెను ఏలియా
పిరికివాడుగా వెనుకకు జారిపోతున్నావా

**330** రేపేమి జరుగునో నాకేమితెలియును
చింతించి మాత్రము ఏం లాభముండును
భవిష్యత్తునెరిగిన యేసునివైపే
భారము వేసెదను

1. జరిగిపోయిన దినములలో కరుణతో కాచిన దైవము
విడిచిపెట్టునా నాచేయి రాబోయేకాలము
ఏ ఆపదకూడా నాపై పడదుకదా
తప్పించువాడు - రక్షించువాడు నా యేసయ్య

2. విత్తని కోయని పక్షులకు కడుపునింపిన దైవము
అనుగ్రహించడా ప్రతిరోజు నాకు ఆహారము
అన్యజనులవలెనే విచారపడదగునా
పోషించువాడు - పాలించువాడు నా యేసయ్య

3. కష్టపడని ఆ పువ్వులను అలంకరించిన దైవము
ధరింపజేయడా నాచేత మేలైన వస్త్రము
నాకేం కావలెనో తండ్రికి తెలుసుసుమా
దీవించువాడు - ప్రేమించువాడు నా యేసయ్య

**331** నాకున్న ఆధారం నీవేనని
నీపైన నిలిచిన నేను పడిపోనని

అ.ప. : చాటించెద యేసయ్యా - సాక్షిగ బ్రతికించుమయ్యా

1. మనుష్యులు ఇల మారవచ్చును
మమతలు పొగబారవచ్చును
మార్పులేనివాడవునీవని - సత్య ప్రేమరూపివని

2. కట్టడాలు కూలవచ్చును
భూమి నడుమ చీలవచ్చును
శ్రేష్టమైన పునాది నీవని - క్షేమమిచ్చు కేడెమని

3. సహాయాలు ఆగవచ్చును
శత్రువు చెలరేగవచ్చును
నమ్మదగిన దేవుడ నీవని - ఆదరించువాడవని

**332** సంతోషకరమగు వర్తమానము
పంచుతూ పోదాం సర్వలోకము

అ.ప. : అందరికోసం యేసుపుట్టెను
సందడి చేద్దాం సంగీతంతోను

1. మందలకాచే కాపరులకు దూత మంచివార్త చెప్పిపోయెను
పామరులైనా - పండితులైనా

2. తూర్పుదేశపు జ్ఞానులకును క్రీస్తు దర్శన భాగ్యమాయెను
శ్రీమంతులైనా - సామంతులైనా

3. యూదయలోని చిన్నగ్రామం రాజు జన్మతో ధన్యమాయెను
చిన్నవారైనా - గొప్పవారైనా

**333** రాతికుండను నేను ఖాళీయైయున్నాను

అ.ప. : నింపుమా అంచులవరకు - నీకింపుగా మార్చబడుటకు

1. వెర్రిద్రాక్షలు లోనికి చేరెను
అంతరంగము చేదుగ మారెను
మాధుర్యం పంచుటకు తగిన పాత్రగా
శుభ్రము చేయుమా నను శుభ్రము చేయుమా

2. జీవడంబము మిగిలియుండెను
లోకస్నేహము చెరుపుచుండెను
మాలిన్యం ఏమాత్రం అంటకుండగా
భద్రము చేయుమా నను భద్రము చేయుమా

3. తప్పు బోధకు కలత చెందక
చెడ్డమాటతో శ్రమను పొందక
నీకోసం నమ్మికతో ఎదురుచూడగా
సిద్ధము చేయుమా నను సిద్ధము చేయుమా

**334** మండుచు ప్రకాశించే జ్యోతిగా నను దీవించు
మందిరములో వెలుగుటకు ఆత్మతో అభిషేకించు
నీతోపాటుగా ప్రదీపాలుగా - నీ తేజస్సుతో ప్రకాశించగా

అ.ప. : నను దీవించు యేసయ్యా - అభిషేకించు మెస్సయ్యా

1. నీవు పెట్టిన దీపమును కాంతివంతముగా ఉంచు
నీతి సూర్యుడా నీవైపు ఎందరినో త్రిప్పుట కొరకు
త్రోవ తప్పిన అంధులను మార్గములో నడిపించుటకు

2. నేను పొందిన వరములను నీకొరకు వినియోగించు
శక్తిగల నీ నామంలో అద్భుతములను చేయుటకు
ప్రజ్వరిల్లుచు లోకంలో వాక్యముతో ఫలియించుటకు

**335** తగినవాడవు నీవు అన్నిటిని సరిచేయుటకు
తిరిగి బలమిస్తావు ఎన్నటికి ఫలమీయుటకు

అ.ప. : ఎవరులేరు యేసయ్యా - దిక్కు మాకు నీవయ్యా

1. దోషములు క్షమియించుటకు తగినవాడవు నీవు
పాపములో పడకుండుటకు తిరిగి బలమిస్తావు

2. రోగములు తొలగించుటకు తగినవాడవు నీవు
శోధకుని ఎదిరించుటకు తిరిగి బలమిస్తావు

3. లోపములు సవరించుటకు తగినవాడవు నీవు
బాధలలో స్తుతియించుటకు తిరిగి బలమిస్తావు

4. దీవెనలు కురిపించుటకు తగినవాడవు నీవు
కార్యములు జరిగించుటకు తిరిగి బలమిస్తావు

**336** ఊహకుమించిన - కృప చూపించిన
దేవా నీకే వందనమయ్యా
కొత్తవత్సరం అనుగ్రహించిన - దయాకిరీటం అలంకరించిన

అ.ప. : దేవా వందనమయ్యా - స్తుతియింతు యేసయ్యా

1. ఏ తెగులైనా నా ఇంట లేకుండా
ఆపదలేవీ నా వెంటరాకుండా
ఆవరించావు ఆదుకున్నావు - ఆదరించావు ఆప్తుడయ్యావు
కంటికి రెప్పలాగ నన్ను కాచావు
ఇమ్మని చెప్పేలోగ అక్కర తీర్చావు

2. ఏ శోధనైనా నే లొంగిపోకుండా
బాధలయందు నే దూరం కాకుండా
చెంత నిలిచావు చేయిపట్టావు - ధైర్యపరచావు వెన్నుతట్టావు
పచ్చిక ఉన్నచోట నన్ను నిలిపావు
శాంతి నీళ్ళ ఊట నాకై పంపావు

**337** చంద్రునిలాంటి అందముగలది
సూర్యుని అంతటి స్వచ్ఛమైనది

అ.ప. : ఎవరీమె - ఎవరీమె - క్రీస్తుకు ప్రియమగు సంఘమిది

1. శ్రమల సుడులలో స్తుతిపాడునది
శ్రమపెట్టువారికి మేలు చేయునది
రక్తము ద్వారా జయించినది - శక్తిమంతుని ప్రతిరూపమిది

2. అపవాదికెదురుగ మోహరించినది
అపజయమెరుగని క్రీస్తు సైన్యమిది
రోషము కలిగి పనిచేయునది - దోషరహితుని సంపాద్యమిది

3. వరుడేసుకొరకై కనిపెట్టునది
వరములు కలిగిన ప్రేమ భాగ్యమిది
కక్ష ఎరుగక ప్రార్థించునది - రక్షకుడేసుని సహచారిణిది

**338** మ్రోగింది ఒకపాట మధురంగా
పరలోక దూతలనోట స్తోత్రగీతంగా

అ.ప. : క్రిస్మస్ హేపీ క్రిస్మస్ - లల్లల్లా లాలాలా
క్రిస్మస్ మెర్రి క్రిస్మస్ - లల్లల్లా లాలాలా

1. యూదా దేశములో దావీదు నగరములో
రక్షకుండు పుట్టియున్నాడని
తొలిగే భయమే కనిపెట్టుచున్న ధరకు

2. పశువులకొట్టములో ఆ పొత్తిగుడ్డలలో
గొప్పరాజు పండుకున్నాడని
వెలిగే జగమే దివినుండి దిగిన ప్రభకు

3. ఉన్నత స్థలములలో ఉన్నన్ని దినములలో
మహిమ దేవునికి కలుగునుగాకని
కలిగే శుభమే తనకిష్టులైన ప్రజకు

**339** పాడుకుంటూ సాగనీ నా యాత్రలో నీ గీతం
నవ్వుకుంటూ దాటనీ ఎదురయ్యే అవరోధం
అలయక విసుగక పరుగును ఆపక
కర్తయేసూ నిన్నుచూస్తూ కదలనీ

1. ఎండకు కాలి అరణ్యం ఇబ్బందిని కలిగించినా
నిందకు చీలిన హృదయం అపశృతులే పలికించినా
వెనుదిరిగి చూడకుండా - వెనకడుగు వేయకుండా
ప్రార్థనే తోడుగా గమ్యమే చేరనీ

2. గాలితుఫానుల ప్రళయం భయపెట్టాలని చూసినా
ఓటమిఛాయల గరళం స్వరగతులే మార్చేసినా

3. ఉరికే నదుల ప్రవాహం మార్గం మూసివేసినా
ఉరిమే శ్రమల ప్రభావం మాధుర్యం మింగేసినా

**340** నీ సిల్వచాటున నే దాగియుందును
నీ నీడయందున నివాసముందును

అ.ప. : ఆశ్రయదుర్గమా - ఆనందగానమా
హాయిగా విశ్రమింతును

1. దుర్వార్తలేవియు నను భయపెట్టవు
తెగుళ్ళు నన్ను ముట్టవు
జడియుట దేనికి తరిమేవారికి
యుద్ధము నీదైయుండగా

2. కష్టాలు ఏవియు నను కదిలించవు
జలములు నన్ను ముంచవు
చీకటియైనను ఎందుకు వెరతును
రక్షణ నీవైయుండగా

3. ఇబ్బందులేవియు వెనుకకు లాగవు
బాధలు చుట్టూ మూగవు
పనిచేసేందుకు శ్రమనాకెందుకు
భారము నీపైయుండగా

**341** నీవే మాదైవం మేమే నీ స్వాస్థ్యం - ప్రత్యేకమైన జనులం

అ.ప. : కేడెము నీవే రక్షకుడా - సాయము నీవే పోషకుడా

1. యధార్థమైనది నాదేవా నీ వాక్యము
నమ్మకమైనది యెహోవా నీ కార్యము
ఆనందంతో గానం చేస్తాం

2. నిర్మింపబడియున్నది నీ వాక్కుతో సర్వము
నింపబడియున్నది నీ కృపతో లోకము
ఉత్సాహంతో కేకలు వేస్తాం

3. నిలిచియుండునది నీ యోచన నిత్యము
తరములకుండునది నీయొక్క సంకల్పము
సంగీతంతో ఆరాధిస్తాం

**342** జీవితకాలము దేవా నిన్ను స్తుతింతును
నీ ఘననామము నే సన్నుతింతును

అ.ప. : స్తోత్రం స్తుతిస్తోత్రం నీతిమంతుడా
స్తోత్రం స్తుతిస్తోత్రం న్యాయవంతుడా

1. కూలుచున్నవారిని ఉద్ధరింతువు
కృంగియున్నవారిని ఆదరింతువు

2. మొఱ్ఱపెట్టువారికి సన్నిహితుడవు
భక్తిపరుల కోరిక తీర్చువాడవు

3. ఆశపెట్టుకున్నచో సాయపడుదువు
నిన్ను చూచు జీవిని తృప్తిపరతువు

**343** లోకమును ఎంతో ప్రేమించిన దేవుడు
జీవమును ధరకు అందజేశాడు
నశియించేవారిని రక్షించుటకు

అ.ప. : దేవాది దేవుని ప్రియ సుతుడు
యేసయ్య పేరున జన్మించాడు

1. చీకటిలో కూర్చున్న గ్రుడ్డివారి కళ్ళు తెరచుటకు
చెరసాలలో నుండి విడిపించుటకు

2. గ్రంథంలో రాసున్న సర్వపాప పరిహారం కొరకు
పరిశుద్ధ రక్తాన్ని చిందించుటకు

3. దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమునిచ్చుటకు
సువార్తను దీనులకు ప్రకటించుటకు

**344** జీవాహారం తినిపించుమా
జీవజలమై నాలో ప్రవహించుమా

అ.ప. : జీవమా - నా దైవమా - దివ్యమైన స్నేహభావమా

1. ఎండిపోయిన ఎముకలందున
జీవాత్మను రప్పించిన దేవా
దేహక్రియలను చంపివేయుమా
ఆత్మబలముతో నింపి కాయుమా

2. కుళ్ళిపోయిన శవమునైనను
మాటతోనే బ్రతికించిన దేవా
మలినమంతయు కడిగివేయుమా
పరిమళసుమమై బ్రతకనీయుమా

3. కృంగిపోయిన జీవితాలకు
చేయూతను అందించిన దేవా
పాపమరకలు తీసివేయుమా
ప్రేమజ్యోతిగా వెలుగనీయుమా

**345** స్వంతం చేసుకోవా నీ ఆశీర్వాదాలు
నీకై దాగిఉన్న దేవుని దీవెనలు
అడ్డుకుంటున్న శక్తులతో పోరాడి - ప్రార్థనలో గోజాడి

1. బలశౌర్యములను బట్టి ఏపని జరగదు
దేవుడు యుద్ధం చేస్తే నీ కార్యము ఆగదు
అపజయమే కలుగదు

2. బుద్ధి వివేచన బట్టి ఏపని జరగదు
దేవుడు దయ చూపిస్తే నీ కార్యము ఆగదు
అవమానమే మిగులదు

3. తొందరపడుటను బట్టి ఏపని జరగదు
దేవుడు అనుమతి ఇస్తే నీ కార్యము ఆగదు
అవరోధమే నిలువదు

**346** ఏ శిక్షావిధి లేదునాకు - క్రీస్తుయేసునందున్నందుకు
సొంత కుమారునికి శిక్ష విధించెను
పాప నియమం నుండి నన్ను విడిపించెను

1. శరీరానుసారులు మరణపాత్రులు
ఆత్మానుసారులు దేవుని పుత్రులు
దేవుని ఆత్మతో నడిపింపబడుదును
శారీర క్రియలను చంపి జీవింతును

2. శ్రమపడు దీనులు మహిమకువారసులు
ప్రియమైన తండ్రికి సంతోషకారకులు
దేవుని ప్రేమలో స్థిరముగయుందును
విజయం పొందుచూ అన్నిటియందును

**347** నీ వల్లనే ఈ వైభవం - నీ చెంతనే నాకు జయజీవితం
నీ చేతిలో శాంతిసుఖం - నీవేగా నా సంతోషం

1. కఠినశిలలాంటి హృదయాంతరంగము
కరుణరసధారతో కరిగించినావే
అనురాగము ఎదనింపినా - మమకారము రుచిచూపినా
యేసయ్య నిన్ను విడువను - బ్రతుకంతా నీ దాసుడను

2. చిరుపవనమునకే కదలాడురెల్లును
పదునైనఖ్రమానుగా రూపించినావే
ఘనకార్యము జరిగించినా - సామర్ధ్యము కలిగించినా
యేసయ్య నిన్ను విడువను - బ్రతుకంతా నీ దాసుడను

3. మరణచెరనున్న క్షయదేహమందు
మహిమాత్మజ్యోతిని వెలిగించినావే
పరిచర్యలో ముందుంచినా - పలురీతులా దీవించినా
యేసయ్య నిన్ను విడువను - బ్రతుకంతా నీ దాసుడను

**348** తోడైయుందునని - భయపడకుండుమని
పలికిన నమ్మదగిన యేసయ్యా

అ.ప. : నా క్షేమం నా చేతిలో లేదయా - నీకంటే క్షేమాధారం లేదయా

1. ఉపదేశమును విని ఆజ్ఞలు గైకొని భక్తితొ కొలువనీయుము
దినములు క్షేమముగా నిత్యము సౌఖ్యముగా
సాగే ఘనతనీయుము

2. దినములు చెడ్డవని భద్రత లేదని నీతిగ బ్రతుకనీయుము
అందరికొరకును ప్రార్ధనస్తుతులను
చేసే మనసునీయుము

3. నెమ్మది పొందుకొని ఆయుష్షు పెంచుకొని సంతోషించనీయుము
పరిశుద్ధముగను నా దేవా నిను
ఆరాధించనీయుము

**349** మేఘములపైన తిరిగిరానున్న యేసురాకడ ఎంతో దగ్గర
నెరవేరుచుండ ప్రతి సూచన
సిద్ధపడియుంటివా - నిద్రవీడకుంటివా

1. తూర్పునపుట్టి పశ్చిమందాక
రెప్పపాటున మెరుపు ఎట్లు ప్రాకునో

దేవుని రాకడ అలాగే ఉండును
జాగ్రత్త జాగ్రత్త జాగ్రత్త జాగ్రత్త విడువబడకుమా

2. దొంగిలించుటకు చప్పుడు చేయక
తెలియకుండా దొంగ ఎట్లు వచ్చునో
మనుష్య కుమారుడు అలాగే వచ్చును
జాగ్రత్త జాగ్రత్త జాగ్రత్త జాగ్రత్త విడువబడకుమా

3. మాటవినకుండ ఓడ బయటుండ
జనులనంత జలములెట్లు ముంచెనో
యుగ సమాప్తియు అలాగే జరుగును
జాగ్రత్త జాగ్రత్త జాగ్రత్త జాగ్రత్త విడువబడకుమా

**350** ఎంతో శుభకరం ప్రభు జననం
చీకటి బ్రతుకున అరుణోదయం

అ.ప. : విడుదల దొరికెను - శ్రమలిక వెడలెను
సంతోషము విరిసెను

1. పరిశుద్ధముగా తనపిల్లలుగా ఇలలో జీవింపను
మనకై నీతిరాజు మనిషై వెలిసాడు
తన వైభవమును విడిచి దిగినాడు

2. జీవితకాలము లేకుండా భయము దేవుని సేవింపను
సర్వాధికారి తండ్రి కుమారుడయ్యాడు
రక్షణశృంగమై భువిలో పుట్టాడు

**351** దీవెనలిచ్చే దేవునిపైనే నీ దృష్టిపెట్టాలయ్యా
కోరికతీర్చే సమయందాక ఓపిక పట్టాలయ్యా
స్వంతంగ ఏదో చెయ్యాలనుకొంటే నష్టం వచ్చేనయ్యా

అ.ప. : తనకిష్టునిగా ఉన్న చాలయ్యా-హెచ్చించును నిన్ను యేసయ్యా

1. కోటలు దాటే మాటలు చెప్పే మనుష్యుల నమ్మకు మోసపోతావు
నాటకమాడి నిను ముంచేసి మాయమైపోతారు తేరుకోలేవు

2. పైకెదిగే నీవారిని గూర్చి చెడుమాట్లాడకు నష్టపోతావు
కీడేదైనా చెయ్యబోయావో నీమీదికి వస్తుంది తప్పుకోలేవు

3. సాయంచేసిన వారిని తొక్కి పైకెళ్ళాలని చూడకు ఓడిపోతావు
నీకున్నవాటిగూర్చి గర్వించావో క్రిందికి పడిపోతావు కోలుకోలేవు

**352** నిజముగ మొఱ్ఱపెట్టువారికి సమీపముగ ఉన్నావు
నిను వేడుకున్నవారికి సహాయుడగుచున్నావు

అ.ప. : క్రియలన్నిటిలో కృప చూపెదవు ఉపకారీ యేసూ నీవు

1. గుప్పిలి విప్పి సర్వజీవుల కోరిక తీర్చుచున్నావు
కన్నులనెత్తి నిన్ను చూచిన తృప్తిపరచుచున్నావు

2. కృంగినవారికి చేయందించి లేవనెత్తుచున్నావు
బంధకములను ఛేదనచేసి ఉద్ధరించుచున్నావు

3. గాయముకట్టి చెదరినగుండెను బాగుచేయుచున్నావు
ఆశీర్వదించి సమాధానము కలుగజేయుచున్నావు

**353** నా మనసును ఎరిగిన ప్రభువా- నీవైపుకు తిప్పుము దేవా
నాకు నేనుగా తిరుగలేనుగా - నీకే అది సాధ్యమౌనుగా

1. కలిగించు శుద్ధహృదయమును - సమ్మతిగల మంచి మనస్సును
నా నాలుక స్తుతిచేయను - తెరువు నా పెదవులను

2. కరుణించు నీ కృపచొప్పునను - తుడిచివేసి అతిక్రమమును
ఉత్సాహముతో హర్షించను - కడుగు నా దోషమును

3. తొలగించు పాపపు మరకలను - పరిహరించి అపరాధమును
నీ కిష్టముగా జీవించను - తెలుపు నీ జ్ఞానమును

**354** నీ వెంటే నేను నిబ్బరముగాను నడిచెదను కడవరకును
నీ కాంతిలోను నిశ్చయతతోను సాగెదను నీ త్రోవను
యేసయ్యా

1. పెనుగాలులందు తలదించకుందు - నీ మాటనే నమ్ముకొందు
చలి రాత్రులందు చలియించకుందు - శ్రమలైనను ఓర్చుకొందు
ఏ చెరయైనా ఏ కరువైనా - మరేదైనా నీ నుండి నన్ను ఎడబాపునా

2. అడ్డంకులందు చింతించకుందు - నీ సాయమే కోరుకొందు
ఇబ్బందులందు వెనుదిరుగకుందు - వాగ్ధానముల అనుకొందు
ఏ తెగులైనా ఏ దిగులైనా - మరేదైనా నీనుండి నన్ను ఎడబాపునా

3. కారడవులందు భయపడకయుందు - నీనీడలో దాగుకొందు
ఉపద్రవములందు తడబడకయుందు- స్తుతిగీతమే పాడుకొందు
ఏ వ్యధయైనా ఏ రొదయైనా - మరేదైనా నీనుండి నన్ను ఎడబాపునా

**355** నీపైనే ఆనుకొని రాస్తున్న స్తుతికావ్యం
నీ కొరకే పూనుకొని చేస్తున్న ప్రతికార్యం
నీ మహిమకై ఫలియించగా కృప చూపిన యేసయ్య

1. వేలగొంతుల్లో మారుమ్రోగేలా - వేదనను తొలగించేలా
సంగీతమే సందేశంలా
హృదయాలను కదిలించగా కృపచూపిన యేసయ్యా

2. గుండెలోతుల్లో ఉండిపోయేలా - సంతోషం కలిగించేలా
స్వరవేదమే జయనాదంలా
విజయాలను కలిగించగా కృపచూపిన యేసయ్యా

3. మారుమూలల్లో విస్తరించేలా - నీ ప్రేమ వివరించేలా
సంకీర్తనే నైవేద్యంలా
ఘనక్రియలను జరిగించగా కృపచూపిన యేసయ్యా

**356** అంచులనుండి జారేలా - గిన్నెలు నిండి పొర్లేలా
ఆశీర్వదిస్తాడు యేసయ్య
విశ్వాసంతో ప్రార్థన చేసిన - ఇచ్చేదాక ఓపిక పట్టిన

అ.ప. : మితిలేని తన సంపద నీదే - స్తుతియిస్తే పొందనిది లేదే

1. లెక్కకుమించి కురియుచున్న అద్భుతమైన దీవెనలకై
స్తోత్రగానము చేయుచున్నావా - కృతజ్ఞత కలిగున్నావా

2. శ్రమలనుండి అమరుతున్న అబ్బురపరచే మేళ్ళకొరకై
స్తోత్రగానము చేయుచున్నావా - కృతజ్ఞత కలిగున్నావా

3. అపాయములను తప్పిస్తున్న అదృశ్యదేవుని కాపుదలకై
స్తోత్రగానము చేయుచున్నావా - కృతజ్ఞత కలిగున్నావా

**357** అహామహానుభావా నీవంటి వారెవరు
సహాయకా మా దేవా నీకంటె దిక్కెవరు

అ.ప. : శరణం శరణం యేసూ

1. త్రోవ ప్రక్కపడిన నన్ను తేరిచూచినావు
దాటిపోక నిలిచి లేవనెత్తినావు
నా వెన్నుతట్టి గాయములు కట్టి ఆదరించినావు

2. త్రోవ తప్పిచెడిన నాకై పరితపించినావు
తిరిగి వచ్చువరకు ఎదురుచూచినావు
నా కెదురువచ్చి కొత్తవస్త్రమిచ్చి చేరదీసినావు

3. త్రోవ మూయబడిన వేళ తోడు నిల్చినావు
శ్రేష్టమైన దారి నాకు చూపినావు
నా లోటుపూడ్చి దాహమును తీర్చి తృప్తిపరచినావు

**358** ఆనందిస్తున్నా యేసునందే ఏ స్థితిలో ఉన్నా
చింతలెన్నున్నా యేసుమీదే వేసేస్తున్నా

1. బంధువులు ఉన్నా లేకున్నా ఒంటినవుతున్నా
మిత్రులే దూరం అవుతున్నా
మిత్రులే గాయం చేసి దూరం అవుతున్నా
మోసపోతున్నా - బెదరకుండ సాగిపోతున్నా

2. సంపదలు ఉన్నా లేకున్నా బీదనవుతున్నా
శ్రమపడ్డ ఫలితం రాకున్నా
శ్రమపడ్డ కొంచెంకూడా ఫలితం రాకున్నా
నష్టపోతున్నా - సణగకుండా సాగిపోతున్నా

3. వేడుకలు ఉన్నా లేకున్నా రోగినవుతున్నా
దేహమే తొందరచేస్తున్నా
దేహమే క్షేమంలేక తొందరచేస్తున్నా
శక్తిపోతున్నా - జడియకుండా సాగిపోతున్నా

**359** నేర్చుకొనుటకు నీ యొద్ద యేసూ కూర్చుండి విందునయ్యా

అ.ప. : నేర్పించు యేసయ్యా - నా మంచి బోధకుడా

1. సూటిగా గుండెలలోకి చొచ్చుకొనిపోవునట్లు
చేటు తెచ్చు పాపములు ఒప్పుకొనజేయునట్లు

2. ఓర్పుతో నా నడవడిని మార్చుకొనగలుగునట్లు
నేర్పుతో శాశ్వతసిరిని కూర్చుకొని వెలుగునట్లు

3. దివ్య జ్ఞాన సంపదలు విడుదలై కురియునట్లు
మర్మమైన సంగతులు వివరముగ తెలియునట్లు

**360** యేసు నామం గొప్ప నామం
యేసు నామం పూజ్యనీయం
సన్నుతింపబడును ఎల్లకాలము
స్తుతినొందదగిన ఒకే నామము

అ.ప. : చాటించెదము అతిశయిస్తూ - కార్యములను వివరిస్తూ

1. పాపమెంత ఘోరమైన పరిహరించును
దీనులైనవారినెల్ల కనికరించును
యేసు అని పిలిస్తే భయము తొలగును

2. ఏలాంటి రోగమైన స్వస్థపరచును
కీడేమీ అంటకుండ భద్రపరచును
యేసు పేరు తలిస్తే నెమ్మది దొరకును

3. శత్రువుల కూలద్రోసి జయము కూర్చును
నిత్యమైన జీవమిచ్చి పరము చేర్చును
యేసయ్యను కొలిస్తే రక్షణ కలుగును

4. ఆయుష్షను పొడిగించి తృప్తినీయును
క్షేమముగా నడిపించి వృద్ధి చేయును
యేసు కొరకు తపిస్తే కార్యం జరుగును

## 361

చెదరినగుండెకు బాసటగానున్న
అలసినవేళలో ఊరటనిస్తున్న

అ.ప. : యేసూ నీ స్నేహం - జీవన సౌభాగ్యం
నీ ప్రేమకు నే దాసోహం

1. స్వార్ధ చింతన లాభయోచన కనబడును ప్రతి బంధంలో
ప్రేమతత్వం పరిమళించును మధురమగు నీ స్నేహంలో

2. మదిని దాచియు కపటవంచన చెలిమి చేతురు లోకంలో
నిర్మలత్వం నిండియుండును మధురమగు నీ స్నేహంలో

3. అందరుందురు సిరులు ఉండిన దొరకరెవరు కష్టంలో
గొప్పత్యాగం దాగియుండును మధురమగు నీ స్నేహంలో

## 362

నా కేడెమా నా దుర్గమా - నేను నమ్ముకున్న దైవమా

అ.ప. : నీవే నివాసస్థలము - నీవే ఆశ్రయపురము

1. నా పక్క వేయిమంది పడినను
కుడిప్రక్క వేలమంది కూలినను
అపాయమేమీ రానేరాదు - ఏ తెగులు నా దరిచేరదు

2. రాత్రిలో కలుగు భయమైనను
పగలు ఎగురు బాణమైనను
నన్నేమాత్రము కదిలించవు - నాకే విధమైన హానిచేయవు

3. దూతలు చేతులపై ఎత్తుకొందురు
పాదాలు రాయిపైన పడనీయరు
దీర్ఘాయువుతో దీవింతువు - నీ రక్షణను చూపింతువు

**363** నమ్మకమైన దేవుడవైన నీవే చాలు యేసయ్యా
నేనేమైయున్నా ఏ స్థితిలో ఉన్నా ఇంకేమీ కోరుకోనయ్యా

1. ఆప్తులైనవారే హానిచేయచూసినా
మిత్రులే నిలువకుండినా
న్యాయము తీర్చే నీవు నాకుంటే
చాలు యేసయ్యా - చాలు యేసయ్యా

2. జ్ఞానమంతా చూపి శక్తిధారపోసినా
నష్టమే మిగులుచుండినా
శాపము బాపే నీవు నాకుంటే
చాలు యేసయ్యా - చాలు యేసయ్యా

3. కష్టకాలమందు గుండె జారిపోయినా
గమ్యమే తెలియకుండినా
సాయము చేసే నీవు నాకుంటే
చాలు యేసయ్యా - చాలు యేసయ్యా

**364** నీ చేయి చాపు నా పైన - నీ శక్తి నింపు నాలోన
ఫలించే కొమ్మగ ఉండనీ - జ్వలించి కాంతులు చిందనీ
నీ ప్రభావం నాలో చేరి స్వరూపమే మారనీ
యేసూ నా ప్రియుడా నీలో స్థిరపడనీ

1. మానవులకు నోరిచ్చిన మహనీయుడవు నీవెగా
మాంద్యముగల నేను నేర్పరిని కాను
నా నోటికి తోడైయుండి పలికించుము సరిగా

2. సాతానును ఓడించిన బలవంతుడవు నీవెగా
అల్పుడనగు నేను శూరుడను కాను
నా చేతికి యుద్ధం నేర్పి నడిపించుము వడిగా

3. ఐశ్వర్యము కలిగించిన శ్రీమంతుడవు నీవెగా
అన్యుడనగు నేను యోగ్యుడనుకాను
నా దీనస్థితిలోనుండి నిలబెట్టుము తలగా

**365** రుచిచూచి తెలుసుకో - హృదయాన చేర్చుకో
ఎంతో ఉత్తముడైన యేసు దేవుని

అ.ప. : వేదపురుషుడు - దేవతనయుడు
రక్షించగల సమర్థుడు

1. కానివాటికొరకెందుకు రూకలను ఖర్చుచేతువు
మాటవినని వారికెందుకు విన్నపాలు వినిపింతువు
మొఱ్ఱపెట్టిన వినే దేవుడు
సమాధానమీయగల ఆత్మరూపుడు

2. నీలాంటి సామాన్యునికి నీవెందుకు పూజచేతువు
స్వీకరించలేనివానికి నైవేద్యములర్పింతువు
పాపమేదియు లేని దేవుడు
క్షమించే మనసుగల కరుణశీలుడు

3. మరణమైన బలహీనునికి నీవేల భక్తిచేతువు
చేయ శక్తిలేనివానిని ఎట్లు ఉద్ధరించమందువు
మృతినిగెల్చిన ఒకే దేవుడు
నిత్యజీవమీయగల విజయవీరుడు

**366** కంటికి రెప్పలా కాపాడే పరమతండ్రివి నీవు
ఒంటరిగా నను ఏనాడూ విడుచువాడవు కావు

అ.ప. : రక్షకా నా యేసయ్యా (4)

1. ఆకాశమునకు ఎక్కినా అక్కడ నీవు ఉన్నావు
సాగర జలముల మధ్యన ఉన్నా నేనని అన్నావు
నా చుట్టు కోటగ ఉండి భద్రపరచుచున్నావు
సమీపమగు ఆపదకు అడ్డు నిలుచుచున్నావు

2. వేకువ జామున మేలుతో హృదయము నింపుచున్నావు
చీకటి దారిన కాంతితో ధైర్యము పెంచుచున్నావు
నా ముందు వెనుక నీవే ఆవరించుచున్నావు
సహాయమందించుటలో శ్రద్ధ చూపుచున్నావు

3. శత్రువు అల్లరి చేసినా నెమ్మదినిచ్చుచున్నావు
దుష్టుడు ఖడ్గము దూసినా యుద్ధము చేయుచున్నావు
నా జీవమును పొడిగించి క్షేమమిచ్చుచున్నావు
సమాధిపాలవకుండా నన్ను నిలుపుచున్నావు

**367** దేవుని మందిరం దీవెన ప్రాంగణం
మానక వెళ్ళడం క్రైస్తవ లక్షణం

అ.ప. : వేచియున్నది ఆశీర్వాదము - లోనికొచ్చిన నీ స్వంతము

1. ఆలయంలో దేవుని మనసున్నది
ఆయన మహిమ ఆవరించియున్నది
ఆరాధించుటకు కూడుకున్నవారికి
యేసయ్య మనసులో చోటున్నది

2. వారమంతా పొందిన మేళ్ళన్నిటికై
కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకై
ప్రార్థన చేయుటకు చేరుకున్నవారికి
అక్కర చెప్పుకునే వీలున్నది

3. వాక్యాహారముతో ఫలియించుటకు
దేవుని స్వరము బలమొందుటకు
సంతోషించుటకు ఆశ ఉన్నవారికి
సహవాసమునందు పాలున్నది

**368** చూడుము వెలుగువచ్చెను నీపై ఉదయించెను
నీనుండి కాంతి విరజిమ్మును - అనేకులను ఆకర్షించును

1. నిను బాధించినవారి సంతతి సాగిలపడెదరు నీ ముందు
నిను ద్వేషించినవారందరును సాయము చేతురు ఇకముందు
జనముల భాగ్యము నీదగును
శత్రు సమూహము లయమగును

2. ఒంటరి నీవు బలమగుజనమై ఆరాధింతువు రక్షకుని
శాశ్వతమైన శోభాతిశయమై ఆనందపరతువు అందరిని
నీ సూర్యుడికను అస్తమింపడు
నీ చంద్రుడెపుడూ క్షీణించడు

3. నీ కుమారులు దూరమునుండి కూడివచ్చెదరు నీకడకు
బంగారమును ధూపద్రవ్యమును దాచితెచ్చెదరు నీకొరకు
నాశనమను మాట మరుగవును
యెహోవాయే నీకు వెలుగవును

**369** నిశ్శబ్దమైన రాత్రిలోన గొప్ప సంగీతం వినిపించింది
అందంగా ఉన్న నింగిలోన కొత్త నక్షత్రం కనిపించింది
యేసయ్య జన్మ చాటించింది
తానున్న చోటు చూపించింది

అ.ప. : జనమా కూడి రండి - కన్నుల పండుగండి
రాజుకు పూజ చేయండి

1. ఆశ్చర్యకరుడు - అద్భుతాలు చేయు దేవుడు
వేదనను తొలగించుటకు మనమధ్య ఉండవచ్చెను

2. ఆలోచనకర్త - బలవంతుడైన దేవుడు
ధైర్యమును కలిగించుటకు మహిమంతా విడిచివచ్చెను

3. నిత్యుడగు తండ్రి - సమాధానమిచ్చు దేవుడు
న్యాయమును జరిగించుటకు మనుజుండై భువికి వచ్చెను

**370** ఎవరికోసమో ఈ తాపత్రయం
చివరికి నీకుండునా నీ ఆర్జితం
నిన్నుగూర్చి యోచన చేసుకో - నీ ఆత్మ రక్షణకై చూసుకో

1. రెక్కలు ముక్కలు చేసుకొని ఒక్కో పైసా కూడబెడతావు
నిద్రాహారం మానుకుని రాత్రింబవళ్ళు పాటుపడతావు
నీవు కూర్చుకున్న దానిలో పూచికైన తీసుకొనిపోలేవు

2. నీ ఆస్థిని సాధించుకొని ఎవరెవరో సుఖం అనుభవిస్తారు
అయాచిత ధనమందుకొని నీ వారసులు పూర్తిగ చెడతారు
నీ ఆరోగ్యం క్షీణించగనే నీ దారిన నిన్ను విడిచి వెళ్తారు

3. నీ స్వార్ధాన్ని చూసుకొని ఎందరి సొమ్మో దొంగిలిస్తావు
అడ్డదారులు ఎంచుకొని బీదవారిని మోసగిస్తావు
పాపానికి ఫలితమైన నరకాన్ని తప్పించుకోలేవు

**371** నీనామ సంకీర్తన యేసయ్యా నానోట ఆలాపన
నా గుండె లయలో ప్రభవించిన
నా గొంతునుండి ప్రవహించిన

అ.ప. : నీపాటే ఆలంబన - నా బ్రతుకులో సాంత్వన

1. పాటైన నీ మాట ఓదార్చును
వేదనలో ఆదరణ చేకూర్చును
కన్నీటిని తొలగించును - కష్టాలను మరిపించును
నా జీవన రాగమా - నా గాన మాధుర్యమా

2. వేకువనే నిను గూర్చిన ధ్యానము
నా యింట ఉత్సాహ స్తుతినాదము
ప్రతిరోజున వినిపించును - కార్యములను జరిగించును
నా జీవన రాగమా - నా గాన మాధుర్యమా

3. ఆరాధనా స్తోత్ర సంగీతము
ఆర్భాటముతో మ్రోగు వాయిద్యము
నీ కొట్లను తెరిపించును - దీవెనలను కురిపించును
నా జీవన రాగమా - నా గాన మాధుర్యమా

**372** హేతువేమి లేకపోయినా నన్ను ప్రేమించిన యేసయ్యా
నేను కోరుకోకపోయినా స్నేహించిన మనసు నీదయా
ఆదరించిన మమతపంచిన దేవా నిను విడిచిపోనయ్యా

1. మహా ఎండకు కాలిన అరణ్యములో నేనుండగా
సహాయమునకై చూచిన ఫలితమేమి లేకయుండగా
నా స్థితి గమనించి - ఈ దీనుని కరుణించి

2. ప్రమాదపు చివరి అంచున కాలుమోపి నేనుండగా
సమాధాన సరోవరమున కల్లోలము రేగుచుండగా
నీ చేయి అందించి - కీడునుండి తప్పించి

3. బలాఢ్యులు చుట్టుముట్టిన యుద్ధములో నేనుండగా
విలాపమువల్ల కృంగిన పరిస్థితి సాగుచుండగా
నా పక్షము వహియించి - పోరాటము జరిగించి

**373** రాజులరాజా జై - యేసురాజా జైజై
త్వరగా రానున్న మహరాజా జై

అ.ప. : జైజై-జైజై జైజై జైజై యేసురాజా జై

1. భూమి ఆకాశమును కలిగించావు
జ్ఞానముతో లోకమును స్థాపించావు
వర్షాలను కురిపించావు - వాయువును పంపించావు

2. నశియించు పాపులను కరుణించావు
పరలోకమును విడిచి ఏతెంచావు
బలియాగము జరిగించావు - పరిహారం చెల్లించావు

3. సాతాను కోరలను పెకిలించావు
పాతాళ సంకెళ్ళు ఛేదించావు
మరణానికి మెడవంచావు - విజయాన్ని సాధించావు

**374** కాదనకు దేవుడు ఇచ్చిన ఆహ్వానాన్ని
కాలదన్నుకోకు రక్షణ భాగ్యాన్ని
నేడే నీది రేపంటూ నీకుంటుందో లేదో
వేరే మంచితరుణం నీకొస్తుందో రాదో

అ.ప. : అర్పించు యేసుకు హృదయాన్ని

1. పరిశుద్ధ రక్తాన్ని ప్రోక్షించగా
పరమాత్ముని బలియాగంలో సిద్ధమయ్యింది
విలువైన భాగ్యమిది - ఉచితంగా దొరుకునది

2. అపవాది కోరల్ని పెకలించగా
ప్రభుయేసుని ఘనవిజయంలో సాధ్యమయ్యింది
అరుదైన భాగ్యమిది - సులభంగా కలుగునది

3. ఎదురయ్యే నరకాన్ని తప్పించగా
నిజదేవుని సంకల్పంలో వెల్లడయ్యింది
స్థిరమైన భాగ్యమిది - పదిలంగా నిలుచునది

**375** అన్ని కాలాలకు అన్ని లోకాలకు దేవుడైన యేసయ్య పిల్లలం
ధన్యజీవులం - మోక్షరాజ్య పౌరులం
సత్యసాక్షులం - క్రీస్తు సేవచేయు దాసులం

అ.ప. : చేద్దాం సంబరాలు - సంగీత ఉత్సవాలు

1. శ్రేష్ఠమైనవాటితో విందు చేసుకుంటూ లేనోళ్ళకు పంపిద్దాం
ఆప్యాయత ప్రేమను చూపించి దేవుని ప్రజగ నిలుద్దాం

2. యేసుగూర్చి తెలియనివారివైపు చూస్తూ సువార్తను అందిద్దాం
ఒకనికొరకు ఒకరు ప్రార్థించి దేవుని నిధిని తెరుద్దాం

3. వేదనలో ఉన్నవారి బాధ పంచుకుంటూ భారాలను దించేద్దాం
ఐక్యముగా అందరం శ్రమియించి దేవునిపని జరిగిద్దాం

4. దేవునికార్యాలు గుర్తుతెచ్చుకుంటూ స్తోత్రాలను చెల్లిద్దాం
విశ్వాసము భక్తిలో ఫలియించి దేవుని మహిమపరుద్దాం

**376** పేరుపెట్టి పిలిచియున్నావు - చేయిపట్టి నడుపుచున్నావు
నీ సొత్తుగా ననుమార్చిన పరిశుద్ధుడా యెహోవా

1. అతిక్రమములన్నీ తుడిచి - పాపములు దూరపరచి
కనికరముతో నా చింతలు మోయుచున్నావు
నీకు ముందు వెనుక దేవుడనువాడెవడు
నీ మహిమకై నను సృజియించిన యెహోవా

2. నదిగుండా వెళ్ళునపుడు - జ్వాలలను దాటునపుడు
ఏ ఆపద రానీయక కాయుచున్నావు
నీ చేతిలో నుండి విడిపించువాడెవడు
నీ కోసమే నను నిర్మించిన యెహోవా

3. అడవులలో త్రోవవేసి - జలములను పారజేసి
నూతనమగు కార్యములను చేయుచున్నావు
నీవు పని చేయగా త్రిప్పగల వాడెవడు
నీ ప్రియునిగా నను ఘనపరచిన యెహోవా

**377** జీవితం ఎంత అందమైన అనుభవం
కేవలం దైవకృపతో కలుగు అనుగ్రహం
సృష్టికర్త ఆశయం తెలిసి బ్రతికితే ఫలం
ఆనందం - అనుక్షణం - ప్రతిదినం నిశ్చయం

1. అన్నీ బాగుంటే సంతోషమా - చిన్న కష్టమొస్తే నైరాశ్యమా
చీకటి లేకుంటే వెలుతురెలా తెలిసేది
ఓటమిలో నుండే పట్టుదల పెరిగేది
వదలకు విశ్వాసం - జరుపుము పోరాటం
వరించును నిన్ను విజయం - నిశ్చయం

2. చిన్న కారణానికి వైరాగ్యమా
బ్రతుకును చాలించే ప్రయత్నమా
మధ్యలో విరమిస్తే ఫలితమెలా దొరికేది
నువ్వే చేయగల కార్యమెలా జరిగేది
దేవునిపై సొంతం - వేయుము నీ భారం
సమస్యలన్నిటికి అంతం - నిశ్చయం

3. దేవుని ఇల్లంటే నిర్లక్ష్యమా
ఆయన చిత్తంతో చెలగాటమా
మార్గం వదిలేస్తే గమ్యమెలా చేరేది
పుట్టించినవాడు మహిమ ఎలా పొందేది
చేయకు ఏ పాపం - వదలకు నిజమార్గం
దినములు అన్నియును క్షేమం - నిశ్చయం

## 378

పరిశుద్ధుడా పరమాత్ముడా
దావీదు చిగురైన యేసు నామధేయుడా

అ.ప. : ఐశ్వర్యము జ్ఞానబలము
ఘనతయు మహిమయు నీకే ప్రభూ

1. పరలోకమందున సింహాసనమున
ఆసీనుడైన ఓ దివ్యతేజుడా
సూర్యకాంత పద్మరాగముల పోలియున్నవాడా
గ్రంథమును విప్పగలిగిన సర్వసమర్థుడా

2. నీ రక్తమిచ్చి దేవుని కొరకు
మమ్మునుకొన్న ఓ జయశీలుడా
రాజులైన యాజకులనుగా చేసియున్నవాడా
మరణించి తిరిగి లేచిన గొప్ప బలాఢ్యుడా

3. భూతవర్తమాన భవిష్యత్ కాలమున
జీవించుచున్న ఓ ప్రేమధారుడా
సృష్టియంతా కలుగజేసి ఏలుచున్నవాడా
జీవకోటి పూజలందుకొను సత్యస్వరూపుడా

**379** నీతో ఒంటరిగా ఓ యేసయ్యా
ఉండాలని నా ఆశయ్యా

అ.ప. : నీవున్నచోటున లేదే వేదన - నీ కుడిచేతిలో దీవెన

1. లాభమనిపించని చీకటి స్థలమున
నీ కౌగిలిలో పరవశిస్తూ నీ ప్రేరణలో సాక్ష్యమిస్తూ
ఉండాలని నా ఆశయ్యా

2. నీరు కనిపించని ఎడారి దారిన
నీ మాటలను ఆలకిస్తూ నీ చేయిపట్టి నడుస్తూ
ఉండాలని నా ఆశయ్యా

3. ఆశ ఫలియించని సోలిన క్షణమున
నీ నీడలో విశ్రమిస్తూ నీ ఆదరణ అనుభవిస్తూ
ఉండాలని నా ఆశయ్యా

**380** ఆదరించి ఆశీర్వదించే మంచిదేవుడు ఇడుగోనండి
రండి రండి రండి రండి రండి రారండి
అనుమానాలు వదిలేయండి
అనుకూల సమయమిదే చేరుకొనండి

1. లోకమందు ఎవరైనా మంచివారికై చూస్తారు
అర్హతలను గమనించి  అవకాశాలు ఇస్తారు
ఏమీలేని దీనులైనా యేసు ఆశ్రయమిస్తాడు
యోగ్యతలను లెక్కించడండి - యోగ్యులుగా మార్చేస్తాడండి

2. దేవుళ్ళనువారెవరైనా దుష్టులను శిక్షిస్తారు
నీతిమంతుల రక్షించ దిగివచ్చామని చెబుతారు
పాపులైన వారికొరకే యేసు భువికి వచ్చాడు
దోషములను లెక్కించడండి - పావనులుగా చేస్తాడండి

3. కన్నవారు ఎవరైనా మాటవింటే ప్రేమిస్తారు
లోబడని తమ పిల్లలను భారంగా భావిస్తారు
దారితప్పిన వారికైనా యేసు స్వాస్థ్యం ఇస్తాడు
చేసినతప్పులు లెక్కించడండి - ఇంటిలో చేర్చుకుంటాడండి

## 381

స్వస్థపరచు యెహోవా నీవే
సర్వశక్తిగల దేవుడవే

అ.ప. : ఆరోగ్యము నీ వశము - క్షేమానికి నీవే ఆధారము

1. రక్తప్రోక్షణ జరిగించుము - రోగములను తొలగించుము
పాపములను కడిగివేయును యేసూ నీ రక్తమే

2. గాయపడిన చేయిచాపుము - జారిపడిన నన్ను లేపుము
పాదములను స్థిరపరచును యేసూ నీ హస్తమే

3. మాటమాత్రము సెలవీయుము - దేహమునకు బలమీయుము
లోపములను సరిగచేయును యేసూ నీ వాక్యమే

## 382

కనులు తెరువుమయా నీ క్రియలు చూచునట్లు
బయలుపరచకుంటే అర్ధమగుట ఎట్లు

అ.ప. : సిద్ధమైనవన్నీ అనుభవింపనీయుము
దాచబడినమేలు అనుగ్రహించి కాయుము

1. సమీపాన ఉన్న నీ సహాయము
సమయోచితమైన గొప్పజ్ఞానము
కనుగొని బలమొందనీయుము
కలవరపడకుండ కాయుము

2. ఆవరించియున్న అగ్నిస్తంభము
ప్రతిశోధననుండి కాయు హస్తము
కనుగొని జయమొందనీయుము
వెనుకకు పడకుండ కాయుము

3. కాచుకొనియున్న నీదు కోపము
అవిధేయులపైకి వచ్చు శాపము
కనుగొని భయమొందనీయుము
అతిశయపడకుండ కాయుము

**383** కడవరి గడియ ఇది కడవరి గడియ
యేసు రెండవసారి రాజుగ వచ్చే గడియ
సిద్ధమైనది దేవుని ఉగ్రత అవిధేయులపై కురియ
వెళ్ళనున్నది వధువుసంఘము నింగిలో యేసుని కలియ

1. భూకంపాలు కరువులు వణికించుచున్న గడియ
మందులులేని రోగాలు వ్యాపించుచున్న గడియ
ఆగమన గురుతులన్నీ నెరవేరుచున్న గడియ
వాగ్దాన పుత్రులంతా సమకూడుచున్న గడియ
ప్రార్థించుసుమా నిద్రించకుమా

2. రాజ్యముపైకి రాజ్యాలు చెలరేగుచున్న గడియ
అస్థిరమైన ప్రభుత్వాలు పడిపోవుచున్న గడియ
గర్జించుచూ విరోధి తిరుగాడుచున్న గడియ
విశ్వాస భక్తి నీతి దిగజారుచున్న గడియ
ప్రార్థించు సుమా నిద్రించకుమా

3. స్వార్ధము పెరిగి మానవులు కలహించుచున్న గడియ
న్యాయము కరువై బాధితులు విలపించుచున్న గడియ
దుర్బోధకులకు సంఘం చెవినిచ్చుచున్న గడియ
కల్పించు కథలకోసం పరుగెత్తుచున్న గడియ
ప్రార్థించుసుమా నిద్రించకుమా

**384** సిలువకు విలువ ప్రాప్తించెనే నీవు మోయగా
కలుషాత్ముని శాపము దొరిలించబడెనే
ఆ సిలువపై నీవుమరణించగా

1. ఆదిలో దేవుని శాపము ద్వారా భూమిలో మొలిచిన ఆ ముళ్ళే
కిరీటమై నీ తలపై దిగగొట్టబడెను శిక్షనుండి నన్ను విడిపించెనే

2. నీపైన వస్త్రము తొలగించుట ద్వారా కలిగిన బహిరంగ అవమానమే
నా నిందను తొలగించి నా తలపైకెత్తెను ధైర్యము నాకు కలిగించెనే

**385** కనికరసంపన్నుడా
నమ్మికతో వేచితిని మహిమను చూడ

1. ప్రేమించినవారు విడిచి పోతున్నా
ఆశించినదేదీ చెంతకు రాకున్నా
నీ సంకల్పము అర్థం కాకున్నా మేలుకొరకు కూడి జరుగును ఏదైనా

2. చేయని అపరాధం నాపై పడుతున్నా
బాధల సుడిలోకి నన్నే నెడుతున్నా
నీ సంకల్పము అర్థం కాకున్నా మేలుకొరకు కూడి జరుగును ఏదైనా

3. వేసిన పథకాలు విఫలం అవుతున్నా
ఆగని కన్నీళ్ళు తొందర పెడుతున్నా
నీ సంకల్పము అర్థం కాకున్నా మేలుకొరకు కూడి జరుగును ఏదైనా

**386** నన్నెంతమాత్రం విడువక వెన్నంటి కాచెను నీ కృప
ఉన్నత స్థితిలో నన్నుంచిన అన్నింటా బహుగా దీవించిన

అ.ప. : యేసయ్యా వందనం - నీకే స్తుతి సింహాసనం

1. కరుణించే నీవల్లనే అందుకుంటిమి ఫలితము
మాదు ఆశ - మా ప్రయాస కాదు కారణము

2. ప్రేమించే నీవల్లనే పొందుచుంటిమి విజయము
మాదు బలము - మా బలగము కాదు కారణము

3. దీవించే నీవల్లనే చేరుకుంటిమి శిఖరము
మాదు కోరిక - మా ప్రణాళిక కాదు కారణము

**387** నీ ఆవరణములో ఫలియించే కృపనిమ్ము
లోతుగ నాటబడి - నీతో కట్టబడి

అ.ప. : క్రమముగ ఎదగనీ - స్థిరపడి బ్రతకనీ

1. సత్యముకై నిలబడి వాక్యముతో బలపడి
పరిశుద్ధాత్మతో నడిపించబడి అభివృద్ధి పొందనీ

2. నీ రూపము పొందుచూ మహిమతో వెలుగుచూ
దేవా నీ దయలో మనుష్యుల దయలో వర్ధిల్లుచు ఉండనీ

3. చేపట్టిన నమ్మిక జారిపోనీయక
అంతము వరకు కాపాడుకొనే ధైర్యముతో నిండనీ

**388** మా నోటి నిండా నవ్వుంది నవ్వుంది
మా నాలుకపైన పాటుంది పాటుంది
మా పెదవులలో ప్రహర్షముంది

అ.ప. : ఆనందగానం సంతోషగీతం
గుండెల్లో పొంగుచున్నది

1. వస్త్రాలతో వచ్చు ఆనందము
కొత్తలో మాత్రమే ఉండును
యేసయ్య మాకిచ్చిన సంతోషం
వస్త్రాలు ఉన్నా కొదువైనా ఉండును

2. ఆహారంతో వచ్చు ఆనందము
తిన్న కొద్దిసేపే ఉండును
యేసయ్య మాకిచ్చిన సంతోషం
ఆహారమున్నా కరువైనా ఉండును

3. సంపదలతో వచ్చు ఆనందము
ఉన్నరోజుల్లోనే ఉండును
యేసయ్య మాకిచ్చిన సంతోషం
సంపదలున్నా కొరతైనా ఉండును

**389** ప్రార్థన దేవదేవునితో జరిపే సంభాషణ
ప్రార్థన ఆత్మదేవునికి హృదయ నివేదన
ప్రార్థన తొలగించును మదిలోని ఆవేదన
ప్రార్థించిన ప్రాప్తించును పరమాత్ముని దీవెన

1. తల్లితో పిల్లలు ఊసులాడుకున్నట్టుగా
గురువుతో శిష్యులు చర్చించుకున్నట్టుగా
ప్రభుయేసుతో మాట్లాడిన సమస్యలు తీరిపోవును

2. మొరవిని సహాయము చేయగలిగిన
తండ్రికి విన్నపం తెలియజేసిన
పలుమారులు అర్థించిన పరిస్థితులు మారిపోవును

3. పొందిన మేలులను మదిని తలపోయుచు
విరిగిన మనసును కానుకగా అర్పించుచు
కృతజ్ఞత చెల్లించిన దురాత్మలు పారిపోవును

**390** మరణాన్ని ఓడించావు విజయాన్ని సాధించావు
నీకెవరూ సాటిరారు నీవంటివారే లేరు

అ.ప. : యేసూ నీవే మహిమగల రాజువు

1. అత్యంత బలశాలి తానని - తననెవరు ఎదిరించలేరని
అనుకుంది మరణం ధైర్యంతో- కరిచింది మట్టి నీ విజయంతో

2. భయపెట్టి మానవ జాతిని - తన దాసులుగ చేసుకొని
నిలిచింది మరణం దర్పంతో- కలిగింది స్వేచ్ఛ నీ విజయంతో

3. నరకమే జీవితపు చివరని - దాన్నుండి తప్పించేదెవరని
పలికింది మరణం గర్వంతో - దొరికింది జీవం నీ విజయంతో

**391** పైనొకటి లోనొకటి మాట్లాడేదింకొకటి
రంగులు మార్చేస్తావేంటి
చెప్పేదొకటి నీవు చేసేదొకటి
దేవునికి తెలియదేంటి

1. పని ఉంటే ఒకలాగ అయ్యాకింకోలాగ
రూపం మార్చేస్తావేంటి
మదిలోపల నీవు పెంచుకున్న స్వార్థం
దేవునికి తెలియదేంటి

2. మనుషులముందొకలాగ వెనకాలింకోలాగ
మాటలు మార్చేస్తావేంటి
పెదవుల్లో నీవు దాచుకున్న కపటం
దేవునికి తెలియదేంటి

3. నీకైతే ఒకలాగ ఇతరులకింకోలాగ
న్యాయం మార్చేస్తావేంటి
దీనులను నీవు దోచుకునే వైనం
దేవునికి తెలియదేంటి

4. గుడిలోన ఒకలాగ బయట ఇంకోలాగ
వేషం మార్చేస్తావేంటి
అన్యులలో నీవు కలిగున్న సాక్ష్యం
దేవునికి తెలియదేంటి

**392** ఇంతవరకు చూడని ముందు ఎపుడు జరగని
వింత సంగతి యేసు పుట్టుక
బెత్లెహేము అయ్యింది వేదిక
తూర్పునుండి వచ్చింది తారక

అ.ప. : ఎంత గొప్ప కానుక - చింతలింక లేవిక
అంతటా అందుకే పండుగ

1. పాపియైన మనిషిలో నుండి
నీతిరాజు ఎట్లు వచ్చునండి
పావనాత్మ నిండుకొని దైవశక్తి కమ్ముకొని
కన్యమరియ జన్మనిచ్చెనండి

2. అల్పమైన నజరేతునుండి
మంచి ఫలము ఎట్లు వచ్చునండి
చెడ్డదాన్ని ఎన్నుకొని గొప్పచేయ పూనుకొని
మేలుకరముగా మార్చెనండి

3. నరునికై మహిమలో నుండి
మధ్యవర్తి ఎట్లు వచ్చునండి
రక్షకుని వేడుకొని శిక్షమీద వేసుకొని
ఇద్దరిపై చెయ్యి ఉంచెనండి

**393** ఎటు చూచినా సృష్టి అందమే నీ చేతి నైపుణ్యమే

అ.ప. : ఊహకు అందనిది నీ కార్యము
నా కన్నులకు ఇది ఆశ్చర్యము

1. రాయిపైన రాయిని చేర్చి
కొండలను వరుసగా సమకూర్చి
గొప్పగా చేశావు చిత్ర విచిత్రాలు
ఎంత మహత్తయినవి నీ కార్యాలు

2. పర్వతాల్లో నీరు పుట్టించి
సెలయేరుగా క్రిందికి ఉరికించి
పచ్చగా పేర్చావు పైరులు వృక్షాలు
ఎంతముచ్చటైనవి నీ కార్యాలు

3. వేకువనే నింగిని తెరచి
తెల్లమంచు భూమిపైన పరచి
చక్కగా గీశావు ప్రకృతి చిత్రాలు
ఎంత అందమైనవి నీ కార్యాలు

**394** యుద్ధము చేయుటకు మా శక్తి చాలదు
ఏమి చేయవలెనో మాకసలు తోచదు

అ.ప. : మాకు దిక్కు నీవే దేవా

1. అనుకూలించక పరిస్థితులన్నీ ఎదురు తిరుగుతుంటే
అనుమానముతో హృదయములోన దిగులు కలుగుతుంటే
మా కన్నులు నీపైనే

2. పడద్రోయాలని తరిమేవారు చెలరేగుతుఉంటే
నడిచేదారి మూసుకుపోయి భయము పెరుగుతుంటే
మా కన్నులు నీ పైనే

3. కదిలే నావకు కెరటాలెన్నో అడ్డుతగులుతుంటే
మదిలోఆశ నిజమేకాక మనసు రగులుతుంటే
మా కన్నులు నీపైనే

**395** నీ పలకరింపులో ఓదార్పు ఉన్నది
నా కలవరాన్ని హరియించి ఆదరణనిచ్చుచున్నది

అ.ప. : ప్రేమామయుడా యేసయ్యా - క్షేమాధారం నీవయ్యా

1. పాపులను పలకరించి పాపములను క్షమియించావు
దీనులకు చేయిచాపి ఆత్మీయతను పంచావు
నీ పిలుపులో కనికరం - నీ పలుకులో పరిమళం
నీవే సంతోషం

2. రోగులను పలకరించి ఆరోగ్యము కలిగించావు
మృతులకు ప్రాణంపోసి మరణంనుండి లేపావు
నీ పిలుపులో ఆర్ద్రత - నీ పలుకులో స్వస్థత
నీవే చేయూత

3. శిష్యులను పలకరించి ఆందోళన తొలగించావు
అందరికి బోధచేసి దుర్మార్గులను మార్చావు
నీ పిలుపులో ధైర్యము - నీ పలుకులో అభయము
నీవే ఆశ్రయము

**396** మహిమంతా వదులుకొని - తన రూపం మార్చుకొని
యేసు భువికొచ్చాడని
ఊరంతా సందడి - వాడంతా సందడి
ఊరు వాడా సందడి

1. మంచిలేని లోకంలో మంచిని స్థాపించడానికి
మేలెట్లా చెయ్యాలో చేసి చూపడానికి
కీడును తొలగించడానికి
పాపమేమిలేనివాడు ఇలలో పుట్టాడని
నింగిలో సందడి - నేలపై సందడి
నింగీ నేలా సందడి

2. శాంతిలేని లోకంలో శాంతిని దయచేయడానికి
సత్యాన్ని గురించి సాక్ష్యమివ్వడానికి
స్వర్గానికి చేర్చడానికి
శాంతిదాతయైనవాడు ఇలలో పుట్టాడని
ఇంటింటా సందడి - బయటంతా సందడి
ఇంటా బయటా సందడి

3. కాంతిలేని లోకంలో జ్యోతిని వెలిగించడానికి
దేవుడుగా పరిచయం చేసుకోవడానికి
ప్రత్యక్షత ఇవ్వడానికి
నీతి సూర్యుడైనవాడు ఇలలో పుట్టాడని
కోటలో సందడి పేటలో సందడి
కోటా పేటా సందడి

## 397

నీవేంటో నీకంటె బాగా తెలిసిన
నీ త్రోవలను తిన్నగా చేయగలిగిన

అ.ప. : యేసయ్య చేతికి నిన్ను అప్పగించుము
అన్నిటిలో తన చిత్తమునకు తలవంచుము

1. నీవు కోరేది నీకు క్షేమమో కాదో
సంపూర్ణంగా అవసరం తీర్చునో లేదో
సర్వం ఎరిగిన - తృప్తిపరచగలిగిన

2. నీవు చేసేది తండ్రికిష్టమో కాదో
పొందాల్సిన ఫలితము వచ్చునో లేదో
సర్వం ఎరిగిన - మేలు చేయగలిగిన

3. నీవు వెళ్ళేది మంచిమార్గమో కాదో
చేరాల్సిన చోటికి చేర్చునో లేదో
సర్వం ఎరిగిన - జ్ఞానమీయగలిగిన

**398** అడుగడుగున పోరాటం - అణువణువున ఆరాటం
ఇంతేనా నీ జీవితం - ఎంతవరకు ఈ నాటకం

అ.ప. : యాకోబూ...
నిను ప్రేమించే దేవుడ్ని చూడు
నీ బ్రతుకును మార్చగోరినాడు

1. లోకాన్ని తొందరగా నీవు చూడాలని
కడుపులోనే తోటివానితో పెనుగులాడినావు
సహోదరులతోనా నీ పోరాటం
శరీరాశకొరకేనా నీ ఆరాటం

2. జేష్ఠత్వహక్కును అనుభవించాలని
ఆశచూపి అన్నునుండి దొంగిలించినావు
నీవికానివాటికా నీ పోరాటం
దోచుకోవడానికా నీ ఆరాటం

3. తండ్రినుండి దీవెనలు నీవు పొందాలని
గొంతుమార్చి వేషమేసి మోసగించినావు
కన్నవారితోనా నీ పోరాటం
ఆస్తికీర్తి కొరకేనా నీ ఆరాటం

**399** ఓ కరుణశీలుడా స్తుతియింతును
నా హృదయనాథుడా భుజియింతును
నీ ఘనత నేను ప్రకటింతును

అ.ప. : సహాయుడా నీకే ఆరాధన
సజీవుడా నీకే ఆరాధన

1. నాపై యెహోవా దయకలిగి నీవే
నా పర్వతాన్ని స్థిరపరచినావే
మొరపెట్టగా స్వస్థపరచి కలిగించితివి క్షేమం

2. నీ ముఖముదాచిన కలతచెంది నేను
మొరపెట్టి నిన్ను బ్రతిమాలినాను
నీ కోపము నిమిషమాత్రం దయనిలుచు నిరంతరం

3. నా అంగలార్పును నాట్యముగ మార్చావు
సంతోష వస్త్రము ధరియింపచేశావు
ఏడ్పువచ్చి రాత్రియున్న ఉదయమున సంతోషం

**400** కనిపెట్టుచున్నానయా - నను ముట్టుకో యేసయ్యా

అ.ప. : సరిచేయగలవు ఏదైనను - స్థితి మార్చగలవు పాడైనను

1. అపరిమితమగు శక్తి కలిగున్నావు
భయపెట్టినవాటిని లోపరచెదవు

2. అంతుపట్టని తపన కలిగున్నావు
శ్రమపొందినవేళలో గెలిపించెదవు

3. అసాధారణ క్షమను కలిగున్నావు
పడిపోయినచోటునే నిలబెట్టెదవు

**401** మానకుండా చాటుదామా రక్షణవార్తను
ఆగకుండా చేరుదామా సర్వలోకమును
నిత్య జీవమార్గమును చూపుదమా
శిష్యులుగ చేయుదమా

1. అంతటను మనుషులందరు మారుమనసు పొందాలనే
దైవ ఆజ్ఞను ప్రతీస్థలములో ప్రకటించుటకు
సాక్షులుగా ఇల జీవించుటకు

2. పాపులను రక్షించుటకు ప్రాణము బలిచేసిన
యేసు ప్రేమను ప్రతీవారికి రుచి చూపుటకు
దేవుని తోటలో పనిచేయుటకు

3. ఎవ్వరును నశియించుటకు ఏమాత్రం ఇష్టపడని
తండ్రిమనసును ప్రతీదినమున వివరించుటకు
అనేకులను శిక్షనుండి తప్పించుటకు

**402** వినవా మనవి యేసయ్యా
ప్రభువా శరణం నీవయ్యా

మలినము నా గతం - పగిలెను జీవితం
చేసుకో నీ వశం

1. లోక స్నేహమే కోరి దూరమైతిని
వీడిపోయి నీ దారి ఓడిపోతిని
విరిగిన మనస్సుతో నిన్ను చేరాను
చితికిన బ్రతుకులో బాగు కోరాను
నన్ను స్వీకరించి నీతో ఉండనీ యేసయ్యా
నా తండ్రి నీవేనయ్యా

2. ఆశ ఏది కనరాక బేలనైతిని
బాధలింక పడలేక సోలిపోతిని
అలసిన కనులతో నిన్ను చూశాను
చెదరిన కలలతో కృంగిపోయాను
నన్ను సేదదీర్చి సంతోషించనీ యేసయ్యా
నా దైవము నీవయ్యా

**403** కృతజ్ఞత కలిగి స్తుతి చెల్లించెదం - దేవుని ప్రేమించెదం
నిజముగా దేవుని ప్రేమించెదం

అ.ప. : పూర్ణాత్మతోను పూర్ణ బలముతోను - దేవుని ప్రేమించెదం
నిజముగా దేవుని ప్రేమించెదం

1. తన చేతులతో మనలను చేసెను
కావలసినవన్నీ దయతో ఇచ్చెను
మన వెంట పంపెను కృపాక్షేమం
ఆయనయందే సంతసించెదం

2. మనకై సిలువలో రక్తము కార్చెను
మన విడుదలకై ప్రాణము పెట్టెను
దేవుని ప్రేమకై ఏమివ్వగలం
ఆయన కీర్తిని ఆలపించెదం

3. ప్రతి విషయములో స్తుతి చెల్లింతము
అది క్రీస్తునందు దేవుని చిత్తము
గానము చేయుచు జీవితకాలం
ఆయన నుండి శక్తిపొందెదం

4. పాతాళమున స్తుతి వినిపించదు
కృతజ్ఞతలను మృతి చెల్లింపదు
జీవము కలిగిన దేవుని ప్రజలం
ఆయన నామమునే సన్నుతించెదం

## 404

నీ సన్నిధానములో చేతులెత్తుచున్నాను
నా పూర్ణ హృదయముతో నీకు మొక్కుచున్నాను

అ.ప. : ఆరాధన ఆరాధన ఆరాధన నీకే ఆరాధన

1. నీవు కలిగియున్న మహాఘనతను ప్రచురించుచున్నాను
నను వేదిస్తున్న అతిక్రమములు నీ ముందు ఒప్పుకొనుచున్నాను

2. నీవు చేయుచున్న గొప్పక్రియలను వివరించుచున్నాను
నను శోధిస్తున్న లోకఆశలు నీ చేతికి అప్పగించుచున్నాను

3. నీవు చూపుచున్న మధురప్రేమను తలపోయుచున్నాను
నను బాధిస్తున్న సమస్యలను నీకే చెప్పుకొనుచున్నాను

## 405

ఎల్షడ్డాయ్ ఎల్షడ్డాయ్ సర్వశక్తిమంతుడైన దేవుడు
నేను సేవించే యేసునాథుడు
ఎల్షడ్డాయ్ ఎల్షడ్డాయ్ నా దేవుడు

1. సర్వోన్నతుడైన దేవుడు నేను సేవించే యేసునాధుడు
పాపాలు క్షమియించగలడు
ఏల్ఎల్యోం ఏల్ఎల్యోం నా దేవుడు

2. నిత్యము నివసించుదేవుడు నేను సేవించే యేసునాధుడు
జీవము కలిగించగలడు
ఏల్ ఓలాం ఏల్ఓలాం నా దేవుడు

3. బలవంతుడైన దేవుడు నేను సేవించే యేసునాధుడు
శ్రమలో విడిపించగలడు
ఎలోహిం ఎలోహిం నా దేవుడు

**406** మనసారా చెల్లిస్తే స్తుతులు మారిపోతాయి పరిస్థితులు

అ.ప. : చేద్దాం చేద్దాం స్తోత్రగానము - వేద్దాం వేద్దాం స్తుతి ధూపము

1. యెరికోపై లేచిన దేవుని ప్రజలు
స్తుతి ధ్వనులు చేయుచు బూరలూదగా
ప్రాకారము కూలెను - పట్టణము దొరికెను
స్తుతియిస్తే కార్యములు జరిగిపోవును

2. చెరసాలలో వేసిన పౌలు సీలలు
అర్ధరాత్రి స్తుతిస్తూ పాటపాడగా
సంకెళ్ళు ఊడెను - పునాదులు కదిలెను
స్తుతియిస్తే బంధకము తొలగిపోవును

3. రాజు ఏర్పరచిన గాయకులు
స్తుతించుట పాడుట మొదలు పెట్టగా
శత్రుసేన ఓడెను - విజయమే కలిగెను
స్తుతియిస్తే సాతాను పారిపోవును

**407** నీ చేతిలోకి నను తీసుకొని విరువు యేసయ్యా
వేవేల మందికి దీవెనగా పంచిపెట్టుమయ్యా

అ.ప. : విరువు యేసయ్యా - పంచిపెట్టుమయ్యా

1. ఐదురొట్టెలు రెండు చేపలే ప్రార్థన చేసి విరిచావు
వేలమందికి వాటితోనే తృప్తిని కలిగించావు

2. పగిలి చచ్చిన గింజలో నుండే గింజలను పుట్టిస్తావు
చితికిపోయిన జీవితాలనే ఫలభరితముగ చేస్తావు

3. విరిగి నలిగిన హృదయాలనే బలిగా స్వీకరిస్తావు
ఆత్మలోన దీనులైతే నిత్యరాజ్యమునిస్తావు

## 408

అడిగినదానికంటెను ఊహించినదానికంటెను
అత్యధిక విజయమిచ్చావు - ఆనందము కలిగించావు

అ.ప. : దేవా వందనం - మా ప్రభువా వందనం

1. శక్తిచేత కానేకాదు - బలముతోనైతే జరుగదు
ఆత్మద్వారా జరిగించావు - మా విశ్వాసము పెంచావు

2. ఆటంకములు ఎదురైనప్పుడు - దిగులుతో భయపడినప్పుడు
నిబ్బరముతో నిలబెట్టావు - మా తలలను పైకెత్తావు

3. సామర్థ్యము సరిపోనప్పుడు - కొరతతో పని చెడినప్పుడు
వనరులన్నీ సమకూర్చావు - మా కోరిక నెరవేర్చావు

4. శత్రుమూక అల్లరి చేసినా - పని పాడుచేయచూసినా
చివరకు మము గెలిపించావు - మా శ్రమలను మరిపించావు

## 409

దయాళుడా దేవదేవుడా - ఆశ్చర్యక్రియలు చేయువాడా
నీ కృప నిత్యముండును

అ.ప. : యేసూ నీకే కృతజ్ఞత - స్తుతియు మహిమ ఘనత

1. ఆకాశమును కలుగజేసి భూమిని నీళ్ళపై పరచినావు
సూర్య చంద్రులను నిర్మించినావు - నీ కృప నిత్యముండును

2. బాహుబలముతో నీ ప్రజలను ఐగుప్తు నుండి రప్పించినావు
గొప్ప రాజులను హతమార్చినావు - నీ కృప నిత్యముండును

3. దీనదశలో ఉండినపుడు గుర్తు చేసుకొని హెచ్చించినావు
శత్రువు చేతినుండి విడిపించినావు - నీ కృప నిత్యముండును

4. ఎర్రసముద్రము పాయలు చేసి మధ్యలో నుండి నడిపించినావు
అరణ్య మార్గమున తోడుండినావు - నీ కృప నిత్యముండును

**410** నీ కనికరమే రానిచ్చింది నను నీ దగ్గరకు
నా మంచితనం ఏమాత్రం రాలేదక్కరకు

అ.ప. : మాట ఇచ్చి నెరవేర్చే మంచి యేసయ్యా
నీకు సాటి లోకమందు ఎవరూ లేరయ్యా

1. నీ కనికరమును మాపై చూపే తండ్రివి నీవు
సమస్తమగు ఆదరణ అనుగ్రహించెదవు
దీర్ఘశాంతుడా బ్రతికించుము నన్ను
నీ నామకీర్తన గానము చేసెదను

2. నీ కనికరమును గూర్చి అన్యులు నిను స్తుతియించెదరు
నిన్నే మహిమపరచుచూ సంతోషించెదరు
అందరి ఉపకారీ దృష్టించుము నన్ను
నీ వాత్సల్యము ప్రకటన చేసెదను

3. నీ కనికరమును బట్టి మాత్రమే ప్రార్థించుచుంటిని
నా స్వనీతి వ్యర్థమని ఒప్పుకొనుచుంటిని
న్యాయవంతుడా రక్షించుము నన్ను
నీ ప్రభావమహిమ ధ్యానము చేసెదను

## 411 కోరుకుంటే నీ స్వంతమే గొప్ప రక్షణ ఉచితంగానే

అ.ప. : నేడను సమయం నీకుండగానే
వేడుకొనుమా యేసయ్యనే

1. జన్మకర్మ పాపానికి జీతమున్నది
పరిహారానికి రక్తం కార్చబడినది
యేసయ్యను దేవునిగా నమ్మకొనిచో
తప్పించుకోలేవు ఘోరశిక్షను

2. మనుషులకు రెండవ మరణమున్నది
నిత్యజీవమార్గము సిద్ధమైనది
యేసయ్యను హృదయంలో చేర్చుకోనిచో
తప్పించుకోలేవు నరకబాధను

3. పాతాళం కాచుకొని చూచుచున్నది
పాపులకై నోరు తెరచి వేచియున్నది
యేసయ్యను ప్రభువని ఒప్పుకోనిచో
తప్పించుకోలేవు అంత్యతీర్పును

## 412 కొమ్మపైనున్న చిన్ని పక్షులకు సృష్టికర్తపై ఎంత నమ్మిక

నిబ్బరముతో ఎల్లవేళలా ఆలపిస్తాయి స్తోత్రగీతిక
దేని గూర్చియు చింతపడక స్తుతి చేయుము మానక

1. నోరులేని జీవులకు కడుపునింపే దేవుడు
అనుదినము నిను కనికరించును
విడువక పోషించును పోషించును

2. రాలిపోయే పువ్వులకు సొగసులద్దే దేవుడు
దినదినము నిను అలంకరించును
కునుకక రక్షించును రక్షించును

**413** ఏ చోటికి నే వెళ్ళినా నాతో పాటుగా నడుస్తానని

అ.ప. : వాగ్దానం చేసినాడు నమ్మదగిన దేవుడు
భయమెందుకు నా మనసా నీకు
దేనిగూర్చి చింతించకు

1. ఏ చోటున నివసించినా నాతోనే ఉండి దీవిస్తానని

2. ఏ చోటున నే నిలిచినా గొప్ప జనముగా మారుస్తానని

3. ఏ చోటున పనిచేసినా ఉన్నతస్థానము చేరుస్తానని

**414** నిరంతరం సమరం - పోరాటమే జీవితం
వాక్యమే మన ఆయుధం - యేసుతో జయించెదం

అ.ప. : సహించిన గొప్ప బహుమానం - ముగించిన జీవకిరీటం

1. ప్రారంభములో ఉండిన దృఢమైన విశ్వాసము
కడవరకు చేపట్టుచూ క్రీస్తుతో పాలించెదం

2. క్రీస్తేసు పక్షమున శ్రమ కలిగినా బెదరక
ధైర్యముతో జీవించుచు సువార్త ప్రకటించెదం

3. శరీరము ఆత్మకు విరోధముగ కోరును
మనస్సాక్షి గలవారమై దేవునిలో ఫలియించెదం

**415** తెలియజేయ రండి క్రిస్మస్ తెలియజేయ రండి
క్రీస్తుజన్మకు అర్థం - పండుగలో పరమార్థం
పండుగలో ఉన్న పరమార్థం

1. బెత్లెహేం పురమందు రక్షకుడు పుట్టెనని
సంతసం కలిగించే వర్తమానము ఇదని
గొల్లవారికి తెలియజేసిన గాబ్రియేలువలె

గాబ్రియేలు దూతవలె
తెలియజేయ రండి క్రిస్మస్ తెలియజేయ రండి

2. ఉన్నత స్థలములలో దేవునికి మహిమయని
భూమిపై తన ప్రజలకు నెమ్మది కలుగునని
దేవదేవుని మహిమపరచిన పరలోక సైన్యమువలె
పరలోక సైన్య సమూహమువలె
మహిమపరచను రండి దేవుని మహిమపరచను రండి

3. యూదులకు రారాజు జన్మను తెలుసుకొని
కానుకలు పట్టుకొని శిశువును కలుసుకొని
నీతిరాజుకు పూజ చేసిన తూర్పు జ్ఞానులవలె
తూర్పు దేశపు జ్ఞానులవలె
పూజచేయను రండి రాజుకు పూజచేయను రండి

**416** నీ కటాక్షము నాపై చూపించినావు
నా ఆయుష్కాలము దయతో పొడిగించినావు
సహాయము చేసినావు - ఎబినెజరై ఇంతవరకు

1. కలిమి లేమి దుఃఖములలో - కరువు వ్యాధి శోధనలలో
నాతో గడిపావు - ఆదరించావు - ఎబినెజరై ఇంతవరకు

2. ఎడతెగని ప్రయాణములలో - ఎదురైన ప్రమాదములలో
ముందు నడిచావు - క్షేమమిచ్చావు - ఎబినెజరై ఇంతవరకు

3. శత్రువుల పన్నాగములలో - పడద్రోయు సన్నాహములలో
వెంట నిలిచావు - ధైర్యమిచ్చావు - ఎబినెజరై ఇంతవరకు

**417** ఓ యెరూషలేమా - దేవుని పట్టణమా
అ.ప. : ఎంతటి ధన్యత నీది - నీలాంటి రాజ్యమేది

1. సీయోను నిన్ను యెహోవా ఏర్పరచుకొనెను
తనకు నివాసస్థలముగా నిన్నే కోరుకొనెను
నిత్యము విశ్రమస్థానముగా ఉందువని సెలవిచ్చెను

2. నీ భోజనమును నిండారలుగా దీవించును
బీదలైన నీవారిని ఆహారముతో పోషించును
నీ యాజకులకు వస్త్రముగా రక్షణ ధరింపజేయును

3. నీ భక్తుల నోట ఆనందగానం నింపును
హానిచేయు శత్రువులకు అవమానము కలిగించును
చేసిన సత్యప్రమాణము తప్పకుండ నెరవేర్చును

**418** నిను ప్రేమించుచు వర్ధిల్లెదం
నీ క్షేమం కొరకు ప్రార్థించెదం

అ.ప. : యెరూషలేమా - యెరూషలేమా
యెహోవా సుందరపురమా

1. బాగుగ కట్టబడిన పట్టణమైన నీవు
చుట్టూ పర్వతములు కలిగి కదలకున్నావు
దేవుని మందిరము నిమిత్తం
నీకు మేలు చేయ ప్రయత్నించెదం

2. నీ ప్రాకారములలో నెమ్మది కలుగును గాక
నీ నగరములలో క్షేమముండును గాక
స్తుతిచెల్లించుటకు ప్రతీ గోత్రం
ఎక్కివచ్చును నీ ప్రదేశం

3. న్యాయము తీర్చుటకు దావీదు వంశీయుల
సింహాసనములు వేయబడెను నీలోపల
నీలోనుండి వచ్చు ఆశీర్వాదం
జీవిత కాలమంతా నీకు క్షేమం

**419** ఎన్నికే లేని నజరేతు ఊరిని
ఎంత ఆశీర్వదించావు యేసయ్యా
యోగ్యతే లేకున్నా - పనికి రాకున్నా
ఎంతో ఘనమైనదానిగా మార్చావయ్యా

1. నజరేతునుండి మంచిది రాగలదా
అను ప్రశ్నకు జవాబు దొరికెనుగా
చిన్న గ్రామాన్ని ఎన్నుకున్నావు
నజరేతువాడని అనిపించుకున్నావు

2. ప్రజలందరి రక్షణాఫలం
రూపొందిన ధన్యస్థలం
మరియకు శుభవార్త అందిందీ చోట
తలిదండ్రులతో నీవు నివసించినది ఇచట

3. నరులంతా తృణీకరించినా
ఉపయోగపడదని తలంచినా
నిన్ను కలిగుంటే గొప్పదౌతుంది
నీ దృష్టిలో ఉంటే దానికి చరిత్ర వస్తుంది

**420** కానా ఊరిలోన కళ్యాణ విందులోన
జరిగె వింత సంఘటన
అయిపోయె ద్రాక్షరసం మధ్యలోన

అ.ప. : యేసు పిలువబడుటవలన తొలగిపోయెను వేదన

1. యేసు ఆ చోటికి వచ్చినందున
అవమానం కలుగలేదు వేడుకలోన
యేసయ్య లోన ప్రవేశించిన
అక్కరలు తీరును సరియైన క్షణమున

2. యేసు ఆ పెళ్ళిలో ఉండినందున
నీటికి వచ్చె రంగు రుచి వాసన
యేసయ్య చేతికప్పగించిన
మాధుర్యం చేరును నిస్సార బ్రతుకున

3. యేసుతో సమస్య చెప్పినందున
నీళ్ళు ద్రాక్షరసమాయె ముంచి తీసిన
యేసయ్య మాట ఆలకించిన
పరిస్థితి మారును సుళువైన విధమున

**421** వేదన పొందిన దేశము మీద మబ్బు తొలిగింది
అన్యజనుల ప్రదేశమునకు మహిమ కలిగింది

అ.ప. : గలిలయ - ప్రభు దయ నీపై నిలిచింది

1. నీలోని పట్టణములలో యేసు
సంచరించుచూ సువార్తను ప్రకటించాడు
చీకటిలోని నీ ప్రజలు గొప్ప వెలుగును చూశారు
అరుణోదయమును కనుగొన్నారు

2. శోధింపబడిన పిదప యేసు
ఆత్మబలముతో నీలోకే తిరిగొచ్చాడు
తనను వెంబడించుటకు శిష్యులనెంచుకున్నాడు
పునరుత్థానుడై కనబడ్డాడు

3. తన సేవ ప్రారంభములో యేసు
మొదటి సూచకక్రియ నీలోనే చేశాడు
నీ సమాజమందిరములలో జనాళికి బోధించాడు
రక్షణ స్వస్థత కలిగించాడు

**422** నిలుచుచున్నవి మా పాదములు
నీ గుమ్మములో యెరూషలేమా

అ.ప. : దేవుని స్వాస్థ్యమా - వాగ్దాన దేశమా

1. క్రీస్తుపాదములు తాకిన పుణ్యక్షేత్రమా
అద్భుతములు చేయబడిన ధన్యప్రాంతమా
రక్షణ కార్యానికి కేంద్రనగరమా

2. నజరేయుడు బలియైన శుభప్రదేశమా
పరిశుద్ధాత్మ దిగివచ్చిన ఘననివాసమా
అపొస్తలుల పరిచర్యకు సాక్ష్యనగరమా

3. విశ్వాసుల తండ్రి అబ్రహాం పర్వతమా
మెల్కీసెదెకు పాలించిన షాలేంపురమా
మెస్సీయ రాకతో వెలిగే దివ్యనగరమా

4. సొలొమోను మందిర మహిమ రాజ్యమా
శోభాతిశయమైన నీతిదీపమా
దావీదు సింహాసన భాగ్యనగరమా

**423** నీపైన భారముంచి సాగిపోదును
తీరం వైపుగా - గమ్యం చేరగా

అ.ప. : ఆదుకొను యేసయ్యా నీవే నడిపిస్తుండగా

1. హోరుగాలి వీచినా నావ ఊగినా
నీరుపైకి లేచినా లోన చేరినా
ఏ తుఫానులైనను నన్ను ముంచివేయవు

2. కారుమబ్బు కమ్మినా ఆశ చచ్చినా
కంట నీరు చిమ్మినా బాధ హెచ్చినా
అడ్డులెన్ని ఉన్నను నన్ను ఆపజాలవు

3. వాడి ముళ్లు గుచ్చినా గాయపర్చినా
అగ్ని మీదికొచ్చినా కాల్చ చూచినా
ఏ పరీక్షలైనను నన్ను కృంగదీయవు

**424** చిత్ర చిత్రాలు ఎన్నియాలో - దేవుని కార్యాలు ఎన్నియాలో
వర్ణించాలంటే ఎన్నియాలో - చాలవు మాటలు ఎన్నియాలో

1. పక్షవాయువుతో ఉన్నవానిని పరుపెత్తించి నడిపించాడే
రక్తస్రావపు రోగిని చక్కగా నిలబెట్టాడే

2. చచ్చిసమాధిలో ఉన్నవానిని లేపి బయటకు రప్పించాడే
నీటిపైన నడిచొచ్చాడే శిష్యుడ్ని నడిపించాడే

3. దయ్యాలుపట్టి ఉన్నవానిని వాటి బారినుండి విడిపించాడే
గుడ్డివారి కళ్ళు తెరచి చూపును దయచేసాడే

**425** మా భాష ఏదైనా ప్రాంతాలు వేరైనా ఒకటే అంతా ఒకటే
సిద్ధాంతం ఏదైనా సంఘాలు వేరైనా ఒకటే అంతా ఒకటే
మేం కడుగబడ్డ రక్తం ఒకటే
మేం కలిగియున్న విశ్వాసం ఒకటే
క్రీస్తులో మేమంతా ఒకటే

1. మేమంతా కలిసి పనిచేస్తున్న
రక్షకుని వ్యవసాయ క్షేత్రం ఒక్కటే
పొందబోతున్న స్వాస్థ్యము ఒకటే
ఉండబోతున్న పరలోకము ఒకటే
పరిచర్యలు వేరైనను మేమందరం ఒకటే

2. మేమంతా అవయవములైయున్న
యేసయ్య ప్రేమించే సంఘం ఒకటే
అనుసరిస్తున్న మార్గము ఒకటే

ఆచరిస్తున్న సంస్కారము ఒకటే
బాధ్యతలు వేరైనను మేమందరం ఒకటే

3. మేమంతా భాగ్యముగా కలిగున్న
దేవుని శాసనమైన గ్రంథం ఒకటే
రక్షణ పొందిన నామము ఒకటే
ఆత్మతో పొందిన బాప్తిస్మము ఒకటే
తలాంతులు వేరైనను మేమందరం ఒకటే

**426** సర్వలోక సంపూజ్యుడా - సర్వజ్ఞాన సంపూర్ణుడా
సర్వసుగుణ సంపన్నుడా - నా స్తుతులకు కారకుడా

1. అన్నిటికీ ఆధారుడా - అందరికీ ఆత్మీయుడా
ఆద్యంత రహితుడా - ఆనంద నిలయుడా

2. నీతి సూర్య భాసితుడా - దీవెన ప్రదాయకుడా
మరణ విజయశీలుడా - మహిమ పరంధాముడా

3. దేవ మానవ పుత్రుడా - దీనజనులకు ఆప్తుడా
దివ్య పావనాత్ముడా - స్వర్గలోక శ్రేష్టుడా

**427** కరుణమూర్తి యేసయ్య మాటలు
కలిమినొసగే జీవపు ఊటలు

అ.ప. : ఆలకించిన అంగీకరించిన ఆచరించిన ఎంతో మేలు

1. పాపాత్మురాలితో ముచ్చటించగా జీవితం మారిపోయెగా
సమ్మతి కలిగించే జీవపు ఊటలు

2. నీళ్ళను ముంచి ఇయ్యుడనగా రంగు రుచి చేరిపోయెగా
తృప్తిని కలిగించే జీవపు ఊటలు

3. ఐదు రొట్టెలను ఆశీర్వదించగా వేవేలకు సరిపోయెగా
వృద్ధిని కలిగించే జీవపు ఊటలు

4. గాలి తుఫానుకు ఆజ్ఞ ఇయ్యగా నిమ్మళమై ఆగిపోయెగా
నెమ్మది కలిగించే జీవపు ఊటలు

**428** మొరపెట్టు సమయమిది - విలపించు తరుణమిది
విజ్ఞాపనము చేసే బాధ్యత మనకున్నది

అ.ప. : ప్రార్థించెదం - ప్రార్థించెదం - భారముతో ప్రార్థించెదం

1. గొప్ప ఉజ్జీవమును ఆత్మకుమ్మరింపును
మన తరమునందే ఈ కాలమందే
జరిగించుమని దేవుని అడిగెదం

2. దేశం పాడవకుండగా ప్రాకారం బలపడగా
దేవునిఉగ్రతను తప్పించుకొనగా
బ్రద్దలైన సందులో నిలిచెదం

3. అపవాదికార్యములు బంధించి జయమొందగా
ప్రేమ ఐక్యతతో దేవుని సైన్యముగా
పోరాటం చేయుటకు కదిలెదం

4. దేశం స్వస్థతపొందగా పాపం క్షమించబడగా
ప్రజలందరికిని రక్షణ కలుగగా
తగ్గించుకొని దేవుని వెదకెదం

**429** పిలువగ ఉత్తరమిచ్చును యేసు
మొరపెట్టగా ఉన్నానను
స్వస్థత శీఘ్రముగ కలుగజేయును
క్షామకాలమునందు తృప్తిపరచును

1. దుర్మార్గులు కట్టిన కట్లు విప్పిన
బాధింపబడువారిని విడిపించిన
కాడిమానులను విరుగగొట్టిన
వేకువ చుక్కలా నిను ఉదయింపజేయును

2. ఆకలిగొనువారికి అన్నం పెట్టిన
రక్తసంబంధికి సాయం చేసిన
బీదలకు ఇంట ఆశ్రయమిచ్చిన
యెహోవా మహిమ నీకు కావలికాయును

3. విశ్రాంతి దినమున పని మానిన
ప్రతిష్టితమని ఎంచి ఊరకుండిన
ఘనముగ దానిని ఆచరించిన
ఉన్నతస్థలములపై నిన్నెక్కించును

## 430

నీవిస్తేనే ఏదైనా మేమనుభవించేది
నీ చేతినుండే అన్నీ పొందేది
నీ ఆశీర్వాదమే ఐశ్వర్యమిచ్చేది
మాకు జీవం ఘనత తెచ్చేది

1. నీవు క్షమియిస్తే గదా పాపం పరిహారం అయ్యేది
నీవు బలమిస్తే గదా శత్రువులపైన విజయం పొందేది

2. నీవు సెలవిస్తే గదా క్షేమం సంతోషం వచ్చేది
నీవు కరుణిస్తే గదా కష్టమునకు తగ్గ ఫలితం దక్కేది

3. నీవు వరమిస్తే గదా సంఘం ఉపయోగం పొందేది
నీవు నడిపిస్తే గదా కాలు జారకుండా గమ్యం చేరేది

## 431

నా జీవిత నావను నాకై నేను నడుపలేను

అ:ప. : అయినా తీరం చేరగలను యేసుతో కలిసి నేను

1. ఎగిరిపడుతున్న కెరటాలతో సాగకున్నది పయనం
సఫలమవదు నా ప్రయత్నం

2. కమ్ముకొచ్చిన పొగమంచుతో మూసుకున్నది మార్గం
కానరాదు ఏ సహాయం

3. కటిక చీకటి బెదిరింపుతో ఆవిరైనది ధైర్యం
జాడలేదు ఆశాకిరణం

**432** పరమునుండి తండ్రిచేత పంపబడిన బహుమానము
వరపుత్రుడు యేసయ్యగా జన్మించెను మనకోసము

అ.ప. : ఎన్నో ఏళ్ళుగా కన్న కలలు నిజమాయెను సంతోషము

1. లోకాన్ని పాపలోకాన్ని కానీయక నాశనము
జీవాన్ని నిత్యజీవాన్ని ఇవ్వాలని తండ్రి చిత్తము
మార్గంగా సత్యమార్గంగా పంపించెను మనకోసము

2. గంథాల్లో వేదగ్రంథాల్లో వ్రాయబడిన ప్రకారము
రక్తాన్ని శుద్ధరక్తాన్ని చిందించుట తండ్రి చిత్తము
యాగంగా బలియాగంగా పంపించెను మనకోసము

3. చీకట్లో చిమ్మచీకట్లో కూర్చుండిన జనము
వెలుతురును గొప్ప వెలుతురును చూడాలని తండ్రి చిత్తము
తేజంగా నీతితేజంగా పంపించెను మనకోసము

**433** కన్నుల్లోనున్న ప్రతీ బిందువును తుడిచే దేవుడు
గుండెల్లో దాగియున్న వేదనను చూడక మానడు
కష్టం ఏదైననూ - మార్గం లేకున్ననూ
కష్టం ఏదైనా మార్గం లేకున్నా సాయం చేయగలడు

1. క్రుంగే పొద్దునే చూస్తూ కూర్చుని కంగారుపడనేల
మళ్ళీ వేకువ వచ్చేస్తుందని గుర్తుంచుకోవేల
కీడుకు వెనుకే ఉన్న మేలును చూడాల
ధైర్యము విడనాడక ముందుకు కొనసాగాలి
దేని గూర్చియు చింతపడకయు దేవుని వెదకాల

2. నీ కష్టార్జితం చేజారిందని సంతాపపడనేల
ఏదో నాటికి నీదౌతుందని గుర్తుంచుకోవేల
దేవుడే హెచ్చించువరకు ఓపిక పట్టాల
ఆయన కృప పొందుకొని పైపైకి ఎదగాల
దేని గూర్చియు చింతపడకయు దేవుని వెదకాల

3. పాడైన స్థితి బాగౌనాయని సందేహపడనేల
దేవునికసాధ్యం ఏదీలేదని గుర్తుంచుకోవేల
యేసుని హృదయంలోకి ఆహ్వానించాల
జీవితం తన చేతికి సంపూర్తిగా ఇవ్వాల
దేని గూర్చియు చింతపడకయు దేవుని వెదకాల

## 434 పెంపొందించు యేసయ్యా నాకున్న విశ్వాసము

అ.ప. : స్థిరపరచుము నిరీక్షణ ఆధారం లేకున్నను

1. శత్రువులు నలుదిశలా చుట్టేసినా
చీకట్లు మార్గాన్ని కమ్మేసినా

2. శ్రమలెన్నో ఉమ్మడిగా పైకొచ్చినా
పనులన్ని నష్టముగా తిరిగొచ్చినా

3. కనిపెట్టే ఓపిక నశియించినా
పగవారి హేళన శృతిమించినా

## 435 చెయ్యదగిన మంచేదైనా - చెయ్యకుండా వదిలిందైనా
చేయపూనుకో ఈ క్షణమైనా
గుర్తించు బాధ్యత నేడైనా - సాధించు ఆత్మలు కొన్నైనా

1. ఎదుటివాడు వెళ్తూ ఉన్న దారికి అడ్డంగా ఉన్న
రాయిని తొలగించకుంటే ఎలా
నీలో బలముండి కూడా మనసు లేకపోతే ఎలా
తిరిగిరాదు అవకాశం మరలా

2. ఎదుటివాడు బాధలో ఉన్న హృదయవేదన కలిగున్న
ఆప్యాయత చూపకుంటే ఎలా
ఆదరణ వాక్యమైనా పలకలేకపోతే ఎలా
తిరిగిరాదు అవకాశం మరలా

3. ఎదుటివాడు లేమిలో ఉన్న నీకు సమృద్ధిగా ఉన్న
జాలిని చూపించకుంటే ఎలా
చిన్నపాటి త్యాగమైనా చేయలేకపోతే ఎలా
తిరిగిరాదు అవకాశం మరలా

4. ఎదుటివాడు అన్యుడైయున్న నాశనమునకు పోతున్న
భారం కలిగుండకుంటే ఎలా
సువార్తను కొందరికైనా పంచలేకపోతే ఎలా
తిరిగిరాదు అవకాశం మరలా

**436** సంవత్సరములు జరుగుచుండగా
దేవా నీ కార్యము నూతనపరచుము
కోపించుచునే వాత్సల్యము జ్ఞాపకమునకు తెచ్చుకొనుము

1. అంజూర చెట్లు పూయకుండినా - ద్రాక్షచెట్లు ఫలింపకపోయినా
ఒలీవ చెట్లు కాపులేక యుండినా - పైరు పంటకు రాకపోయినా
నీలో నేను ఆనందించెదను - దేవా దేవా యెహోవా

2. గొర్రెలు దొడ్డిలో లేకపోయినా - సాలలో పశువులు లేకపోయినా
గిన్నెలో పిండి కానరాకపోయినా - నూనె పాత్ర తడి ఆరిపోయినా
నీలో నేను సంతోషించెదను - దేవా దేవా యెహోవా

**437** నీవు లేకపోతే నాకు విలువ లేదే
నీవు కాకపోతే యేసయ్యా నాకు దిక్కు లేదే

నాకున్నదంత నీదే - నాదంటూ ఏదీ లేదే
నీ కరుణ లేనిదే బ్రతుకు సాగదే - ఏదీ సాధ్యపడదే

1. నీవు సిలువపైన నీ ప్రాణమివ్వకుంటే
నాపైన నిలిచియున్న శిక్ష తొలిగిపోదే
వెలను కట్టినావే - విడుదలిచ్చినావే

2. నీవు కరుణ చూపి నీ చేయి చాపకుంటే
నాలోన దాగియున్న వ్యాధి తొలిగిపోదే
నన్ను ముట్టినావే - క్షేమమిచ్చినావే

3. నీవు పలకరించి నను ధైర్యపరచకుంటే
నాలోన చేరియున్న భయము తొలిగిపోదే
వెన్ను తట్టినావే - ఆదరించినావే

**438** అల్పమైనవాడనని ఏమాత్రం భయపడకు
నిరాశకు తావీయకు
పురుగునైనా మ్రానులాగా మార్చగలడు నా యేసయ్య

1. ఓడిపోయియున్న నిను చూస్తాడు యేసు
వాడి రాలుచున్నా సరిచేస్తాడు యేసు
కార్యం నీ ద్వారా జరిగిస్తాడు యేసు
శ్రేష్ఠమగు దీవెనగా మార్చగలడు నా యేసయ్య

2. పగిలిపోయియున్న నిను చూస్తాడు యేసు
చితికి బ్రతుకుతున్నా సరిచేస్తాడు యేసు
స్తుతులు నీ ద్వారా పలికిస్తాడు యేసు
యోగ్యమగు పాత్రనుగా మార్చగలడు నా యేసయ్య

3. శ్రమతో నలిగియున్న నిను చూస్తాడు యేసు
భ్రమలో బ్రతుకుతున్నా సరిచేస్తాడు యేసు
ధరణి నీ ద్వారా వెలిగిస్తాడు యేసు
దివ్యమగు రూపముగా మార్చగలడు నా యేసయ్య

**439** ఎవరీ యేసు తెలుసా నీకు
సర్వశరీరులకు దేవుడు
సర్వభూమికి రాజు ఇతడు - సర్వమానవాళి రక్షకుడు

1. పాట రాయలేదు - స్వరము కూర్చలేదు
పుస్తకాలు ముద్రించలేదు
అయినా యేసుపైన రాయబడిన గ్రంథాలెన్నో
ఈయన గూర్చి ఆలపించే కీర్తనలెన్నెన్నో

2. విద్యావేత్త కాదు - బడులు కట్టలేదు
వైద్య శాస్త్రం పఠించలేదు
అయినా యేసు ద్వారా బాగుపడిన హృదయాలెన్నో
ఈయన గూర్చి బోధించే విద్యాశాలలెన్నెన్నో

3. యుద్ధం చేయలేదు - తూటా పేల్చలేదు
రక్తపాతం జరిగించలేదు
అయినా యేసువైపు ఎత్తబడిన హస్తాలెన్నో
ఈయనను అనుసరించే పాదాలెన్నెన్నో

**440** చేతులెత్తి ఆరాధించెదం నాట్యమాడి ఆనందించెదం

అ.ప. : గొప్పక్రియలు చేయగల రక్షకునికి
స్తుతి మహిమ ఘనతయు సమర్పించెదం

1. సాగరాన్ని నిలిపెను - పాడినేలపైన నడిపెను
సమస్యనుండే జవాబునిచ్చును

2. బండరాయిని చీల్చెను - నీరు ప్రవహింపజేసెను
అసాధ్యమైన కార్యాలు చేయును

3. ఆకాశాన్ని తెరిచెను - మన్నాతో తృప్తిపరచెను
సహాయమును పైనుండి పంపును

**441** యెహోవా నాశైలమా - నను రక్షించు దైవమా
నా కేడెమా - రక్షణ శృంగమా - నా ఉన్నత దుర్గమా

1. పాతాళ పాశములు అరికట్టగా
శత్రువులు మీదపడి బెదిరింపగా
నా శ్రమలో నీకు నే మొరపెట్టగా
నను నీవే రక్షించితివి

2. యధార్థమార్గమున నడిపించుచూ
ఎత్తైన స్థలములపై నను నిలుపుచూ
నా చేతులకు యుద్ధము నేర్పుచూ
నను నీవే ఆదుకొంటివి

3. నా దీపమును నీవే వెలిగించుచు
నా చీకటిని వెలుగుగా చేయుచు
ప్రాకారమును నాతో దాటించుచు
నను నీవే గెలిపించితివి

**442** ఎంత భారమైనను నీకై మోస్తాను
కష్టతరమైనను నీ పని చేస్తాను
సిద్ధముగ ఉన్నాను నేను దేనికైనా

అ.ప. : నీవు బలమిస్తే మాత్రమే యేసయ్యా

1. నాశనమౌతున్న ఎన్నో ఆత్మలు
రక్షింపబడుటకు నిత్యజీవము పొందుటకు
ప్రార్థన చేస్తాను - త్రోవ చూపిస్తాను

2. పాడైపోతున్న మందిర గోడలు
నిర్మించబడుటకు పూర్వ మహిమ పొందుటకు
ముందుకు వస్తాను - చెయ్యందిస్తాను

3. మీదికి వస్తున్న సాతాను శక్తులు
బంధింపబడుటకు అపజయము పొందుటకు
యుద్ధం చేస్తాను - విజయం తెస్తాను

**443** శ్రమ కలిగినా భయపడకు
శ్రమ పెరిగినా బెదిరిపోకు
శ్రమలందు దేవుని ప్రేమించిన

అ.ప. : సమకూడును మేలుకొరకు అన్నీ

1. శ్రమ ఓర్పును కలిగించును
నిరీక్షణ పెంపొందించును
శ్రమలందున అతిశయించిన

2. శ్రమ పూర్ణులనుగా చేయును
స్థిరపరచి బలముతో నింపును
శ్రమలందున సంతసించిన

3. శ్రమ మహిమను కొనితెచ్చును
విధేయత నేర్పించును
శ్రమలందున ప్రార్థించిన

4. శ్రమ దేవునివైపు తిప్పును
ఆదరణతో వెలిగించును
శ్రమలందున స్తుతియించిన

**444** నీవుండు చోటున నేనుండులాగున
నన్ను కొనిపోవుటకు రానున్న యేసయ్యా

అ.ప. : మార్గమైయున్న నీ ద్వారా తప్ప
తండ్రియొద్దకు ఎవరూ చేరనే లేరయ్యా

1. తండ్రి నీలో ఉండి తనక్రియలు చేయుచుండెను
నిను నమ్మి నేను కూడా గొప్పపనులు చేయగలను

2. తండ్రి ఇంటిలో ఎన్నో నివాసములు కలవు
నా కొరకు స్థలమును నీవు సిద్ధపరచుచున్నావు

3. దాసుడని నన్ను పిలువక స్నేహితుడనన్నావు
నీ పక్కనే కూర్చుండే ధన్యతను గ్రహించావు

4. నీ నామమున ఏది అడిగినా చేస్తావు
సత్యమగు ఆత్మ ద్వారా నన్ను ఆదరిస్తావు

**445** కీర్తనలు పాడినా వాయిద్యాలు మ్రోగినా
దేవునికే మహిమ కలగనీ
ఏ పని చేసినా సమస్తము
దేవునికి మహిమ కలుగు నిమిత్తము

అ.ప. : దేవునికే మహిమ హల్లెలూయ

1. వేడుకలు కూడికలు చేసినా - వేలమంది ఒక్కచోట చేరినా
విందు భోజనం ఆరగించినా చిందులేసి సంతసించినా
క్రమముతో దేవుని మహిమపరచుమా

2. స్వస్థతా ప్రార్థనలు చేసినా - దురాత్మలను తిట్టి తరిమివేసినా
కృపావరములు ప్రదర్శించినా భాషలందు మాటలాడినా
భక్తితో దేవుని మహిమపరచుమా

3. ఉద్యోగం వ్యాపారం చేసినా - విజ్ఞానం కొరకు ప్రాకులాడినా
ఆస్థిపాస్తులు సంపాదించినా అధికారం చలాయించినా
నీతితో దేవుని మహిమపరచుమా

**446** అనుదినము నా భారం భరియించే యేసయ్యా
నీ మేలులతో సంతృప్తిపరచే

అ.ప. : ఆశ్చర్యకరుడవయా - ఐశ్వర్యము నీవయ్యా

1. నీలో దొరకనిది లేదుగా ఎంత తీసుకున్నా తరగదుగా
నింపెదవు గిన్నె పొర్లునట్లుగా

2. నాకు కలిగినవి నీవెగా ఏమీ పొందలేను నీకు వేరుగా
ఇచ్చెదవు నిద్రించుచుండగా

3. నీపై నమ్మికతో స్తుతియించగా అన్ని అక్కరలు తీరిపోవుగా
పూడ్చెదవు లోటు లేకుండా

**447** నేను నిన్ను ఎరుగకుండినా
దేవా నీవు నన్ను మరువకుంటివి
నా పాపములు అతిక్రమములు
మబ్బు తొలగునట్లుగా తుడిచివేసియుంటివి

అ.ప. : నీవు తప్ప యేసయ్యా దేవుడెవరు లేరయ్యా
విమోచించువాడవు నీవేనయ్యా

1. దారితప్పి తిరుగుచుండగా పేరుపెట్టి పిలిచియుంటివి
జిగట దొంగ ఊబిలో కొట్టుకొనుచుండగా
లేవనెత్తి బండపైకి చేర్చియుంటివి

2. నీతిలేక బ్రతుకుచుండగా నన్ను కోరి వచ్చియుంటివి
పాపముళ్ళ కంచెలో చిక్కుకొనియుండగా
చేయిచాపి విడుదలిచ్చి ఆదుకొంటివి

3. మరణదాస్యమందు ఉండగా ఋణమును చెల్లించియుంటివి
భూమికంటే ఆకసం ఉన్నదెంత ఎత్తుగా
అంత అధికమైన కృప చూపుచుంటివి

**448** సరిపోల్చగలనా నిను యేసయ్యా వేరెవరితోనైనను
వివరించగలనా నీమహిమను అసమానమైన నీ తేజస్సును

అ.ప. : స్తోత్రాలపై ఆసీనుడా - ఆరాధనకు యోగ్యుడా

1. అల్ఫా ఓమెగయు నీవు - సర్వాధికారివైయున్నావు
వర్తమాన భూత భవిష్యత్కాలములలో జీవించువాడవు

2. నమ్మకమైన సాక్షి నీవు - భూపతుల రాజువైయున్నావు
మృతులలోనుండి ఆదిసంభూతుడుగా లేచినవాడవు

3. ఆమేన్ అనువాడవు నీవు - సృష్టికి ఆదియైయున్నావు
సత్యస్వరూపీ అగ్నివంటి నేత్రములు కలిగినవాడవు

**449** సంగీతవాద్యాలతో సంతోషగానాలతో

అ.ప. : నిను కీర్తించెదం - స్తోత్రం చెల్లించెదం
ప్రభావం యెహోవా నీకే ఆరోపించెదం

1. భీకరములు నీ కార్యములు చూచెదరు సర్వజనులు
లొంగెదరు నీ ఎదుట శత్రువులు

2. కదలనీయవు మా పాదములు ఆలకించి ప్రార్థనలు
నిర్మలము చేసెదవు హృదయములు

3. అర్పించెదం మా దహనబలులు పలికిన మ్రొక్కుబడులు
నిలిపెదము నీయందు భయభక్తులు

**450** చెప్పుకో నీ సంగతంతా సిగ్గుపడకుండా
ఒప్పుకో ఏ పాపమైనా దాచుకోకుండా
శ్రద్ధగా వింటాడు యేసు దాటిపోకుండా

అ.ప. : నిశ్చయంగా తీరుస్తాడు అవసరమేదైనా
నిశ్చలంగా మారుస్తాడు కల్లోలానైనా

1. మనుష్యులతో చెప్పుకుంటే జాలిపడతారు
ఉన్న సంగతి మార్చి బయట అల్లరి చేస్తారు
బాధనర్థం చేసుకుంటాడు యేసు
వేదన తొలగించి నిన్ను ఆదరిస్తాడు


2. రాజులతో చెప్పుకుంటే చూద్దామంటారు
రేపు మాపని వారి చుట్టూ తిప్పుకుంటారు
వాయిదాలు వేయని వాడు యేసు
వెంటనే నీ సమస్యను పరిష్కరిస్తాడు

3. వైద్యులతో చెప్పుకుంటే పరీక్ష చేస్తారు
ప్రయత్నం చేస్తారే గాని ప్రాణం పోయలేరు
స్వస్థపరిచే శక్తిమంతుడు యేసు
సంపూర్ణంగా ఆరోగ్యాన్ని అనుగ్రహిస్తాడు

# ఈ పాటలు ఏయే ఆల్బమ్స్‌లో ?


| | | |
|---|---|---|
| 1. | జీవస్వరాలు | 1-8 |
| 2. | నను ప్రేమించిన యేసయ్యా | 9-16 |
| 3. | స్తుతియించెదను | 17-24 |
| 4. | కీర్తించెదను - పూజించెదను | 25-32 |
| 5. | సిలువ దీక్ష | 33-40 |
| 6. | సిలువ విజయస్వరాలు | 41-48 |
| 7. | సక్కనైన యేసురాజు | 49-56 |
| 8. | క్రిస్మస్ స్వరాలు Vol-I | 57-64 |
| 9. | క్రిస్మస్ స్వరాలు Vol-II | 65-72 |
| 10. | పరిణయ స్వరాలు | 73-80 |
| 11. | కళ్యాణ వేడుక | 81-88 |
| 12. | ఆనంద స్వరాలు | 89-97 |
| 13. | చాచిన చేతులతో | 98-105 |
| 14. | నీ నీడలో | 106-113 |
| 15. | యేసు నా ప్రియ కాపరి | 114-115 |
| 16. | నీ సల్లని సూపే | 116-123 |
| 17. | నీవుండగా | 124-130 |
| 18. | నీవైపు చూస్తూ | 131-138 |
| 19. | నడిపిస్తాడు | 139-145 |
| 20. | నీకే నా ఆరాధన | 146-153 |
| 21. | నాప్రియ దేశం | 154-160 |
| 22. | వసంత సమీరం | 161-168 |
| 23. | కళ్యాణమే వైభోగం | 169-175 |
| 24. | నీ పిల్లలుగా | 176-182 |
| 25. | ఆమేన్ అనువాడా | 183-190 |
| 26. | నీవుంటే నాతో | 191-198 |
| 27. | నీ రెక్కలలో | 199-206 |
| 28. | నా ప్రియయేసునితో | 207-210 |
| 29. | సన్నుతించుమా | 211-218 |

| | | |
|---|---|---|
| 30. | ఉల్లసించుమా | 219-226 |
| 31. | దయగలిగిన సామీ | 227-234 |
| 32. | నమ్మితినయ్యా | 235-242 |
| 33. | నీవే నా పెన్నిధి | 243-250 |
| 34. | నా దాగు చోటు | 251-257 |
| 35. | నీతో స్నేహం | 258- 265 |
| 36. | నీ ప్రేమగీతం | 266-273 |
| 37. | నా జీవితాంతం | 274-281 |
| 38. | నా గానం నీకోసం | 282-289 |
| 39. | నీ దీనమనసు | 291-298 |
| 40. | నీ చిత్తానికి | 299-306 |
| 41. | నేనున్నా నీతో | 307-314 |
| 42. | నీమాట నాపాటగా | 315-322 |
| 43. | నా ఆశలన్నీ | 323-330 |
| 44. | నాకున్న ఆధారం | 331-338 |
| 45. | నీ సిల్వచాటున | 339-346 |
| 46. | నీవల్లనే | 347-354 |
| 47. | నీపైనే ఆనుకొని | 355-362 |
| 48. | నీ చేయి చాపు | 363-370 |
| 49. | నీ నామ సంకీర్తన | 371-378 |
| 50. | నీతో ఒంటరిగా | 379-386 |
| 51. | నీ ఆవరణములో | 387-394 |
| 52. | నీ పలకరింపులో | 395-401 |
| 53. | త్రాహిమాం -2 | 402 |
| 54. | నీ సన్నిధానములో | 403-409 |
| 55. | నీ కనికరమే | 410-416 |
| 56. | నీలాంటి రాజ్యమేది | 417-422 |
| 57. | నీపైన భారముంచి | 423-429 |
| 58. | నీవిస్తేనే | 430-436 |
| 59. | నీవు లేకపోతే | 437-443 |
| 60. | నీవుండు చోటున | 444-450 |


చిన్నారి స్వరాలు
సండేస్కూలు గీతాలు
రచన, సంగీతం
ఎ.ఆర్. స్టీవెన్సన్

# Volume - 1

## 1

నాలాంటి  చిన్నలంటే యేసయ్యకిష్టం
మాలాంటి వారిదే పరలోక రాజ్యం

1. మనసు మారి చిన్నపిల్లలవంటివారలైతేనే
పరలోక రాజ్యమని యేసు చెప్పెను

2. నాలాంటి చిన్నవారిని యేసయ్య ఎత్తుకొని
ముద్దాడి ముచ్చటించి దీవించెను

## 2

ప్రార్థన చేతును అనుదినము - దేవుని శక్తిని పొందెదను
యేసయ్యతో మాట్లాడెదను - తండ్రితో గడిపెదను

1. యేసు ప్రభువు ప్రార్థించెను - సాతాను శోధన గెల్చెను
నేను కూడా ప్రార్థన చేసి సాతానుని ఓడించెదను

2. సంఘమంత ప్రార్థించెను - చెరసాల పునాది కదిలెను
నేను కూడా ప్రార్థన చేసి పాపపు గోడలు కూల్చెదను

## 3

యేసు సిపాయిని - యేసు సిపాయిని
మా విరోధి సాతానున్ మట్టు పెట్టెదన్

1. పొంచి పొంచి వచ్చుచున్న సాతానున్
వాక్యమనే ఖడ్గముతో తరిమి వేతును

2. అపవాది వేయుచున్న అగ్ని బాణముల్
విశ్వాసపు డాలుతో ఆపివేతును

## 4

స్తోత్రము స్తోత్రము - మహిమ ఘనత ప్రభావము
యేసు రాజుకే చెల్లును - ఆయనకే చెల్లింతుము

1. భూమి ఆకసం - సముద్రము జలములు
పొలములు పైరులు - వన వృక్షములు

ఆయన మహిమను వివరించును
ఆయన సన్నిధిని సంతసించును

2. సూర్యచంద్రులు - ఆకస పక్షులు
అడవి జంతువులు - జల చరాదులు
ఆయన మహిమను వివరించును
ఆయన సన్నిధిని సంతసించును

**5** యేసయ్య గురించి ఎపుడైనా విన్నావా
ఆ తండ్రి ప్రేమను నీవు తెలుసుకున్నావా

1. పాపులమైన మనకొరకు రక్తం కార్చి ప్రాణంబెట్టి
తిరిగి లేచి చేతులు చాచి పిలుచుచున్నాడు

2. పాపాలన్ని ఒప్పుకుంటే క్షమించి వేస్తాడు
నీతిమంతులుగ మార్చి పరలోకం ఇస్తాడు

**6** We are the children of christ the king
We never fear of anything
He gave me new song to sing
Halleluiah to the king

**7** బెత్లెహేము పురమునకు నే పోతూ ఉన్నాను
బాలయేసును చూసి నే తిరిగి వస్తాను

1. ఎంతో గొప్పదేవుడు - పాకలో పుట్టాడు
దూతలు దిగివచ్చారు - పాటలు పాడారు

2. గొల్లలెందరో వచ్చారు - యేసుకు మొక్కారు
తూర్పు జ్ఞానులు వచ్చారు - కానుకలిచ్చారు

**8** నేను మంచి బాలుడను - యేసయ్య బిడ్డను

1. పనికి రానిది మాట్లాడను - పొరుగు వారితో పోట్లాడను
యేసుకొరకు సాక్షిగ ఇలను జీవింతును

2. తల్లిదండ్రుల మాట విందును - అందరికి మాదిరిగా ఉందును
యేసు కొరకు సాక్షిగ ఇలను జీవింతును

**9** జీవముగలవాడు నా దేవుడు - జీవించుచున్నవాడు

1. గుడ్డివాడు కాడు నా దేవుడు - నాక్రియలన్ చూచును
చెవిటివాడుకాడు నా దేవుడు - నా మొర వినుచుండును

2. మూగవాడుకాడు నా దేవుడు - నాతో మాట్లాడును
కురుచకాదు మరి ఆయన హస్తము - నన్నిల రక్షించును

3. మనుషులు చేసిన వట్టి విగ్రహం కాదు నా దేవుడు
ఆత్మరూపిగ నాతోనుండి నన్నిల నడిపించును

**10** సాగిపోవుచున్నది దీర్ఘయాత్ర
కనాను లోనికి - ఆ మంచి భూమికి

అ.ప. : ముందుకే పయనము - వెనుకకు తిరిగి చూడము
యెహోవా తోడుండ భయము లేదుగా

1. ఆకలైన వేళలో మన్నా కురిపించును
దాహమైన వేళలో బండ పొర్లి పారును

2. అడ్డగించు సంద్రము పాయలుగా చీలును
తరిమికొట్టు సైన్యము నాశనమై పోవును

**11** యేసుక్రీస్తు మహిమలివె వినరే
యేసుక్రీస్తు మహిమలివె కనరే
జుం జుజుం జుం (4)

1. కానాలో నీళ్ళను రసముగ జేసె
ఐదురొట్టె రెండు చేప వేలకు పంచె

2. కుంటి గ్రుడ్డి రోగులకు స్వస్థత జేసె
చనిపోయిన వారిని బ్రతుకగ జేసె

3. పాపులందరి కొరకు ప్రాణము బెట్టె
మూడవ దినమున మహిమతో లేచె

**12** I love Jesus - He is my father
I trust Jesus - He is my Saviour
I Praise Jesus - He is my God
He never leave me nor forsake me

# Volume - 2

**13** నాకొక స్నేహితుడున్నాడు - నేనున్నాను భయపడకన్నాడు
ఆయనే యేసు - నాప్రియ యేసు

1. ఆపద వేళల్లో నా వెంట ఉంటాడు
నా ఆనందంలో పాలు పంచుకుంటాడు

2. నేనేది అడిగినా వెనువెంటనే ఇస్తాడు
నిదురే పోకుండా తను కావలి కాస్తాడు

3. నా పాపం కొరకు ఆ సిల్వ మోసాడు
తన ప్రాణమునిచ్చి నాకు జీవం పోసాడు

**14** ఎక్కడున్న నేను నాపక్కనుండు యేసు
చిక్కకుండ నన్ను ఆ టక్కరి సాతానుకు
రెక్కక్రింద దాచును - చక్కగా నడిపించును

1. కొండలలో తిరిగినా - ఒంటరిగా నడచినా
జంటగ యేసుండగా నాకు భయము లేదుగా

2. హోరుగాలి వీచినా - జోరువాన కురిసినా
కాపరి యేసుండగా నాకు భయములేదుగా

## 15

యేసయ్య మాట - జీవపు ఊట
పరముకు నడిపించు బాట

1. కత్తివలె ఖండించును - సుత్తివలె సరిచేయును
విలువైనది బలమైనది నా యేసుని నోటిమాట

2. దీపంవలె వెలుగిచ్చును - అద్దంవలె నను చూపును
విలువైనది బలమైనది నా యేసుని నోటిమాట

3. తేనెవలె మధురము - నూనె వలె శ్రేష్ఠము
విలువైనది బలమైనది నా యేసుని నోటిమాట

## 16

చిన్ని నావ నాది - సాగిపోవుచున్నది
లోకమనే సంద్రములో

1. నా నావికుడు యేసే - నా నాయకుడు యేసే
నా నావలో యేసు ఉన్నాడు - నా నావను నడిపించుచున్నాడు

2. అలలుపైకి లేచినా - గాలి విసిరి కొట్టినా
నా నావలో యేసు ఉన్నాడు - తుఫానును గద్దించుచున్నాడు

## 17

ఎంతో మంచివాడు యేసుస్వామి
ఎంతెంతో ప్రేమించాడు ప్రతివారిని

1. పరమును విడచి ధరణికి వచ్చాడు
సిలువలో నిలచి ప్రాణమే ఇచ్చాడు

2. విశ్వసించువారు నశియింపరన్నాడు
నిత్యజీవమొందగ అనుగ్రహం చూపాడు

## 18

చిరుచిరుప్రాయపు చిన్నారులం
బుడిబుడి నడకల బుజ్జాయిలం
యేసయ్య ప్రేమించిన బాలలం
యేసయ్య రాజ్యపు వారసులం

1. దేవుని వాక్యము ధ్యానించుతాం-విడువక నిత్యము ప్రార్థించుతాం
దేవుని ప్రేమను చాటించుతాం - ఆయన కృపను పాడుతాం

2. అల్లరి చేయుట మేమెరుగం - తుంటరి పనులకు దరిచేరం
అమ్మానాన్నకు విధేయులం - అందరి దయకు పాత్రులం

## 19

కోయిలమ్మ పాటలో - రాచిలుక మాటలో
దేవునికి మహిమయున్నది

అ.ప. : ఓ తమ్ముడా ఓ చెల్లెలా - నీ నోట దేవుని స్తుతియున్నదా

1. వీచే చిరుగాలిలో - పూచే మరుమల్లెలో
దేవునికి మహిమయున్నది

2. పారే సెలయేటిలో - సాగే మేఘాలలో
దేవునికి మహిమయున్నది

## 20

బంగారు నగరిలో నాకొరకు ఇల్లు కట్టెను నా యేసు రాజు
సుందరమైన నగరం - రత్నాల రాసుల పరమపురం

1. తానుండె చోటుకు కొనిపోవుటకును రానుండె నా యేసురాజు
బాధలు లేని నగరం - రోదన ఎరుగని పరమపురం

2. నీవును యేసుని అంగీకరించిన కట్టును నీకును ఇల్లు
ఆకలి లేని నగరం - చీకటి కానని పరమపురం

## 21

తల్లి మరచినా - తండ్రి విడచినా
నిన్ను నేను విడువను ఎడబాయను అనెను
నాదు కాపరి - యేసే నా గురి

1. కష్టమొచ్చినా - నష్టమొచ్చినా

2. వ్యాధి కలిగినా - బాధ కలిగినా

## 22

పొరుగువానిని ప్రేమించమన్నది
ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైనది

1. యెరుషలేమునుండి ఒకడు వెళ్ళుచుండగా
దొంగలతని దోచుకొని కొట్టి విడిచిరి
యాజకుడు లేవీయుడు అచటికి వచ్చి
అతని చూచి ప్రక్కగా వెళ్ళిపోయిరి

2. అంతలోనే సమరయుడొకడతని చూచెను
జాలిపడి అతని చేరి గాయము కట్టెను
వాహనమెక్కించి అతని ఇల్లు చేర్చెను
అతని బాగుపరచ తాను ఖర్చు చేసెను
జాలి పడిన వాడె అతని పొరుగు వాడనెన్
మనలనట్లు చేయమని యేసయ్య చెప్పెన్

## 23

సిలువలో నా కొరకు యేసు మరణమొందెను
కలుషమంత కడిగి నన్ను శుద్ధి చేసెను

అ.ప. : ఆహా... హల్లెలూయా - ఓహో... హల్లెలూయా
ఊ... ఊ... హల్లెలూయా

1. పనికిమాలిన నన్ను చేరదీసెను
విలువనిచ్చు పాత్రగా మార్చివేసెను

2. నరకపాత్రుడను నాపై కరుణ జూపెను
పరమ రాజ్య పౌరునిగా నన్ను జేసెను

# Volume - 3

**24** దేవుని మార్గములో ముందుకు సాగుదమా
యేసే ఆ మార్గమని జనులకు చాటుదమా

1. రక్తం కార్చి ప్రాణంపోసి - సిద్ధము చేసినది
శిక్ష బాపి రక్షణిచ్చే - నీతి మార్గమది

2. ఇరుకైన మార్గమది - పరముకు చేర్చునది
పరీక్షల మార్గమది - నిరీక్షణిచ్చునది

**25** ఒంటరినై యున్నానని - తోడెవ్వరు లేరేయని
దిగులుతో నీవున్నావా - నిరాశపడుతున్నావా

1. యేసయ్య మంచి స్నేహితుడు - నీ కొరకు వేచియున్నాడు
ఆయన చెంతకు చేరుమా - పరమానందము పొందుమా

2. యేసయ్య మంచి దేవుడు - నీ కొరకు ప్రాణమిచ్చాడు
ఆయన శరణం వేడుమా - రక్షణ భాగ్యము పొందుమా

**26** చిన్న చిన్న పిల్లలూ రారండి - చిన్నారి యేసుని చేరండి
బెత్లెహేములో రక్షకునిగా
మనకొరకు పుట్టినాడు చూడండి

1. దూతలు పాటలు పాడుచున్నారు
గొల్లలు సంబరాన ఆడుచున్నారు
బోసి నవ్వులు చిందించుచు - తొట్టిలో పరుండెను చూడండి

2. జ్ఞానులు చుక్కవెంట వచ్చియున్నారు
విలువైన కానుకలు తెచ్చియున్నారు
జనులందరిని రక్షించుటకు - దివినుండి దిగినాడు చూడండి

27 ప్రార్థించ నేర్పుమయా యేసయ్యా ప్రార్థించ నేర్పుమయా
ప్రార్థించనేర్పుమయా నా విన్నపములు – నీ సన్నిధి చేర

1. వ్యర్థమైనది కోరకుండ నా పెదవులు కాయుమయ్యా
నీ చిత్తమెరిగి నేనడుగ నీ ఆత్మతో నింపుమయ్యా

2. సుంకరి వలెను నిను వేడ తగ్గింపు దయచేయుమయ్యా
ఒంటరిగ నీ వలె పోరాడ పరలోక శక్తినీయుమయ్యా

3. వేకువనే లేచి నిను కొలువ స్తుతిని మానోట నుంచుమయ్యా
మరువక నీ మేలులను తలువ కృతజ్ఞత కలిగించుమయ్యా

28 నాదు హృదయము యేసు సదనము
నాదు దేహము ఆ స్వామి నిలయము

1. నాలో యేసుడు నివాసముండును
నాతో యేసుడు భుజించుచుండును

2. చెడ్డపనులనెప్పుడు నేను చేయను
యేసుస్వామినెన్నడు బాధ పెట్టను

29 Neither Jew nor Greek
We are all one in the Lord
Our father is one - our Saviour is one
Holy spirit is one - heavenly kingdom is one

30 కట్టబడ్డ గాడిద పిల్లను నేను
పట్టబడ్డాను అపవాదితోను

1. యేసయ్య నా నిజ యజమానుడు
సాతాను మోసంతో నను లొంగదీసాడు
అయినను యేసయ్య కరుణించాడు
నన్ను విడిపించ తన శిష్యులనంపాడు

2. నాపైకి ఎక్కి నన్ను ధన్యుని చేశాడు
యెరుషలేం వీధులవెంట యాత్రచేశాడు
నాబ్రతుకు మార్చి నాకు ఘనత తెచ్చాడు
ఆయన సేవజేయ అర్హత నిచ్చాడు

**31** చిన్నవాడను నేను - యేసుకిష్టుడను
నన్ను బలపరచు దేవునిలో సమస్తము చేతును

1. బొబ్బరించు సింహము నా ఎదురుగా నిల్చినా
వట్టి చేతులతో దవడలుపట్టి రెండుగా చీల్తును

2. ఆరుమూరల గొల్యాతు నా ఎదురుగా నిల్చినా
వడిసెల రాయితో ఒక్క దెబ్బతో నేలను కూల్తును

3. నా విరోధి సాతాను నా ఎదురుగా నిల్చినా
ప్రార్థన బలముతో దైవశక్తితో విజయుడై నిల్తును

**32** ఇది దేవుడు మనకిచ్చిన దినము
ఉత్సాహముతో స్తుతి పాడెదము
ఆ దేవుని చేతి పని మనము-తన సేవలో సాగుట ఘనము

1. దేవుడు ఇచ్చెను ప్రతి క్షణము-ఎంతో విలువని గమనించుము
దేవుడు మెచ్చెను ప్రతిదినము-ఆయన మహిమ కొరకు వాడుము

**33** పడవలో యేసుస్వామి పయనమాయెను
కడలిలో ఆ చిన్నదోనె సాగుచుండెను

1. ఆదమరచి యేసుస్వామి నిదురపోయెను
అంతలోనే కారుమబ్బు కమ్మివేసెను
హోరునగాలి - జోరున వాన
పెళపెళమని ఉరుములు - పైకి లేచె అలలు
శిష్యులందరికి గుండెలదిరిపోయెను
యేసుపైన విశ్వాసం సడలిపోయెను

2. యేసు స్వామి లేచి శిష్యులను చూచి
అల్పవిశ్వాసులార భయమేలని అడిగి
గాలి సముద్రమును గద్దించెను
ప్రకృతి ఆ మాట విని నిమ్మళించెను
శిష్యులందరికి ఆశ్చర్యమాయెను
యేసుపైన విశ్వాసం ప్రబలమాయెను

**34** Jesus is my redeemer - He made me holy
I will sing and praise him
Jesus is my saviour - he gave his life for me
I will sing and praise him

# Volume - 4

**35** మంచి గొఱ్ఱెల కాపరి - ఎంతో ప్రేమతో నను కోరి
దారి తప్పిన ననుజేరి - చేర్చినాడు తన దరి

1. పచ్చిక గల చోటుల విశ్రమింప జేయును
శాంతికరపు జలముల చెంతను నడిపించును

2. అంధకార లోయలో తిరిగినా నే వెరువను
దుడ్డుకర్ర దండము నన్ను ఆదరించును

**36** ఓ చిన్ని పుష్పమా నీ సంతోషమునకు
కారణమేమొ చెప్పుమా

1. నన్ను చేసినవాడు అందం ఇచ్చినవాడు
నాకు ఏమికావాలో ఆయనే చూసుకుంటాడు
రేపటిని గూర్చి నాకు దిగులు లేదుగా
సృష్టికర్తను స్తుతించుటయే నా పనిగా

ఓ లేత హృదయమా నీవు విచారపడుట
తగదని తెలిసికొనుమా

2. నిన్ను చేసినవాడు ఎన్నడు మరువడు
మాట ఇచ్చినవాడు నీ చేయి విడువడు
పువ్వులను చూసి నీవు నేర్చుకొనుమా
చింత యేసుపై వేసి సంతోషించుమా

**37** నీవు చూచుచున్న ప్రతివాటి విషయం
లెక్క అప్పగించవలెను ఒక దినం
నీ ప్రవర్తన అంతటియందు ఎంతో జాగ్రత్త కలిగి యుండు

1. నీవు వినుచున్న....

2. నీవు చేయుచున్న....

**38** చిన్నారి నా జీవితం యేసయ్య బహుమానం
నా నోటి ప్రతిగీతం యేసయ్య నామ గానం

1. నా ప్రతి విషయములో ఆయనకే ప్రథమ స్థానం
నా పరలోక తండ్రికి నేనంటే ఎంతో ప్రాణం

**39** చిన్న చిన్న పక్షులు చింతలన్ని వదలి
చిత్రమైన పాటలేవొ పాడుచున్నవి
దేవునిపై నమ్మికతో ముందుకే కదలి
దూర దూర తీరాలకు సాగుచున్నవి

1. వాటికంటె మనలను శ్రేష్టులుగ చేసెను
నిట్టూర్పులు మాని సంతసించుదాం
మరణభయము నుండి విడుదల నిచ్చెను
విశ్వాసంతో యాత్ర సాగించుదాం

**40** లోకములోనికి వెళ్ళుమని సువార్తను ప్రకటించుమని
పరలోకమార్గము చూపుమని యేసయ్య సెలవిచ్చెను

1. కోతెంతో ఎక్కువని పనివారు అతి తక్కువని
తన పొలములో పనిచేయుమని యేసయ్య సెలవిచ్చెను

## 41

నాకు ముందుగా యేసు ఉన్నాడు
నేను వెళ్ళు త్రోవ ఆయన ఎరిగి యున్నాడు
నా క్షేమం కోరువాడు - నాకు దారి చూపువాడు
నన్ను నడిపించువాడు యేసు దేవుడు

1. అందని మహకొండలైనా - అంధకార లోయలైనా
ఎంతమాత్రం నా చేయి విడువనని చెప్పినాడు
కొంచెమైనా నా కాలు జారనీయడు

2. బెదరించే ఎండలైనా - మణికించే చలులైనా
ఎంతదూరం నడవగలనో తానే ఎరిగియున్నాడు
అంతకంటె నన్ను అలసిపోనీయడు

## 42

ముద్దు బిడ్డగ ఉండలేవా యేసు స్వామికి
ముద్దు బిడ్డగ ఉండలేవా

1. అపవిత్రపరచే రాజభోజనము మాకొద్దని
జయమొందిన దానియేలు షడ్రక్ మెషెక్ అబెద్నగోవలె
వద్దువద్దని చెప్పలేవా - లోకాశలకు వద్దువద్దని చెప్పలేవా

2. యజమానుని భార్య తనను ప్రేరేపించినా గాని
నేను పాపం చేయనని పారిపోయిన యోసేపువలె
దూరంగా పారిపోలేవా - పాపమునకు దూరంగా పారిపోలేవా

3. బయలు ప్రవక్తలెందరో ఎదురు నిలిచిన గాని
ప్రార్థనతో గెలిచి వారిని హతమార్చిన ఏలియావలె
ధైర్యంగా ఎదిరించలేవా - సైతానుని ధైర్యంగా ఎదిరించలేవా

**43** దేవుని పనికై కానుకలీయుమా
ఆయనిచ్చు మేళ్ళు పొందుమా
నీవిచ్చినది కొంచెమైనను నీ ఫలములు విస్తారములగును

1. విధవరాలు ఇచ్చినవి రెండు కాసులైనను
తన జీవనమంతయు ఇచ్చివేసెను

2. మాసిదోనియ సంఘస్థులు బీదలైనను
బహు దాతృత్వము కలిగి ప్రభునకిచ్చిరి

**44** ఏర్పరచబడిన వారలం - యేసుకు ప్రియపుత్రులం
ఎన్నిక గలిగిన పాత్రలం - కాదు మేం అల్పులం

1. మమ్ము కాపాడుటకు తన దూతలను మా కొరకై ఏర్పరచెను
చిన్నరాయి అయినను తగలనీయక పగలురాత్రి కావలియుంచెను

2. మాకు ఆటంకమే కలిగించక తన యొద్దకు రానిమ్మనెను
మాలో ఒక్కరినైనా తృణీకరించుట తగదని సెలవిచ్చెను

# Volume - 5

**45** చూచుచున్న దేవునికి తెలుసులే
నా అక్కరలేవో ఆయన ఎరుగులే

అ.ప. : భయపడక సాగెదన్ నిశ్చింతగ నుండెదన్
నా భారమంత యేసుపైన మోపెదన్

1. వినుచున్న దేవునికి తెలుసులే
నా కోరికలేవో ఆయన ఎరుగులే

2. నాతోనున్న దేవునికి తెలుసులే
నా కష్టాలేవో ఆయన ఎరుగులే

**46** చెంతకు చేరుమని విశ్రాంతిని పొందుమని
ప్రేమతో ప్రభుపిలిచె - నీ కొరకై నిలిచె

1. ప్రయాసతో పాపభారము మోయుచుంటివా
యేసు స్వరము వినుము - ప్రభు ప్రేమను గనుము

2. నిరాశతో నిస్పృహతో కృంగియుంటివా
అందుకో ప్రభుచేయి - పొందుము ఎంతో హాయి

**47** దగ్గరగా దగ్గరగా యేసుకు దగ్గరగా సాగిపో
చేరువగా చేరువగా పైపైకి చేరువగా ఎక్కిపో

1. దినదినము క్షణక్షణము వాక్యములో ప్రార్థనలో
ఉన్నత శిఖరం ఎక్కిపో - పరలోక మహిమకు సాగిపో

2. శోధనలో వేదనలో కష్టములో నష్టములో
అలయక సొలయక ఎక్కిపో - రక్షకుని వెంట సాగిపో

**48** క్రీస్తును ధరియించినవాడను నేను క్రైస్తవుడను
ప్రేమస్వరూపి ప్రియబిడ్డను - ప్రేమను పంచెదను

1. పొరుగువాడు ఆకలితో నుండ
రుచిగల ఆహారమెట్లు తిందును
కొంతైనను ఆహారమునిచ్చి అతని ఆకలిని తీర్చెదను
కేవలము మాటలతో గాక క్రియలలో ప్రేమను చూపెదను

2. పొరుగువాడు వస్త్రము లేక యుండ
విలువైన వస్త్రమెట్లు ధరియింతును
కొంతైనను నా స్వార్థముమాని అతని చలినుండి రక్షింతును
కేవలము మాటలతో గాక క్రియలలో ప్రేమను చూపెదను

**49** ఇవిగో ఇవిగో మా స్తుతులు - యేసూ నీకే కృతజ్ఞతలు
నీవు మాకిచ్చిన సర్వముకై - నీకివియే మా స్తుతులు

1. పరిమళమిచ్చు పువ్వులకై - నీకివియే మా స్తుతులు
మా నోట నుంచిన నవ్వులకై - నీకివియే మా స్తుతులు
కిలకిలరావపు పక్షులకై - నీకివియే మా స్తుతులు
కలకాలముండు రక్షణకై - నీకివియే మా స్తుతులు

2. మా మంచి అమ్మనాన్నలకై - నీకివియే మా స్తుతులు
గాలి వెలుతురు వెన్నెలకై - నీకివియే మా స్తుతులు
ఆరోగ్యం తెలివి తేటలకై - నీకివియే మా స్తుతులు
పరిశుద్ధ గ్రంథపు మాటలకై - నీకివియే మా స్తుతులు

## 50

బహుమానముగా నను యేసయ్య
ప్రేమతో అమ్మానాన్నలకిచ్చెను
మేమందరము సంతోషముగా
ఆయనకై జీవింప కృపనిచ్చెను

1. అనుదినము నాకు ఆహారము
సమృద్ధిగ ఆయనే దయచేయును
చదువులలో నేను ముందుండుగా
కావలసిన జ్ఞానం నాకీయును

2. ప్రతిదినము తన స్వరము వినుటకు
పరిశుద్ధ గ్రంథమును నాకిచ్చెను
లోకమునందు చిరుదివ్వెగా
ఆయనకై వెలుగుమని సెలవిచ్చెను

## 51

నీకు కలిగినదానిలో యేసయ్య కొరకు
ఇచ్చుట నేర్చుకొనుము
నీవు ఇచ్చిన కానుక చిన్నదియైనను దీవించి వృద్ధి చేయును

1. చిన్నవాడు ఇచ్చిన ఐదురొట్టెలే ఐదువేలమందికి పంచబడెను
పేదరాలు వేసిన రెండుకాసులే ఎంతో గొప్పగ ఎంచబడెను

2. నీ అక్కరలన్ని తానెరిగి ప్రేమతో యేసు తీర్చుచుండెను
పొందినవాటిలో కృతజ్ఞతతో ఆయన భాగమిచ్చి ఘనపర్చుము

**52** యోనా ఓ యోనా - ఏమిటి నాయనా
నినివె ప్రజల పాపం - నా దృష్టిలో ఘోరం
చేతును త్వరలో లయం ప్రకటించు ఈ విషయం

1. దేవుని సన్నిధి విడిచి పారిపోవ తలచి
తర్షీషునకు పోవుటకు ఓడను ఎక్కాడు
దేవుడు తుఫాను పుట్టించి గొప్పకీడు రప్పించి
సంద్రములోనికి యోనాను పడద్రోయగ చేశాడు

మీనా ఓ మీనా - ఏమిటి నాయనా
నా భక్తుడు ఒకడు - పడబోవుచున్నాడు
మ్రింగుము అతని నేడు - చేయరాదు ఏ కీడు

2. మత్స్యము కడుపులోనుండి యోనా ప్రార్థనా చేశాడు
మూడవ రోజున బయట పడి నినివె చేరాడు
దేవునికి వ్యతిరేకముగా ఏమియు చేయలేము
ఆయన సన్నిధికి దూరమై మనము బ్రతుకలేము

# Volume - 6

**53** నిజముగా మొరపెట్టిన దేవుడాలకించుకుండునా
సహనముతో కనిపెట్టిన సమాధానమీయకుండునా

అ.ప. : జీవముగల దేవుడు మౌనముగా ఉండునా
తన పిల్లల కాయన మేలు చేయకుండునా

1. పరలోక తండ్రినడిగిన మంచి ఈవులీయకుండునా
కరములెత్తి ప్రార్థించిన దీవెనలు కురియకుండునా

2. సృష్టికర్తయైన వానికి మన అక్కర తెలియకుండునా
సరియైన సమయానికి దయచేయక ఊరకుండునా

**54** వీరులం యేసు సైన్యపు ధీరులం
శూరులం క్రీస్తు రాజ్యపు పౌరులం

1. సత్యముతో నడుము బిగించి - సర్వాంగ కవచము ధరించి
దురాత్మలతో పోరాడెదం - సాతానుని జయించెదం

2. విశ్వాస డాలు పట్టుకొని - రక్షణ కిరీటం పెట్టుకొని
బలవంతులమై సాగెదం - రాజ్యవ్యాప్తినే చేసెదం

**55** యేసయ్య నాతో ఉంటే రోజూ ఒక పండగ
కీడేది దరికిరాదు ఆయనుంటే అండగ

1. కరువు కాటకాలు నన్నేమి చేయలేవుగ
లేమి అపజయాలు నను కృంగదీయలేవుగ

2. ఇరుకు ఇబ్బందులు నన్నేడిపించలేవుగ
శ్రమలు వ్యాధి బాధలు నిరాశపరచలేవుగ

**56** చిన్నవాడను యేసయ్యా - నను ఆశీర్వదించుమయా
నీ శక్తితో నడుపుమయా - నను ఎన్నడు విడువకయా

1. బలహీనుడను యేసయ్యా - నిలకడలేని వాడనయ్యా
దావీదువలెనే గొప్ప పనులు చేయ - బలముతో నింపుమయ్యా

2. బుద్ధిహీనుడను యేసయ్యా - ఒట్టి పశువును నేనయ్యా
సొలొమోనువలెనే గొప్ప పనులు చేయ - జ్ఞానముతో నింపుమయ్యా

**57** లోతునకు నీ పడవ నడిపించుము
ఆపైన నీటిలోకి వల వేయుము

1. రాత్రంతా కష్టించి అలిసిపోతిమి
కడలంతా గాలించి విసిగిపోతిమి
అనుభవమెంతున్నా ఫలితమే శూన్యం
అయినా నీ మాట చొప్పున వలలు వేసెదం

2. వలనిండా చేపలే ఎంత ఆశ్చర్యం
యేసు మాటలో ఉంది ఎంత ప్రభావం
సోదరులారా మాకు సాయం చెయ్యండి
మీరును యేసుప్రభు మహిమ చూడండి

**58** వెలుగైన యేసుదేవుడు - వెలుగు కలుగజేసినవాడు
తన వెలుగును వెదజల్లుటకు లోకంలో నిన్ను నన్నుంచాడు

అ.ప. : లెమ్ము లోకమును వెలిగించుము
మండే జ్వాలవై ప్రకాశించుము

1. యేసుని వెంబడించువారు - చీకటిలో నడువలేరు
జీవపు కాంతులు కలిగి - ధరణిలో వెలుగొందెదరు

2. యేసుని ఎరుగనివారు - చీకటిలో నడచుచున్నారు
నిజమైన వెలుగును పొంద - మార్గముచూప బయలుదేరు

**59** శక్తిగల యేసుక్రీస్తు నామంలో
జయము పొందుతాను నేను అన్నిటిలో

అ.ప. : యేసులో నిలిస్తే గొప్పజయం
యేసుతో నడిస్తే లేదు భయం

1. బలశాలి గొల్యాతును చిన్న రాయితో
పడగొట్టెను దావీదు దైవబలముతో
దేవునిపై ఉంచెదను విశ్వాసం
దేవుని కర్పించెదను నా జీవితం

2. లెక్కలేని శత్రువులను కొద్దిమందితో
గెలిచినాడు యెహోషువ ప్రార్థనాత్మతో
ప్రార్థనతో గెలిచెదను సమస్తం
లోకములో నిలిచెదను ప్రభుకోసం

**60** పెద్ద పెద్ద బోధలు నేను చేయను
విసిగించే మాటలు ప్రకటించను

అ.ప. : యేసయ్య ప్రేమను క్రియలలోనే
జనులకు చూపింతును

1. అర్థముకాని భాష మాట్లాడను
వ్యర్థముగా వాక్యముచ్ఛరించను

2. మొక్కుబడి ప్రార్థన నేను చేయను
చిక్కు తెచ్చు మాటలకు తావీయను

**61** ప్రకటించెదం ప్రభువార్తను
మాకున్న సమయమంతా
పరుగెత్తెదం ప్రభుకోసము
మా జీవితకాలమంతా
ప్రకటించెదం - పరుగెత్తెదం
ప్రభుకొరకై జీవించెదం

## Volume - 7

**62** చిన్నదాననైనను ఎన్నతగిన దానను
నా యేసు చేతిలో చెక్కబడియున్నాను

1. ప్రేమమూర్తి రూపులో చెక్కబడిన బొమ్మను
క్షేమమిచ్చు యేసులో కట్టబడిన కొమ్మను

2. రక్షకుని తోటలో నాటబడిన మొక్కను
ద్రాక్షవల్లి యేసులో నిలిచియున్న తీగను

## 63

సమస్త దేవతలకంటే మన ప్రభువు గొప్పవాడు
ఆకాశమండలముకంటే మిక్కిలి ఉన్నతుడు
యెహోవా దయాళుడు - స్తుతులకు పాత్రుడు
ప్రధాన యాజకుడు - చాలిన దేవుడు

## 64

నా తల్లికన్నా నా తండ్రికన్నా ఎంతోమంచివాడు నా పరమ తండ్రి
నా అక్కకన్నా అన్నకన్నా మిన్నయైనవాడు పరలోక తండ్రి

1. నాన్నా అని పిలిచినప్పుడే నావైపు చూస్తాడు నా తండ్రి
ఆకలి అని అడిగినప్పుడే భోజనం పెడుతుంది నా తల్లి
నేనడగకముందే నాకేమి కావాలో
అన్నీ నాకిస్తాడు పరమతండ్రి

2. ఎంత ప్రేమ నా మీదున్నా కొంతకాలమే తోడుంటాడు నా అన్న
ఎంత శ్రద్ధ నామీదున్నా కొన్ని రోజులే నను చూస్తుంది నా అక్క
ఎల్లపుడు నాతోనుండి కంటి పాపవలె నన్ను
కాపాడుతుంటాడు పరమతండ్రి

## 65

నిను విడువను ఏనాడు - రానీయను ఏ కీడు

అ.ప. : అని నాతో పలికినాడు - నా యేసు దేవుడు

1. కనులనీరు జారనీయను - కలత నీదరి చేరనీయను

2. శత్రువుకు నిను లొంగనీయను - శ్రమలలో నిను కృంగనీయను

## 66

బండమీద నీ యిల్లు కట్టుకో
యేసే ఆ బండయని తెలుసుకో
బుద్ధిగలవాడవై మసలుకో
స్థిరముగా నీ ఇల్లు నిలుపుకో

1. వాన కురిసినా - వరద వచ్చినా
బలమైన గాలి వీచినా
నీ యిల్లు నిలుచును - క్షేమము నీకిచ్చును

నూనెతో నీ దివ్వెను నింపుకో
సిద్ధముగా ఉండ నీవు నేర్చుకో
బుద్ధిగలదానవై మనలుకో
వరుడేసుని ఎదుర్కొనగ మేలుకో

2. బూరమ్రోగగా - తలుపు తెరవగా
పెండ్లికొడుకు ఏతెంచగా
లోన ప్రవేశింతువు - విందులో పాల్గొందువు

**67** యేసుపై నుండి చూపు మరల్చక పయనము సాగించు
అల్ప విశ్వాసమునకు చోటియ్యక విజయము సాధించు

1. నీవు వెళ్ళేది యేసు చెంతకు - గాలివైపునకు చూచెటెందుకు
నీటిమీద బాట చూపిన - ప్రభువునీదు చేయి విడచునా
నీ దృష్టి మార్చకు - నీ పట్టువిడవకు

2. నిన్ను పిలిచినవాడు యేసుడు - సర్వాధికారియైన దేవుడు
అలలెంత ఎత్తులేచినా - కెరటాలు బెదిరించినా
నీ దృష్టి మార్చకు - నీ పట్టు విడువకు

**68** నమ్మకట నీ వలననైతే సమస్తము సాధ్యమే
నమ్మికతో ప్రార్థించితే సర్వం నీ వశమే

1. నమ్మికతో సింహాల నోళ్లు మూయబడెను
నమ్మికతో అగ్నిబలము చల్లార్చబడెను

2. నమ్మికతో సముద్రమే పాయలుగా చీలెను
నమ్మికతో ప్రాకారపు గోడలే కూలెను

3. నమ్మికతో ఎందరికో స్వస్థతలే కలిగెను
నమ్మికతో పాపపు బంధకాలే తొలిగెను

**69** చిన్నలం - యేసు మహిమకు వన్నెలం
మల్లెలం - యేసు పరిమళ జల్లులం

1. ధీరులం - యేసు సైన్యపు వీరులం
తారలం - యేసు రాకకు బూరలం

2. గువ్వలం - సిలువనాదపు మువ్వలం
దివ్వెలం - యేసురాజ్యపు నవ్వులం

## Volume - 8

**70** నమ్మదగిన దేవుని వెంబడించిన
నమ్మకత్వము కలిగి జీవించిన
ఎపుడు నిన్ను విడిచిపెట్టడు
సాతాను నిన్ను ముట్టడు

1. యోసేపును ఆపదలో రక్షించెను
ఫలియించెడి కొమ్మగా హెచ్చించెను
ఆ దేవుడే ఈనాడు ఉన్నాడు
తనతో రమ్మని నిన్ను అడుగుచున్నాడు

2. దావీదును రాజుగా అభిషేకించెను
ప్రియమైన సేవకునిగ రూపించెను
ఆ దేవుడే ఈనాడు ఉన్నాడు
తనతో రమ్మని నిన్ను అడుగుచున్నాడు

3. మోషేను నాయకునిగ నియమించెను
తన ప్రజలకు దీవెనకరముగ ఉంచెను
ఆ దేవుడే ఈనాడు ఉన్నాడు
తనతో రమ్మని నిన్ను అడుగుచున్నాడు

**71** ఎంతప్రేమ నాపైన నీకు యేసయ్యా
ఇంత ఇంతని కొలవడానికి వీలుకాదయ్యా

1. నన్ను పిలిచి ముద్దుపెట్టి ఎత్తుకున్నావు
మంచి మంచి మాటలు చెప్పి హత్తుకున్నావు
నీలాంటి దేవుడెవరు

2. నీ కుమారునిగా నన్ను చేసుకున్నావు
జీవగ్రంథంలో పేరు రాసుకున్నావు
నీలాంటి దేవుడెవరు

**72** దీవించే దేవుడు సమృద్ధినీయగా
కృతజ్ఞత కలిగి ఆయనకొరకీయవా

1. తెలివితేటలైనా నీ బలము సంపదైనా
దేవుని బహుమానమే గదా - తండ్రి ఆశీర్వాదమేగదా

2. రెండు కాసులైనా అది చిన్న కానుకైనా
దేవునికి ఎంతో ఇష్టం - నీ అర్పణ ఎంతో శ్రేష్టం

**73** చిన్న చిన్న పిల్లలు చిట్టి చిట్టి చేతులు
చిన్నతనపు అల్లరితో ముద్దులొలుకుచుండును

అ.ప. : ఆ చేతులకు మంచిపనులు చేయుటను నేర్పింతమా
మన చేతులతో మంచితనపు మార్గమందు నడిపింతమా

1. ఆ చేతులే బైబిలుపట్టి ఎందరినో రక్షించవచ్చును
ఆ చేతులే తుపాకీపట్టి విధ్వంసం సృష్టించవచ్చును

2. ఆ చేతులే పియానో మీద సంగీతం పలికించవచ్చును
ఆ చేతులే మోసం చేసే జూదపు చక్రం తిప్పవచ్చును

3. ఆ చేతులే కుష్టురోగుల గాయాలను కట్టవచ్చును
ఆ చేతులే మత్తుమందులతో నిలకడలేక వణకవచ్చును

## 74

నా దోనెలో యేసుంటే - దోనెనడుపుతుంటే
నాకేమీ భయము లేదుగా
చీకటులు కమ్ముకున్నా - చుట్టు అలలు ఉన్నా
ఏ అపాయము రాదుగా

1. సముద్రమును కలిగించిన శక్తిగల దేవుడు
గాలిని గద్దిస్తాడుగా - తుఫాను ఆపేస్తాడుగా
సమస్యలను సరిచేసే యేసుక్రీస్తు దేవుడు
నాదాకా రానీయడుగా - ఇబ్బంది పడనీయడుగా

2. నా గమ్యం నియమించిన పరలోకదేవుడు
మార్గం చూపిస్తాడుగా - సరిగా నడిపిస్తాడుగా
కనుకకుండ కాపాడే తండ్రియైన దేవుడు
నన్ను రక్షిస్తాడుగా - సంతోషమిస్తాడుగా

## 75

పక్షిరాజు యవ్వనం వలె దినదినము శక్తిపొందెదం
ప్రతిరోజు నూతనమైన మేలులతో తృప్తిపొందెదం

అ.ప. : యేసుకొరకు నిలిచెదమా - అపవాదిని గెలిచెదమా

1. యుద్ధభూమిలో ప్రజలను నడుప - నాయకులుగ ఎదిగెదమా
సిలువబాటలో జనులను నిలుప - యోధులుగా కదిలెదమా

2. ద్రాక్షతోటలో పనిచేయుటకై - మన చేతులు కలిపెదమా
సాక్ష్యమిచ్చుచు ప్రజలందరికీ - యేసువార్త తెలిపెదమా

## 76

ఎవరున్నారు నాకోసం - సంపాదించగ ఈ దేశం
అడుగుచున్నది తండ్రి స్వరం - స్వీకరించవా ఈ భారం

1. అడుగుపెట్టగ ప్రతీస్థలం తలుపుతట్టగ ప్రతీ గృహం
పరుగులెత్తగ ప్రతీదినం పంచిపెట్టగ ప్రభువాక్యం

2. ప్రార్థన చేయగ నిరంతరం నశియించే ఆత్మలకోసం
చూపించగ రక్షణ ద్వారం చాటించగ దేవుని రాజ్యం

**77** గొప్ప గొప్ప గొప్ప దేవుడు - ప్రేమగల యేసు దేవుడు

1. మాటతో సృష్టిని చేసినాడు - మనిషిలో జీవం పోసినాడు
2. లోకమును ప్రేమించినాడు - సిలువలో ప్రాణమర్పించినాడు
3. అన్నివేళలా నాతో ఉండువాడు - ఎప్పుడు సహాయం చేయువాడు

**78** నశించువారికి సువార్త చాటను లోకమునకు వెళ్ళలేవా
నీ పొరుగు వారికి యేసుని చూపను మిషనరీవి కాలేవా

1. విలియం కేరీ ద్వారా బైబిలు అనువాదమాయెను
ఐడాస్కడ్డర్ వల్ల గొప్ప వైద్యాలయం వెలసెను
నీవల్ల దేవునికి రావాలి మహిమ - దేవుని పని చేయుమా

2. భక్తసింగ్ ప్రయాసతో సంఘాలను స్థాపించెను
పండిత రమాభాయి స్త్రీల విముక్తికై పాటుపడెను
నీవును చెయ్యాలి దేవుని సేవ - చూపాలి దైవప్రేమ

**79** విశాల నీలాకాశంలో - వింతైన అంతరిక్షంలో
ఎత్తైన పర్వత శ్రేణులలో - లోతైన పచ్చని లోయలలో
దేవుని చేతిపని ప్రచురమగుచున్నది
యేసుక్రీస్తు మహిమ వివరించబడుచున్నది

1. మిలమిల మెరిసే తారలలో కిలకిల అరిచే పక్షులలో
గలగల ఉరికే యేరులలో కళకళ వెలిగే చిన్నారులలో

# Volume - 9

**80** తొందరపడకే చిన్ని హృదయమా
ధైర్యము వీడక నిలిచియుండుమా

1. నీకు కలుగు కష్టములో దేవునితోడు ఉండునులే
మహిమ గలిగిన క్రీస్తే నిన్ను చిటికెలో విడిపించునులే

2. చిక్కు తెచ్చు సమస్యలలో దేవుడు నీ వెంటుండునులే
జ్ఞానియైన యేసే నీకు జవాబును చూపించునులే

**81** యేసయ్యకు మేమెంతో ప్రియమైన వారము
ఆ తండ్రి ప్రేమించిన దేవుని పిల్లలము
దేవునికి ప్రియులము - దేవుని పిల్లలము

1. ఆయన అరచేతిలో చెక్కబడినవారము
ఆయన పోలికలో చేయబడినవారము

2. ఆయన రక్తంలో కడగబడినవారము
ఆయన నామంలో నిలువబడినవారము

**82** ఇద్దరు ముగ్గురు కూడినచోట ఉంటానన్నాడు దేవుడు
విశ్వాసముతో అడిగినవన్నీ ఇస్తానన్నాడు యేసుడు

1. ఆయన రాజ్యమును నీతిని వెదకిన
ఇష్టమైనవన్నీ అనుగ్రహిస్తాడు

2. ఆవగింజయంత నమ్మకం ఉంచిన
మహా కొండలైన పెరికి వేస్తాడ

**83** ఓ మేఘమా నీకు వర్షించుట ఎవరు నేర్పారమ్మా

1. భూమి ఆకాశము చేసినవాడు
భూమి మీద సమస్తం ఉంచినవాడు

వర్షించుట నాకు నేర్పించాడు
భూమిని తడుపుటకు నన్నుంచాడు

వసంతమా నీలో అందాలన్నీ ఎవరు కూర్చారమ్మా

2. సృష్టికర్తయైన యెహోవా దేవుడు
సృష్టియంతటిని కలిగించినవాడు
నన్నింత అందంగా తీర్చిదిద్దాడు
ఆహ్లాదం పంచంగ సొగసులద్దాడు

**84** చిన్నదియైనా నీకున్న దానిని దేవునికి అర్పించుము

అ.ప.: దేవునికి అర్పించుము - దేవుని నుండి పొందుము

1. ఐదు రొట్టెలు చిన్న చేపలే చిన్నవాడు దేవునికిచ్చాడు
గొప్పదేవుడు వేలమందికి వాటితోనే ఆకలి తీర్చాడు

2. లేక లేక పుట్టిన సుతుని అబ్రహాము దేవునికిచ్చాడు
విస్తారమైన జనులకు తండ్రిగా అతనిని చేశాడు

**85** ఆనందించుదాం అన్నివేళలందు
బలమొందుదాం యేసుక్రీస్తునందు

1. కష్టాలొచ్చినా కలతచెందము
నష్టాలొచ్చినా దిగులుచెందము
ఇమ్మానుయేలు దేవుడున్నాడు
ఎల్లప్పుడూ మనతోనే ఉంటాడు

2. చిక్కులన్నీ యేసుకే అప్పగించెదం
చింతలన్నీ ఆయనపైనే వేసెదం
ఇమ్మానుయేలు దేవుడున్నాడు
ఎల్లప్పుడూ మనతోనే ఉంటాడు

**86** ఆకాశంలో కొత్త చుక్క పుట్టింది
వింత వింత కాంతులు పంచిపెట్టింది

1. ప్రజలందరికీ మంచి వార్త తెచ్చింది
లోకరక్షకుని జన్మ చాటి చెప్పింది

2. జ్ఞానులకు సరియైన దారి చూపింది
బాలుడైన యేసురాజు చెంత చేర్చింది

**87** యేసుతో నడచివెళ్ళెదం అన్ని తావులలో
యేసుతో కూడ నుండెదం అన్ని వేళలలో

1. రూపాంతర కొండనెక్కెదం
యేసుప్రభుని మహిమ చూచెదం
తండ్రి స్వరము చెవినబెట్టెదం
ఆనందం అనుభవించెదం

2. కల్వరిగిరి పైకి వెళ్ళెదం
యేసుని అనుసరించి సాగెదం
సిలువ శ్రమలో పాలుపొందెదం
భయపడక నిలిచియుండెదం

**88** అనగనగా ఒకదేశం పరలోకం
ఒకనాడు జరిగెను సమావేశం
పరలోకతండ్రి ఆయన ప్రియసుతుడు
దూతల సమూహమంత అచట కూడిరి

అపుడు తండ్రియైన దేవుడు...
భూమి మీద నరులందరు చెడిపోయిరి
ఘోరముగా పాపములో పడిపోయిరి
వారి శిక్ష మోయ బలియాగముగా
ఎవరు వెళ్ళెదరు భువికి రక్షకునిగా

సభయంతా మౌనమైపోయెను
ఎవరునూ మాట్లాడరాయెను
కుమారుడు లేచి తండ్రివైపు చూచి
నేనున్నాను నన్ను పంపుమనెను

కుమారా...
నీవు చేయాల్సిన కార్యము ఎంతో కష్టము
నీవు మోయాల్సిన భారము లోక శాపము
పొందాలి మరణము తేవాలి విజయము
సాతానుపై ఇది ఘోర సమరము

తండ్రీ...
నీ చిత్తము చేయుటే నాకు యిష్టము
నీ తోడుంటే లేదు ఏ కష్టము
నీ మాట వినుటయే నాకు సంతోషము
నీ కార్యము కొరకు నన్ను పంపు శీఘ్రము
అనగనగా ఒకలోకం భూలోకం
జరిగెను ఒకనాడు ఓ అద్భుతం
కన్యమరియ గర్భాన బెత్లెహేము గ్రామాన
రక్షకుడుదయించినాడు మహా సంతసం

## 89

బర్తిమయీ ఓ బర్తిమయీ
నీకేమి చేయగోరుచున్నావోయీ

1. దావీదు తనయా నే అంధుడనయ్యా
త్రోవ ప్రక్కనున్న నిస్సహాయుడనయ్యా
చూపు పొందాలని నిన్ను చూడాలని
చెంత చేరినాను కరుణించుమయ్యా

బర్తిమయీ ఓ బర్తిమయీ
విశ్వాసమే నిను స్వస్థపరచెనోయీ

2. ధన్యుడనైతిని నేను ఓ నజరేయా
నీ దర్శన భాగ్యము కలిగించినావయా

నిన్ను అనుసరించి త్రోవను పయనించి
జీవితమంతా నినుసేవింతునయా

**90** కోపము మానుము ఆగ్రహం వీడుము
సాత్వికుడవై యుండుము

అ.ప. : శాంతి స్వరూపుడు యేసు కలిగిన
మనస్సు కలిగియుండుము

1. పొరుగువారిని ప్రేమించుము
శత్రువు కొరకు ప్రార్థించుము

2. వినయము కలిగి జీవించుము
సమాధానమును సాధించుము

**91** హాయిగ ఊగే లేతగులాబి జాలిగ చూసి నవ్వింది
కూయని పాడే కోయిల ఒకటి ఇది ఏమి అని అడిగింది
ఒకడైయున్న దేవునికానక తికమకపడు ఈ మనిషిని

1. రంగుల పువ్వులు ఫలవృక్షములు సృష్టికర్తను ఎరిగియుండగ
తెలివికలిగియు యేసుని ఎరుగక దేవుడే లేడను మనిషిని

2. మాటలు రాని పక్షులు పశువులు దేవుని నిత్యము పొగడుచుండగ
సృష్టిని చేసిన దేవుని విడిచి బొమ్మల కొలిచే మనిషిని

**92** చిన్నవాడను నా హృదిలో యేసయ్య ఉన్నాడు
కల్మషంలేని నా ఎదలో నివసించుచున్నాడు

1. నాలో తలంపులన్నీ తానెరిగియున్నాడు
నేను పలికేవన్నీ ఆలకించుచున్నాడు

2. మంచి ఆలోచనలతో నడిపించుచున్నాడు
లోక పోరాటములలో జయమిచ్చుచున్నాడు

**93** దేవుడిచ్చిన తలాంతులను
ఆయన మహిమకై వాడుము
నీవు పొందిన తలాంతులను
రెట్టింపుచేయ పాటుపడుము

1. ప్రేమ కలిగిన దేవుడు నీకిచ్చిన కృపావరము
మొదటిగ గుర్తించుము - కృతజ్ఞత చూపించుము

2. భూమిలో దాచియుంచక సోమరివై నిద్రించక
అభివృద్ధి సాధించుము - బహుమానం మెప్పుపొందుము

**94** రంగులు చెప్పిన రకరకాల కథలు
మాటలు లేని మధుర సూక్తిసుధలు
వినుమా ఈ బోధలు - నేర్చుకొనుమా ప్రభు మాటలు

1. పసుపురంగు పరలోకం బంగారపు వీధుల నగరం
దేవుని నమ్మిన ప్రజకోసం సిద్ధమౌతున్న బహుమానం

2. నలుపురంగు అపరాధం పాపానికి జీతం మరణం
పాపులగు అందరికోసం దేవుడె పొందెను ఆ శాపం

3. ఎరుపురంగు ప్రభురక్తం క్షమాపణకది సంకేతం
కడిగివేయును ప్రతిదోషం నమ్మిన ఆయన నామం

4. తెలుపురంగు పరిశుద్ధం యేసుని చేర్చుకొనిన హృదయం
దేవుని నివాస స్థలం కాయును వారిని కలకాలం

5. పచ్చరంగు ఫలవంతం వృద్ధిచెందుట ప్రతీదినం
ప్రార్థించుచు చదువుచు వాక్యం సాక్ష్యమీయవలెను నిత్యం

**95** నమ్మదగిన తండ్రియైన దేవుడున్నాడు
నమ్ముకున్న వారితో ఉంటానన్నాడు
నమ్మకంగా ఆయనను వెంబడించిన
నమ్మలేనిరీతిగా ఆశీర్వదిస్తాడు

1. ఎలుగుబంటి ఎదురువచ్చినా చీల్చివేయు శక్తినిచ్చెను
గొల్యాతును చిన్నరాయితో కూల్చివేయు బలమునిచ్చెను
దావీదుకు కాపరియై రక్షించెను
ఈ రోజు మనలను రక్షించును

2. సౌలురాజు చంపజూచినా ఎంతో గొప్ప ఘనతనిచ్చెను
శత్రువు దండెత్తి వచ్చినా వారిపైన విజయమిచ్చెను
దావీదుకు కాపరియై రక్షించెను
ఈ రోజు మనలను రక్షించును

## 96

నా చిన్ని జీవితం నీకే ఇచ్చాను
దీవించుమని నీ దగ్గరకొచ్చాను

అ.ప. : యేసయ్యా (4)

1. నీ చేయిపట్టి నీతో నడుస్తాను
నా చేతులతో నీకు మహిమ తెస్తాను

2. పడిపోకుండా నిన్నానుకుంటాను
నా నడతలతో నీకు మహిమ తెస్తాను

## 97

నన్ను నీ చేతిలో ఉంచుము
నీకు అనుకూలముగ మలచుము

1. నీ చిత్తం నా యెడల జరిగించుము
నా అవిధేయతను తొలగించుము
నా మాటలు నా బాటలు నీకిష్టముగా చేయుము

2. నీ పనికొరకు నన్ను పంపించుము
సాతాను చేతినుండి తప్పించుము
నా రాతలు నా చేతలు నీకిష్టముగా చేయుము

**98** దేవునితో స్వేచ్ఛగా మాట్లాడునట్లుగా
మనకున్న సాధనం ప్రార్థన
ప్రార్థనే మనబలం - శత్రువును జయించే ఆయుధం
ప్రార్థనే మన ధనం - అభివృద్ధిని కలిగించే ఔషధం

1. ఇష్టమైనవాటిని అడిగిపొందునట్లుగా
మనకున్న సాధనం ప్రార్థన

2. పొందియున్నవాటికై స్తుతులు చేయునట్లుగా
మనకున్న సాధనం ప్రార్థన

**99** నీవంటే ఎంతో ఇష్టం నా ప్రియుడా
నిన్నుబట్టి నాకానందం నా కుమారుడా
నా మార్గములో నడిచినందున
శ్రమలో నా కొరకు నిలిచినందున

1. రాజు ఆజ్ఞకు తలవంచక - శిక్ష కలుగునని భయపడక
అన్యదేవతలకు నమస్కరించలేదు
నా నామమున ప్రార్థించుట మానలేదు

2. అపవిత్రమైనది ఆశించక - సింహాల బోనైనా చలించక
రాజు హృదయమునే మార్చివేశావు
దేశంలోనే గొప్ప కదలిక తెచ్చావు

**100** నీకిచ్చే మనసు నాకిమ్ము ప్రభువా
ప్రేమించే మనసు దయచేయవా

1. నాకున్నవన్నీ నీయొద్ద నుండి దయతో పొందియున్నాను
నీ భాగము నీకర్పించి నిన్ను స్తుతించే మనసీయవా

2. నీకున్న వాటిలో ఏమి దాచుకొనక నాకే ఇచ్చియున్నావు
నీ ప్రేమను ఈ లోకంలో నేను చూపించే మనసీయవా

**101** రేలా రేలా రేలా రేలారే (4)
చేయి చేయి కలిపి చిందులేస్తాము
హాయిగొలిపే పాటలతో ఆనందిస్తాము

1. వాక్యమనే పాలుతాగి బలము కలిగియుంటాం
చీకటి శక్తులపైన జయము పొందుతుంటాం

2. ఒకరిఎడల మరియొకరు ప్రేమ కలిగియుంటాం
ఒకరి కష్టములో ఒకరు పాలు పంచుకుంటాం

**102** మల్లెలాంటి స్వచ్ఛమైన మనసున్న బాలల్లారా
కల్లాకపటం తెలియని చిరునవ్వుల చిన్నల్లారా
నా యొద్దకు రారండి నా సన్నిధి చేరండి

1. తల్లిదండ్రులయెడల గౌరవం కలిగియుండండి
పొరుగు వారిపట్ల ప్రేమకలిగి జీవించండి
వినయం విధేయత నాయొద్ద నేర్చుకొండి

2. చిన్నతనము నుండి నా దయలో ఎదగండి
బాల్యదినములందే నా త్రోవయందు నడవండి
త్యాగం సమర్పణ నాయొద్ద నేర్చుకొండి